
# మన్యప్రాంత చైతన్యయాత్ర

## మన్యప్రజల ప్రత్యేక సంచిక - 2

1991 ఫిబ్రవరి 14 నుండి ప్రారంభమై విజయనగరం, శ్రీకాకుళం, కోరాపుట్, విశాఖ, తూర్పు గోదావరి, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలలో స్వచ్ఛంద సంస్థల పాదయాత్ర. ఏప్రిల్ 6న పశ్చిమ గోదావరి పోలవరంతో ముగుస్తుంది.



# పాల్గొనే స్వచ్ఛంద సంస్థలు

శ్రీకాకుళం జిల్లా :

సామాజిక వికాస కేంద్రం - సారవకోట, కాంప్రహెన్సివ్ సోషల్ సర్వీస్ సొసైటీ-పాతపట్నం, గిరిజన సేవా సంస్థ-మానాపురం, జనచేతన-గొంది, BREDS - దిమిలి, పూర్ పీపుల్స్ సర్వీస్ సొసైటీ-కాట్రగడ్డ, ఆర్టిక్ - కొత్తూరు, WORLD - నేరడి, గ్రామీణ పునర్నిర్మాణ సంస్థ - టెక్కలి.

విజయనగరం జిల్లా :

కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెంటర్ – రామభద్రపురం, SETAD - విజయనగరం.

విశాఖ జిల్లా :

వికాస నికేతన్ - పెదబయలు, విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి - నర్సీపట్నం, చైతన్య స్రవంతి - గూడెం, వికాస - చోడవరం, శారదావాలీ డెవలప్‌మెంట్ సొసైటి - తుమ్మపాల, ORRC (ఆర్క్)-యలమంచిలి, సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ సోషల్ వర్కర్స్ - విశాఖ, సంఘమిత్ర సోషల్ సర్వీస్ సొసైటి - పాడేరు, దేవరపల్లి SPWD ప్రొటక్షన్ ఆఫ్ వేస్ట్‌లాండ్ సొసైటి - ఉపాబాల, విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటి - గోపాలపట్నం, శ్రీవిద్యా ట్రస్టు - దేవీపురం, త్రివేణి యువజన సంఘం - రోలుగుంట,

తూర్పుగోదావరి; శక్తి-రంపచోడవరం; లయ, గిరిజనదీపిక-అడ్డతీగల సమత-పెదపల్లాపురం, ఖమ్మం; గిరిజనప్రజల సంఘం-చట్టి; గిరిజనసీమ సంక్షేమ సంఘం – చింతూరు: యాడ్స- చంద్రుగొండ; వ్యవసాయ సంస్థ సంఘం శ్రీరామగిరి; పశ్చిమ గోదావరి: ఏక్షన్ జంగారెడ్డిగూడెం.

కోరాపుట్ WIDA - సిమిలిగూడ; వనభారతి - కోరాపుట్ FARR

ఇంకా ఇరవై సంస్థలు అన్నిజిల్లాల జాతీయ సేవాపథకాల కార్యకర్తలు.

సంచిక ప్రచురణ ; శక్తి
రంపచోడవరం 533 288

# పూడికపడుతున్న పథకాలు

మునకున్న ఆయకట్టు ఎగువనగల మొత్తం వాటర్ షెడ్ ప్రాంతాలలో 20 నుండి 15 శాతం మాత్రమే చెట్టు చేమతో ఉన్నాయి. మట్టికొట్టుకుపోయి పూడిక పెరిగి ఆనకట్టలు/రిజర్వాయర్ల ఉపయోగం మందగిస్తున్నది. ప్రతి సంవత్సరం 13000 హెక్టార్ల భూమి ఎడారిగా మారుతున్నది. 2,34,895 చ. కి. మీ. భూమి ఉసరక్షేత్రంగా మారింది. కోస్తాలో ఇసుక దిబ్బలు పెరిగి – అవి గాలికి వచ్చి చుట్టుపక్కల పైరు పంటలకు గ్రామాలకు నష్టం కలిగిస్తున్నాయి.

సంవత్సరానికి 100 చ. మైళ్ళకు 90 ఎకరాల ఘనపు అడుగుల వరకు మట్టికొట్టుకు పోవచ్చునని అంచనా వేసిన భాక్రా ఆనకట్ట, రెండేళ్ళకే 180 ఎకరాల ఘనపు అడుగులకు పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో నిజాంసాగర్ రిజర్వాయర్ను 1930 లో వంద సంవత్సరాలు నిలచి ఉంటుందని అంచనావేసి 182 లక్షల రూపాయలతో కట్టారు. ఇది 1972 కే పూర్తిగా నిరుపయోగమైంది. దీని కాలవల్లోకి 1973–77 మధ్య ఒక్క నీటిచుక్క రాలేదు. 1973–77 మధ్య లక్షలు ఖర్చు పెట్టి డామ్ ఎత్తు 41/2 అడుగులు పెంచారు. కాని అంతగా ఉపయోగం కనిపించడం లేదు.

నిజాంసాగర్లో పూడిక సంవత్సరానికి 6 ఎకరాల ఘనపు టడుగుల చొప్పున లెక్క వేశారు. కాని అది 104 ఎకరాల ఘనపు టడుగుల పూడికగా పరిణమించింది. నాగార్జునసాగర్, నీరులే, శ్రీరామసాగర్ (పోచంపాడు) లలోని పరివాహక ప్రాంతాల్లోని భూమి పరిస్థితి కూడా క్షీణిస్తున్నది.

మాచ్ ఖండ్ నది ఒరిస్సా – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు. ఈ నదిమీద మాచ్ ఖండ్, బలిమెల ఎగువ సీలేరు. దిగువ

సీలేరు నాలుగు జలవిద్యుత్ పథకాలు నిర్మించారు. ప్రాజెక్ట్ ప్రారంభంలో 26 యం. సి. ఘనపుటడుగుల పూడిక లెక్కేశారు. కాని కొద్ది సంవత్సరాలలోనే 44 యం. సి. ఘనపుటడుగులకు ఈ పూడిక పెరిగింది. దానితో రిజర్వాయర్ మనుగడ మందగించింది. విద్యుత్ ఉత్పత్తి క్షీణించింది. వెంటనే భారీ ఎత్తున. అటవీ, వ్యవసాయ, ఇంజనీరింగ్. రెవిన్యూ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖలను సమన్వయ పరిచి భూసార పరిరక్షణచర్యలు ప్రారంభించారు.

దేశంలో క్షీణిస్తున్న భూమి వివరాలు :-

| | హెక్టార్లు (లక్షలు) | శాతం |
|---|---|---|
| 1) మొత్తం భూమి | 3280 | 100 |
| 2) అటవీ ప్రాంతం | 75 | 22. 8 |
| 3) గాలి, నీటివల్ల నష్టపడుతున్న భూమి | 150 | 45 |
| 4) భూసారం క్షీణించి తీవ్రపరిస్థితికి గురైన భూమి | 69 | 21 |
| 5) గాలివల్ల తీవ్రదశకు చేరిన భూమి | 32 | 9 |
| 6) కాలువలు గోతులుగా మారిన భూమి | 4 | 1 |

విశాఖ జిల్లా పాడేరు డివిజన్‌లో పోడు వ్యవసాయంలోని నష్టదాయకమైన పద్ధతులను అరికట్టే ఉద్దేశ్యంతో అటవీశాఖ ఒక మార్గదర్శకమైన ప్రాజెక్టును చేపట్టింది. అక్కడ ప్రతి గిరిజన కుటుంబానికి తిండిగింజలకు కొద్ది భూమి, దానికి నీటిపారుదల సౌకర్యం కోసం అడ్డుకట్టలతో పాటు - మామిడి, సపోటా, జీడిమామిడి, నిమ్మ, పనస, అరటి, దానిమ్మ జాతులు వేయించి చెట్టు పట్టా పథకం కింద

పట్టాలు కూడా ఇచ్చారు. మూడేళ్ళపాటు కుటుంబానికి భృతి కావలసిన అన్ని సాధనాలు సమకూర్చారు.

ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి,
'ఫారెస్ట్ & వైల్డ్‌లైఫ్' నుండి, 1980.

గిరిజన కాఫీ అభివృద్ధి సంస్థ 7 ఏండ్లపాటు కాఫీతోటలు పెంచి కుటుంబానికి 2 హెక్టార్ల చొప్పున పంచి పెట్టింది.

అటవీశాఖవారు చింతపల్లిలో నాలుగువేల హెక్టార్ల కాఫీ తోటలు పెంచి పోడు వ్యవసాయదారులకు ఈ తోటలలో శాశ్వత ఉపాధి కల్పించారు.

గిరిజన సంక్షేమం నిధులతో 2000 హెక్టార్లలో 120 లక్షల వ్యయంతో అటవీ ఫలసాయం పెంచే ప్రయత్నంలో ఉన్నారు.

నేషనల్ వేస్ట్‌లాండ్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో కుటుంబానికి 1.5 హెక్టార్ల నుండి 10 హెక్టార్ల వరకు, అటవీశాఖకు - గిరిజనులకు ఫలసాయంలో 50 శాతం చెరిసగం వాటా పద్ధతిమీద - ప్రతి సంవత్సరం 1.5 హెక్టార్ల చొప్పున నెలకు రు. 300/- భృతి ఇస్తూ క్షీణించిన అడవులను అభివృద్ధి పరచాలని అటవీశాఖ ప్రతిపాదించింది కాని - ఈ నిధులు ఇంకా విడుదలైనట్లులేదు.

10-5-1990న అటవీశాఖ గిరిజనుల బహుళ ప్రయోజనాలను తీర్చే విధంగాను - కేవలం అటవీశాఖేకాక ఇతర శాఖల ప్రముఖులను కూడా కలుపుకుని అమలుపరచే విధంగా గిరిజన ప్రాంతంలో భూముల ఎగుడు దిగుడులను దృష్టిలో పెట్టుకొని 70 కోట్ల రు. ఖర్చుతో అటవీ ఫలసాయం - భూసార పరిరక్షణ — నీటిపారుదల సౌకర్యం. — మేళవించి 'సంజీవని' అనే పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించింది.

50,000 హెక్టార్ల విస్తీర్ణం – 5 యేండ్ల వ్యవధి – హెక్టారుకు రు. 6,000/– ల ఖర్చు అయ్యే ఈ పథకంలో ప్రతి జిల్లాకు సూచించిన నమూనా.

| | 90-91 | 91-92 | 92-93 | 93-94 | 94-95 | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. గుర్తించవలసిన పరివాహక ప్రాంతాల సంఖ్య | 8 | 8 | 8 | 8 | 8 | 40 |
| 2. గుర్తించ వలసిన గ్రామాలు | 40 | 40 | 40 | 40 | 40 | 120 |
| 3. పథకం సభ్యులు | 20 | 20 | 20 | 20 | 20 | 100 |
| 4. బెంచి టెర్రెసింగ్ (హెక్టార్లలో) | 2,000 | 2,000 | 2,000 | 2,000 | 2,000 | 10,000 |
| 5. నర్సరీ పెంపకం (లక్షలలో) | 40 | 50 | 50 | 50 | 50 | 240 |
| 6. తోటల పెంపకం | | 2,000 | 2,000 | 2,000 | 2,000 | 8,000 |
| 7. నిర్వహణ | | | 2,000 | 2,000 | 2,000 | 6,000 |

ఈ నిధులు :—

| | | |
|---|---|---|
| 1. మారుమూల ప్రాంతాల అభివృద్ధి నుండి | 500/- | సంవత్సరానికి |
| 2. గిరిజనాభివృద్ధి నిధుల నుండి | 100/- | |
| 3. గిరిజన సహకార సంస్థ, జాతీయ గిరిజన మార్కెటింగు సమాఖ్యనుండి | 50/- | |
| మొత్తం | 650/- | సంవత్సరానికి |

ఈ పథకంలో భూమి వాలునుబట్టి, తపసి (జిగురు) ఇప్ప, చింత, మామిడి, మద్ది (పట్టు) వెదురు, సీకాయ, జాబరా, నేరేడు, పనస తుమికి (బీడీ ఆకు), కలబంద జావా, స్టయిలోగడ్డి రకాలు, మునగ, మిరియం, కరక్కాయ, పుట్టగొడుగు, తేనె పెంపకం - కింద పల్లంలో తడినిబట్టి వరి, వేరుసెనగ, కంది ఇతర పంటల సాగు.

కార్యక్రమంలో ఇతర అంశాలు :-

**20,000** మందికి సంవత్సరం పొడుగునా ఉపాధి - సభ్యులందరికీ నెలకు ౬00/- భృతి.

* * *

ఈ ప్రతిపాదనలు ఇంకా ప్రభుత్వం దృష్టిలోకి వచ్చినట్టు కనిపించదు.



ఒక చెట్టు పదిమంది కొడుకులు ఇచ్చే సుఖాన్నిస్తుంది. ఆ పది సుఖాలు ప్రాణవాయువు. నీరు, మట్టి, ఇంధనం, తిండి, బట్ట, మందు, గడ్డి, నీడ, చెట్టు భగవంతుని దయాస్వరూపం.

— అగ్నిపురాణం

# సోకిలేరు వాటర్ షెడ్ మేనేజ్ మెంట్ ప్రాజెక్టు

చింతూరు మండలంలోని అన్ని గ్రామాలలోని గిరిజన రైతులు వర్షాధారంపై వ్యవసాయం చేస్తారు. ఈ ప్రాంతంలో నీరు (ఉపరితలం) విరివిగా లభిస్తున్నప్పటికీ వినియోగించడం జరగడంలేదు. ముఖ్యంగా చింతూరుకి దగ్గరగా ప్రవహిస్తున్న సోకిలేరు నది సీతమ్మవారి సోకంతో ఏర్పడినదిగా పూర్వీకుల నుండి చెప్పుకుంటున్నారు. ఈ నదిపై ఇంత వరకు ఎటువంటి అడ్డుకట్టలు కట్టడం జరుగలేదు. సోకిలేరు సజీవనది. సోకిలేరు నదిలోని నీటిని వినియోగానికి తెస్తు అదే సమయంలో సోకిలేరు నది కిరువైపుల నున్న గట్లు కోతకు గురికాకుండా నిరోధించ వలసిన అవసరాన్ని గుర్తించి సమగ్రంగా సర్వే చేయడం జరిగింది.

ది. 27-5-90 నుండి 29-5-90 వరకు సర్వే చేయడం జరిగింది.

1. శ్రీ వి. బి. చంద్రశేఖరన్, 2. శ్రీ పి. రామచంద్రరావు. 3. శ్రీ విజయకుమార్. 4. శ్రీ బి. భద్రయ్య, 5. శ్రీ యస్, సుభాని, 6. శ్రీ ఎ. యస్. ఆనంద్, 7. శ్రీ ఆర్. రాజు, 8. శ్రీ యం. రమేష్, 9. శ్రీ ఎ. రామారావు, 10. శ్రీ ఆర్. శాంతారావు, 11. శ్రీ కె. భద్రయ్య.

పై సభ్యులు గల గ్రూప్ ది. 27-5-1990 ఉదయం గం. 7-00 లకు సోకిలేరు, శబరి నదుల సంగమ స్థానం నుండి బయలుదేరి కాలి నడకన సోకిలేరు పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తు, కొలుస్తూ, పరిసర గ్రామాలలోని ప్రజలతో చర్చించుతూ ప్రయాణం చేసింది. మొదటి రోజు కన్యాలూరు చేరుకున్నాము. రెండవరోజు సాయంత్రం 6-30 గంటలకు తులసిపాకల రాజమండ్రిపోయే మార్గంలో గల దెయ్యాల

మడుగు బ్రిడ్జి వద్దకు చేరుకున్నాము. అప్పటికి 21 కి.మీ. పొడవున సోకిలేరు ప్రవహించడాన్ని తెలుసుకున్నాము. మా గ్రూప్ పరిశీలనలో సోకిలేరు నది 21 కి.మీ. పొడవున ఎచ్చట కూడా పెద్ద ఎత్తున అడ్డుకట్ట కట్టడానికి అనువైన స్థలం లభించలేదు. ఎక్కువగా కొండ ప్రాంతాల నుండి చిన్న చిన్న కాలవల ద్వారా వరదగా వస్తున్న నీరు సోకిలేరులో కలుస్తుంది. ఈ నీరు వచ్చేటప్పుడు చాలాచోట్ల చిన్న చిన్న కాలువలు ఏర్పడి భూమిని కోతకు గురిచేస్తున్నాయి. అంతేకాకుండా సోకిలేరు నది కూడా రాను రాను వెడల్పు అవుతుంది. ఇరువైపుల ఒడ్లు తెగిపోవడం జరుగుతుంది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని దీర్ఘకాలిక ప్రణాళికను ముందు దశగా కొన్ని ప్రతిపాదనలు చేయడం జరిగింది.

1. సోకిలేరు ఇరువైపుల (100 Mtrs.) సామాజిక అడవిని పెంచడం.

2. వీలైనన్ని చిన్న చిన్న పిల్లకాలువలు ద్వారా మట్టి కొట్టుకురాకుండా చేయడం – మరింత వెడల్పు కాకుండా చేయడం.

3. అనుకూల ప్రదేశాలలో – చెఱువులు నిర్మించడం.

4. చిన్న చిన్న అడ్డుకట్టల నిర్మాణం.

5. భూమి అభివృద్ధి కార్యక్రమాలు.

మేము మొదటి దశలో తయారు చేసిన ప్రకారం అంచనా ఖర్చు సుమారు కోటి రూపాయలు అవుతుంది. ఈ పథకాన్ని దీర్ఘకాలికంగా అమలుపరిస్తే 3,897 హెక్టార్ల భూమి సాగులోనికి రావడం జరుగుతుంది.

ప్రపోజల్ ను DANIDA/CAPART సంస్థకు మంజూరు కొరకు సమర్పించనైనది. అయితే మొత్తం సొమ్ము DANIDA నుండి వీలుకాకపోవచ్చు. అట్టి పరిస్థితులలో ఈ సమగ్రాభివృద్ధి పథకం అమలులో ITDA/DRDA మరియు ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుండి నిధులు సమకూర్చుకోవాలని ఆశించుచున్నాము. ఇప్పటికే ITDA, P. O. వారు చొరవతో మంచి ప్రోత్సాహమిచ్చి సామాజిక అడవుల పెంపకానికి (నర్సరీలు) తమ ఆమోదాన్ని తెలియజేశారు, మిగతా కార్యక్రమాలపై వివరంగా కొంతవరకు చర్చించడం జరిగింది.

— గిరిజన సంఘటిత

పది బావులు తవ్వించడం కంటె ఒక చెరువు తవ్వించడం ఉత్తమం.

పది చెరువులు తవ్వించడం ఒక సరస్సును నిర్మించనంత ఉత్తమం.

పది సరస్సులుండడం ఒక ప్రయోజకుడైన కొడుకును కన్నంత లాభం.

ఒక చెట్టు నాటడం అటువంటి పదిమంది కొడుకులను కన్నంత భాగ్యం. — మత్స్యపురాణం

2)

10-5-1931 న మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామ గిరిజనుడు

# పూసర్ల బాలేశు 'గవర్నమెంటు వారిమీద మోపిన నేరముల' - II

గతించిన సంగతులు శ్రీ గవర్నమెంటు వారితో మనవి చేయు చున్నాను, కారము తమ్మయ్య, దారబందాల చంద్రయ్య పితూరీలో మనుష్యులను నరికి చంపడమున్నూ, సంసారికొంపలు దోచుకొని పాడుచేయడమున్నూ, వూర్లలో ఉండకుండ ప్రజలందరికి అడవులకు తోలివేయడమున్నూ చూచి మనుష్యుల ప్రాణములు తీసుకొనుటకు యీ దండువారికి అధికారమున్నదా అని విచారించగా ప్రాణము తీసుకొనుటకు శ్రీ గవర్నమెంటు వారికిన్నీ అధికారము లేదని తెలుసుకుంటిని.

అల్లూరి శ్రీరామరాజుగారిని పట్టుకొనుటను గురించి చిత్తగించండి!

సీ. రాజుగారిని బట్ట రానుపోనూలోను మద్య మద్య ప్రజలకు
చాలా రద్దు కలిగ

సప్లాయికోసమై చాలమందీ ప్రజల తిట్టుచు కొట్టుచు తీసుకెళ్ళి
చెయ్యరానీ పనులు చెయ్యించి మొయ్యించి -
ప్రజలను కష్టపెట్టిరె కాని

ఫలమేమియున్నది - పరికయింపా
అయ్యయ్యొ ప్రజలకు ఆయాశములు బొంది ....
ఇండ్ల రాగానె కొందరు చచ్చిరి ...
విశ్వరెడ్డికి చెయ్యి విరుగగొట్టిరి గాని వారెవ్వానికి
బాగు చేచినారూ

ఎఱ్ఱ వెంకన్నటా పలిమితో ప్రజలకూ ప్రేమలేకను గొట్టై
పెంకెబోతూ

ముఠాదార్ల మనసబు మృదువైన పెద్దల మరియాద లన్నియు
మంటగలిసె

ముఠాదార్లకే ఇంత ముప్పు తిప్పలు పెడితే -
ప్రజలకు దిక్కెవరు ప్రేమజూపా

కులములలో లేనట్టి గురుతప్పు గొట్టేటి
చెప్పుతో కొట్టేరి చెడ్డవాండ్లు

ఆడువాళ్ళకు పడుక కంపుండని అడుగగా
భయపడి పారిరి పట్లు విడచి

పారిపోయినవారి వెంబడించి పోయీ పట్టుకొని
కట్టి కొట్టియూ బాధపెట్టి

పైంటకుప్పలో పెద్దెండ నుంచిరటయా

సెలయేరులో అడవిదున్నలు నీళ్ళను కలచివేస్తూ విహరించనీ
చెట్లనీడన పచ్చిక నెమరువేస్తూ - లేళ్ళమందను విశ్రమించనీ
నీటి ఒడ్డున తుంగమొవ్వులను పీకేస్తూ అడవి పందులను మైమరచిపోనీ

— అభిజ్ఞాన శాకుంతలంలో, కాళిదాసు

# తాండవ దాని చెరువులు

కొండప్రాంతాలలో బొడ్డేరు అని పిలవబడే తాండవనది విశాఖ జిల్లా గూడెం ఏజెన్సీలో బొయింతి రిజర్వ్ ఫారెస్టులోని కళింగ కొండలో పుడుతుంది. దానిలో 1) సాపెగడ్డకాలవ, 2) పెదగెడ్డ లంక. 3) దారగడ్డ, 4) చిట్టంపాడుగడ్డ, 5) గొర్రిగడ్డ, 6) అడ్డాకుల గడ్డ, 7) సరుగుడుగడ్డ కాలువలు కలుస్తాయి. కోటఉరుట్ల, నాతవరం, నర్సీపట్నం, పాయకరావుపేట మండలాలలోని 44,000 వేల ఎకరాలు తాండవ ఆయకట్టు కిందికి వస్తాయి. తాండవనది పెంటకోట గ్రామం దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది.

ప్రస్తుతం తాండవ రిజర్వాయర్ కట్టిన ప్రదేశం తగినదని కాదని అందువల్లనే ముందు ఉద్దేశించినట్లు 4,400 టి. ఎమ్. సి. నీరు నిండటంలేదు. 51,465 ఎకరాలు తడపడంలేదు అనే అభిప్రాయం ప్రజలలో ఉంది.

తాండవకు ప్రస్తుతం కట్టిన రిజర్వాయర్ కు ఎగువన అడ్డాకులగడ్డ కలుస్తుంది. అక్కడ రేఖవానిపాలెం దగ్గర ఆనకట్ట కట్టినట్లయితే ఎక్కువ ఆయకట్టు సాగులోనికి వచ్చేదని కూడా ప్రజలంటున్నారు.

రిజర్వాయర్ కింద, కాలవలకింద 12 గ్రామాల 4,621 ఎకరాల పొలం మునిగిపోయింది. నిర్వాసితుల గూర్చిన అధ్యయనం ఏదీ జరిగినట్లు కనిపించదు.

దిగువ తాండవ బేసిన్‌లో జగన్నాధరాజు చెరువు, బాపిరాజు చెరువు, కనుములు చెరువు, పాయకరాయనింగారి చెరువు, బాపన్న చెరువు, గోపాలరాజు చెరువు, తమ్మయ్య చెరువు, పెద్దచెరువు,

పుట్టలమ్మ చెరువు, రామభద్రరాజు చెరువు, పద్మనాభరాజు చెరువు, పాయకరాయనింగారి చెరువు, కోమటి చెరువు, వెంకటపతిరాజు చెరువు, ఏదులు చెరువు ఇలా 36 చెరువు లున్నాయి. ఇదికాక గోపాలపట్నం చెరువు ఒకటి ఉన్నది. అది చాలా పెద్ద చెరువు.

ఈ చెరువులన్నీ పూడికపడి, తూటికూడ పెరిగి, ముంపుడు పట్టాల పేరిట ప్రజల ఆక్రమణలు పెరిగి రోజుకు రోజుకు వీటి ఉపయోగం తగ్గిపోతున్నది. వరదలు పొంగడంతో చెరువులు మరింత దెబ్బ తింటున్నాయి.

ప్రభుత్వం వసూలు చేస్తున్న శిస్తులో కేవలం **12.7** శాతం మాత్రమే చెరువుల నిర్వహణకు ఖర్చవుతున్నది. 4.3 శాతం పి. డబ్ల్యు. డి. సిబ్బంది జీతాలకు 10.8 శాతం ప్రయాణ ఖర్చులకు ఖర్చవుతున్నాయి.

—ఐ డి పి యస్ నివేదిక నుండి

నరికేవాడికి కూడా నీడనిచ్చే ప్రేమమూర్తి చెట్టు.

— గౌతమ బుద్ధుడు

# ఏలేరు ప్రాజెక్టు చరిత్ర

ఏలేరు జలాశయ పథకము ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరము సమీపమున ఏలేరు నదిపై నిర్మింపబడుతున్న ఒక భారీ నీటి పారుదల పథకము. ఈ పథకం యొక్క ముఖ్యోద్దేశము ప్రస్తుతము సాగుబడిలో వున్న వర్షాధారపు ఆయకట్టును స్థిరపరచుటకు, కొత్తగా లక్షా నలభై వేల ఎకరముల భూమిని సాగుబడిలోనికి తెచ్చుట, విశాఖపట్నంలోని ఉక్కు కర్మాగారము, తదితర కర్మాగారములకు మంచినీటి సరఫరా చేయుట. ఈ ప్రాంతములోని పంచదార కర్మాగారముల అవసరములు తీర్చుటకు 33 వేల ఎకరముల వరి పొలములను చెరకు తోటలుగా మార్చుటకు కూడా ఈ పథకము ఉద్దేశింప బడినది.

విశాఖపట్టణం జిల్లా చింతపల్లి తాలూకాలోని సంబరకొండ ఏలేరు నదియొక్క జన్మస్థానము. ఈ నది పరీవాహక ప్రాంతము ఆంధ్రప్రదేశ్ లోని సుమారు 1941 చ. కి. మీ. (188 చ. మైళ్లు) వరకూ విస్తరించి యున్నది. ఈ ఆయకట్టకు ఉత్తరమున సీలేరు ఆయకట్టు, తూర్పున తాండవ, పంపా ఆయకట్టలు, దక్షిణమున, పశ్చిమాన గోదావరి దిగువ ఆయకట్టలు ఉన్నవి. విశాఖపట్టణము జిల్లాలోని చింతపల్లి తాలూకా, తూ. గో. జిల్లాలోని ఎల్లవరము, పెద్దాపురము. కాకినాడ తాలూకాలు మొత్తము, ప్రత్తిపాడు, పిఠాపురం, చోడవరం. రాజమండ్రి తాలూకాలలోని కొంత భాగమునకు ఈ నదియొక్క ఆయకట్ట విస్తరింపబడినది.

ఈ నదియొక్క పొడవు దాని జన్మస్థానము నుండి బంగాళా ఖాతములో కలియు వరకు 128 కి. మీ. (80 మైళ్ళు).

ప్రణాళికోద్దేశము :

ఏలేరు నది క్రింద సాగులోవున్న పంట భూములు ముప్పై సంవత్సరముల క్రింద మాజీ సంస్థానముల నుండి ప్రభుత్వాధీనము లోనికి తేబడినవి. ఈ ఆయకట్టు ఏలేరు, గొర్రిఖండి, సవర అని 3 విభాగములుగా ఉన్నది. ఈ ఆయకట్టులో 368 కాలువలు, 64 చెరువులు వున్నవి. వీటివలన సుమారు లక్ష ఎకరముల భూమి సాగగుచున్నది శ్రీ కంచి రామన్న పంతులుగారి డైరీ ప్రకారము ఆ కాలంలో ఈ ఆయకట్టులోని భూములు కాలువల ద్వారా, పంతుల వారి పద్ధతులతో, అవసరమైనచోట్ల అడ్డకట్టలు నిర్మించి సేద్యము చేయుట జరుగుచున్నది. ఏలేరు నదికి నీరు కేవలము వర్షముల వలననే వచ్చుచుండుటవలన నీరు నదిలో ఎక్కువగా ప్రవహించు నపుడు నీటి పంపకము అసమానముగను, వర్షములు లేనపుడు నీటికి ఎద్దడిగాను వుండును. అందువలన ఈ ఆయకట్ట భూములకు క్రమ పద్ధతిలో నీరు సరఫరా చేయుటకు ఒక జలాశయము ఎంతైననూ ఆవశ్యకమై యున్నది. ఈ పథకము క్రింద ఏలేశ్వరము వద్ద ఇరువది నాలుగు వేల మిలియన్ల ఘనపుటగుడుల పరిమాణము గల జలాశయము ఏలేరు నదిపై నిర్మింపబడును.

ఈ పథకముయొక్క ముఖ్య ఉద్దేశములు :

1. విశాఖపట్టణంలోని ఉక్కు కర్మాగారమునకు పోలవరం బరాజు నుండి నీరు అందునంతవరకు నీటి సరఫరా.

2. ప్రస్తుతము సాగుబడిలోవున్న వర్షాధారపు సుమారు 60 వేల ఎకరముల ఆయకట్టను స్థిరపరచుట.

3. ఏలేరు నదికి కుడివైపున పదివేల ఎకరముల భూమిని, ఎడమ వైపున ఏలేరు, పోలవరము కాలువలమధ్య లక్షా ముప్ఫైవేల ఎకరముల భూమిని అదనముగా సాగులోనికి తెచ్చుట.

ఈ పథకములోని ముఖ్య ప్రతిపాదనలు :

1. ఇరువది నాలుగువేల మిలియన్ల ఘనపుటడుగుల పరిమాణం గల జలాశయ నిర్మాణం.
2. 118.43 కి. మీ. వరకూ ఏలేరు ఎడమ కాలువ త్రవ్వకం.
3. విశాఖపట్టణం ఉక్కు కర్మాగార సమీపమున గల కణితి చెరువు వరకూ కాలువల త్రవ్వకం.
4. ఏలేరు ఆయకట్టులోని నలభైవేల ఎకరముల భూమిని సాగు పరచుట కొఱకు సామర్లకోట కాలువను అభివృద్ధిపరచి పొడిగించుట.

ఆర్థిక వివరాలు :

భూమి సేకరణ :- జలాశయ నిర్మాణము, కాలువల త్రవ్వకము నిమిత్తము 17,274.18 ఎకరముల భూమి సేకరించవలసి యున్నది. ఈ మొత్తము సేకరించవలసిన భూమిలో 4756.20 ఎకరములు ప్రభుత్వము వారిది. 8749 ఎకరముల భూమి ప్రయివేటు వ్యక్తులది. మరియు 3768.62 ఎకరముల భూమి అడవి ప్రాంతములో కలదు. ఇంతవరకు 5260 ఎకరముల భూమి పనుల నిమిత్తమై స్వాధీనపరచబడినది.

ఈ కార్యాలయ పరిధిలో భూమి సేకరణ మొత్తం విలువ సుమారు రు. 13.00 కోట్లు. ఇంతవరకు భూమి సేకరణ కొఱకై రు. 6.30 కోట్లు విడుదల చేయడమైనది.

ఈ కార్యాలయ పరిధిలో ఇంతవరకు రు. 31.83 కోట్లు ఈ పథకం క్రింద పనులు మొదలైన వాటికి ఖర్చు చేయబడినది.

ఏలేరు జలాశయ పథకం అనుకున్న వ్యవధిలో పూర్తి కావలె నన్న సంవత్సరమునకు రు. 15.00 కోట్లు సమకూర్చవలిసి యున్నది.

ఈ పథకమువలన ప్రస్తుతము సాగులోనున్న వర్షాధారపు ఆయకట్టు స్థిరపరచుటయేకాక, లక్షా నలభై వేల ఎకరముల భూమి అదనముగా సస్యశ్యామలము కావింపబడును.

— ప్రభుత్వ ప్రచురణ నుండి

# వాళ్ళ నష్టానికి తగిన పరిహారం వుందా?

## ఏలేరు ప్రాజెక్టు

ఏజన్సీ ప్రాంతం అయివుండి అక్కడ నాలుగు చక్రాల వాహనాల రాకపోకలు లేని పక్షంలో, ఆ ప్రాంతంలో వున్న ఇంటి విలువపై 40 శాతం అదనంగా కలిపి చెల్లించాలి. అలాగే ఏజన్సీ ప్రాంతానికి 16 కిలోమీటర్ల పరిధిలో వున్న ఇళ్ళపై 15 శాతం అదనంగా ఇవ్వాలి. కాని ఇరిగేషన్ అధికారులు నష్టపరిహారం లెక్క కట్టినపుడు ఈ శాతం కలిపినట్లు దాఖలాలు లేవు.

ఏది ఏమయినా మొత్తం మీద ఇరిగేషన్ వారు వారి బాణీలో లెక్కలు తేల్చి రెవిన్యూశాఖకు అప్పగించారు. ఓ ఆరు నెలలు గడిచాక రెవిన్యూ అధికారులకు, ఇరిగేషన్ వారి లెక్కల మీద అను మానం వచ్చింది. తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్

ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు మళ్ళీ ఈ ప్రాంతాలకు వచ్చారు. "మీ ఇల్లు ఎంత ఖరీదు చేస్తుంది?" అని ఇల్లుగల వారినే అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత రెవిన్యూ అధికారులు తమ అనుమానాలు నివృత్తి చేసుకోవడం కోసం ఎ. పి. హౌసింగ్ బోర్డు వారిని సంప్రతించారు. మొత్తంమీద ఎలా అయితే నేం ఇరిగేషన్ వారి లెక్కలకు అభ్యంతరం చెప్పినారు. తగ్గించి లెక్కకట్టిన విలువలో 60 శాతం నుంచి 70 శాతం చెల్లించారు. లక్కవరంలో అయితే 13 ఇళ్ళవారికి చెల్లించనే లేదు.

ఇదిలావుంటే వీరిని ఆ ప్రాంతంనుంచి తరలించడానికి కూడా రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల మధ్య చిక్కులు ఏర్పడుతున్నాయి. జూన్ 88 నాటికే అసలు విశాఖ ఉక్కుకు నీరు ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన విషయం మళ్ళీ డిసెంబరు నెలకు వాయిదా వేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. అందుచేత వీటిని వేరే చోటికి తరలించమని ఆదేశాలు వచ్చాయి. కాని రెవిన్యూ శాఖవారు వీరందరికీ ఇళ్ళస్థలాలు చూపించడమే పూర్తి కాలేదు. వీరిలో ఎక్కువ మందికి ఏలేశ్వరంలో చూపిస్తున్నారు. ఇక్కడ కొత్త ఇళ్ళ స్థలాల విషయంలో కూడా ఏలేరు ముంపు బాధితులు మళ్ళీ నష్టపోతున్నారు. వీరికి చూపించిన స్థలాన్ని, విలువను, ఖాళీ చేసిన స్థలం విలువను లెక్కలు కట్టి, కొత్త స్థలం విలువ ఎక్కువ వుంటే ఆ తేడాను బాధితుల ఇళ్ళకిచ్చే నష్టపరిహారంలో నుంచి మినహాయిస్తున్నారు. అదికాక వర్షం వస్తే మునిగిపోయే పల్లపు ప్రాంతాలలో వీరికి స్థలాలిస్తున్నారు.

ఒకే ఒక్క రెవిన్యూ సిబ్బంది అందరికీ స్థలాలివ్వడం పూర్తి కాకముందే వీరిని ఖాళీ చేయించమంటే ఎక్కడికి ఖాళీ చేయించాలి. నిజానికి వీరు ఖాళీ చేయించక్కరలేకుండా ముంపు భయంతో ఖాళీ

చేస్తున్నారు. లక్కవరం శివారు చేదుపాకలు గ్రామంలో వుండే సుమారు 50 కుటుంబాలు ఇప్పటికే ఎవరూ చెప్పనవసరం లేకుండా, ఈ ముంపు భయానికి ఖాళీ చేస్తున్నారు.

కోట్లాది రూపాయిలతో ప్రాజెక్టులు నిర్మిస్తున్న ప్రభుత్వాలు ఈ మూడు వేల కుటుంబాలకు చెందిన పదివేల జీవితాలకు సరయిన నష్టపరిహారం చెల్లించడానికి ఎందుకు చేతులు రావడం లేదో అర్థం కావడం లేదు. అసలు వీరికి ఎంత చెల్లించినా ఎప్పటికీ పూర్తిగా నష్టాన్ని భర్తీ చేయడం కష్టం. ప్రభుత్వం ఫ్యాక్టరీలు కట్టడం కోసం, ప్రాజెక్టులు పెట్టడంకోసం వీరిజీవితాన్ని అస్తవ్యస్తంచేసి వారికి డబ్బులు ఇవ్వడం దగ్గర ఇంతగా వెనకాడ్డాన్ని పలువురు విమర్శిస్తున్నారు.

సరిగ్గా ఇలాగే....

ఇదే జిల్లాలోని ఏజన్సీ ప్రాంతంలో 'సామంతుల'నే గిరిజనుల దుస్థితికి ఇలాంటి పరిస్థితులే కారణం. ఒరిస్సా జిల్లాలో ఒక ప్రాజెక్టు కట్టడంవల్ల ఆ ప్రాంతంలో వున్న సుమారు 10 వేల మంది గిరిజనులకు స్వల్ప నష్ట పరిహారమిచ్చి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ చేయించింది. వీరు అడవి వాతావరణానికే అలవాటు పడినవారు కావడంతో మళ్ళీ ఆంధ్రప్రదేశ్ సరిహద్దులకు వలస వచ్చి ఇక్కడే వుండిపోయారు. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరు అడవులు నరికి పోడు వ్యవసాయం చేస్తున్నారని, వీరిని రాష్ట్ర బహిష్కరణ చేయాలని ఒక దశలో ప్రయత్నించింది కూడా. అలాగే సుమారు 5 ఏళ్ళ క్రితం శ్రీ వసంత రావు దాదా పాటిల్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా వుండగా బొంబాయి ఓడ రేవును ఆధునీకరించే కార్యక్రమం తలపెట్టినప్పుడు బొంబాయి శివారులో వున్న కార్మికుల ఇళ్ళను ఖాళీ చేయించారు... అయితే అందుకు నష్ట పరిహారం ఇస్తామంటే ఆ కార్మికులు తిరస్క-

రించారు. "మీ రెంత నష్ట పరిహారం చెల్లించినా మాకిప్పుడు బొంబాయిలో నిలువ నీడ కూడా దొరకదు. కాబట్టి మాకు ఇళ్ళు కట్టి ఇవ్వండి" అని ఆందోళన చేశారు. అయితే శ్రీ పాటిల్ అది తమ చేతుల్లో లేదని, ఈ ఓడరేవు ఆధునీకరణకు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం చేస్తుంది. కాబట్టి దాని అనుమతి లేకుండా తాము చేయలేమని చెప్పారు.

ఎంతో కాలం ఒక ప్రాంతంలో స్థిరపడి, ఆ ప్రాంతంలో వుండే వనరుల కనువుగా వృత్తిని ఎంపిక చేసుకొని జీవిస్తూ వున్న వారిని వేరొక చోటికి ఒక్కసారిగా తరలిస్తే వారి జీవన వ్యాపారమే కుంటు పడుతుంది. అందుకే వీరికెంత నష్ట పరిహారం ఇచ్చినా నష్టం లేదని ఆ ప్రాంతానికి చెందిన ఒక రైతు నాయకుడు వ్యాఖ్యానించాడు.

— స్పాట్ న్యూస్, రాజమండ్రి.

పశువుల మేత దొరకడం కష్టమౌతున్న కొద్దీ. కరవు పరిస్థితు లను తట్టుకోగలమని మేకలు పెంచుకోడం వైపు మొగ్గుతారు. రాజస్థాన్‌లో 1951 లో మొత్తం పశువుల సంఖ్యలో సగం మేకలు 1983లో ప్రతి పది ఇతర పశువులకు 14 మేకలున్నాయి.

రివైట్ ముమ్మర కార్యాచరణ ప్రణాళిక పథకంలో

# కొందరు ప్రాజెక్టు అధికారుల అభ్యర్థనలు - చర్చలు

**11-12వ తేదీలు ఏప్రిల్ 1990** సచివాలయం, హైదరాబాదు.

1. గిరిజనాభివృద్ధి సంస్థలు నిర్మించిన రోడ్లు, చెక్ డామ్‌లు - ఇతర నీటి వనరులు - భవనాలు వీటి నిర్వహణ వ్యయానికి కేటాయింపులు లేవు. అందువల్ల వాటి పరిస్థితి నానాటికి దిగజారుతున్నది. ప్రణాళికా రచనకు(ప్లానింగ్)సంబంధించిన ప్రభుత్వ కార్యదర్శి - 9 ఫైనాన్స్ సంఘం ప్రతిపాదనల్లో ఆర్. ఈ బి., పి.డబ్ల్యు.డి. మొదలైన శాఖల కిచ్చినట్లే నిర్వహణ వ్యయం సమకూర్చబడుతుందని చెప్పారు. (ఇంతవరకు ఏమీ లేదు)

2. సెక్రటరీ (ప్లానింగ్) - గిరిజన ప్రాంతాలకున్న సిబ్బంది సామర్థ్యం దృష్టిలో ఉంచుకుని అంచనా/ఖర్చు, వాస్తవాలకు అనుసరణంగా రూపొందించమని చెప్పారు.

3. ముమ్మర కార్యాచరణ ప్రణాళిక కింద రోడ్ల నిర్మాణం బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ వారికి అప్పగించాలని భావించారు. గిరిజన కాంట్రాక్టర్లకు అప్పగించాలనే సూచనను చివరకు అంగీకరించారు.

4. మండలాభివృద్ధి అధికారుల ఖాళీలు నింపాలి.

5. బోర్ బావుల మరమ్మత్తులో గిరిజన యువకులకు శిక్షణ ఇప్పించడానికి - పంచాయతీరాజ్ కార్యదర్శి అంగీకరించారు.

షెడ్యూల్డు తెగలకు కేటాయించిన 6 శాతం నిధులు ఖర్చు కాని పక్షంలో పంచాయతీరాజ్ సంస్థలు ఆ నిధులను ఐ. టి. డి. ఎకు మళ్లించాలని.—

6. బొగ్గు గనులనుండి వచ్చే పన్నులలో తగినంత భాగం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించాలని ప్రాజెక్టు అధికారులు కోరారు. ఈ విషయం పరిశ్రమల శాఖతో మాట్లాడతానని గిరిజన సంక్షేమ కమీషనర్ చెప్పారు. ప్రస్తుతం ఈ పన్నులో వాటా గిరిజనులకు ఏమాత్రం ఉపయోగపడని కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు. (దీనిమీద తరువాత చెన్నారెడ్డిగారు ఏదో పథకం ప్రకటించినట్లు పత్రికలలో వచ్చింది.)

7. జిల్లా వైద్యాధికారి (గిరిజన) పనులను సమీక్షించడానికి తగిన సూచనలతో ఒక ప్రతిపాదన పంపమని ప్రాజెక్టు అధికారులను కోరారు.

8. వైద్యశాఖ తన వాహనాలను వెంటనే మరమ్మతులు చేయించి ఎప్పుడూ సిద్ధంగ ఉంచాలని కోరారు.

9. 5-10 ఎకరాలలోగా మాత్రమే రిజర్వ్ ఫారెస్ట్ మునిగే విధంగా నీటి పారుదల పథకాలు రూపొందించుకోమని, రిజర్వ్ ఫారెస్ట్ గుండా కొత్త రోడ్లకోసం పట్టుపట్టవద్దని – ఉన్న రోడ్లనే మెరుగు పరుచుకోమని, వన్యజంతువులవల్ల ప్రమాదాలకు గురయ్యే వారికి పరిహారం ఇచ్చే అధికారం జిల్లా అటవీశాఖ అధికారికి ఇచ్చామని అటవీశాఖ తెలిపింది.

10. ఏజన్సీ విద్యాధికారిపాత్ర స్పష్టంగా నిర్వచిస్తూ ఆదేశాలిస్తామని ఇకముందు ఏకోపాధ్యాయ పాఠశాలలు ప్రారంభించవద్దని, విద్యాశాఖ డైరెక్టర్ చెప్పారు.

* భూబదలాయింపు చట్టానికి విరుద్ధం కాకుండా ఉన్న భూములు గిరిజనేతరులు అమ్ముకోదలిస్తే ఎకరం రు. 10,000 లకు కొని గిరిజన కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున 1200 కుటుంబాలకు పంచిపెట్టడానికి 1990-91లో 80 లక్షలు, 1991-92లో రు. 160 లక్షలు కేటాయించారు.

ఈ పథకంలో ఉపాధికల్పన అవకాశాలను అంటే పనితనాలను ప్రతివిభాగం కింద ప్రత్యేకంగా చూపింది.

| | ఉద్దేశించిన మొత్తం | | పనిదినాలు | |
|---|---|---|---|---|
| | 1990-91 | 1991-92 | 1990-91 | 1991-92 |
| 1. రోడ్లు వేయడం | 685.47 | 1250.59 | 26.42 పనిదినాలు | 50.02 పనిదినాలు |
| 2. చిన్నతరహా నీరపారుదల | 937.57 | 1693.51 | 37.50 పనిదినాలు | 67.74 పనిదినాలు |
| 3. తాగునీటి సౌకర్యం | 183.40 | 340.60 | 1.21 పనిదినాలు | 2.27 పనిదినాలు |
| 4. జి.సి.సి-ద్వారా ఋణసౌకర్యం | 12.50 | 12.50 | 1250 | 1250 |
| 5. ప్రీ ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్లు 5 | 37.50 | 19.00 | 50 | .... |
| 6. గిరిజన కాంట్రాక్టర్లకు సహాయం | 0.58 | 1.15 | 7 | 19 |
| 7. గిరిజనేతరుల భూమిని సేకరించి భూమిలేని గిరిజనులకు పంచడం | 80.00 | 160.00 | 800 | 1600 |
| 8. అటవీ ఫలసాయం పెంపకం | 20.00 | 40.00 | 200 | 400 |
| 9. బాలవాడీల స్థాపన | 201.00 | 403.87 | 2090 | 4180 |

* కానీ రోజు కూలీ రేటు నిర్ణయించుకునే బాధ్యతను మాత్రం ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నక్సలైట్లకు అప్పగించింది.

—o—

# గిరిజన చైతన్యం

"బాబూ గేదెలకు అప్పులిస్తున్నారట"

"లేదు"

"పోనీ సైకిలు షాపు పెట్టుకుంటాను అప్పు ఇప్పించండి."

"సైకిలు రిపేరింగ్ వచ్చునా?"

"రాదు! పోనీ మాకు పంచమని డబ్బు లొచ్చాయట అవి ఇప్పించండి."

"ఆ డబ్బుతో ఏం చేస్తావ్?"

"పోనీ ఎక్కడయినా ఉద్యోగం వేయించండి."

"ఇలా ఉంటాయి మా ఆఫీసుకు వచ్చేవారి అభ్యర్థనలు" గిరిజనులు అడవులలో జీవించేవారు. అడవులు నశించాయి." తిరిగి మొక్కలు పెంచి అడవులను తయారు చేద్దామని ప్రవేశపెట్టినా గిరిజనులు మేం పంచుతున్న బియ్యం కోసం మొక్కలను నాటారు. మా ఆశయం అలా దెబ్బతింది.

ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజల పాత్ర కొరవడుతుందనే వాస్తవాన్ని పదే పదే చెప్పటం బావుండదు. ప్రజలకు ఏది కావాలో ప్రభుత్వానికి తెలియదు. ప్రభుత్వం ప్రజలకివి కావాలేమో నని పరకాయ ప్రవేశం చేసి ఇస్తుంది. ప్రజలు వీటిని అంగీకరిస్తున్నారు. ఈ పొరపాటు కొనసాగకుండా ఆపేందుకు ప్రజలకు (గిరిజనులకు) ఏవి కావాలో నిర్ణయించుకుని వాటినే ప్రభుత్వం నుండి పొందే ఆశయంతో, చింతూరు మండల గిరిజనులు ఒక సమాఖ్యగా ఏర్పడ్డారు. ఈ సమాఖ్య ప్రారంభోత్సవం ది. 13-9-88 న పాల్వంచ ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎ. విద్యాసాగర్ చేసారు.

శ్రీ విద్యాసాగర్‌గారు మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం ఇంత ఖర్చు చేసింది గానీ పేదరికం అలానే ఉంది. ప్రజలు తమకు ఏవి కావాలో స్పష్టంగా నిర్ధారణ చేసుకోనకనే ప్రభుత్వం ఏవి ఇస్తే వాటిని తీసుకుందాం అని భావిస్తున్నారు. సరైన అవగాహన కొరవడినందున ప్రణాళికలు ఓటమి పొందుతున్నాయి. కోట్ల రూపాయలను ప్రభుత్వం ఇస్తుందని తెలుసుకొని వస్తుంటారు. ప్రజలు మా కాగ్యాలయాలకు. కానీ వాటిని ఏవిధంగా ఉపయోగించాలి? ఏపనిలో పెడితే వాటి వలన ప్రయోజనం ఉంటుంది? మనకు ఎటువంటి పనులంటే ఆసక్తి ఉంది? మన అవసరాలు ఏమిటి? అని ఊహించరు.

సక్రమమైన రీతిలో ప్రజలు చర్చలు జరిపి, అవసరాలను గుర్తించి మాకు ఇవి కావాలి అని ప్రభుత్వానికి తెలియజేస్తే ఆ పనులు సక్రమంగా జరుగుతాయి. అలా కాకుండా, ఎవరో ప్రభుత్వం డబ్బులు పంచుతుంది వెళ్ళి తెచ్చుకోండి అని ప్రేరేపిస్తే వచ్చే ప్రజలు వేసే ప్రశ్నలు నేను మొదట్లో చెప్పిన విధంగా ఉంటాయి అన్నారు.

* * * * *

ప్రపంచంలో వంద కోట్లమంది జనానికి పొయ్యిలోకి పుల్లలు దొరకడం కష్టంగా ఉంది. మరో వంద కోట్లమందికి ఇంధనావసరాలు తీరడం లేదు. భారతదేశంలో 300 మిలియన్ల క్యూబిక్ మీటర్ల పుల్లలు సంవత్సరానికి ఖర్చవుతుంది. రాగల సంవత్సరాలలో ఇది ఇంకా రెట్టింపవుతుంది.

4)

భూగర్భ సంపద పట్టిక నెం. 9.3

# ఖనిజములపై మరియు క్వారీలపై వచ్చిన రెవిన్యూ 1987 - 88

ఖమ్మం జిల్లా.

| వ. నెం. | ఖనిజం పేరు | దొరుకు స్థలం మండలం | మొత్తం ఖనిజం (మె.టన్నులలో) | సం॥లో వెలికి తీసినవి టన్నులలో |
|---|---|---|---|---|
| 1. | బొగ్గు | ఇల్లందు, సింగరేణి, కొత్త గూడెం, మణుగూరు, చర్ల | | 5107357.500 |
| 2. | ముగ్గురాయి | గార్ల, ఖమ్మం(అర్బన్), ఖమ్మం (రూరల్) | | 3737.000 |
| 3. | కాల్సైటు | కొత్తగూడెం | | .... |
| 4. | మెరుగుమట్టి | చింతూరు, భద్రాచలం | | 200.000 |
| 5. | ఇసుక | కొత్తగూడెం | | 42612.000 |
| 6. | అభ్రకము | కల్లూరు | | 33.?46 |
| 7. | ఇనుప ఖనిజం | బయ్యారం, నేలకొండపల్లి | | 22528.000 |
| 8. | కొరండమ్ | వైరా, కొణిజర్ల, సత్తుపల్లి. చింతూరు | | 0.350 |
| 9. | గార్నెటు | కొత్తగూడెం, పాల్వంచ, చింతూరు, సత్తుపల్లి | | 110.895 |
| 10. | పలుగురాయి | ఖమ్మం(రూరల్), కల్లూరు, ఎర్రుపాలెం, కొత్తగూడెం, చింతూరు | | 8634.695 |
| 11. | బలపపు రాయి | ఇల్లందు | | 150.000 |
| 12. | ఎర్రసుద | కొత్తగూడెం | | .... |
| 13. | సున్నపురాయి | చర్ల | | 150.000 |

| | | | |
|---|---|---|---|
| 14. | ఎర్రసుద్ద | సత్తుపల్లి | ... |
| 15. | రాగి | కొత్తగూడెం | 71,835 |
| 16. | డోలమైటు | ఇల్లందు | ... |
| 17. | ఉంగరపురాయి | సత్తుపల్లి | ... |
| 18 | క్రోమ్ ఖనిజం | ఏన్కూరు | 403.500 |

## ఖనిజలముపై రాబడి 1987 - 88

| వ.నెం. | వివరం | డిమాండు | వసూలు | మిగిలినవి |
|---|---|---|---|---|
| 1. | మేజర్ ఖనిజములు | 12,81,96,650-77 | 10,27,84,943-95 | 2,54,11,706-82 |
| 2. | మైనర్ ఖనిజములు | 12,38,125-02 | 10,33.448-10 | 2,04.676-92 |
| | మొత్తం (లక్షలలో) | 1294-35 | 1038-18 | 256-17 |

ఆధిరము : సహాయ సంచాలకులు గను, మరియు భూగర్భశాఖ, ఖమ్మం.

* 11, 12ఏప్రిల్ 1990న సచివాలయంలో జరిగిన ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో, ప్రాజెక్టు అధికారులు గిరిజన ప్రాంతాల నుండి ఖనిజాలమీాద (ముఖ్యంగా బొగ్గు) రాబడిలో తగినంతవాటా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని - ప్రస్తుతం ఆ సొమ్ము వినియోగిస్తున్న తీరు గిరిజనుల కేవిధంగాను లాభించడం లేదని ఆక్షేపించారు. ఈ విషయం పరిశ్రమలశాఖ కార్యదర్శితో మాటాడతానని గిరిజన సంక్షేమ కమీాషనర్ సమాధాన మిచ్చారు. ఈ నిధులలో 40,000 మంది గిరిజనుల అభివృద్ధికి పథకం తయారు చేయమని అప్పటి ముఖ్యమంత్రి చెప్పారు—

తరువాత ఏమైంది

—o—

# పోడు నివారణ పథకంలో "శక్తి" పాత్ర

1985 ఏప్రియల్‌లో పై పథకం ప్రస్తావన తెచ్చినప్పుడు ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ మనోహర్ ప్రసాద్‌గారితో కాకవాడ ప్రాంతాన్ని రెండుసార్లు పర్యటించడం జరిగింది ఆ ప్రాంతంలో గిరిజన యువకులంతా శివరామకృష్ణ పనిచేసిన గెద్దాడ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివారు ఆ ఉత్సాహంతో ఈ కార్యక్రమం ప్రారంభించిన వెంటనే రెండు రోజులలో గుర్తించిన 13 గ్రామాల్లోని 573 కుటుంబాలకు గునపాలు, పారలు సరఫరా చేసాము. కాకవాడలో రెండు లక్షల జీడిమామిడి నర్సరీ పెంచాము, రాజకీయ నాయకులు అండతో కొత్తగా పెట్టిన సారా దుకాణాన్ని మూయించేదాకా గిరిజన యువకులు అరెస్ట్ అయినప్పటికీ జడవకుండా పట్టుపట్టారు. ఈ యువకులంతా ప్రతిఫలాపేక్షలేకుండా గ్రామాలన్నిట తిరిగి కార్యక్రమాన్ని ఉత్సాహపరుస్తూ చైతన్యపరిచారు. ఉప్పరి మేస్త్రీ రమణ, ప్రగతిలో ఖాజావలీ పోడు భూములన్నీ తిరిగి మొక్కలు నాటడానికి మార్కింగ్ ఇచ్చారు. అందరు యువకులు చేరి కార్యక్రమాలు సమీక్షించుకోవడానికి కొత్తగా I T D A సహకారంతో పెట్టిన ఆదిరెడ్డి కిరాణా కొట్టు కేంద్రం. తరువాత కుంజం చిన్నాలుద్వారకు ఒక సైకిలుషాపు కూడా I T D A ఇచ్చింది. ఈ కార్యక్రమాలు చూడటానికి జిల్లా కలెక్టర్ (శ్రీ D. V. L. N. మూర్తి) డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ (శ్రీ శాస్త్రి) మొదటిసారిగా కాకవాడ గండి ఎక్కారు.

అప్పట్లో చింతపండు కే జి. రేటు రు. 2.50/– పడిపోయింది. కాని మార్కెట్ రేటు ఎక్కువగా ఉంది. ఈ సరుకు అప్పుడు రేటు పడిపోయినప్పటికీ తరువాత మూడు, నాలుగు నెలలు సెప్టెంబరు, నవంబరులలో ధర పెరుగుతుందనే ఆశ ఉంది. కాని తక్షణం అమ్మకో

వలసిన గిరిజనుడు ఆదాయం తగ్గిపోతున్నందున దిగులు పడ్డారు. శ్రీ మనోహర్‌ప్రసాద్ రు. 20,000/- శక్తికి రిలీజ్ చేసి చింతపండు ఆనాడున్న మార్కెట్ రేటుకు కొనుగోలు చేసి నిలువ చేయడానికి చేసిన సూచన అంగీకరించారు. ఎప్పటికప్పుడు రు. 2-75 నుండి 4-75 ల దాకా గిరిజనులు రెండు మూడు నెలల కాలంలో చింతపండు శక్తికి అమ్మారు. చివరకు ఈ చింతపండు ఆశ్రమ పాఠశాలలకు సగటు రు. 4/- చొప్పున సరఫరా చేయడం జరిగింది. బూసిగూడెంలో శక్తి నిలువ చేసిన చింతపండును బచ్చల అదినారాయణను నమ్మించి కొనుగోలు చేసిన గోకవరం షావుకారు బండ్ల భాస్కరరావును అరెస్టు చేయించడం జరిగింది. షావుకారుకు బెయిల్ ఇచ్చి బచ్చల ఆదినారాయణకు బెయిలుఇవ్వటంలో జాప్యంచేస్తూ లంచమడిగిన రంపచోడవరం యం. ఆర్. ఓ. ను విలేజి అసిస్టెంట్‌ను, అవినీతి నిరోధక శాఖ ద్వారా పట్టించడం జరిగింది. తరువాత కాలంలో ప్రజలందరినీ ఆకర్షించిన ధర్మకాటాను మొదట ఇక్కడే ప్రారంభించటం జరిగింది.

అప్పట్లో చింతచెట్లను రెండు మూడు ఏళ్ళకు తనఖా పెట్టి ఆ సొమ్ముతో అత్యవసరాలను గిరిజనులు గడుపుకొనేవారు. కుటుంబానికి రు. 300 - 500 వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు 'శక్తి'ని హామీగా తీసుకొని అప్పు ఇవ్వవలసినదిగా ప్రతిపాదనలను బాంకర్స్‌చేత ప్రాజెక్టు ఆఫీసరు ఒప్పించారు. ఆ మేరకు సిరిగిందలపాడు, గెద్దాడ, మారేడిమిల్లి, ఆంధ్ర బ్యాంకు శాఖలలో అప్పులు ఇవ్వవలసిందిగా ఆంధ్రా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్, విశాఖపట్నం వారు ఆదేశాలు జారీ చేశారు. అనేక వందల కుటుంబాలు ఇప్పటికీ ఈ పథకం క్రింద ఈనాడు శక్తి ప్రమేయం లేకుండానే అప్పులు పొందుతున్నారు.

ఒక ఆదర్శ వ్యవసాయ క్షేత్రం రూపొందించే ఉద్దేశ్యంతో - వింజెల సామయ్య పొలాన్ని కౌలుతీసుకొని అభివృద్ధి పరిచే ఉద్దేశ్యంతో భూసార పరిరక్షణ - మామిడి మొక్కల పెంపకము మొాళ్ళతీత. ఆ పొలంలో చేపట్టడం జరిగింది.

కార్యక్రమంలో పనిచేస్తున్న యువకులకు ఉపాధి కల్పించి సంఘటిత పరచే దృష్టితో 7 లక్షల అంచనాగల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాన్ని చేపట్టి అతితక్కువ మార్జిన్ (15%) తో అతి తక్కువ కాలంలో పూర్తి చేయటం జరిగింది. సూర్లవాడ-ఈతపల్లిలో మంచినీళ్ళ బావులు తవ్వించాము. 1987 లో తవ్వించిన ఈతపల్లి బావికి ఈనాటికీ బిల్లు ఇవ్వలేదు. పాఠశాల నిర్మాణం పనిలోనికి వచ్చిన యువకులతో తరువాత ఒక కో-ఆపరేటివ్ లేబర్ కాంట్రాక్ట్ సొసైటీని రూపొందించటం జరిగింది, దీనికి ప్రస్తుతం ప్రాజెక్టు ఆఫీసరు ఎక్స్-అఫీషియో ఛైర్మన్‌గా ఉన్నారు,

ఈ పోడు నివారణ పథకం ప్రారంభించిన 1985 జూన్ 16 వ తేదీన కాకవాడలో ఒక పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ గిరిజన సదస్సు జిల్లాలో తరువాత ప్రచారంలోకి వచ్చిన సదస్సులకు నాంది పలికింది. అంతకుముందే జూన్ 6న గిరిజన యువకులు సారాకొట్టు తీయించిన సందర్భంగా అరెస్ట్ అయినారు. ఆ ఉద్రిక్త పరిస్థితిలో ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి జనం తండోపతండాలుగా వచ్చినారు. విలువిద్య ప్రదర్శన - కోయ నృత్యం ఏర్పాటు దీన్ని వేడుకగా మార్చింది. ఆ తరువాత కొంతకాలానికి ఊరిమధ్యన ఉన్న పోలీసు క్యాంపును ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ శ్రీ ప్రభాకరరావు గారితో చెప్పి ఊరి చివరకు మార్పించడం జరిగింది. గెద్దాడలో ఉన్న ఎ. ఎన్. ఎమ్. ను కాకవాడ మకాం మార్పించాము. హౌసింగ్ కాలనీలకు 10% తక్కువ కిరాయికి పెంకు రవాణాకు లారీలు సప్లయి

చేయించటం జరిగింది. కాని కొయ్యలగూడెం, కాకవాడ గ్రామం లోని జీడిమామిడి తోటలు సరిగా చూచుకోక పాడు చేసుకొన్నారు.

1985 అక్టోబర్, నవంబర్ దాకా శక్తిద్వారా కాకవాడ గిరిజన యువకుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కార్యక్రమం మారేడిమిల్లి సమితి వారికి అప్పగించడానికి నిర్ణయించారు. సారా అమ్మకం చాటుమాటుగా ఆ చుట్టుప్రక్కల లేకుండా చేయాలని ఆ మరుసటి సంవత్సరం కూడా యువకులు కృషి చేసారు. సారా కేన్లు తీసుకొచ్చి రంపచోడవరం సంతలో బహిరంగంగా తగుల బెట్టారు. కొత్త ప్రాంతాలకు విస్తరించే వత్తిడిలో ప్రభుత్వం శ్రద్ధ ఈ ప్రాంతంమీద తగ్గిపోయింది. ఇది విజయవంతం అయింది. కాబట్టి ఇక పట్టించుకోవడం మానేసారు. వ్యవసాయాభివృద్ధి క్షేత్రం, మరుసటి సంవత్సరం పండ్ల మొక్కలు పెంచడం పట్టించుకోలేదు. అప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కుటుంబరావుగారు బదిలీ కావడంతో ఇంజనీరింగు వారికి పనులమీద కూడా శ్రద్ధ తగ్గింది.

ప్రజల ఉత్సాహమే పెట్టుబడిగా మారుమూల రవాణా సౌకర్యంలేని కొండలమీద ౮౦% దిగ్విజయమయిన కార్యక్రమం ఇది. అయితే ప్రభుత్వం సంకల్పంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆనాడు ఇంత సబ్సిడీ వస్తుందని గాని - అప్పు గాని ప్రజలకు అంతగా తెలియదు. ప్రజలు తమకు శాశ్వతంగా తోటలు అమరుతాయనే ఆశతో ముందుకు వచ్చారు. తమ పిల్లలు ఉత్సాహం చూసి కాకవాడ దిగువన అప్పటికే స్వయంకృషితో కానెం లింగయ్య పెంచుకొన్న జీడిమామిడితోట చూసి ఉత్తేజితులై ఈ తోటలు వేసారు. అధికారులు ఇంకా ఒకటి, రెండేళ్ళు శ్రద్ధ పెట్టి మిగతా వనరులు కూడా ఏర్పరచి ఉంటే ఈ ప్రాంతం దేశానికే ఆదర్శమై ఉండేది.

శక్తి ప్రారంభించి అప్పటికి రెండు మూడు నెలలు కూడా కాలేదు. ప్రభుత్వంతో కలసి పనిచేసిన నాటి ఉత్సాహాన్ని తరువాత కొనసాగించటం అనుభవం లేక, ఒకరిద్దరు కార్యకర్తల అవగాహన లోపం వల్ల కుదరలేదు. మళ్ళీ ఇప్పుడు కాకవాడ ప్రాంతలలో ప్రజలను సంఘటితపరిచే పని శక్తి పునః ప్రారంభించింది.

కాకవాడలో ఈ కార్యక్రమం-ఆ తరువాత 1986 వరదలలో మూలపాడులో ఇసుక మేటలు తీయించడం శక్తి దృక్పథంలోనే ఎంతో మార్పు తెచ్చింది. ప్రభుత్వ పథకంలో ప్రజల భాగస్వామ్యం అంటే ఏమిటో తెలుసుకోవాలనుకుంటే 520 హెక్టార్లలో ఈ తోటల పెంపకం కార్యక్రమం అనేక విషయాలు తెలుపుతుంది. కావలసింది ప్రజలకు విశ్వాసం కాని సబ్సిడీ, ఆశలు కాదని చెబుతుంది. ఆ తరువాత సంవత్సరం మిగతా ప్రాంతాలలో జరిగిన తోటల పెంపకము కార్యక్రమంలో పాల్గొననలసినదిగా అధికారులు కోరినప్పటికీ వి. డి. ఓ దగ్గరనుండీ పైదాకా అధికారులను సమన్వాయ పర్చటం తమవల్ల అయ్యే పనికాదని వీరందరి వైఫల్యాలకు ప్రజలలో తిరిగే తాము మాట పడవలసి వస్తుందని కూడా భయపడి "శక్తి" వెనుకకు తగ్గింది.

—✲—

1980 దశకంలో ఉష్ణమండలాలలో అడవుల నరికివేత అంతకు ముందుకంటే 90% పెరిగింది. 1989 ఒక్క సంవత్సరంలో 142000 చ.మీ. అడవి ప్రపంచం మొత్తంమీద నశించింది. 30 కోట్ల నుండి 50 కోట్ల సంఖ్య గల పోడు వ్యవసాయదారులు, పుల్లలమ్ముకొనే కూలీలు, చిన్నరైతుల జనాభా ఆదేశాలలో చెట్లసంఖ్యకంటె అధికంగా ఉంది. ఉష్ణమండలాలలో ఈ బక్కజీవుల మనుగడ పెద్ద పరీక్ష — ఈ పరీక్షకు సమాధానం ఉన్నదో లేదో గాని ఈ పరీక్ష అడిగేవాళ్ళే కరువయ్యారు.

# గిరిజనసంక్షేమ కార్యక్రమాలమీద జరిగిన అధ్యయనాలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ వారు ఖమ్మం జిల్లాలో, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యాలయం వారు పశ్చిమగోదావరిజిల్లాలో ప్లానింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆర్గనైజేషన్ వారు విశాఖ జిల్లాలో ఆదిలాబాదు జిల్లాలో అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసర్ ఎ. జి. ఓ కార్యాలయంలోని ఎవాల్యుయేషన్ అండ్ ఆడిట్ వింగ్ వారు గిరిజనాభివృద్ధి కార్యక్రమాల బాగోగులను అధ్యయనం చేసి- నీటిపారుదల సౌకర్యంలాంటి వసతులు సమగ్రమైన పద్ధతిలో ఏర్పరచినపుడు సఫలమైనాయని, గొర్రెల పెంపకం - పాడిపశువులు వంటి పథకాలు - స్థిరమైన వనరులు కాక పోవడంవల్ల - సరైన మార్కెటింగ్ సౌకర్యంలేనందువల్ల విఫలమైనాయని పేర్కొన్నారు. వారి సలహాలను పురస్కరించుకొని 7 వ పంచవర్ష ప్రణాళికలో పండ్లతోటలు, పట్టుపరిశ్రమ, నీటిపారుదలసౌకర్యం వీటికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది.

పోడు పునరావాస పథకం కింద గుర్తించిన 49771 కుటుంబాలలో 27,887 కుటుంబాలకు రు. 56-49 కోట్ల రు॥లతో ఐదేండ్లపాటు అమలుపరచే ఒక పథకం 1985-86 ల నుండి అమలు జరుగుతున్నది.

దీంట్లో మొదటిదఫా రు. 612 లక్షలు సిబ్బంది జీతాలు-

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాట్లకు విడుదల చేశారు. గత మూడేండ్లలో రు. 556.48 లక్షల ఖర్చుతో 14, 44 కుటుంబాలకులాభం చేకూరింది మిగతాసొమ్ము మొక్కలను సంరక్షించుకునేందుకు పంచిపెట్టారు. ఈ పథకం 1988-89లో ఆపివేసి - కేంద్రవ్యవసాయశాఖ, నిధులతో పోడును అరికట్టేకార్యక్రమం మొదలుపెట్టారు.

దీని క్రింద రిజర్వ్ ఫారెస్టులో పోడు చేస్తున్న విశాఖ తూర్పు గోదావరిలోగల 31 గ్రామాలలో, వారు పోడు మానివేసేటట్లు 1486 కుటుంబాలకు కుటుంబానికి రు. 28,332/- చొప్పున పథకాలు. రూపొందించారు.

1987-88లో రు 15.00 లక్షలు, 88-89లో రు.27.50 లక్షలు విడుదలచేశారు. 1989 నాటికి 60 86 లక్షలు ఖర్చుచేయడం జరిగింది

1985-86 నుండి 1988-89 వరకు రు 3 కోట్లతో 19347 మంది లబ్ధిదారులకు 22000 హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజన ప్రాంతంలో పండ్లతోటలువేశారు. ఈ 22000 హెక్టార్లలో 13000 హెక్టార్లు విశాఖ, తూర్పుగోదావరిజిల్లాల్లో ఉన్నాయి.

198 లో సెంటర్ ఫర్ ఆగ్రో ఎకనామిక్ రిసెర్చి, ఆంధ్రవిశ్వ విద్యాలయంవారు పండ్లతోటల పథకాల ప్రభావం - పోడువ్యవసాయంమీద నిర్వహించిన అధ్యయనంలో గమనించిన అంశాలివి

1) సరియైన నిర్వహణ, నీటివసతి లేక బతికిన మొక్కలశాతం బాగా తక్కువగా ఉంది.

2) మొదట్లో నాటే సంవత్సరంలో ఉపాధికోసం వేసినప్పటికీ తరువాత నిర్వహణ సరిగా లేక ఇతర కారణాలవల్ల మొక్కలు చచ్చిపోయి నిర్వహణకు గాను సొమ్మును చాలాచోట్ల నెలకు 50/రు. సొమ్ము 25 కేజీల బియ్యం) పొందే అర్హతను చాలా మంది కోల్పోయారు.

3) ఈ పండ్లతోటల వల్ల పోడువ్యవసాయం ఏమీతగ్గలేదు. విశాఖ జిల్లాల్లో పోడు పెరగకపోవడానికి కారణం అక్కడ తగిన అడవి లేదు.అదేసమయంలో తూర్పుగోదావరిలో అడవి ఉంది. కాబట్టి పోడు పెరిగింది.

## ఈ కార్యక్రమం ముందు సఫలం కావడానికి పై అధ్యయనం చేసిన కొన్ని సూచనలు

1) ప్రజలకు పండ్లతోటలవల్ల ప్రయోజనం తెలియచెప్పడానికి ప్రదర్శనాక్షేత్రాలు ఏర్పాటు
2) నేలకు, వాతావరణానికి అనువైన జాతులను ఎంపిక చేసుకోవాలి.
3) నీటివసతి (4) గ్రామస్థులకు ప్రభుత్వానికి మధ్య మరింత పటిష్టమైన సంబంధం.
5) గిరిజనాభివృద్ధిసంస్థ, అటవీశాఖల మధ్యఎక్కువ సమన్వయం.
6) సిబ్బందిని పెంచాలి; దానివల్ల మొదట్లో ఖర్చు ఎక్కువ అయినప్పటికీ ముందు ముందు మెరుగైన నిర్వహణ - లబ్ధిదారులకు నిర్వహణ సామ్యపూర్తిగా లభించడం - తరువాత పంట ఆదాయం శాశ్వత ప్రయోజనాలు కలుగుతాయి.

## గిరిజన ప్రాంతంలో గిరిజనాభివృద్ధి నిధులతో తలపెట్టిన మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులు చేసిన ఖర్చు (1989 నాటికి)

| | | | |
|---|---|---|---|
| 1) | పెదవాగు ప్రాజెక్టు | (ఖమ్మంజిల్లా) | 4159రు. లక్షలు |
| 2) | తలిపేరు ప్రాజెక్టు | (ఖమ్మంజిల్లా) | 35–59 లక్షలు |
| 3) | గుండ్లవాగు | | 35.59 |
| 4) | సాత్నాలా ప్రాజెక్టు | (అదిలాబాదు) | 46.47 |
| 5) | జల్లేరు ప్రాజెక్టు | (పశ్చిమగోదావరి) | 0.72 |
| 6) | మద్దిగడ్డరిజర్వాయర్ | (తూర్పుగోదావరి) | |
| 7) | చల్లమలవాగు ఇర్కపల్లి | (అదిలాబాదు) | 20.00 |

* మద్దిగడ్డ ప్రాజెక్టు కింద 80 శాతం సాగవుతున్న భూములు నకిలీ గిరిజనులవి, గిరిజనేతరులవి. మిగతా ప్రాజెక్టుల సంగతి తెలియదు.

# పోడు వ్యవసాయం - పునరావాసం

ప్రపంచం అంతటా భూతలంలో మూడవభాగం సుమారు 360 చదరపు కిలోమీటర్ల నేల పోడు వ్యవసాయం కింద ఉంది. ప్రపంచ జనాభాలో 8 శాతం ప్రజలకు అంటే 250 లక్షల మందిని ఈ తరహా వ్యవసాయం పోషిస్తున్నది. పోడు వ్యవసాయం ఆఫ్రికా, దక్షిణ అమెరికా దక్షిణ ఆసియాలో విభిన్న జాతుల ప్రజలు విభిన్నమైన పద్ధతులతో అనేకరకాల పంటలను పోడుపద్ధతిలో పండిస్తున్నారు. ఆఫ్రికా పోడు వ్యవసాయం మొత్తం వ్యవసాయంలో మూడవభాగం కంటే ఎక్కువే. మనదేశంలో కేంద్ర వ్యవసాయ శాఖవారి లెక్కల ప్రకారము పదహారు రాష్ట్రాల్లో 63 జిల్లాల్లో 223 సమితులలో 99.5 లక్షల హెక్టార్ల భూమిలో కొండప్రాంతాలలో పోడుచేస్తున్నారు. గిరిజనులలో 12 శాతం అంటే 6 లక్షల కుటుంబాలకు పోడు ప్రధాన జీవనాధారం.

హోం మంత్రిత్వశాఖ నివేదికలబట్టి ఈ దశాబ్దంలో పోడు భూములు కుటుంబానికి 93 హెక్టార్లనుండి .0.86 హెక్టార్లకి తగ్గింది అంటే పోడుమానేశారని కాదు భూమికి సత్తువ తగ్గి అడవిలేక కుటుంబాలు పోడు తగ్గించుకున్నారు. పుల్లలమ్ముకోవడం - కూలి వంటివాటి వైపుమళ్ళారు. ఒరిస్సావంటి రాష్ట్రాలలో బాగా భూములున్నవారు కూడా పప్పుగింజల కోసం పోడు కూలీలను పెట్టిచేయిస్తున్నారు. కొన్ని చోట్ల ఎగువన పోడుతగులపెడితే బూడిదవచ్చి తమపొలాలలోకి ప్రవహించి పొలం బలపడుతుందని కొందరు దిగువరైతులు గిరిజనులను ప్రోత్సహిస్తున్నారు.

పోడు విస్తీర్ణం జిల్లాకు మారుతున్నది. విశాఖ జిల్లా 21,529 హెక్టార్లు. తరువాత విజయనగర జిల్లా 7,396 హెక్టార్లు, తూర్పు గోదావరి జిల్లా 7,252 హెక్టార్లు, సీతంపేట 5,282 హెక్టార్లు మొత్తం ఈ నాలుగు జిల్లాల్లో పోడు 41,459 హెక్టార్లు ఇది అన్ రిజర్వ్‌లో పోడు మాత్రమే.

రిజర్వ్‌లో పోడు [1980 కి ముందు] వివరాలు జిల్లాలవారీగా ఇవి.

శ్రీకాకుళం 549.31 హెక్టార్లు, విజయనగరం 3200 హెక్టార్లు, విశాఖ 3813 హెక్టార్లు, తూర్పుగోదావరి 483.72 హెక్టార్లు, పశ్చిమ గోదావరి 42 55 హెక్టార్లు, వరంగల్ 7246 హెక్టార్లు, అదిలాబాదు 33177-16 హెక్టార్లు. ఇవన్నీ ప్రభుత్వం వారి లెక్కలే. మొత్తము 48511.74 హెక్టార్లు 13692 కుటుంబాలు

ఈ లెక్కలో విశాఖ, తూర్పుగోదావరిజిల్లాల్లో

సామంతులు చేస్తున్న పోడు లెక్కించలేదు.

ఒక అటవీశాఖాధికారి, గిరిజన సంక్షేమశాఖవారి లెక్కలను ఉటంకిస్తూ 1984-1987 మధ్యకాలంలో అంటే గిరిజన సంక్షేమ పథకాలు ముమ్మరంగా అమలు జరిగిన కాలంలోనే పోడు 48848 హెక్టార్లనుండి 62281 హెక్టార్లకు పెరిగింది. అని విశ్లేషించారు. పోడు చేసేకుటుంబాలు 1984 లో 49549 నుండి 1987లో 61887 కు అంటే పదివేలకుటుంబాలు పెరిగాయి.

| జిల్లావారీగా ఆ వివరాలు ఇవి | మొత్తం గిరిజన జనాభా (198[illegible]) | అడవి భూములు | 1984 సర్వే (కుటుంబాలు) | పోడు విస్తీర్ణం | 1987 సర్వే (కుటుంబాలు) | పోడు విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|
| ఖమ్మం | 4.30 లక్షలు | 8.34 లక్షల హెక్టార్లు | 6216 | 6310 | 6216 | 6310 |
| విశాఖ, విజయనగరం జిల్లాలు | 3.45 | 4.11 | 32832 | 33506 | 33432 | 33554 |
| అదిలాబాద్ | 2.73 | 7.07 | 900 | 1000 | 900 | 1000 |
| తూర్పు గోదావరి | 1.43 | 3.23 | 1595 | 3[illegible]84 | 1[illegible]283 | 16669 |
| శ్రీకాకుళం | 1.03 | 0.69 | 8006 | 4748 | 8006 | 4748 |
| | 12.94 | 23.44 | 49549 | 48848 | 6 8[illegible]7 | 62281 |

ఐఫాడ్ అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థ నిధులతో చేపట్టిన పథకాలు - అంచనాలు

| | సీతంపేట | పార్వతీపురం | పాడేరు | రంపచోడవరం | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. పరీవాహక ప్రాంతాలు (వాటర్ షెడ్) | 4 | 6 | 3 | 3 | 16 |
| 2. మొత్తం గ్రామాలు | 86 | 147 | 1.728 | 116 | 2.077 |
| 3. మొత్తం కుటుంబాలు | 9051 | 7552 | 41.528 | 5,540 | 63.371 |
| 4. మొత్తం కుటుంబ సభ్యులు | 39,744 | 43,480 | 1,78,570 | 26,980 | 2,88,774 |

| మొత్తం అభివృద్ధి అయ్యేభూమి | పోడుభూమి | మెట్ట | మాగాణి |
|---|---|---|---|
| 57,002 | 28,562 | 25,327 | 3,113 |

మొత్తం పథకం అంచనా 77.00 కోట్లు

ఐఫాడ్ వాటా 48.00

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా 5.00

మిగిలిన సొమ్ము కేంద్ర ప్రభుత్వం 24.00

ప్రాజెక్టు అమలుజరిగే కాలం 7 సంవత్సరాలు (1990 అక్టోబర్)

మొదటి సంవత్సరం సన్నాహక వ్యయంగా రు. 12.27 కోట్లు విడుదల చేస్తారు.

ఒక కుటుంబానికి అయ్యే వ్యయం రు. 12,540-00

| విభాగం | రు. లక్షలలో |
|---|---|
| భూసారం జల వనరుల పరిరక్షణ | 978.71 |
| పండ్లతోటలు-అటవీ ఫలసాయం పెంపకం | 3,040.94 |
| పశుగణాభివృద్ధి | 38.51 |
| అనుసంధాన పరిశోధన | 66.59 |
| విస్తరణ శిక్షణ | 549.81 |
| సమాజం పాల్గొనేట్లు చేయడానికి (మహిళా ఆరోగ్య, బహుళార్ధసాధక కార్యకర్తలు జీతాలు వగైరా | 468.81 |
| గిరిజన సహకార సంస్థను బలపరచడానికి | 663.00 |
| ఆరోగ్యం | 310.18 |
| విద్య | 394.98 |
| నిర్వాహణ ఖర్చు | 514.02 |
| మొత్తం | 7,794.44 |

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలవారీగా—

| | | |
|---|---|---|
| 1) | సీతంపేట | 984.48 |
| 2) | పార్వతీపురం | 1,009.12 |
| 3) | పాడేరు | 3,296.53 |
| 4) | రంపచోడవరం | 1,253,94 |
| | జి. సి. సి. | 663,03 |
| | ఆరోగ్య శిక్షణా కేంద్రం | 76.32 |
| | నిర్వాహణ వ్యయం | 514.02 |
| | | 7,[illegible]97.44 |

| | |
|---|---|
| ప్రాజెక్టు ప్రారంభంలో గిరిజన కుటుంబాల ఆదాయం | 3,570 |
| 7వ సంవత్సరంలో ఆదాయం | 8,150 |
| ఉపాధి కల్పన | 24.56 మిలియన్లు పనిదినాలు |
| | 245.6 లక్షల పనిదినాలు |

4 ఐ.టి.డి.ఏ. లలో, 32 వాటర్‌షెడ్‌లలో 16 ఐఫాడ్ కిందికొస్తాయి.

63,370 కుటుంబాలలో 432000 పోడు వ్యవసాయదారులలో (68 శాతం)

30,756 కుటుంబాలు, 1,37,600 జనాభా 48 శాతం గిరిజన జనాభా గల 2077 గ్రామాలు ఈ పథకం కిందికి వస్తాయి.

కుటుంబాలు : 5420 సీతంపేటలో (18 శాతం), 5310 (17 శాతం) పార్వతీపురంలో, 15230 ([illegible]0 శాతం) పాడేరులో, 4796 (16 శాతం) రంపచోడవరం దీని లాభం పొందుతాయి.

—o—

# గిరిజనులను విస్మరిస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థలు

శాసన సభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయస్థానాలు ఈ మూడింటికి గిరిజన సమస్యలయెడ గల శ్రద్ధ చాలా నామమాత్రమైనది. అందుకు ఎన్నెన్నో ఉదాహరణలు చూపించవచ్చు.

షెడ్యూల్డు ప్రాంతాలలో గిరిజన జనాభా 60 శాతం. కాని అక్కడి జూనియర్, డిగ్రీ కాలేజీలలో గిరిజనులకున్న సీట్లు 7 శాతం మాత్రమే. మిగతా సీట్లన్నీ మెరిట్లో గిరిజనేతరులు సంపాదించుకుంటున్నారు. చాలా మంది గిరిజన విద్యార్థులు సీట్లు దొరకక బాధపడుతున్నారు. ప్రాజెక్టు ఆఫీసరు జోక్యం తోనో, వచ్చిన వారందరికీ సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పుడు తప్ప అత్తెసరు మార్కులతో పాసయ్యే గిరిజనులకు ఈ కళాశాలలో సీట్లు దొరకవు. గిరిజనుల కోసం షెడ్యూల్డు ప్రాంతాలలో విధిగా 30-40 శాతం సీట్లు ఈనాటికి రిజర్వు చేయకపోవడం దురదృష్టకరం.

ఇంటర్, డిగ్రీ, ఐ టి ఐ, చదివే బలహీన వర్గాల విద్యార్థులకు వసతి ఉండదు. చిన్న చిన్న పట్టణాల్లో అద్దెలు చెల్లించుకుంటూ వారు చదువుకుంటూ ఉండాలి. ఈ దశలో అయ్యే ఖర్చులు కూడా ఎక్కువే. దీనిపట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదు.

1984 నుండి అడవి పనులలో (వెదురు మిల్లుల వెదురుకు, అటవీశాఖకు కలపకోత) కనీస కార్మిక వేతనాలను కార్మిక శాఖ ఇంత వరకు సవరించలేదు. దీన్నిపై హైకోర్టులో వేసినా రిట్‌కు ప్రభుత్వం నుండి సమాధానం లేదు ముఖ్యమైన కూలీ సమస్య గూర్చి వెంటనే స్పందించాలని కోర్టు కూడా ప్రభుత్వాన్ని ఆదేశించడం లేదు.

ఏజన్సీలో కనీస వేతనాలు అమలు జరగడంలేదనే అభియోగానికి జవాబేలేదు.

పెడ్యాలు ప్రాంతంలో మైనింగ్ కోసం గిరిజనేతరులకు ఇచ్చిన లీజులన్నీ చట్టవిరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని శాఖలకు తెలియపర్చారు. కాని ఒక్క లీజూ రద్దు కాలేదు. అయినప్పటికీ ప్రభుత్వ ప్లీడరు గిరిజనేతరులకు లీజు చెల్లుతుందని ఉచిత సలహా ఇస్తున్నారు. ఇటీవల వివాదాస్పదంగా మారిన అడవుల నరికివేత ఉత్తర్వులు జి. వో. నెం. 185 – ఈ సలహా పుణ్యమే.

ప్రాథమిక సహకార సంఘాలలో గిరిజన ప్రాంతం జనాభాకు తగ్గట్టు గిరిజనులకు సీట్లను రిజర్వు చేయలేదు. అందువల్ల పెడ్యాల్లు పదిహేనాల సహకార సంఘాలన్నీ గిరిజనేతరుల గుప్పిట్లో ఉన్నాయి, కర్షక పరిషత్ లో అసలు రిజర్వేషనే లేదు. దాన్ని కోర్టులో సవాలు చేయడం జరిగింది.

1983 నుండి గిరిజన సహకార సంస్థ దానికి అనుబంధ సహకార సంస్థలకు ఎన్నికలు జరగలేదు. ఈ విషయం కోర్టు దృష్టికి తెచ్చినప్పటికి వాయిదాలు పడుతున్నాయి. కాని ఎన్నికలు జరగడంలేదు. 1987 లో కోర్టు తీర్పును బట్టి రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఆ తీర్పు ప్రకారం ఎన్నికలు జరిపించండి అన్నా కోర్టు వినిపించుకోదు. ప్రభుత్వం పట్టించుకోదు.

సబ్ డివిజనల్ కోర్టులు, జిల్లా కోర్టులు సాధారణ చట్టాల ప్రకారం గిరిజనులకు సంబంధించిన కేసుల్లో తీర్పు చెబుతున్నాయి. గిరిజనుల కులాచారం ప్రకారమే తీర్పు చెప్పాలని రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిస్తున్నప్పటికీ, ఆ మాటలు కోర్టులో చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంది. శిక్షాస్మృతి, సివిల్ కోడ్‌లో ఏ మార్పు

లేకుండా కొత్తగా ప్రభుత్వం పెట్టిన మొబైల్ కోర్టుల వల్ల ఏమీ ఉపయోగం ఉండదు. గిరిజనులను కలుపుకోకుండా కుల తగవుల తేల్చడం సాధ్యమయ్యేదికాదు.

1963 నుండి తెలంగాణా షెడ్యూలు ప్రాంతంలో అమలు జరుగుతున్న భూమి అన్యాక్రాంత విచారణ చట్టం 1959 నుండి అమలు జరగాలనీ, సెటిల్మెంటు పట్టాలను విచారణ చేసే అధికారాలను జిల్లా కలెక్టర్‌కు ఇవ్వాలని గిరిజన శాసన సభ్యుల సలహా సంఘాలు తీర్మానాలు చేశాయి. అంతేకాక షెడ్యూల్డు ప్రాంతంలో చిన్న రైతులే కాక గిరిజనేతర భూస్వాములు కూడా బంజర్లను ఆక్రమించుకొని ఉన్నారు. వాళ్ళ నుండి ఒక్క సెంటు పొలం రాబట్టి గిరిజనుడికి ఇచ్చే ఉద్దేశం, ధైర్యం ప్రభుత్వానికి లేవు. వరంగల్ జిల్లా గోవిందరావు పేట మండలంలో ప్రభుత్వ భూములలో గిరిజనేతరులను తొలగించ వద్దని ఒక తాఖీదు జారీ చేసింది. 'తెలుగు గిరిజన మాగాణీ సమారాధన' అనే బడాయి నినాదాల పేరిట పంచిపెట్టింది, కొండలు, గుట్టలు, గిరిజన భూముల వివాదాలను 'సమీక్షించడానికి ఒక జాయింటు కలెక్టర్ హోదా గల అధికారిని రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖలో నియమించి 20 రోజులలోనే బదిలీచేసి ఆ పోస్టు ఖాళీగా ఉంచింది. ఆ పోస్టు ఉండవలసింది గిరిజన సంక్షేమ శాఖలో కాదు కమీషనర్ సెటిల్మెంట్ ఆఫీసులో భూమి సమస్య మీద కేవలం షోకాజ్ నోటీసు ఇస్తే చాలు గిరిజనేతరుడికి ఆర్టికల్ 226 కింద హైకోర్టు సస్పెన్షన్ ఉత్తర్వులను మంజూరు చేస్తుంది, విచారణ స్తంభింప చేస్తుంది. విచారణ కూడా నిలుపు చేస్తే మరి వాస్తవాలు తెలిసేది ఎలా? ఒకటో రెండో లైన్లు ఉండే ఆ తీర్పులో విచారణ ఆపేసి ఏం చేయాలో చెప్పరు. ఆ సస్పెన్షన్ ఆర్డరు తిరగదోడేం దుకు మళ్లీ కోర్టు కెళ్ళాలి. కోర్టుకు ఎవరైనా ఒక్కటే. గిరిజనులు

కూడా ఇలా కోర్టు చుట్టూ తిరుగుతూ ఉండాల్సిందే. ఈ పాట్లు పడలేక గిరిజనులు ప్రజా కోర్టులకు పోతున్నారు.

గిరిజన ప్రాంతంలోని లోతట్టు మండలంలో గిరిజనుల పొల్లాలో చెట్లు చేనూ అధిక సంఖ్యలో ఉంటాయి. వీటిని అవసరమైనంత వరకు నరికివేసి వ్యవసాయంలోకి తెచ్చుకోవడం కాని లేదా ఆ చెట్ల నీడన కాఫీ వగైరా ప్లాంటేషన్లు పెంచడం గానీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. కాని ఇలా తొలగించిన పుల్ల తగిన రేటుకు అమ్మి పెట్టడానికి మాత్రం అటవీ శాఖ ముందుకు రాదు. మార్కెట్టు రేటు సుమారు 700 రూ. ఉండగా టన్ను పుల్లను గిరిజనుడు 80 రూపాయలకే అక్రమ రవాణా దార్లకు అమ్ముతుంటారు. ఆ రకంగా ఎక్కువ సొమ్ము కోసం ఎక్కువ అడవి నరకక తప్పడంలేదు. అటవీ శాఖ తమకు లంచా లివ్వగల కాంట్రాక్టర్లకు మాత్రమే రవాణా పర్మిట్లు ఇస్తున్నది. పర్మిట్లు దుర్వినియోగం అవుతాయి. పుల్ల, వెదురు అమ్మి పెట్టడం మంచిది.

సీలేరు జలవిద్యుత్పథకాల కింద నిర్వాసితులైన కోదు ప్రజలు సుమారు 40 వేల మంది విశాఖ జిల్లా చింతపల్లి అడవులు నరికివేస్తూ వ్యవసాయం చేసుకుంటున్నారు. ఏ అభివృద్ధి సంస్థలూ వీరిని ఆదరించ నందువల్ల ఏ ప్రజాస్వామ్య శక్తులూ వీరిని పట్టించుకోనందువల్ల వీరు తీవ్రవాదులను శరణు జొచ్చారు. పోలీసులు 1987 లో వీరి 46 గ్రామాలు తగలబెట్టారు. వీరి సమస్యను వినిపించే నాయకుడు గానీ, వీరిని పట్టించుకునే అభివృద్ధి విధానం కాని ప్రభుత్వం దగ్గర లేదు.

షెడ్యూల్డు జాతుల తెగల కమీషనర్ పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డులోని బాధ్యతలను నిర్వర్తించడానికి గవర్నర్లకు కావలసిన సూచనలను భారత

ప్రభుత్వం రూపొందిచాలని, ఈ షెడ్యూలులో గిరిజనుల కిచ్చి రక్షణాలను అమలుపరచడానికి ప్రభుత్వం మరింత పటిష్ఠమైన విధానలను రూపొందించాలని, అంటున్నా ప్రభుత్వం నోరు విప్పడం లేదు కాబట్టి సుప్రీంకోర్టు అయినా ప్రభుత్వానికి తగు ఆదేశాలివ్వాలని ప పడే విజ్ఞప్తి చేశారు. పార్లమెంటుకు సమర్పించిన నివేదికలోని, ఈ చురకకు ఒక్క సభ్యుడు స్పందించలేదు. ఈ అంశాన్ని ఒక్క సభ్యు ఉభయ సభల్లో ప్రస్తావించలేదు. ఒక్క గవర్నర్ కూడా ఐదవ షెడ్యూలు, గిరిజన శాసన సభ్యుల సలహా సంఘం తీర్మానాలు గిరిజన ప్రాంతాలలోని అసంతృప్తి విషయంలో రాజ్యాంగ రీత్యా ఎంతవరకు కలిగించుకోవచ్చు అనే విషయాలను గూర్చి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదు. ఈ విషయాలు, బాధ్యతలు, అధికారాలు విస్మరించి నక్సలైట్లు జాతీయ జీవన స్రవంతిలోకి రావాలి రాజకీయాలలో హింస పనికిరాదు అని రాజ్య పాలకులు హితబోధ చేస్తున్నారు.

మండలాల నిర్మాణంలో పక్క పక్కన ఉన్న అనేక గిరిజన గ్రామాలు చీలిపోయాయి. వాటి సంఖ్య చాలా మండలాలలో తక్కువ ఉన్నందున వాటిని పట్టించుకోవడం లేదు. కాబట్టి ఇరుగు పొరుగు మండలాలలో గల గిరిజన గ్రామాలను కలిపి ఒక గిరిజన మండలంగా ఏర్పరచాలని గిరిజనులు చిరకాలంగా ఆందోళన చేస్తున్నారు. దీన్ని పక్కనబెట్టి గిరిజన జిల్లాల, శాసనసభ నియోజక వర్గాలను డివిజన్లు చేస్తామని నిష్ప్రయోజమైన ఆశలు పెడుతున్నది ప్రభుత్వం.

ఈ సమస్యలన్నీ నక్సలైట్లతో సహా గిరిజన ప్రాంతంలో శాంతిభద్రతలు కోరుకునే వారందరూ ప్రస్తావిస్తున్నవే. సెటిల్మెంట పట్టాలు రద్దు చేసే అధికారాలు కలెక్టర్లకు ఇవ్వాలని చీలిపోయిన

గిరిజన గ్రామాలను కలిపి పూర్తి గిరిజన మండలాలు ఏర్పరచాలని పీపుల్స్ వార్ గ్రూపు కూడా అడుగుతున్నది.

వీటన్నింటికి ప్రభుత్వం సమాధానం ఒక్కటే. "65 కోట్ల రూపాయల ఖర్చుతో" ముమ్మర కార్యాచరణ ప్రణాళిక, ఇంకా కావలసివస్తే రోమ్‌లోని వ్యవసాయాభివృద్ధి సంస్థ నుండి 7 ఏళ్ళపాటు 5 కోట్ల రూపాయలు అప్పు, ఎంత డబ్బు కావాలంటే అంత [హక్కులు, సమర్థమైన పరిపాలన తప్ప] అన్ని అందించగలం అంటుంది ప్రభుత్వం.

గిరిజన సంక్షేమ కార్యక్రమం బిచ్చం ఎంత ఎక్కువ వేస్తే అంత ప్రచారం. అంతే తప్ప ఇది రాజ్యాంగపరమైన బాధ్యత అనే జ్ఞానం ప్రభుత్వానికి లేదు. గిరిజనులకు ఈ హక్కుల కోసం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తెలియదు గాని తీవ్రవాదులతో చేతులు కలపడం వంటివి యిండ్లుగా తెలుసు.

# కొండ ప్రాంతాల అభివృద్ధి ప్రయత్నాలు

భారత ప్రభుత్వం పర్వత ప్రాంతాల అభివృద్ధికి ఒక కమిటీని వేసి - వారి సూచనలకు అనుగుణంగా హిమాలయ పర్వత ప్రాంతాలను అభివృద్ధి పరచనారంభించారు. అలాగే పశ్చిమ కనుమలను అభివృద్ధి పరచడానికి కూడా విస్తారంగా నిధులు విడుదల చేస్తున్నారు. 20 వేల అడుగుల ఎత్తుగల ఆ పర్వతాలను దృష్టిలో పెట్టుకొంటే సగటున 1000 - 1200 అడుగుల ఎత్తు మించని తూర్పు కనుమలు లెక్కలోకి రావు. కాని, వివిధ రాష్ట్రాలు - ప్రధానంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు 1982లో ఒక సదస్సు జరిపి, ఒక చక్కని పుస్తకం అచ్చువేసి ఈ తూర్పు కనుమల ప్రాముఖ్యాన్ని - ఇక్కడ క్షీణిస్తున్న పర్యావరణ పరిస్థితిని లోకానికి తెలియచెప్పారు. వీటి అధ్యయనానికి తగిన ప్రణాళికలు రూపొందించడానికి INCOR అనే పరిశోధనా సంస్థను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అట్టహాసంగా ప్రారంభించారు, కాని వెంటనే దానిపని ఏ కారణంవల్లనో మందగించింది.

ఒక మండలంలో 40 శాతం కొండప్రాంతమైతే అది పర్వత ప్రాంతంకింద పరిగణించవచ్చునని శాస్త్రజ్ఞులు ప్రభుత్వం అంగీకారానికి వచ్చారు. శ్రీకాకుళం నుండి పశ్చిమ గోదావరి వరకు గల ఐదు గిరిజన ప్రాంతాలలో 26 మండలాలలో 4735 గ్రామాలలో గల 15086 హెక్టార్ల భూమిని ఈ పథకం కింద గుర్తించారు.

అడవులు అంతరించడం - భూసారం క్షీణించడం - కనీసం వంట కట్టెలకు కూడా కొరత, ఈ పరిస్థితికి మన అటవీ ప్రాంతాలు దిగజారాయి. టేకుతోటలు - బొగ్గుగనులు - భారీ చిన్నతరహా నీటి పారుదల పథకాలు - జలవిద్యుత్ కేంద్రాలు ఈ ప్రాంతాలలో ఉన్నాయి. అవి దేశం అభివృద్ధికి ఎంతగానో తోడ్పడి ఉండవచ్చు

గాని ఆ ఆధునిక దేవాలయాలు గిరిజనులను తరిమివేశాయి. వారి జీవితంలో వెలుగును మలిపేశాయి. వాటిని ఆపేయమని చెప్పలేదు కాని - గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని మాత్రం ఈ పథకం సూచించింది - ఈ పథకం కింద నిధులు విడుదలైనట్టు జాడలేదు. ఇంతలో - అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సహకారంతో ప్రభుత్వం ఒక పథకం చేపట్టింది.

## గిరిజనాభివృద్ధికి కొత్త నిర్వచనం అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థ పథకం

సాధారణంగా అభివృద్ధి పథకాలల్లో భూమి అభివృద్ధికోసం బుల్డోజర్లు - నీటిపారుదల సౌకర్యంకోసం గొట్టపుబావులు - ఎలక్ట్రిక్ మోటార్లు - ఆ సృతులకు యంత్రసామగ్రి - వాణిజ్యపంటలు-రోడ్లు భవనాలు, విద్యుచ్ఛక్తి అప్పులు, కొత్త కొత్త పథకాలు - భారీ పెట్టుబడులు కనిపిస్తూంటాయి. గిరిజనాభివృద్ధి పథకాలు కూడా అదే బాణీలో నడుస్తాయి. అయితే అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థ మానవ వనరులను ఉపయోగించుకోవడం - తర్ఫీదునివ్వడం - భూసార పరిరక్షణ - నీటి వనరులను అభివృద్ధి చేయడం ప్రజలలో పొదుపు అలవాటు పెంచడం - సమిష్టికృషితో ఉమ్మడి వనరులను అభివృద్ధి చేసుకొని - వచ్చే కూలీ సొమ్మును సమంగా పంచుకోవడం - రోగాలను అరికట్టడంలో, పసిగట్టడం నిరోధించడం గ్రామస్థులకు నేర్పడం - ఈ పనులు చేయడానికి కావలసిన సిబ్బందిని ఎంపిక చేసుకొని వారికి నిరంతర శిక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేయడం - ఈ వరవడిలో సాగింది. ఈ పథకంలో భాగస్వాములు కావడానికి UNFPA ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందుకు వచ్చాయి.

ముందుగా ఈ నిధులకోసం రూపొందించిన పథకాలు - వాటి మీద ఈ సంస్థ జరిపిన చర్చలు పరిశీలిస్తే గిరిజనాభివృద్ధిలో గల రెండు ధోరణులు మనకు విశదమవుతాయి.

కాఫీ, రబ్బరు, కోకో పెంపకం వల్ల లాభం గూర్చి సంస్థ సందేహం వ్యక్తపరిచింది. ఇదివరకువాడే ఒకేరకం (జీడిమామిడి) తోటలుగాక పలురకాలైన చెట్లను పెంచాలని అభిప్రాయ పడింది.

ఈ పథకం కింద ఏర్పరచిన నీటివసరుల సౌకర్యాలు(చెక్‌డామ్) మూడేండ్లపాటు నిర్వహించి తరువాత ప్రజలకు పూర్తిగా అప్పగించాలని సంకల్పించింది.

చిన్న చిన్న నర్సరీలు గ్రామాల్లో పెంచడం - వీటిని ఉద్యాన వన క్షేత్రాల ద్వారా నిర్వహించడం - అంగీకరిస్తూ అయితే శీతల కేంద్రాలు, హరితగృహాలకు (టిస్యూకల్చర్, పుట్టగొడుగుల పెంపకం మొదలైన వాటికి) సుముఖత చూపలేదు.

మరనాగళ్ళు చాలాచోట్ల విఫలమైనాయి - కాబట్టి వాటిని మరే ఎటువంటి యంత్రసామగ్రికి వాటి వినియోగానికి - ఈ పథకంలో అవకాశం లేదు. కొత్తగా ఎద్దుల జతలు కొనడంకంటే క్రమంగా ఉన్న జాతులనే మేలుజాతి పశువులతో సంకరం చేయడం మంచిదని ఈ పథకంలో తీర్మానించారు.

ఈ పథకంలో గ్రామీణ కార్యకర్తలు (లయజన్ వర్కర్స) గ్రామీణ మహిళా కార్యకర్తలు ప్రధానపాత్ర వహిస్తారు. ఆరోగ్య కార్యకర్తలు మహిళలు, వీరు మండలాలలో గల ముఖ్య సేవికల మార్గదర్శనంలో పనిచేస్తారు. వారు గ్రామాలలో పొదుపు పథకాలు-గింజల బ్యాంకులు, మంచినీటి వనరుల సక్రమ నిర్వహణ స్త్రీల

సంక్షేమం కోసం పనిచేస్తారు. అటవీ ఫలసాయం - చేతివృత్తుల అభివృద్ధికి అవసరమైనచోట వేరే కార్యకర్తలను నియమిస్తారు.

చదువుకున్న గిరిజన మహిళలను సమగ్ర ఆరోగ్య కార్యకర్తలుగా తయారు చేసేందుకు పాడేరులో పారా - మెడికల్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు నిధులు ఈ సంస్థ సమకూరుస్తుంది. వారు గ్రామాల్లో మహిళలను మంత్రసానులుగా, ఆరోగ్య కార్యకర్తలుగా శిక్షణ ఇస్తారు.

ఈ ఆరోగ్య కార్యకర్త పనిని మహిళా సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారు. ఈ సూపర్‌వైజర్లకు మోటార్ సైకిల్ సమకూరుస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కార్యక్రమంలో ఉత్సాహం చూపుతున్నది.

గిరిజనుల ఆరోగ్య సమస్యలు ముందుజాగ్రత్తతో అవగాహన పెంచడం ద్వారా నివారించవచ్చు. కాబట్టి యక్స్‌రే, అంబులెన్స్ ఇటువంటివాటికి నిధులు ఈ పథకంలో లేవు.

ఋణసౌకర్యాలు :-

1) గిరిజనులకున్న ఋణాలు తీర్చడానికి కొంత సొమ్ము కేటాయించడం కంటే వారిలో పొదుపు అలవాటు పెంచడం - వారికి కావలసినంత ఋణసౌకర్యం గిరిజన సహకార సంస్థ ద్వారా కల్పించడం మంచిదని భావించారు.

2) కొనుగోలు ధరలు నిలకడగా ఉంచడానికి ఒక నిధి.

3) గిరిజన సహకార సంస్థ అక్షరాలా ఒక సహకార సంస్థగా రూపొందడానికి కావలసిన విధంగా నిబంధనల సవరణ - మార్కెటింగ్ పరిజ్ఞానం పెంచడం - అదనపు సిబ్బందిని సమ

కూర్చడం - ఈ కార్యక్రమాలను సక్రమంగా అమలు జరిగే లాగా ప్రభుత్వం నుండి హామీ తీసుకోవాలని కూడా చర్చలలో భావించారు.

విద్య :-

జిల్లా విద్యామండలిని ఏర్పాటుచేసి దానికి ఏకోపాధ్యాయ పాఠశాల నుండి-గురుకుల పాఠశాల దాకా ఒక సంబంధాన్ని ఏర్పరచడం

ఆడపిల్లలకు ఆదనంగా స్కాలర్‌షిప్పు ఇచ్చి వారి చదువును ప్రోత్సహించడం.

పరిశీలన :-

ఈ పథకం అమలును పరిశీలించే కేంద్రం పాడేరు బదులు హైదరాబాదు సౌకర్యంగా ఉంటుందని భావించారు.

పథకం అమలు చేయడం:-

1) లయజన్ వర్కర్ల వ్యవసాయ గ్రాడ్యుయేట్లు వ్యవస్థను రంప చోడవరంలో ఐ టి డి ఏ విధానంలోనే ఈ పథకాలలో కార్య కర్తలను కూడా తీసుకొంటారు.

2) రంపచోడవరంలోని స్పెషల్ మానిటరింగ్ విభాగంలాగే వేరే సంస్థ ఆధ్వర్యంలో ఒక మానిటరింగ్ విభాగాన్ని ఈ పథకం కోసం ఏర్పరుస్తారు.

ఈ పథకంకాక గ్రామాలకున్న ఇతర అవసరాలు రోడ్లు మంచినీటి పంపులు వగైరా గిరిజనాభివృద్ధి సంస్థ తన నిధులతో ఏర్పరుస్తుంది.

* ఈ పథకం గూర్చి అప్పుడప్పుడు ప్రాజెక్టు ఆఫీసర్లు ఇచ్చే పత్రికా ప్రకటనలు తప్ప ప్రజలకు వివరంగా తెలియదు.
2) జనవరి నెలలో పాడేరులో ఈ పథకం ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ ఇంతకుముందు మూడు నెలలకు ముందునుండే ఈ జరుగుతున్న ఖర్చు ఈ పథకం నుండే జమ అవుతుందని చెప్పారు.

[ ప్రజలకు తెలియకుండానే ఈ పథకం మూడు నెలలనుండి అమలు జరుగుతుందన్నమాట ]

ఈ పథకం రిజర్వులోని పోడుకు వర్తించదు.

90-91 కోసం తయారు చేసిన గిరిజన సంక్షేమ శాఖ ప్రతిపాదనలలో, కేంద్ర ప్రభుత్వం రుణాలమాఫీ పథకం వల్ల చాలామంది గిరిజనులు రుణవిముక్తులు అవగలరని - అందువల్ల వారిలో చాలా మందికి మళ్లీ రుణం పొందే అర్హత లభిస్తుందనే ఆశాభావం వ్యక్త పరిచారు. కాని వాణిజ్య బ్యాంకులు సబ్సిడీతో సంబంధం లేకుండా ఇచ్చిన వ్యవసాయ ఋణాలను మాత్రమే కొంతవరకు రద్దు చేశారు. చాలామంది గిరిజనులు ఋణగ్రస్తులుగానే మిగిలిపోయారు.

తన 28వ రిపోర్టులో షెడ్యూల్డు జాతుల తెగల భారత ప్రభుత్వ కమీషనర్ శ్రీ బి. డి. శర్మ ఈ జాతులకోసం పథకాలు ప్రభుత్వమే తయారుచేసి అమలు చేస్తుంది కాబట్టి - వీటివల్ల ఈ జాతులవారు ఋణగ్రస్తులు కాకుండా ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# విశాఖ జిల్లా గ్రామాల్లో పర్యావరణ సమస్యలు

జిల్లాలో మూడవవంతు కొండప్రాంతం. కొండప్రాంతాలలో పుట్టిన అనేక కాలువలు కలసి శారదా పరివాహా తాండవ నదులుగా మేఘాద్రిగడ్డ, గంభీరగడ్డ కాలువలుగా ప్రవహిస్తున్నాయి. ఈ కాలువల వెడల్పు 76 మీటర్లు మించదు. ఇవి తప్ప వేరే నీటి పారుదల సౌకర్యాలు డ్రైనేజీ సౌకర్యాలు జిల్లాలో లేవు. సముద్రం పొడవునా ఉప్పునీటి మడుగులున్నాయి.

సగటు వర్షపాతం 1082 మిల్లీమీటర్లు. సంవత్సరంలో చాలా కాలం వాతావరణం పొడిగా ఉంటుంది. అందువల్ల కరువు పరిస్థితులు ఎక్కువ.

విశాఖ నగరం చుట్టూ పరిశ్రమలు కేంద్రీకృతం అవడంవల్ల గ్రామప్రాంతాల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. పెరుగున్న జనాభా కోసం పాతఇళ్ళనే కొద్ది మార్పులుచేసి అద్దెల కివ్వడం - ఈ ఇళ్ళకు సరియైన కిటికీలు, లేక వెలుగు, గాలి సౌకర్యం లేవు. చుట్టూ చెట్లన్నీ కొట్టేస్తున్నారని విలేజీ డెవలప్‌మెంట్ సొసైటీ, పాత గోపాలపట్నం వారు అంటున్నారు.

పెందుర్తిలో హిందూస్తాన్ పోలిమర్స్‌వల్ల జరిగే కాలుష్య సమస్యలను నవచైతన్య సంస్థవారు పదే పదే ప్రజల దృష్టికి తెస్తున్నారు. పోలిమర్స్ కంపెనీ నుండి వచ్చే పొగవల్ల బంగారు నగల రంగు కూడా మారిపోతున్నది. ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ కాలుష్యాన్ని నిరోధించడానికి తగిన

యంత్రాలను ఈ పరిశ్రమ అమర్చుకోకపోతే, పెదుర్తి, సబ్బవరం చుట్టుపక్కల జీవనం దుర్భరం అవుతుంది.

దోలుగుంట ప్రాంతంలో చెట్లు విస్తారంగా నరుకుతున్నారని ఇటుక బట్టీల కోసం పొలాలన్నీ గోతులుగా మార్చి వదిలేస్తున్నారని త్రివేణి యువజన సంఘంవారు అంటున్నారు.

దేవరపల్లి ప్రాంతం నుండి కూరగాయలు ఎక్కువ రవాణా అవుతాయి. ఈ కూరగాయల పెంపకానికి ఎక్కువగా రసాయనిక ఎరువులు వాడుతున్నారు. వివరీతంగా బొగ్గుబట్టీలు వెలుస్తున్నాయి.

తుమ్మపాలలో నిరంతరం క్రషర్స్ పనిచేయడం వల్ల శబ్ద కాలుష్యం పెరుగుతున్నది. తమ్మరాజుపేటలో రోడ్డంతా దుమ్ముతో నిండి ఉంటుంది. చెరుకు రవాణా లారీలు ఎప్పుడూ తిరుగుతుంటే రేగే దుమ్ము రోడ్డుపక్కనే ఉన్న మంచినీటి బావుల్లో పడుతున్నది. ఈ ఊళ్లో చెరువుప్రక్కన ఒక కోళ్ళ పెంపక కేంద్రం ఉంది. ఈ కోళ్ళ పెంట - ఉన్న చెత్త ఈ చెరువుల్లో పారేస్తారు. ఈ వాసన చాలా దుర్భరంగా ఉంది.

ఈ గ్రామాల్లో కొబ్బరిబొండాల్లో నీరుకూడా ఉప్పగా మారి పోతున్నది. దంతాలు నీటి కాలుష్యం వల్ల ఎర్ర రంగుగా మారుతున్నాయి. కొండకల్లిలో పక్షి సంరక్షణ కేంద్రం ఉంది. కాని పక్షుల వేట అదుపులేకుండా సాగుతున్నది. పెట్రోకెమికల్ ఫ్యాక్టరీ పెట్టడానికి 200 ఎకరాల పోరంబోకు స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఇది కూడా వస్తే ప్రజలు గాలి పీల్చనక్కరలేదు.

వికాస సంస్థ పనిచేసే మాడుగుల మండలంలో చెట్ల నరికివేత వల్ల నదులు తీరుతెన్ను లేకుండా ప్రవహిస్తున్నాయి. ఇసుక మేటలు

వేస్తున్నాయి, గట్టుకోత, భూసారం కొట్టుకుపోతున్నది. దగ్గరున్న కొండల్లో రాళ్ళు పగులగొట్టడంతో ఈ సమస్య ఉద్ధృతమౌతున్నది.

విశాఖపట్టణంలో ఆమ్లవర్షాలు (ALIDRAINS) తథ్యమని పర్యావరణవేత్తలు చెపుతున్నారు. విశాఖవల్ల క్షీణిస్తున్న గ్రామాలు - అడవులు - కొండప్రాంతాలు వారి దృష్టిలోకి ఎప్పటికి వస్తాయో ?

—o—

## ఆశ నిరాసల మధ్య కాకినాడ

కాకినాడ ఫెర్టిలైజర్ నగరంగా రూపొందుతున్నది. ముందు ముందు పెరిగే కాలుష్యం దృష్ట్యా ఇక్కడ యస్. ఆర్. కంపెనీ పట్టణానికి 20 కి మీ దూరంలో పెడితే బాగుంటుందని ఆనాటి కలెక్టర్ జయప్రకాష్ నారాయణ్ భావించారు. కాకినాడ పట్టణంలోనే 60 ఎకరాల స్థలం కావాలని ఆ కంపెనీ పట్టుదల. అందుకు సహకరించని కలెక్టర్ బదిలీ అయ్యారు. తరువాత వచ్చిన కలెక్టర్ ఈ స్థలం పట్టణంలో ఒక సంవత్సరంలో సేకరించారు. హైదరాబాదునుండి బదిలీమీద వచ్చిన వారిని ఈ పని పూర్తికాగానే మళ్లీ హైదరాబాదుకు బదిలీ చేశారు. కేవలం ఈ స్థలం సేకరించడానికే బదిలీచేసి కొత్త కలెక్టర్‌ను వేశారని - ఈ పని పూర్తికాగానే హైదరాబాదు బదిలీ చేస్తారని తెలిసే ఈ కలెక్టర్ కుటుంబాన్ని కాకినాడకు మార్చలేదని పత్రికలు వ్రాశాయి.

ఇప్పుడు యస్ ఆర్ కంపెనీలో ఉద్యోగాలొస్తాయని ఆశ పెట్టుకున్న స్థానికులు ఈ కంపెనీ పని ప్రారంభించడం అనుమానంగా తయారు కావడంతో నిరాశ పడుతున్నారు.

# ఇచ్చంపల్లి - భోపాలపట్నం - పోలవరం ప్రాజెక్టులు

గోదావరి నది మీద మహారాష్ట్ర-మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉమ్మడిగా భోపాలపట్నం వద్ద జలవిద్యుత్ పథకం ప్రతిపాదనలు 1973 నుండి నలుగుతున్నాయి.

సిరోంచ తాలూకాలోని దేవలీ గ్రామం వెట్ట గ్రామాల దగ్గర ఇంద్రావతి నదికి 4 కి మీ ఎగువన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తగిన స్థలంగా సూచించారు. ఈ ప్రాజెక్టు పశ్చిమ భాగం మహారాష్ట్ర లోకి, తూర్పు భాగం మధ్యప్రదేశ్ లోకి వస్తుంది.

దేవలీ గ్రామం మహారాష్ట్రంలోని చంద్రాపూర్ కు 237 కి మీ దేవలీకి బలార్షా అష్టి, అల్లపల్లి, జిమాల్ గడ్డ గుండా రవాణా సౌకర్యం ఉంది. భోపాలపట్నం దేవలీకి దిగువన తూర్పుగా 81 కి మీ దూరంలో ఉంది.

ఈ ప్రాజెక్టు సాంకేతిక వివరాలు :

1. పూర్తి నీటిమట్టం - 200.25 మీటర్లు (657 అడుగులు)
2. అత్యధిక నీటిమట్టం - 201.16 మీటర్లు (660 అడుగులు)
3. ప్రాజెక్టులో మొత్తం నీరు - 949459.4 మిలియన్ లక్షలు.
4. ప్రాజెక్టు ఉపరితలం ఎత్తు 204.21 మీటర్లు (670 అడుగులు)
5. ప్రాజెక్టు ఎత్తు (అత్యధిక) 97.7 మీటర్లు
6. ప్రాజెక్టు వెడల్పు 569 మీటర్లు
7. ప్రాజెక్టులో నీరు ఆక్రమించే భూభాగం 1174 హెక్టార్లు

(ఎమ్. ఎస్. + ఎమ్. పి.)

8. మునిగిపోయే గ్రామాలు

| | | |
|---|---|---|
| మహారాష్ట్ర | - 37 | మొత్తం 52 |
| మధ్యప్రదేశ్ | - 15 | |

9. ప్రాజెక్టు కింద నిర్వాసితుల సంఖ్య (1961 జనాభా లెక్కల బట్టి) మహారాష్ట్ర - 7669
మధ్యప్రదేశ్ - 1554

విద్యుత్ ఉత్పత్తి :-

67 మీటర్ల నుంచి 91 మీటర్ల ఎత్తు నీటిని నిల్వ చేస్తారు తూర్పున 237 మీటర్ల పొడవున భూగర్భంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మిస్తారు. డ్యాంలో 125 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే 8 సెట్లు జనరేటర్ అదనంగా 75 మె. వా. ఉత్పత్తి చేసే సెట్లు మొత్తం 1225 మె. వా. ఉత్పత్తికి ప్రతిపాదించారు.

ప్రాజెక్టు ప్రయోజనం :-

| | | |
|---|---|---|
| నీరు నిల్వ చేయడానికి ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు | - 121 కోట్లు | మొత్తం 403 కోట్లు |
| విద్యుత్ ఉత్పత్తి ఖర్చు | - 60 కోట్లు | |
| పరికరాలు | - 222 కోట్లు | |

దీంట్లో మహారాష్ట్ర 45 శాతం అంటే 191 కోట్లు భరించాలి మిగిలింది మధ్యప్రదేశ్ వంతు. ఈ పెట్టుబడిమీద రాబడి 10.6 శాతం 40 కోట్లు రూపాయలు విద్యుత్ పన్నుగా వస్తుంది.

మహారాష్ట్రలో మునిగే ప్రాంతాల వివరాలు :-

మధ్యప్రదేశ్ ప్రభుత్వం 660 అడుగుల ఎత్తువరకు మునిగే ప్రాంతాలు సర్వే చేయించి తయారు చేసిన (1982) అంచనాలబట్టి

మునిగే భూమి

| | | | |
|---|---|---|---|
| 1) వ్యవసాయంలో ఉన్నది | 14218 హె. | | మొత్తం 40077 |
| 2) అడవి | 19013 హె. | | హెక్టార్లు |
| 3) బంజరు | 6846 హె. | | |

మహారాష్ట్రలో మునిగే గ్రామాలు (పూర్తిగా)

1) గేర్వ్యాడ్, 2) చిత్యాలి, 3) మంగర్‌పెట్ట, 4) దామరెచ, 5) మంపు. 6) కూరెంపల్లి, 7) కోడెకర్మ. 8) దుబ్బగూడెం, 9) బ్రాహ్మయపల్లి, 10) వెచ్చాలి,. 11) మోటుమగుడు, 12) కొడిస పట్టి, 13) చౌడంపల్లి, 14) గూజి, 15 యెర్మనూర్. 16) రేపాలి, 17) పొల్లి, 18) చౌధరా, 19) అలదండి, 20) పాటేపల్లి, 21) కేడమరి, 22) వడ్కెలి, 23) సమీర్‌పల్లి, 24) పల్లి. 25) జోత్యా, 26) మర్పల్లి, 27) లోరివా మరియు మాలెరఫాణం కొంతభాగం.

కొంతభాగం మునిగే ఊళ్లు.

28) కసనూర్, 29) తోడేర్, 30) అరెండ, 31) బెజెంపల్లి. 32) కుచ్చోర్, 33) నెరిమిల్లి, 34) పతంపుండి, 35) జార్‌గూడ, 36) పల్లి.

ఈ గ్రామాల పునరావాసానికి 33 లక్షల ఖర్చును చాందాపూర్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ అంచనా వేశారు.

1913 హెక్టార్ల మంచి అడవి మునుగుతుంది. కాబట్టి వేరే మొక్కల పెంపకానికి అదనపు వ్యయం అవుతుంది.

దిగువన ఇచ్చంపల్లి ప్రాజెక్టు ప్రారంభం కాకముందే భోపాలపట్నం ప్రాజెక్టు పూర్తి చేయాలి.

## ఇచ్చంపల్లి ప్రాజెక్టువల్ల
## మహారాష్ట్రలో మునిగిపోయే అడవి, భూములు

మునిగిపోయేవి :-

1) రిజర్వ్ అడవులు - 11299 హెక్టార్లు
2) రక్షిత అడవులు - 1,186 హెక్టార్లు
3) రివెన్యూ అడవులు - 7,108 హెక్టార్లు మొత్తం 19,593

భూమి :-

సాగులో ఉన్నవి 11,887 హెక్టార్లు
ఇతర భూములు 7,853 హెక్టార్లు మొత్తం 19,740
మొత్తం భూమి అడవి - 39,333 హెక్టార్లు

మునిగిపోయే అడవులలో

1) అటవీశాఖ కింద 5186 హెక్టార్లు
2) అటవీ అభివృద్ధి కింద 7299 హెక్టార్లు ఉంది.

మునిగిపోయే పక్షంలో, పదేళ్ళలో చేపట్టవలసిన అడవుల నరికివేత వల్ల 1,46,000 ఘనపుమీటర్ల కలప, 7,60,000 బిల్లెట్ల వంటచెరకు, 5,800 టన్నుల వెదురు లభిస్తుంది.

ప్రస్తుతం ఈ అడవుల సాలుసరి ఉత్పత్తి 16,100 ఘనపుటడుగుల కలప, 14,000 పుల్లు, 500 టన్నుల వెదురు లభిస్తుంది. ప్రతి సంవత్సరం 1250 హెక్టార్ల అడవి నిర్మూలించాల్సి ఉంది. ఈ నరికివేత ఖర్చు 3.68 కోట్లు వేరేచోట అడవి పెంచడానికి 1.16 కోట్లు ఖర్చు అవుతుంది. దీనికోసం ఒక అసిస్టెంటు కన్సర్వేటర్ ఆఫీసును ఏర్పాటు చేయాలి. వారికి జీతాలు వ్యయం రు. 0.45 కోట్లు. మొత్తం ఖర్చు (3.68, 1.16, 0.45) 5.29 కోట్లు.

* * *

ఇచ్చంపల్లి గోదావరి నది మీద కరీంనగర్ జిల్లా ముకునూరు గ్రామంలో నిర్మించడానికి ప్రతిపాదించారు. దీనివల్ల 63,580 హె.కు సాగునీరు, 975 మెగావాట్ల విద్యుత్ శక్తి లభిస్తుందని అంచనా, ఈ విద్యుత్ ఆంధ్రప్రదేశ్ 263.25 మెగావాట్లు, మధ్యప్రదేశ్ 370.50 మెగావాట్లు, మహారాష్ట్ర 341.25 మెగావాట్లు పంచుకుంటారు. కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలు ఈ ప్రాజెక్టు వల్ల లాభం పొందుతాయి. రవాణా సౌకర్యం, చేపల పెంపకం, వరదలను తగ్గించడం అదనపు ప్రయోజనాలు,

## ఇచ్చంపల్లి - రాయభూపాలపట్నం ప్రాజెక్టులు

మన 'ఆధునిక దేవాలయాలైన' అభివృద్ధి పథకాల క్రూరత్వానికి ప్రతీకలు. ఈ రెండు ప్రాజెక్టులమధ్య చిన్న చిన్నవి మరో 24 ప్రాజెక్టు లున్నాయి. అన్నీ కలిపి 75,000 మంది గోండ్లో తెగలకు చెందిన గిరిజనుల 0.172 మిలియన్ హెక్టార్ల అడవి భూముల మనుగడతో చెలగాట మాడతాయి.

ఈ ప్రజల నందరినీ 1984 నుండి సంఘటిత పరచే ప్రయత్నం జరుగుతుంది. 1984 ఏప్రిల్ 9న జరిగిన ఊరేగింపు సుందర్‌లాల్ బహుగుణ హాజరైనారు. తమ అనుమతి లేకుండా అడవి భూములలో పనులు చేపట్టవద్దని కేంద్రప్రభుత్వం కూడా వత్తిడి తెచ్చినట్లు కనిపించింది. ప్రజలు కొంత శాంతించిన తరువాత తిరిగి మొదలు పెట్టవచ్చని ప్రభుత్వం తాత్కాలికంగా పనులు నిలిపివేసింది.

కాని అదే సమయంలో ఈ ప్రాంతాలలో అభివృద్ధి పనులను కూడా నిలిపివేసింది. అడవి కాపాడాలని పర్యావరణం దెబ్బతినకూడదని పట్టుపడుతుంటే: అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రభుత్వం వాదించ సాగింది.

మే 1986 లో ధనోరాలో మరో పెద్ద ఊరేగింపు జరిగింది. దీంట్లో వ్యాపార అవసరాలకు చెట్లు నరకకూడదని, అటవీ భూము లలో చాలాచోట్ల చెట్లు లేవని - అక్కడ చెట్లు పెంచుకునే పథకాలు చేపట్టాలని పిలుపు ఇచ్చారు. పరిమిత స్థాయిలో మాత్రమే స్థానికంగా రిజర్వాయర్ లు విద్యుదుత్పత్తిపథకాలు చేపట్టాలనికూడా ప్రకటించడం జరిగింది. 1988 లో బాబా ఆమ్టె తదితరులు ప్రధానమంత్రికి తాము అభివృద్ధికి వ్యతిరేకులం కాదని - ఇలా ఒక ప్రాంతం ప్రజలను మరో ప్రాంతం అభివృద్ధికి బలిచేసే పథకాలకు వ్యతిరేకులమని ఒక ఉత్తరం వ్రాశారు. 1988 హేమల్కసతో దేశంలోని ప్రముఖులందరూ చేరి అభివృద్ధి విధానాలు గూర్చి ఆందోళన వ్యక్తం చేశారు.

ఎంతో భూమి సాగులోకి వస్తుందని లెక్కలు వేసి డాములు కడుతున్నారు. దానిలో సగానికి కూడా నీరు అందడం లేదు. నిర్వా సితులకు సొమ్ము చెల్లించడంతో అంతులేకుండా జాప్యం జరుగుతున్నది.

లాభనష్టాలు అంచనా వేస్తే ఇంత సొమ్ము ఈ పథకాలకు పెట్టడం వృథా అని తెలుస్తుంది. ప్రాజెక్టు కట్టదలచుకుంటే మునిగి పోయే గ్రామాలవారి డిమాండ్లు కూడా పరిగణలోకి తీసుకోవాలి. వారికి న్యాయం జరిగాక పథకాలకు నాంది పలకాలి. మరొక విషయం: గుజరాత్ లో మోర్విడామ్ కూలిపోయినపుడు నదికి దిగువ డామ్ వల్ల లాభం పొందని జనం కూడా నష్టపోయారు. కాబట్టి ఇరుగు పొరుగు వారితో కూడా సంప్రదించాలి. ఎంతసేపు అప్పు ఇచ్చేవాడు ఎవడు? కేంద్ర ప్రభుత్వంతో అప్పులగూర్చి రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నీళ్ళ పంపకాల గూర్చి వాదోపవాదాలు చేయడమే కాని మునిగేవాడి సమస్యలు-ఇరుగు పొరుగు బాధితులు వీటిని గూర్చి సమగ్రదృష్టితో ప్రభుత్వాలు వ్యవహరించడం లేదు. సత్యాగ్రహాల ద్వారా చర్చల

ద్వారా ప్రత్యక్ష చర్యద్వారా ఈ సమస్యలను చర్చకు పెట్టడం — బాధితుల పక్షం వహించడం స్వచ్ఛంద సంస్థల వంతైంది. అందుకు హర్షించకపోగా ఈ ప్రయత్నాలను విమర్శించడం, గండికొట్టడం వల్ల మునిగేవాళ్ళు డామ్ కావాలనేవాళ్ళ మధ్య సంఘర్షణా పూరితమైన ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతుంది. మనుషులకు డబ్బిచ్చి వదిలించుకోవడం — అనాథలను చేయడం మానవత్వం కాదు.

రాజకీయ నాయకులు జనానికి లేనిపోని ఆశలు పెట్టి ఎలా విధ్వంసానికి పురికొల్పుతారో ఒక ఉదాహరణ :

మణిపూర్‌లోని ఈశాన్య రాష్ట్రాలలో కల్లా పెద్ద సరోవరం ఉంది. ఆ సరస్సులో పూండి అనే దిబ్బ ఉంది. ఈ దిబ్బ మీద ప్రపంచంలోనే అరుదైన జింకలు పెరుగుతున్నాయి. ప్రతి రాజకీయ నాయకుడికి ఆ దిబ్బను ప్రజలకు వ్యవసాయం కోసం పంచిపెడతామని వాగ్దానాలు చేయడం అలవాటే, అక్కడ 40 కి మీ ప్రాంతం ఈ జింకల కోసం అభయారణ్యంగా ప్రకటించారు. ఆ భూమి తమకు పంచిపెడతారనే ఆశతో ఉన్న ప్రజలు ఆ అభయారణ్యం తగుల పెట్టారు. ఇప్పుడక్కడ కేవలం 19 జింకలే మిగిలాయి.

గోదావరి లంకల్లో ఎన్నో జింకలుంటాయి. ఇవి ప్రతి సంవత్సరం వరద లొచ్చినప్పుడు కొట్టుకొనిపోయి నశిస్తున్నాయి. వీటిని ధవళేశ్వరం బరాజు దగ్గర ఆ శాఖకు అవసరంలేని ఖాళీ స్థలంలో తెచ్చి పెంచుదాము. కంచెకు సొమ్ము సమకూర్చమంటే- లేకపోవడం సరే - ఆ స్థలం బీద ప్రజలకు వాగ్దానం చేసూ ఈ మూగ జీవులకు — ప్రజలకు మధ్య శత్రుత్వాన్ని ఉద్భృతం చేస్తున్నారు నాయకులు. వాటి మాంసం కోసం ఉవ్విళ్లూరే ప్రవృత్తే జనానికి ఎలాగూ ఉంది. వాటి నివాసం మీద కూడా దాడి చేయడం ఈ వాగ్దానాల పుణ్యం.

అలాగే ఏదైనా అటవీ ప్రదేశాన్ని గనుల తవ్వకానికో ఇతర వనరుల కోసమో స్వాధీనం చేసుకోవాలంటే ప్రబుద్ధులు. ముందు ఒకటి రెండేళ్ళు అక్కడి చెట్లనన్నీ అక్రమంగా నరికేసి - అక్కడ చెట్లు లేవు - అటవీ సంరక్షణ చట్టం అక్కడ ఏం చేయాలన్నా అడ్డు వస్తుందంటూ ఒక ఉన్మాదం ఎక్కిస్తారు. అంతేకాదు ప్రభుత్వాలు కూడా ఏదన్నా పథకం ప్రతిపాదన ఉంటే అక్కడి అభివృద్ధి పథకాలకిక పెట్టుబడి పెట్టరు. అడవులను పెంచరు. వాటిని పట్టించుకోరు అక్కడేం లేదు. ఆ ప్రదేశం మునిగిపోతే యేం అని కొంతకాలం తరువాత ప్రజలేగొడవ లేవదీస్తారని నాయకులకు తెలుసు.

ఇచ్చంపల్లి, భోపాలపట్నం పథకాలకింద మునిగిపోయేవాళ్ళతో సంఘీభావం ప్రకటించి ఒక యం.యల్.ఏ తిరిగి ఎన్నికయ్యాడు. ఈ పోరాటం వ్యతిరేకించి డామ్ కోసం పనిచేసిన ఇద్దరు యం.యల్.ఏలు ఓడిపోయారు. ఒకసారి ఓటర్లు, ప్రజలు జాగృతమైతే సంగతేమిటో వాళ్లే తేలుస్తారు.

ఈ మనుగడకోసం సంఘర్షణ వివిధ రూపాలలో వివిధ వర్గాల మధ్య కలతలు రేపుతోంది ఎవరిది పైచేయి అవుతుంది అంటే ఒక చే సమాధానం బలవంతులది. ఎవరు బలవంతులు అంటే అది సందర్భాన్ని బట్టి మారుతుంది. జంతువులు - మనుష్యులమధ్య ఈ ఘర్షణలో చివరకు మనిషే గెలుస్తాడు. మనుషులమధ్య బలవంతులు గెలుస్తారు. కాని పరాజితులైన బలహీనులే చివరకు మానవజాతికి తగిన గుణపాఠం నేర్పుకుంటారు. ఆ గుణపాఠం ముందే నేర్చుకో లేమా ? సమగ్రదృష్టిని అలవర్చుకోవడానికి తిన్న దెబ్బలు చాలవా

చరిత్ర నుండి పాఠం నేర్చుకోకపోతే -

చరిత్రే బలవంతంగా పాఠాలు నేర్పుతుంది-తగినబుద్ధి చెబుతుంది.

— o —

తూర్పు గోదావరి జిల్లా

# గిరిజనుల భూములకు పొగాకు శాపం

రాజవొమ్మంగి మండలం

పూర్వపు రోజులలో ఏజెన్సీలో వాణిజ్య పంటలకంటే సాధారణ పంటలు పండించేవారు. ఎక్కువగా వరి, జొన్నలు, గంటి, కంది, సామ మొదలైన పంటలు పండించేవారు,

కాని ప్రస్తుతం ఎక్కడ చూసినా పొగాకు పంటలేని గ్రామం లేదు. రాజవొమ్మంగి మండలంలో 62 గ్రామాలలో కూడా కనీసం ఒక ఎకరం నుంచి 5 ఎకరాల వరకు పండిస్తున్నారు.

మొదటిసారిగా ఈ పొగాకును పండించింది గిరిజనేతరులు అని చెప్పాలి. సాధారణంగా గిరిజనేతరులు దిగువ ప్రాంతాల నుంచి వ్యాపార నిమిత్తం, మరొక కారణం చేతనో ఏజన్సీ (బ్రిటిష్‌వారు ఇండియావచ్చి ఆక్రమించినట్లు) వచ్చి గిరిజనుల దగ్గరనుంచి భూము లను కౌలుకు తీసుకొని పొగాకు లేక ఇతర పంటలు వేయడము జరిగింది. ఇందులో కొంతో, గొప్పో లాభం వస్తుంది. ఇది చూసి మిగతా గిరిజనులు పొగాకు పంటమీదఆశ చూపిస్తున్నారు. కొంత మంది రైతులు ఒక ఎకరం పొగాకువేస్తే మరొక ఎకరం వరి వేయటం జరుగుతుంది. కాని కొందరు ఎక్కువగా పొగాకుకే ప్రాధాన్యత ఇస్తున్నారు.

పొగాకు కంపెనీ సూపర్‌వైజర్లు గ్రామంలో చదువుకున్న నిరుద్యోగికి ఒక కండిషన్ మీద ఉద్యోగం ఇస్తారు. కండిషన్ ఏమి టంటే తెలిసిఉన్న గ్రామాలన్నిటిలో పరిచయమైన వ్యక్తులచేత పొగాకు పంట వేయించటం, అంతేకాక అతనికి ఉద్యోగం పర్మినెంట్

చేయటం, జీతం పెంచటం వాహానము మొదలైన సదుపాయాలు కల్పిస్తాం అని ప్రోత్సహిస్తారు. దానికి ఫీల్డ్ వర్కర్ పొగాకు పంట వేయని వారిచేత కూడా వేయించటం జరుగుతుంది. ఈ విధంగా ఎక్కువ ప్రోగ్రెస్ చూపించనట్లు అయితే ఫీల్డ్ వర్కర్‌ని తీసివేస్తారని భయంతో వర్కర్ అందరిచేత ఈ పంటను వేయమని బలవంతం చేస్తారు

పొగాకు వేసే రైతులకు కంపెనీ వారు, పిండి సరఫరా చేయటం జరుగుతుంది. నారు పిండి సరైన సమయంలో అందక, లేక వర్షం సరిగా కురవకపోవటం వలన ఒక్కొక్కసారి పంట దిగుబడి రాదు, ఒక్కొక్కసారి పూర్తిగా నాశనం అయిపోతుంది.

కంపెనీ బ్యాంక్ ద్వారా పంటలకు, ఎకరానికి రు. 1,000/-లు ఋణం ఇస్తుంది. కంపెనీ పిండి బస్తాలు ఇస్తుంది. ఈ అప్పు మాత్రం మిగులుతుంది. అప్పు తీర్చనట్లయితే జప్తు చేస్తాం అని రసీదు పంపించిన సందర్భాలు కొన్ని లేకపోలేదు. ఉదాహరణకు లాగరాయి కమ్మన్నలికు రెండు సంవత్సరాల క్రితం పొగాకు పూర్తిగా నాశనం అయింది. అటువంటప్పుడు వారిని చాలా ఇబ్బందులకు గురిచేయటం జరిగింది.

తూకం అవకతవకలు :-

పంట బాగా పండింది. ఈ సంవత్సరమునకు గట్టెక్కామురా అనుకున్న రైతులకు గ్రేడింగు విషయంలో కంపెనీవారు మోసాలు చేస్తున్నారు. కె. జి. రు. 14/-, 12/-, 8/- రకాలుగా ఉంటుంది. సహజంగా రైతు నోరు ఉన్నవాడు అయితే ఫరవాలేదు. కాని అమాయక రైతులను రు. 14/- రకాన్ని తక్కువ రకంగా చూపించి మోసం చేయటం జరుగుతుంది.

కంపెనీ అప్పు తీరిన తరువాత ఏమయిన మిగిలింది ఉంటే రైతులకు ఇవ్వటం జరుగుతుంది. ఆ పైన పొగాకు కొన్న నెల, రెండు నెలలు దాటిన పిదప డబ్బు యివ్వటం జరుగుతుంది.

## పొగాకు వలన రైతులు ఎలా నష్టపోతున్నారు ?

కాలయాపన :-

పొగాకు రు. 1000/- ల కోసం రైతులు బ్యాంకు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా పని త్వరగా అవదు. నారు కోసం, పిండి కోసం తిరగటానికే పుణ్యకాలం కాస్తా అయిపోతుంది.

1) నిజంగా ఈ తిరుగుడు మానుకొని ఎవరైనా పొలంపనికి పోతే రోజు కూలి అయినా మిగులుతుంది. కంపెనీ ఇచ్చే సొమ్ము కాక ఎకరానికి రు. 1500/- లు ఈ కూలీలు ఇతర ఖర్చుల కోసం 50 శాతం వడ్డీలు తెచ్చుకుంటున్నారు. వడ్డీ వ్యాపారం ప్రబలిపోతున్నది.

2) పండిన పొగాకు క్యూరింగ్ కోసం పాకలకు రు. 500/- లు కంపెనీ రైతులకు ఇస్తుంది. పాకలు వేసుకుంటే ఫారెస్టువారు తమ మామూలుకు సిద్ధం అయిపోతారు. రైతులు ఎదురు తిరిగితే ఒక తంటా లేకపోతే ఉన్నదంతా ఊడ్చుకుపోతాడు. ఉదాహరణకు :- ముల్లుమెట్ల గ్రామంలో ఎల్లం రామనరెడ్డి పాక వేసుకుంటే ఫారెస్ట్ వాచర్ వచ్చి లంచం ఇమ్మన్నాడు. దానికి రామనరెడ్డి ఎదురు తిరిగితే అతడు లేనిపోని భయాలు పెట్టి ఒక నెల రోజులు తిప్పించాడు. ఈ విధంగా అసలు పనిమానుకొని లేనిపోని సమస్యలకు గురి కావలసి వస్తుంది.

3) పొగాకు ఒక తాడులో ఒకదానివెనుక ఒకటిగా పెట్టి దండలాగా కట్టి ఆరవేయాలి. ఈ పని చేయాలి అంటే ఇంట్లో 10 మంది సభ్యులున్నా సరిపోరు.

గిడ్డంగి సదుపాయం లేకపోవడ :-

4) పొగాకు కంపెనీ వార్కి అమ్మేవరకు ఇంటిలోనే రైతు నిల్వ ఉంచాలి. కంపెనీ ఎప్పుడు కొంటుందో తెలియదు కాని పొగాకు మాత్రం ఇంటిలోపల, బయట ఎక్కడ చూసినా కనబడుతుంటుంది. కనీసం రైతు ఇంటిలో పడుకోవటానికి, కూర్చోవటానికి అసలు జాగా ఉండదు.

ఈ విధంగా ఉంటే పొగాకు వడక అనేక జబ్బులు వస్తాయి. కొంతమంది రైతులు తలపోటు వస్తుందని చెప్పుతున్నారు. మరికొంత మందికి వాంతులు కూడా వస్తున్నాయి అన్నారు.

5) కంపెనీకి పొగాకు వేసేటప్పుడు రైతులు ఒక వరసగా పెట్టి బేళ్లు కట్టాలి. ఆ విధంగా చేయకపోతే కంపెనీ కొనదు.

6) కంపెనీ లేట్ చేసినా, మనం ఆలస్యం చేసినా రైతు నష్ట పోవటం ఖాయం. ఎందుకంటే పొగాకు కాలం దాటిందంటే పెంట మీద పోయడానికి కూడా పనిచేయదు.

7) పొగాకు పొలం నుంచి ఇంటికి తెచ్చిన తరువాత కంపెనీ వార్కి వేసే వరకు దానిని చంటిపాప వలె కాపాడుతూ ఉండాలి. వర్షంలో తడిసి గాని, ఇతర డేమేజ్ అయినాకాని అమ్మకం అవదు. రైతుకు ఎంత అర్జెంటు పనిఉన్నా వాయిదా వేయవలసిందే.

8) పొగాకు పంట వేయటానికిగాను గిరిజనేతరులు గిరిజనుల దగ్గరనుంచి భూములు కౌలు నిమిత్తం తీసుకొన్నవి జాతీయం చేయటం జరుగుతుంది. అంతేకాక గిరిజనేతరులు ప్రభుత్వ భూములాక్రమించి ఈ పొగాకు వేస్తున్నారు.

పొగాకునారు ఎకరానికి 10,000 మొక్క పండుతుంది. 1,000 నారు ఖరీదు రు. 30/- లు. పిండి ఎకరానికి డి. ఏ. పి. ఒక బస్తా (40 కే. జి), ఎస్. ఓ. పి. రెండు బస్తాలు (50 కే. జి, ఒక బస్తా), CAN ఒక బస్తా (50 కే.జి) పడుతుంది. డి. ఏ. పి. ఒక బస్తా ఖరీదు రు. 150/- లు, ఎస్. ఓ. పి. రు. 110/- లు, CAN రు. 90/- లు, నారు మీద రు. 30/- ల పైన రు. 1-50 పై. వడ్డీ కూడా ఉంటుంది.

అంటే రైతుకు ఎకరానికి నారు పిండి కలిపి రు. 650/- ల పైన ఖర్చు అవుతుంది,

నారు పిండి ఇవ్వటంలో తేడాలు :-

రైతులకు పొగాకు నారు ఇచ్చేటప్పుడు వెంటనే కంపెనీవారు నోట్ చేసుకోనటం జరగటం లేదు. రైతులకు పాస్ బుక్స్ ఇచ్చే టప్పుడు మాత్రమే అప్పు ఎంత పడింది, నారు ఎంత ఇచ్చింది వ్రాస్తుం టారు. అటువంటప్పుడు తక్కువ ఇచ్చినవార్కి ఎక్కువ ఇచ్చినట్లు మొదలైన తేడాలు వస్తున్నాయి. ఉదాహరణకు వోగిపాలెం గ్రామంలో ముర్ల లక్ష్మయ్య వాస్తవముగా 10,000 నారు ఇచ్చారు. కాని కంపెనీ ఇచ్చిన పాస్ బుక్‌లో 15,000 నారు ఇచ్చినట్లు ఉంది. అదే విధంగా ముర్ల రాము 3000 నారు తేడా వచ్చింది. ఈ విధంగా జరగటం వలన లక్ష్మయ్యకు 159/- రు, ముర్ల రాముకు 80/- రు. అదనంగా ఖర్చు భారం పడుతుంది.

పిండి కూడా తక్కువ ఇచ్చి ఎక్కువ ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నవి. ఉదాహరణకు : లబ్బర్తిలో పూసం బాలుదొరకు మొత్తం 9 పిండి బస్తాలు ఇచ్చారు. కాని బుక్‌లో 10 బస్తాలు ఇచ్చినట్లు ఉంది. వోగిపాలెం గ్రామంలో రుంజు చంటబ్బాయికి ఎస్. ఓ. పి. బస్తాకి రు. 110/- లకు బదులు రు. 220/- లు కంపెనీ బుక్‌లో

వ్రాయటం మూర్తి లక్ష్మయ్యారు సి. వి. ఎస్. బస్తా ఒకటి ఎగస్త్రా ఇచ్చినట్లు ఉంది.

ఇటువంటి కేడాలు ఈ గ్రామాలలోనే కాకుండా మిగతా గ్రామాలలో కూడా ఉంటుంది. కంపెనీ పాస్ బుక్‌లో రైతు కట్ట వలసిన ఋణం మొద్దు సంఖ్యలో వ్రాయటం జరుగుతుంది. కాని నారు, పిండి ఖరీదులు విడివిడిగా బుక్‌లో ఉన్న కాలమ్స్ ప్రకారం పూర్తి చేయటం లేదు. ఆ విధంగా నోట్ చేయని పక్షంలో కంపెనీ రైతులవద్ద పూర్తి సమాచారం ఉండకూడదనే దురుద్దేశ్యంతో ఉన్నది అనుకోవాలి.

మారుమూల గ్రామాలలో పండిన పొగాకును రైతులు బండి కట్టించుకొని కంపెనీ దగ్గరకు తీసుకొని రావటం వారిదే బాధ్యత. కాని లోదొడ్డి, పూరేడు, వొగిపాలెం, ఓకుర్తి, వాతంగి గ్రామాల తూంకాలు జడ్డంగి, ఎ. బి. కాలనీలో నిర్వహిస్తారు. ఈ మారుమూల గ్రామస్తులు పొగాకు బేళ్ళు (కాటా) దగ్గరకు తీసుకొని రావటానికి చాలా అవస్థలు పడవలసి వస్తుంది.

పొగాకు రైతులను కంపెనీ పెట్టే బాధలు ఒక వంతు అయితే, మరొకవైపు ప్రకృతి చూపించిన ఆగ్రహానికి చాలామంది రైతులకు పొగాకు తోటల్లో, నీరు ఊటలుఎక్కి పూర్తిగా నాశనం అయిపోవటం జరిగింది.

నష్టపోయినవారి జాబితా ఈ క్రింది విధంగా ఉన్నది.

## వరదల వలన పొగాకుతోటల్లో నీరు డోటెక్కి-
## నష్టపోయిన రైతులు

| | రైతు పేరు | గ్రామం | విస్తీర్ణం |
|---|---|---|---|
| 1. | కుంభం సత్తిబాబు | గింజర్తి | 2-00 |
| 2. | కోసూరి బుచ్చబ్బాయి | ,, | 1-00 |
| 3. | పోడియం ముసలయ్య | గింజర్తి | 1-00 |
| 4. | నయిని సత్తిబాబు | ,, | 1-00 |
| 5. | భీమిరెడ్డి నాగేశ్వరరావు | వోగిపాలెం | 1-50 |
| 6. | మాకాడ చినరాములు | ,, | 0-50 |
| 7. | మామిడి రావయమ్మ | ,, | 0-50 |
| 8. | మాకాడ దాసు | ,, | 1-00 |
| 9. | కుంజ చంటబ్బాయి | ,, | 0-50 |
| 10. | సాదనపల్లి పెదబలస్వామి | ,, | 0-50 |
| 11. | మాకాడ చినబ్బాయి | ,, | 0-50 |
| 12. | ముర్ల సన్యాసిరా... | ,, | 0-50 |
| 12, | అంగరపు కోలియ్య | ,, | 0-50 |
| 14. | జర్తా నాగమణి | ,, | 1-50 |
| 15. | పప్పు లక్ష్మయ్య | దాకరాయి | 2-00 |
| 16. | మట్ట సుబ్బారావు | ,, | 0-50 |
| 17. | కొర్రా సూర్యారావు | ,, | 1-50 |
| 18. | జిరుగుడు సత్యనారాయణ | ,, | 0-50 |

## గిరిజనుల భూములను పొగాకు పంటపేరున గిరిజనేతరులు ఆక్రమించిన వారి పేర్లు

| S. No. | Name of the Tribe | Viilage | Extant Ac. Cat | |
|---|---|---|---|---|
| 1. | పూసం చిన్నబ్బాయి | సూరంపాలెం | 1-00 | సాహెబ్ (కొండపల్లినివాసం) |
| 2 | పూసం చిన్నబ్బాయి | ,, | 1-00 | సుర్ల జోగులు |
| 3. | పూసం చిన్నబ్బాయి | ,, | 1-00 | సింగంపల్లి ఎరికయ్య |
| 4. | పూసం చిన్నబ్బాయి | ,, | 1-00 | సుర్ల గజ్జాలమ్మ |
| 5. | పూసం చినబాలుదొర | ,, | 2-00 | కర్నాటక కృష్ణ (ఉప్పర్లు) |
| 5. | దుంపా ఎర్రయ్య | ఎ. బి. కోలనీ | 2-00 | కోరుమిల్లి వీరబాబు |
| 7. | దుంపా అర్జున | ,, | 2-00 | గంగిరెడ్డి తాతబ్బాయి |
| 8. | ముంగర చంద్రరావు | ,, | 1-50 | కోరుమిల్లి వీరబాబు |
| 9. | అన్నిక రాంబాబు | ,, | 2-00 | బేత చంటి |
| 10. | రావుల అదంద | ,, | 9-00 | సిక్కిరెడ్డి (గాదరాడ) |
| 11. | గడపల పకీరు | ,, | 3-00 | సిక్కిరెడ్డి (గాదరాడ) |
| 12. | గడపల పకీరు | ,, | 2.00 | కొప్పిశెట్టి సూర్యారావు |
| 13. | గడపల బాపుజీ | ,, | 1-00 | కొప్పన వెంకటారావు |

| | | | | |
|---|---|---|---|---|
| 14. | పెయ్యల చిన్నబ్బాయి | ,, | 4-00 | సిక్కిరెడ్డి చంద్రరావు (గాదరాడ) |
| 15. | పెయ్యల చిన్నబ్బాయి | ,, | 2.00 | సిక్కిరెడ్డి చంద్రరావు (గాదరాడ) |
| 16. | మాడెం బాలేసు | ,, | 2-50 | మల్లెపూడి వెంకటేశులు |
| 17. | కొప్పు కన్నబ్బాయి | ,, | 2-50 | మల్లెపూడి వెంకటేశులు |
| 18. | కొప్పు చినరాజులు | ,, | 2-50 | మల్లెపూడి దుర్గారావు |
| 19. | కొప్పు వెంకటనారాయణ | ,, | 4-00 | సిక్కిరెడ్డి బుల్లిబ్బాయి |
| 20. | కొప్పు సన్యాసిరావు | ,, | 3.00 | దాసరి సూర్యనారాయణ |

ఈ సంవత్సరము పొగాకు రేటు పెంచమని కంపెనీవార్ని డిమాండ్ చేయటం జరిగింది. పొగాకు రేటు కిలో రు. 14/- ల నుంచి రు. 25/- లకు పెంచాలని, రైతులుకు చాలా నష్టం వస్తుందని కంపెనీలా భాలు ఆర్జించి రైతులును మోసం చేస్తున్నారని డిమాండ్ చేస్తారు. దీని ప్రభావం వలన కంపెనీ పొగాకు కొనుగోలు కొంతకాలం ఆగిపోయింది. అయితే చివరకు కి. రు. 17-50 పై.కు కొనుగోలు నిర్ణయం జరిగింది. కాని తక్కువ రకంగా గ్రేడింగ్ చేసి పొగాకు కంపెనీల రైతులను దెబ్బతీశాయి.



వ్యాపారస్తులు - ఆందోళన :-

ప్రతి సంవత్సరం పొగాకు అమ్మకాలు అయిన తరువాత రైతులు చేతినిండ డబ్బులు ఉంటాయి. అటువంటప్పుడు సంతలో తయారు కావలసిన కొత్త వస్తువులు ఏమయిన కొనుగోలు జరుగుతాయి. దీనివలన తమ

కొనుక్కోలు తీసుకోనటమే కాక వచ్చే ఏడాది వ్యవసాయానికి పెట్టుబడికి, ఇబ్బంది ఉండదు. ఒక మాటలో చెప్పాలంటే మార్కెట్ స్థిరత్వం ఉంటుంది.

పొగాకు వలన పూర్తిగా నష్టం వచ్చిందని చెప్పటంతో పాటు కొన్ని ఉపయోగాలు ఉన్నవి.

1. ఎందుకు పనికిరాని భూములు కూడా సాగుచేసి లాభాలు పొందుతున్నారు.
2. ఈ పంటకు పెట్టుబడి దశలవారిగా పెట్టటానికి అనుకూలంగా ఉంటుంది.
3. పొగాకు వేసే రైతులకు బ్యాంక్ లోన్ ఇవ్వమని కంపెనీ రికమండేషన్ చేసి సహాయం చేస్తుంది.
4. రైతు కుటుంబ సభ్యులకు ఇదే కుటీర పరిశ్రమలాగ పనిచేస్తుంది.

## దేవీపట్నం మండలంలో పొగాకు పంట వివరాలు

ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో రైతులు పొగాకు వేసారు. ఒకటి ఐ. ఎల్. టి. డి. ప్రోత్సాహం వల్ల వేసారు. అయితే ఐ. ఎల్. టి. డి. వారు నారు, ఎరువు, కాక, ఖర్చులతో ఆశపడి రైతులు పొగాకు హుషారుగా వేయటం జరిగింది. పంట అయ్యేక లాభం వస్తుందో రాదో కాని పొగాకు వేసి మొదటలోనే నష్టపోయామని బాధపడుతున్న రైతులు కూడా వున్నారు.

### దేవీపట్నం మండలం :-

ఇందుకూరు పేట గ్రామంలో సుమారు 150 ఎకరాల భూమిలో గిరిజనేతరులు పొగాకు వేసినట్లు తెలిసినది. ముత్యంపొంద గంగంపాలెం

గ్రామంలోని తుర్రం సూర్యారావు 1 ఎకరంలో పొగాకు ఐ.ఎల్.టి డి. ప్రోత్సాహంతో చేసానని వారు ఇచ్చిన నారు, ఎరువు, డబ్బు కాక రు. 1,500- వరకు తను అప్పో సొప్పో చేసి పొగాకు పెంచుతున్నట్లు చెప్పారు. గతంలో వంగతోట వేసేవాడినని అమ్మితే (వంకాయలు) రు. 100/- లు వచ్చేవని మొదటిసారిగా ఈ పొగాకు వేసానని లాభం రావడం మాటకేంకాని కనీసం అప్పులుపాలు కాకపోతేచాలని అంటున్నారు.

అలాగే పోతవరం రైతులు కుంజం అబ్బులు ఈ సంవత్సరం ఐ. ఎల్. టి. డి. ప్రోత్సాహంతో వేసి మునిగిపోయానని అంటు న్నారు. వాటికలుపుతీత లేబర్ ఖర్చులకోసం కాడిఎడ్లు అమ్మేసారు. అయినా ఈ రైతు జ్వరం వాతపడడం వల్ల పుగాకు పంట పోయిందని అవస్థ పడుతున్నాడు. ఎమ్. రావిలంకలో మల్లిపూడి పెద్దకాపు, కొలం వెంకటరమణ పొగాకు వేసి అనేక ఇబ్బందుల వల్ల వదిలేసారు, కొండమొదలు రామిరెడ్డి కూడా కొంత పొగాకు పంట నష్టపోయారు.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | చోడి ముసలయ్య | పొతుకొండ | 1-00 | పంట పోయింది. |
| 2. | మడకం అశ్వర్రావు | ,, | ,, | |
| 3. | చోడి బాపన్నదొర | ,, | ,, | |
| 4. | కుంజం పొట్టిదొర | ఉప్పయిపాలెం | ,, | |
| 5. | మడకం పొట్టిదొర | ,, | ,, | |
| 6. | దోనెపల్లి పెదకాపు<br>రామన్నపాలెం<br>(మడకం శ్రీరాములు పొలం) | శరభవరం | 5-00 | |
| 7. | చోడి ధర్మరాజు | కంబలంపాలెం | 1-50 | |
| 8. | చవలం నరసింహులు | ,, | ,, | |

9. ముద్రం రాజన్నదొర కంబాలంపాలెం 1.50
10. కురసం బాపనమ్మ ,, ,,
11. చారపు బాపిరాజు ,, ,,

కంబాలంపాలెం రైతులు ప్రతి సంవత్సరం వంగతోటలు వేసే వాడు కాని ఈసారి ఈ పొగాకు వేసారు. అందువల్ల ఈ సంవత్సరం వంకాయ రేటు ఇందుకూరుపేట మార్కెట్టులో కావిడి రు. 150/-ల దాకా వుంది అయినా కాయలేదు. మనం ఎందుకు వేసాము ? అని బాధపడుతున్నారు. ఐ. ఎల్. టి. డి. ఇచ్చిన సొమ్ముకు ఈ రెట్లు అప్పు చేసి పొగాకు తోటకు పెట్టవలసి వస్తోందని అంటున్నారు,

పెట్టుబడి పెట్టలేక పోతుకొండ రైతు చోడి ముసలయ్య పొగాకు దక్కించుకోలేక నష్టపోయాడు.

## పొగాకు మరియు దుంపతోటలు రంపచోడవరం మండలం

రంపచోడవరం మండలంలోని వివిధ గ్రామాలలో గిరిజనులు భూములను కౌలుకు ఐ. యల్. టి. డి. వారి ఆర్థిక సహాయముతో గిరిజనుల పేరున పొగాకు పండించుచున్న వివరాలు, మరియు గిరిజనులు వారి భూమిలో వారే ఐ. ఎల్. టి. డి. వారి ఆర్థిక సహాయముతో పొగాకు వేసిన భూమి వివరాలు. మరియు కొంతమంది గిరిజనుల భూములను వేళ్ళ తరబడి కౌలుకు తీసుకొని దుంపతోటలు వేసిన వివరాలు ఈ క్రింద ఇవ్వబడినవి.

జాగరంపల్లి :-

రంపచోడవరంలో ఉన్న ఒక గిరిజనేతరుడు కురిదుపాటి [illegible] దొర [illegible] 2 ఎకరాల భూమిలో పొగాకు వేసాడు. ఇంకా ఇద్దరు గిరిజనులు వారే స్వంతంగా వేసుకున్నారు.

1) పోసు గంగనదొర 1 ఎకరం – పొగాకు
2) భూంగ లచ్చన్నదొర 1 ఎకరం – పొగాకు

ఐ. పోలవరం :-

1. లక్షణస్వామి (మల్లారం) అనే గిరిజనేతరుడు. కంగల వెంక టేశ్వర్లు దొర 2 ఎకరాల భూమిలో వరి వేసాడు. మరియు పండా బాలుదొర, కారం అబ్బాయిదొర (చినబీరంపల్లి) అనే గిరిజనుల 10 ఎకరాలు కౌలుకు తీసుకొని దుంపతోట వేసాడు.

2. నాగేశ్వరరావు (మల్లారం) అనే గిరిజనేతరుడు పండా బాలుదొర, కారం అబ్బాయిదొర అనే గిరిజనుల 10 ఎకరాల భూమిలో దుంపతోట వేసాడు.

3. సూరిబాబు అనే మరొక గిరిజనేతరుడు మడి బాపనమ్మ (పెద బీరంపల్లి) అనే గిరిజన స్త్రీయొక్క 5 ఎకరాల భూమిలో 2, 3 సంవత్సరాల నుండి దుంపతోట వేస్తున్నాడు.

4. బంధం పెదసూరన్నదొర అనే గిరిజనుడి 2 ఎకరాల భూమిలో సీతపల్లికి చెందిన సాయిబు అనే గిరిజనేతరుడు దుంపతోట వేసాడు.

5. భాస్కరరావు (చొదరి) అదే గిరిజనేతరుడు, కంగల సత్య నారాయణ మరియు కంగల చంట్టబ్బాయిదొర అనే గిరిజనుల 7 ఎకరాల భూమిలో దుంపతోట మరియు వరి వేసాడు. (3 ఎకరాలు దుంపతోట, 4 ఎకరాలు వరి).

కాకవాడ గండి :-

ఈ క్రిందివారు వారి భూములలో వారే ఐ. ఎల్. టి. డి. సహాయంతో వేసుకొన్న పొగాకు తోటల వివరాలు :-

| | | |
|---|---|---|
| 1) | చెవల బుచ్చిరెడ్డి తండ్రి సన్యాసిరెడ్డి చెలకవీధి | 2 ఎకరాలు – పొగాకు |
| 2) | పల్లాల సోము రెడ్డి తండ్రి లక్ష్మయ్య చిన్నారెడ్డి | $1\frac{1}{2}$ ఎకరాలు – పొగాకు |
| 3) | వెండెల గంగరాజు తండ్రి లక్ష్మయ్య | $1\frac{1}{2}$ ఎకరాలు – పొగాకు |
| 4) | కడబాల తాతబ్బాయి తండ్రి చిన్నయ్య | 1 ఎకరం – పొగాకు |
| 5) | సూర్ల ఆదిరెడ్డి తండ్రి మలిరెడ్డి | 1 ఎకరం – పొగాకు |

ఇస్మాయిల్ అనే గిరిజనేతరుడు, కుర్ల మంగిరెడ్డి తండ్రి లింగా రెడ్డి అనే గిరిజనుడి 5 ఎకరాల భూమిలో పొగాకు వేసాడు. ఇస్మాయిల్ రెండవ భార్య కుర్ల లక్ష్మి పేరిట ఈ పొలం ఉందని పొగాకు అధికార్లు చెపుతున్నారు.

పొగాకు వేసి రైతులను పొగాకు వలన లాభం కాదుకదా నష్టమే ఎక్కువగా కనబడుతున్నది. ఇంతకు ముందు కూరగాయల తోటలు వేసినప్పుడే దాని పెట్టుబడిపోయి కొంత లాభం వచ్చేది. కాని ఈ పొగాకు వలన అటువంటిది ఏమీ కనబడుటలేదు. ఈ పొగాకు వేయించేటప్పుడు ఐ. ఎల్. టి. డి. వారు గొప్పగా చెప్పి అంటకడు తున్నారు. అందులో కొంత లేతనారు ఇవ్వటం వల్ల అది కొంత నష్టం వస్తున్నది. దీనిని అడగలేకపోతున్నాము. ఎందుకంటే ఇచ్చే టప్పుడు వారు ఏదో ఉచితంగా ఇచ్చినట్లుంటుంది. ఈ పొగాకు ఒక సంవత్సరం వేసిన రైతు దాని నుండి తప్పించుకోలేక పోతున్నాడు. ఎందుకంటే ఐ. ఎల్. టి. డి, బాకీ తీర్చుటకు గాను వచ్చే సంవత్సరం కూడా పొగాకే వేయువలసి ఉంటుంది. దీనితో ఐ. ఎల్. టి. డి. వారు

రైతులను తన గుప్పిట్లో పెట్టుకుంటున్నారు. దీనివలన కూరగాయలు, ఆకుకూరలు కూడా పండించుట మానివేస్తున్నారు. అందుకు ఈ మండలాలలో కూరగాయల రేట్లు కూడా విపరీతంగా పెరిగి పోతున్నాయి.

ఈ పొగాకు, దుంప పంటలు వచ్చినప్పటి నుండి గిరిజనులు, గిరిజనేతరులకు భూములను ఎక్కువగా కౌలుకు ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏ గిరిజనుడి పొలం, ఆ గిరిజనుడే ఏదో ఒకటి పండించుకొనేవాడు.

## గిరిజన భూములకు పొగాకు శాపం

## పొగాకు కంపెనీలు పంటకు భీమా పథకం చేపట్టాలి

ఏజెన్సీలో అనేక వాణిజ్య పంటలను గిరిజనాభివృద్ధి సంస్థ ప్రోత్సహిస్తున్నది. దానికి కావలసిన సబ్సిడీలను సరఫరాలను తానే సమకూరుస్తున్నది. ఒక్కోచోట బ్యాంకులు ఋణాలు ఇవ్వడానికి ముందుకు రానప్పుడు సబ్సిడీమార్జిన్ మనీలతోనే పథకాలను అమలు పరుస్తున్నది. ఈ పథకం వల్ల లబ్ధిఉన్నా, లేకున్నా గిరిజనుడు అప్పులపాలయ్యేది తక్కువే. కాని పొగాకు కంపెనీలు బ్యాంకుచేత అప్పు లిప్పిస్తున్నాయి. ఈ పంటలో లాభముందనే ఆశతో చాలా మంది ఈ పంట వేస్తున్నారు. చాలా మంది నష్టపోతున్నారు. నారు, ఎరువులను కంపెనీ సరఫరా చేస్తున్నది. కంపెనీయే తన పద్ధతుల ప్రకారం కొనుగోలు చేస్తున్నది. సస్యరక్షణ చర్యలుగూర్చి పట్టించు కుంటున్నారు. లేకపోతే లేదు. ఈ వాణిజ్య పంటల అనుభవాలు గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి మనం వింటూనే ఉన్నాము.

తూర్పు గోదావరి :

# పెదమల్లాపురం చుట్టూ గ్రామాల భూమి సమస్యలు

తూర్పు గోదావరిలోని శంఖవరం, కోటనందూరు, ప్రత్తిపాడు మండలాలలో గిరిజనుల 49 గ్రామాలలో అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ గ్రామాలు షెడ్యూల్డు చేయలేదు. కాబట్టి ఏజన్సీ ప్రాంతాలకు చెందిన గిరిజన భూరక్షణ చట్టాలు వర్తించవు. ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్, పీపుల్స్‌వార్ గ్రూపులు ఈ ప్రాంతంలో సమస్యలమీద చిరకాలంగా పనిచేస్తున్నాయి.

1936 నుండి ఈ గిరిజన గ్రామాల ప్రధాన కేంద్రం పెదమల్లాపురంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు స్పందన - సమత ఈ ప్రాంతం గిరిజనుల భూమి, వారి మార్కెటింగ్ సమస్యలను - ఈ 49 గ్రామాలను (షెడ్యూల్డు చేయడం మాట తరువాత) ముందు ఒక మండలంగా ప్రకటించవలసిన అవసరాన్ని ఈ సంస్థల కార్యకర్తలు తరుచు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంతంలోని జల్దాం, సార్లంక్, గ్రామాలలో గాలింపు చర్యల పేరిట జరిగిన దమనకాండ మళ్ళీ పునరావృతం కాకుండా గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు పై అధికారులతో పోరాడి నిలవరించ గలిగారు. పెద్దాపురం రెవిన్యూ డివిజన్ ఆఫీసులో 5-2-88 న జిల్లా కలెక్టర్ సహిత ఉన్నతాధికారులు సమావేశమై ఈ గ్రామాల సమస్యలను అవసరాలను - సమీక్షించి తీసుకోవలసిన చర్యలగూర్చి సమీక్షించారు. ఈ చర్యలు వివరంగా మళ్ళీ సమీక్షించారు. (ఈ రెండవ సమీక్ష చుక్క గుస్తు 25-2-1988)

శంఖవరం మండలంలోని పోలవరం గ్రామంలో అనేక విధాలైన ప్రభుత్వ భూమిని గిరిజనులు, గిరిజనేతరులు ఆక్రమించుకొని ఉన్నారు. అనర్హులైన గిరిజనేతరులను తొలగించి, అర్హులైన గిరిజనులకు డి. పట్టాలివ్వాలి. పోలవరం గ్రామ సర్పంచ్ 6, 5 ఎకరాలు భూమి ఆక్రమించుకొన్నాడు. అతనిని తొలగించి ఆ భూమి గిరిజనులకు అప్పగించాలి.

* పోలవరం 100 ఎకరాల భూమిని గిరిజనేతరుల కిచ్చిన పట్టాలు రద్దు చేసి గిరిజనులకు ఆ భూమి అప్పగించి డి. పట్టా ఇవ్వడం జరిగింది.

పసగడుగుల నారాయుడు (పెదమల్లాపురం) కు చెందిన 8.62 ఎకరాలలో సగం 3.22 ఎకరాల పల్లం కై మల్లయ్య భార్యకు రిజిష్టర్ చేయాలి.

ఎరకాపురం, సిద్దివారిపాలెం, శృంగధారలో గిరిజనుల డి. పట్టా పొలాలు గిరిజనేతరులు కొన్నారు. వారు ఎంతకు కొన్నారో ఆ సొమ్ము ఇప్పించి తొలగించే విషయం చేపట్టండి.

రాజారం, గొంది, జగన్నాధపురం, మసనపల్లి, శృంగధార, శేలంగి, పోలవరం గ్రామాల్లో 23 గిరిజనేతరుల కింద ఉన్న 29.31 ఎకరాల భోగట్టా – ఈ భూమి ఉంచుకోడానికి వారికి గల అర్హత పరిశీలించాలి. (ఈ కేసులన్నీ హైకోర్టులో ఉన్నాయి – సమత)

రాజారంలో 22.09 ఎకరాలకు బెండపూడిలో 4 గురు పెద్దూళ్లుడు కులాల వారికి చిత్తుపట్టా లిచ్చారు. కాని బెండపూడిలో అగ్రవర్ణాల వారే ఈ పొలం చేసుకుంటున్నారు. వారిని భూమి నుండి తొలగించడానికి షోకాజ్ నోటీసు ఇవ్వగానే స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు.

20 ఎకరాలలో 12 ఎకరాల భూమిలో గిరిజను లున్నారు. (ఇంజ స్టే రద్దు కాలేదు – సమత)

ఎరకాపురం గ్రామంలో సర్వే నెం. 0.52 లో ఊళ్లో గ్రా చుట్టుప్రక్కల గాని మకాంలేని గిరిజనేతరులు భూమి ఆక్రమించారు మొదట్లో ఒక ఉపాధ్యాయుడు ఈ భూమి కొని పితాపురం గ్రామాని చెందిన గిరిజనేతరుడికి అమ్మాడు. రెవిన్యూవారి అడంగల్ రికార్డు లలో చేర్చిన వారందరికీ తొలగింపు నోటీసు ఇవ్వాలి. ఆ భూమి స్వాధీనం చేసుకొన్న తరువాత గ్రామంలోని గిరిజనులకు పంచి పెట్టాలి.

ఎరకాపురంలో గిరిజనుల భూములను సరిగా సర్వే చేయలేదు. ఒక గిరిజనేతరుడు ఎ. 80–35 సెం. కొన్నాడు. ఆ గిరిజనేతరుడు ఆ ఊళ్లో ఉండడు. ఆ భూములు గిరిజనులు సాగుచేస్తున్నారు. ఒక గిరిజన సమిష్టి కుటుంబం భూమి 35 ఎకరాలు ఒక గిరిజనేతరుడు తాకట్టు పెట్టుకున్నాడు. తాము తాకట్టు పెట్టాము కాని గిరిజనేతరుడు క్రయానికి రాయించుకున్నాడేమోనని గిరిజనులు భయపడుతున్నారు. ఈ లావాదేవీలు - దానిలో మోసం ఏమైనా ఉన్నదా - తేల్చాలి.

అంకంపాలెం : ముగ్గురు గిరిజనులు ఒక భూమిలో జీడితోట వేశారు, కాని పోలవరం సర్పంచ్ ఈ భూములు అనుభవిస్తున్నాడు. దీని నిజాలు మండలాధికారులు విచారించాలి.

శృంగధార గ్రామంలో గిరిజనుల భూమి అన్యాక్రాంతమైంది. గిరిజనేతరులను తొలగించాలి.

గొంది గ్రామంలో గిరిజనులు తుప్పలు నరికి 30 ఎకరాలలో జీడిమామిడితోట వేసుకున్నారు. వారికి పట్టాలివ్వాలి.

అచ్చంపేట (శంఖవరం మండలం) గిరిజనుల నుంచి 4 ఎకరాలు ఇళ్ళ స్థలాల కోసం స్వాధీనం చేసుకున్నారు. పెద్దాపురం ఆర్డీవో

వెంటనే భూసేకరణ డిప్యూటీ తహసిల్దారును పంపి, డి. యస్. డి. డి. ప్రతిపాదనలకు 15 రోజులలోగా ఆమోదానికి పంపాలి. పరిహారం, ఆర్డీవో తన దగ్గర లభ్యమయ్యే నిధుల నుండి 15 రోజుల లోగా చెల్లించాలి.

ఈ క్రింది గ్రామాల్లో ఈ భూమి లభ్యమౌతుంది.

1) పోతంగి - 349 00 ఎకరాలు, 2) రామన్నపాలెం-37.25 ఎకరాలు, 3) వజ్రకూటం-56.96 ఎకరాలు, 4) నెల్లిపూడి-549.79 1, 2, 3 గ్రామాల్లో సర్వే జరిగింది. నాల్గవ గ్రామంలో సర్వే నడుస్తున్నది. అర్హులైన గిరిజనులకు ముందు గిరిజనేతరులకు తరువాత పట్టాలివ్వాలి.

ఆరెంపూడి, కత్తిపూడి మండలం గ్రామాల్లో (శంఖవరం) ప్రభుత్వ భూములు షెడ్యూల్ కులాలు, బలహీనవర్గాలు ఆక్రమించుకొని ఉన్నారు. దీన్ని తనిఖీ చేయాలి. అనర్హులను తొలగించాలి. ప్రత్తిపాడు మండలంలోని పాండవులపాలెం గ్రామంలో సి. హెచ్. నాగేశ్వరరావు, వై. వి. సుబ్బారావులు వారి భూమిని 1984 లో దానం చేశారు. దాంట్లో కొంత తమ బంధువులు చేసుకుంటున్నారని-దానికి బదులు వేరే భూమి ఇస్తామని అంటున్నారు, ఆ ఇవ్వదలచిన భూమి అంత సారవంతమైనదేనా-ఆర్డీవో ఇతర అధికారులు విచారించ వలసినది. సర్వేయర్ కొలతలు తీసి పటం తయారు చేయాలి. దీన్ని బట్టి పాతపట్టాలు రద్దుచేసి కొత్తగా పట్టాలివ్వాలి. కొత్తగా సవరించిన దానపత్రం తీసుకోవాలి.

దివురువాక :-

ఈ గ్రామంలో 230 ఎకరాలు గిరిజనులకిచ్చిన భూమి రివెన్యూ సిబ్బంది గిరిజనేతరులకు అమ్మేశారు. దీనిమీద ఒక వివరమైన రిపోర్టు

18-1-88 న యం. ఆర్. ఓ. పంపారు. జాయింట్ కలెక్టర్ దీన్ని పరిశీలించి రేపు సాయంత్రంలోగా ఈ అక్రమాలలో హస్తం ఉన్న ఉద్యోగస్థుల సస్పెన్షన్‌కు ప్రతిపాదనలు పెట్టవలసింది. (288 ఎకరాలు) (230 కాదు) గిరిజనులకు 15-3-88 న అప్పగించారు. భూస్వామి కోర్టుకెళ్ళాడు గెలిచాడు. కోర్టు ధిక్కారనేరం కూడా ధ్రువపడిన తరువాత భూమి భూస్వామికి తిరిగి అప్పగించారు. 1990 లో ప్రజలే ఈ భూమి ఆక్రమించారు. కాని ఈ భూమి గిరిజనేతరులకు - గిరిజనులకు అందరికీ పంచే ప్రయత్నాలు వేరే వర్గాలవారు చేస్తున్నారు - సమత.

తాడువాయి :-

ఈ గ్రామంలో స. నెం. 34 ప్రభుత్వం బంజరు మొత్తం 714 ఎకరాలు. దీంట్లో గిరిజనులు - గిరిజనేతరులు ఆక్రమించి ఉన్నారు. అనర్హులైన గిరిజనేతరులను సత్వరం తొలగించాలి.

ఇక్కడ ఒక గిరిజనేతరుడు అక్రమంగా సెటిల్మెంట్ పట్టా సంపాదించాడు. అతని మీద లాండ్ సీలింగ్ కేసు కూడా ఉంది. వెంటనే అన్ని వివరాలు సమర్పించండి.

తాడువాయి భూమి గూర్చి వివరాలు అందలేదు. ఎప్పుడు గిరిజనేతరులు సెటిల్మెంటు పట్టా ఎలా సంపాదించారో తెలుసుకోవాలి.

కిత్తమూరిపేట :-

(శివారు గ్రామం) ఇక్కడ గిరిజనుల కప్పగించిన సీలింగ్ భూమి గిరిజనేతరుల చేతిలో ఉన్నట్లు తెలుస్తుంది. వివరాలు కావాలి.

* 600 ఎకరాల భూమి వివాదంలో ఉండి 70 గిరిజన కుటుంబాలు పోరాడి 160 ఎకరాలు జనవరిలో 89 లో స్వాధీనం చేసుకున్నారు - సమత.

బురదకోట, కె. మిర్తివాడ. బాపన్నదార. ఉలిగోగుల, కొండపల్లి గ్రామాల్లో 148 గిరిజనుల 677 ఎకరాల వివాదం గూర్చి జాయింట్ కలెక్టర్ దర్యాప్తు చేయాలి. (ఇవి ఎస్టేటు భూములు - తరతరాలుగా గిరిజనుల ఆక్రమణలో ఉన్నవి.

గోకవరం, గిరిజనాపురం, మెట్టచింత గ్రామాలలో గిరిజనేతరులు కొన్న గిరిజన భూమి సమస్యల గూర్చి భోగట్టా రావాలి.

కోటనందూరు మండలం :-

యస్. పైడిపాలంలో 9 మంది గిరిజనులు ప్రభుత్వం బంజరు చేసుకుంటున్నారు. వారికి 15 రోజులలోగా పట్టాలివ్వాలి. ఈ గ్రామంలో వందమంది కొండకమ్మరి గిరిజనులకు పొలం లేదు. వారికోసం భూమి వెతకండి, గిరిజనాభివృద్ధి సంస్థ ఈ భూమి అభివృద్ధికి పథకం తయారు చేస్తుంది.

* నలుగురు గిరిజనుల భూమి కొలవడమైంది. 10-3-1988 నాటికి పట్టాలిస్తారు.

ఈ గ్రామంలో వందమంది కొండకమ్మరి గిరిజనులకు పొలం లేదు. వారికోసం భూమి వెతకండి. గిరిజనాభివృద్ధి సంస్థ ఈ భూమి అభివృద్ధికి పథకం తయారు చేస్తుంది. మండల రెవిన్యూ అధికారి 60 ఎకరాల భూమి ఈ కుటుంబాలకు పంచడానికి అంగీకరించారు. గిరిజనాభివృద్ధి సంస్థ గునపం, పార సమకూరుస్తుంది.

(బొంతు మహాలక్ష్మి అనే గిరిజనుడిని ఈ పొలం గొడవ కారణంగా డిసెంబరు 1990లో హత్య చేశారు – సమత.)

దిగువదారపల్లిలో 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీన్ని గిరిజనులకు వెంటనే పంచాలి.

దిగువ దారపల్లిలో మంచినీటికి ఇబ్బంది ఉంది. ఈ గ్రామస్థులు 3 కి. మీ. దూరాన గంగవరం గ్రామంనుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. వెంటనే బోర్ వెల్ వేయించాలి. 8 కుటుంబాలకు భూమి పంచాలి.

(ఈనాటికి ఈ నీటి సమస్య తీరలేదు - 200 ఎకరాల భూమి గిరిజనులకు పంచారు.) జీడితోటల కార్యక్రమం గిరిజనాభివృద్ధి సంస్థ చేపట్టింది. కాని ఇంకా 80 ఎకరాల పల్లం భూమి సమస్య మిగిలి ఉంది. దీన్ని గిరిజనేతరులు ఎనిమిదిమంది 1940 లో అక్రమంగా పట్టాలు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆ పొలంలో గిరిజనుల తాత తండ్రులు నాటిన మామిడిచెట్లను – గిరిజనేతరులు ఈ పొలం తమ దక్కదనే నిరాశతో నరికేస్తున్నారు.

* సంగవాకలో 7 ఎకరాల గిరిజనుల నేల గిరిజనేతరులు తీసుకున్నారు. ఇరువర్గాలమధ్య తగువు నడుస్తుంది. దీనిపై ఒక కోర్టు కేసు ఉన్నట్లు తెలిసింది. వివరాలు వెంటనే తెలియజేయాలి.

సంగవాకలో 200 ఎకరాల నేల గిరిజనుల సాగుబడిలో ఉంది కోర్టు తగవులో గిరిజనులే గెలిచారు. వివరాలు కావాలి. గిరిజనుల కింద ఉన్న భూమికి 15 మార్చికి పట్టాలు ఇస్తారు.

అటవీ శాఖ కొంతమంది గిరిజనుల మీద కేసు పెట్టింది. గిరిజనులు అమాయకులైతే ఈ కేసు ఉపసంహరింప చేయండి. * (ఈ కేసు క్రైమ్ నం. 67/85 యు/ఎస్ 35కె ఐ. పి. సి. అన్నవరం పోలీస్‌స్టేషన్- 1988 చివరలో ఉపసంహరించారు.)

పసగడుగుల నారాయణ అనే క్రైసమిల్లు వ్యాపారి, జిల్లా పరిషత్ కాంట్రాక్టరు, భూస్వామి బాలోజి నూకయ్య అనే కొండ

కమ్మరి పొలం డి. పట్టా 5.84 కొన్నారు. యమ్. ఆర్. ఓ. అతన్ని తొలగించినపుడు ఒప్పుకున్నాడు. భూమి నూకయ్యకు అప్పగించారు. కాని నారాయణ స్టే ఉత్తర్వు - సస్పెన్షన్ ఉత్తర్వు హైకోర్టు నుండి తెచ్చుకున్నాడు. నూకయ్య మీద ఒక క్రిమినల్ కేసు కూడా బనాయించాడు-నారాయణ అన్ని వర్గాల మద్దత్తును కూడా ఆకట్టుకో గలిగాడు – సమత.

రాఘవపట్నంలో 30 ఎకరాల పొలంలో జీడిమామిడితోట పెంచడానికి ప్రత్తిపాడు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు భారీగా ఋణం ఇచ్చినట్లు తెలిసింది. అంత భారీ మొత్తం ఎలా ఋణంగా ఇచ్చారో ఆర్డీవో విచారించాలి. ఈ తోట గిరిజనులకు పంచిపెట్టిన తరువాత ఈ తోట పెంచడంలో న్యాయంగా అయిన ఖర్చును మాత్రం గిరిజనాభివృద్ధి సంస్థ బ్యాంకు జమ చేస్తుంది.

ఇద్దరు గిరిజనులు సాగుచేస్తున్న 4.32 ఎకరాలకు రాతులపూడి గిరిజనేతరుడు అక్రమంగా పట్టా సంపాదించాడు. 15 మార్చిలోగా గిరిజనులకు పొలం రిజిష్టర్ కావాలి.

చెల్లూరు :-

ఎ. 2.64 సెంట్లు భూమి గిరిజనుడు కొనుక్కున్నాడు కాబట్టి రిజిష్టర్ చేయించాలి. మరో 3 ఎకరాల భూమి గిరిజనుడి చేతిలో ఉంది. గిరిజనేతరుడు సెటిల్‌మెంట్ పట్టా ఉందంటాడు. ఈ తగువు తేల్చాలి.

—o—

# పెదమల్లాపురం మండలం కావాలి

భూమి :-

ప్రత్తిపాడు మండలం బురువాక గ్రామంలో సుమారు 300 ఎకరాల భూమి పోరంబోకుగా ఉండేది. ఆ భూమిని గవర్నమెంటు వారు స్వాధీనం చేసుకొని గవర్నమెంటు భూమిగా మారింది. ఆ భూమిని ఆ గ్రామ కరణం కొంతమంది గిరిజనుల పేరున పట్టాలు తెప్పించి అమ్మివేసినాడు. ఆ అమ్మిన భూమిని కొంతమంది పెద్దలు కొన్నారు. కాని గిరిజనుల పేరున డి. నమూనా పట్టాలు ఉన్నాయి. కొంతకాలం తరువాత ఆ భూమిని కలెక్టరువారు, గిరిజనాభివృద్ధి అధికారులు, స్పందనవారు కలసి ఆ భూములు గిరిజనుల కిప్పించారు. ఆ భూస్వాములు అందరు కలసి ఆ భూమిపై స్టే తెచ్చినారు. అంతకుముందు ఐ. పి. ఎఫ్ పీపుల్స్‌వారు అందరు కూడా ఈ భూమి గురించి పోరాడారు.

కిత్తుమూరిపేటలో సుమారు 500 ఎకరాలు భూమి గిరిజనుల మొకసా, ఇది కొంతమంది గిరిజనులపై యున్నది. ఈ భూమి పంతంవారి స్వాధీనంలో చాలాకాలం నుండి యున్నది. వారు కూడా కొంత భూమిని అమ్మివేసినారు. 1989న సంవత్సరంలో గిరిజనులు అందరు కలసి అక్కడ మామిడి, జీడిమామిడి చెట్లయొక్క ఫలసాయాన్ని ఆపి అడ్డగించి స్వాధీనం చేసుకున్నారు. ఆ భూస్వాములు గిరిజనులపై సుమారు 8 కేసులు పెట్టియున్నారు. ఆ కేసులపై గిరిజనులు అందరు కలసి కోర్టుకు వెళ్ళారు. 1990 లో 120 ఎకరాల భూమిని గిరిజనులకు ఇచ్చుటకు వారు అంగీకరించారు. ఖర్చులు కూడా వారే ఇచ్చారు.

జల్లాం గ్రామంలో కూడా భూమి కొంతమంది భూస్వాముల చేతుల్లో ఉండేది. 1986 లో జనాలు కలసి పోరాటాలు చేయగా గిరిజనులకు కొంత భూమి వచ్చినది.

మల్లాపురం బాలోజు నూకయ్యది డ. నమూనా 5 ఎకరాలు భూమి, ఇతను ఒకరికి తాకట్టు పెట్టాడు. ఆ తాకట్టువారు ఆ భూమిని ఇంకొకరికి అమ్మి ఇతనిని తీసుకొనిపోయి వేలుముద్ర వేయించి ఆ కొనుక్కున్న వ్యక్తికి రిజిష్టరు చేయించారు ఆ తరువాత కొంత కాలానికి ప్రాజెక్టు ఆఫీసరుగారు వచ్చి డి. నమూనా భూమి కొనరాదు, అమ్మ రాదు అని చెప్పి ఆ భూమిని బాలోజు నూకయ్యకు అప్పగించారు. బాలోజు నూకయ్య ఈ భూమి స్వాధీనం చేసుకున్నాడు గాని భూస్వామికి ధనబలం, అధికారబలం ఉంటుటచేత నూకయ్య వారిని ఏమీ చేయలేక భూమిని వదిలి వేసాడు.

దిగువ దారపల్లిలో దారపల్లి మొకాసా భూమిని గంగవరం వారు గిరిజన పెద్దలకు ఉప్పు, మిరపకాయ రు. 50/- ల నుండి రు 100/- వరకు అప్పులు ఇచ్చారు. ఒక సంవత్సరంకు ఒక సంవత్సరంకు వడ్డీలు పెంచారు. 2, 3 సంవత్సరాలకు ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది గిరిజన పెద్దలను తుని తీసుకొనిపోయి రిజిష్టర్ చేయించుకున్నారు. ఇప్పుడు ఆ భూములు భూస్వాముల చేతుల్లోనే యున్నాయి.

నీరు :-

పెదమల్లాపురం చుట్టుప్రక్కలయున్న నాగులకొండకు తూర్పు భాగంగా ఉన్న గిరిజన గ్రామాలలో నీరు కొండలపై పుట్టి ఈ నీరు అంత అన్నవరం పంపా రిజర్వాయరులోనికి వెళ్ళును. ఈ గ్రామాల్లో పుట్టిన నీరు గిరిజనులకు అంతగా ఉపయోగకరంగా లేదు. కనీసం చెక్

డామ్ గాని ఏమీ లేదు. శంఖవరం దగ్గర ఒక చెరువు యున్నది. ఆ నీరు అంతా ఆ చెరువుకుపోయి అక్కడ గల రైతులు భూస్వాములకు అది ఉపయోగకరంగా యున్నది. ఈ కొండప్రాంతాల్లో చెక్ డామ్‌లు కట్టించడానికి కొంతమంది రాజకీయ నాయకుల అండ గల భూస్వాములు అడ్డం పెట్టారు. కొండ సుండి వెళ్ళిన నీరు, మట్టి అంత శంఖవరంలో గల పెద్ద చెరువులోకి వెళ్ళి ఆ చెరువు పూడుకుపోయినది. అక్కడ నుండి పంపా రిజర్వాయర్‌కు వెళ్ళి ఆ రిజర్వాయరు కూడా పూడిపోయింది.

ఈ కారణంవలన 1990 మేలో సంభవించిన వరదలో కొండలపై గల నీరు తిన్నగా ఆ చెరువు (పెదబాపన్న చెరువు) లోనికిపోయి లోతులేని కారణంగా చెరువు గండి పడడం, అది రిజర్వాయర్‌లో వెళ్ళడం వలన రిజర్వాయరుకు కూడా గండిపడి కొండపై వారికి కాకుండా క్రింది గ్రామంలోవారికి కూడా చాలా నష్టాలు కల్గాయి అన్నవరం దాటగానే తుని వైపు పంపా రిజర్వాయర్ కింద తాడిచెట్ల మధ్య వరదకు కొట్టుకు వచ్చిన రాళ్ళు ఇరుక్కుపోయి కనిపిస్తాయి.

మండలాలలోకి గ్రామాల విభజన :-

తాలూకా విభజనలో ఈ ఏరియాలో గల 50 గ్రామాలను యల్లవరం తాలూకా గిరిజన తాలూకాలో కలపాలి కాని ఓట్లకోసం కొంతమంది రాజకీయనాయకులు ఈ 50 గ్రామాలను ప్రత్తిపాడు తాలూకాలో కలిపారు. ఆ తరువాత మండలాల విభజనలో కూడా గిరిజన గ్రామాలను మూడు మండలాలుగా విభజించారు. 1988 నవంబరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం తరఫున కలక్టరు ఆఫీసుకు ఎమ్. ఆర్. ఓ. ఆఫీసుకు ర్యాలీలు చేసారు. తరువాత కొంతమంది పెద్ద ఆఫీసర్లతో చెప్పడంతో వారు పెదమల్లాపురం

చుట్టుప్రక్కల గ్రామాలను ఒక మండలంగా చేయడానికి గవర్నమెంటు వారి ఒప్పదం కుదిరినట్లు శ్రీ చెంగప్పగారు సాంఘిక సంక్షేమ కార్యదర్శి గారితో చెప్పినారు.

ప్రత్తిపాడు మండలంలో గిరిజన గ్రామాలు :-

1) గోకవరం, 2) వెంటాడ, 3) మెట్టుచింత, 4) పీమసూరు, 5) తంటకూర్రపాలెం, 6) గిరిజనపురం, 7) కిట్టుమూరిపేట, 8) కొండపల్లి, 9) ఉలిగోగుల, 10) బురదకోట, 11) ఎమ్. మిర్తివాడ, 12) బాపన్నదొర, 13) దాపర్తి, 14) తాడువై, 15) తోటపల్లి, 16) పాండవులపాలెం, 17) బారువాక.

శంఖవరం మండలంలో గిరిజన గ్రామాలు :-

1) అనకంపాలెం, 2) పోలవరం, 3) వేళంగి, 4) డి. మల్లాపురం, 5) ఓంగ్రేగుల, 6) పెదమల్లాపురం, 7) శృంగధార, 8) అమెరికేల, 9) యరకపురం, 10) సిద్ధవారిపాలెం, 11) జగన్నాథపురం, 12) మసన్‌పల్లి, 13) గొంది, 14) రాజరాం, 15) అచ్చింపేట.

కోటనందూరు మండలంలో గిరిజన గ్రామాలు :-

1) గిన్నెలరం, 2) పెద్దురు, 3) సిర్‌లంక, 4) దబ్బడి, 5) సత్యవరం, 6) రాఘువపట్నం, 7) చెల్లూరు, 8) జలడం, 9) డి. పైడిపాలెం, 10) సాకిరేవుపాలెం, 11) యస్. పైడిపాలెం, 12) ఎమ్. కొత్తూరు, 13) బి. దారపల్లి, 14) డి. దారపల్లి, 15) రామకృష్ణపురం.

వీటన్నింటిని పెదమల్లాపురం గిరిజన మండలంగా చేయాలి.

—o—

# ఆంధ్రుల చిరకాలవాంఛ - పోలవరం ఆనకట్ట

ఒకనాటి మద్రాసు - ఆంధ్ర సంయుక్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శాంతి రామమూర్తి కన్నకల శ్రీరామపాదసాగరం. గోదావరి జలాలు వరదల సమయంలో వృధాగా పోతున్నాయని వీటిని నిలువచేసి రబీపంటకు నీరందించవచ్చని అభిప్రాయ పడ్డారు. గోదావరి ఇరుకైన పాపికొండల నుండి బయటపడే స్థానానికి దగ్గర ఈ డామ్ కట్టవచ్చని మద్రాస్ ఇంజనీర్లు అభిప్రాయ పడ్డారు. పాపికొండల దగ్గర కేవలం 200 నుండి 300 మీ. వెడల్పు గల ఈ నది ధవళేశ్వరంవద్ద 7 కి.మీ. వెడల్పు ఉంటుంది. సుమారు 85,000 క్యూసెక్కుల నీరు ఈ ఇరుకుగుండా ప్రవహిస్తూ నదిలోపల రాతిని తీవ్రంగా కోసింది. అందువల్ల పాపికొండలలో గోదావరి లోతు 80 మీటర్ల నుండి 100 మీ. దాకా ఉంటుంది. ఈ కొండల నుండి బయటపడిన తరువాత ఈ 80 మీటర్ల లోతులో ఇసుక నిండిపోయింది. కాబట్టి ఈ డామ్కు పునాది వేయాలంటే 100 మీ. కంటే ఎక్కువ లోతుకు పోతే తప్ప గట్టిరాయి తగలదు. ప్రకృతి వనరులను వినియోగించుకోవాలంటే ఇటువంటి సవాళ్ళ నెదుర్కోక తప్పదు. కొలరాడో నదిమీద పార్కర్ డామ్ కట్టేటప్పుడు అమెరికా ఇంజనీర్లు అంత లోతుకు పోవలసి వచ్చింది. అంత లోతుతో పాటు పోలవరం ఆనకట్ట వీలైనంత ఎత్తుగా కూడా నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ ఎత్తు డామ్లో నిలవచేసిన నీరు ఎగువన 125 కి.మీ. దూరాన భద్రాచలంలో శ్రీరాముని పాదాలను తాకుతుంది. ఈ నీరు శ్రీరాముని పాదాల వరకు విస్తరించాలని శ్రీరాముని పేరుతో దీనికి వారు శ్రీరామపాద సాగరం అని పేరు పెట్టారు. ఇంత లోతయిన పునాది ఎత్తుగల ఈ ఆనకట్ట ఒక కాంక్రీట్ శిల్పం. రిజర్వాయర్ 19,000 మిలియన్ల ఘనపు మీటర్ల నీరు నిలవ చేయగలదు. ఆ రోజుల్లో కట్టి ఉంటే

రు. 130 కోట్ల వ్యయం అయ్యేది. ఈ మధ్యకాలంలో ఆ సొమ్ము అనేకమార్లు తిండిగింజలు దిగుమతి చేసుకునేందుకు విదేశాలకు చెల్లించాం.

శ్రీ కె. యల్. రావు ఆత్మకథ
'క్ర్యూసెక్స్ కాండిడేట్‌లో'

పోలవరం డామ్ స్థలం పోలవరం గ్రామానికి 3. మీ. ఎగువన, కొవ్వూరు, రాజమండ్రి పట్టణాలకు 34 కి. మీ. దూరంలో, ధవళేశ్వరం బరాజ్‌కు 42 కి. మీ. దూరంలో ఉంది.

పోలవరం ప్రాజెక్టు బహుళార్థ సాధక ప్రాజెక్టు - మెట్ట ప్రాంతాలకు నీరు, విశాఖ నగరానికి, కర్మాగారాలకు నీరు, 420 మెగావాట్ల జలవిద్యుత్తు, జలమార్గం, చేపల పెంపకం మాత్రమే కాక 80 టి.ఎమ్ సి. నీరు కృష్ణానదికి పంపిస్తుంది. ఈ ప్రాజెక్టు 7.00 లక్షల ఎకరాల (2.88 హె.) ను తడుపుతుంది. 0.40 మిలియన్ల హెక్టార్ల డెల్టా పొలాలను వరద ప్రమాదం నుంచి కాపాడుతుంది. 80 టి. ఎమ్. సి. నీరు కృష్ణలోకి పంపడం వల్ల, కృష్ణానది జలాలను పైప్రాంతాలైన రాయలసీమ తెలంగాణా, 35 టి. ఎమ్. సి. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు పంపవచ్చు.

పశ్చిమ కనుమల్లో మహారాష్ట్రలో త్రయంబకేశ్వరంలో పుట్టి గోదావరి 1450 కి. మీ. (900 మైళ్లు) ప్రవహించి సముద్రంలో చేరుతుంది. పైఠాన్ గ్రామం దగ్గర మహారాష్ట్ర ప్రభుత్వం జయక్వాడి ప్రాజెక్టు నిర్మిస్తోంది. గోదావరి దాని ఉపనది మీద మంజీరా బ్యారేజి, నిజాంసాగర్, శ్రీరాంసాగర్ నిర్మించుకున్నాము. గోదావరిలో కలిసే ఇతర ఉపనదులు మానేరు (976 కి. మీ.) ప్రాణహిత (998 కి. మీ.), ఇంద్రావతి (1046 కి. మీ.), శబరి (1,269).

గోదావరిలో శబరి కలిసిన వెంటనే తూర్పు కనుమలలో పాపికొండలగుండా గోదావరి 183 నుండి 274 మీటర్ల వెడల్పులో ఒరుసుకొని ప్రవహిస్తూ పోలవరం దగ్గర విస్తరిస్తుంది.

ఈ నది ప్రవహించే పాపికొండలు మంచి అడవులు అనేక అడవి జంతువులకు ప్రఖ్యాతి చెందినవి.

ఈ నది ఒడ్డున త్రయంబకేశ్వరం, బాసల్, కాళేశ్వరం, భద్రాచలం, మహానందీశ్వరం, పట్టిసీమ, ద్రాక్షారామం వంటి క్షేత్రాలున్నాయి. ఒకప్పుడు ఈ నది ఒడ్డున గల ప్రతిష్ఠానపూర్, వరంగల్, రాజమహేంద్రవరం రాజధానులు చేసుకొని అనేక రాజ వంశాలు ఈ ప్రాంతాలను పరిపాలించాయి.

30 యేళ్ళక్రితం రామపాదసాగరం ప్రతిపాదనలు 4 సంపుటాలుగా తయారు చేశారు. పునాదిలోతు దృష్ట్యా ఈ ప్రతిపాదన కొద్దిగా మార్చాలి. 195 -81 మధ్య ఆనకట్టల నిర్మాణంలో సాంకేతిక ప్రగతి వల్ల ఈ నిర్మాణం కష్టమేమీకాదు. పైన భోపాలపట్నం - ఇచ్చంపల్లి ఆనకట్టలు కూడా వరద నిరోధక రిజర్వాయర్లుగా పనిచేస్తాయి. కాబట్టి పోలవరం ఆనకట్ట నదికి 50 మీటర్ల ఎత్తు సరిపోతుంది. రామపాదసాగరం సూచించిన దానికంటే, 1/2 కి మీ. ఎగువన పోలవరం డామ్‌కు శంకుస్థాపన చేశారు రామపాదసాగరాన్ని బట్టి పూర్తి రిజర్వాయర్ మట్టం (ఎఫ్. ఆర్. ఎల్.) 198 అడుగులు. పోలవరం డామ్‌కు అది 150 అడుగులు. ఒక వేళ ఎగువన ప్రాంతాలు ఎక్కువగా ముంపుకు కాకుండా ఈ రిజర్వాయర్ మట్టం కొంత తగ్గించినప్పటికి, ఆశించిన ప్రయోజనాలకు భంగం కలుగదు.

1975 - 1979 లలో గోదావరి నీటి పంపకాన్ని గూర్చిన తగవు తెగిన తరువాత పోలవరం డామ్ రిజర్వాయర్ మట్టం వల్ల

ముంపుకు గురయ్యే ఒరిస్సా, మధ్యప్రదేశ్ గ్రామాల వివాదం 2.4-1980 న సంతృప్తికరంగా ముగిసింది. దాన్ని బట్టి 150 (ఎఫ్. ఆర్. ఎల్.) అడుగుల మట్టం గల ఈ ఆనకట్టకు త్వరితంగా అనుమతి నివ్వవలసిందిగా కేంద్ర జలసంఘానికి భారత ప్రభుత్వం, జల వివాదాల ట్రిబ్యునల్ తెలియపరిచింది. ఈ ఒప్పందాల వల్ల, పోలవరం ఆనకట్టలో 450 టి. ఎమ్ సి. నీరు లభ్యమౌతుందని అంచనా వేశారు.

50 మీటర్ల ఎత్తున 1555 మీటర్ల పొడవున మట్టి రాతికట్ట.

520 మీటర్ల పొడవు 58 మీ. ఎత్తున కాంక్రీట్ కట్టడం.

రిజర్వాయర్లోని నీరు 45.72 మట్టం దగ్గర 553 చ. కి మీ. (213 చ. మైళ్ళు) విస్తరిస్తుంది.

45.72, 41.15 మీటర్ల (ఎఫ్. ఆర్. ఎల్) మధ్య 2159 మిలియన్ ఘనపు మీటర్ల (76 టి. ఎమ్. సి.) నీరు ఎప్పుడు నిలవ ఉండే విధంగా అంచనాలు రూపొందించారు.

ఈ ప్రాజెక్టుకు కుడి ఎడమ రెండు కాలువలున్నాయి.

208 కి. మీ. పొడవు గల కుడికాలవ కృష్ణానదిలో కలుస్తుంది. 1.21 లక్షల ఎకరాలకు తడి ఇచ్చే ఈ కాలవకు పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలో ఎర్రకాలవ, తమ్మిలేరు, బుడమేరు అనే మూడు మధ్యతరహా నదులు తగులుతాయి.

208 కి మీ. పొడవు గల ఎడమకాలువ మేఘాద్రిగడ్డ రిజర్వాయర్లోకి దారి తీస్తుంది. ఈ కాలవకు ఆరు మధ్యతరహా నదులు బురదకాలవ, యేలేరు, పంపా, తాండవ, వరహా, శారదానదులు తగులుతాయి. ఏలేరుకు అడ్డుకాలవ, మిగతా నదులమీద అక్విడెక్టు నిర్మిస్తారు. ఈ ఎడమ కాలువ వల్ల 1.62 లక్షల హెక్టార్ల భూమికి

తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లో తడుపు లభిస్తుంది. విశాఖ నగరాని అవసరం తీరుతుంది.

డామ్ ఎడమప్రక్క పవర్ హౌస్ కడతారు.

జలమార్గం :-

గోదావరి జలమార్గాలు బహు ప్రాచీనమైనవి. ఈ కాలువల ద్వారా విశాఖపట్టణం - విజయవాడ, మద్రాసుకు జలమార్గాన, రవాణా సౌకర్యం ఏర్పడుతుంది.

ఈ ప్రాజెక్టు 700 కోట్ల రు.ల (1981 నాటికి) ఖర్చుతో, కూడుకున్నది. కాబట్టి దీన్ని రెండు దశలలో తీసుకోవాలని ప్రతిపాదన.

తొలిదశలో డామ్ నిర్మాణం - ఎడమకాలవ తవ్వకం-విద్యుత్ ఉత్పత్తి - అంచనాలు సిద్ధంగా ఉన్నాయి. రెండవ దశలో కుడికాలవ తవ్వకం - దీని అంచనాలు తయారౌతున్నాయి.

మొదటి దశలో వ్యయం 298.50 కోట్లుగా 1978 లో అంచనా వేశారు. అది 1981 నాటికి 400 కోట్లకు పెరుగుతుందని అభిప్రాయ పడ్డారు.

ఇతర వివరాలు :-

డామ్ ఎగువ నీటి వనరులు గల విస్తీర్ణం (కేచ్ మెంట్ ఏరియా) 3,07,821 చ. కి. మీ. (1,18,850 చ. మైళ్ళు).

వరదలను విడుదల చేసే శక్తి 0.102 మిలియన్ క్యూమెక్స్ (3.60 మిలియన్ క్యూసెక్స్).

ధవళేశ్వరంలో 1953లో గమనించిన వరదనీటి విడుదల : 0.081 మిలియన్ క్యూమెక్స్ (3.00 మిలియన్ క్యూసెక్స్).

1986 లో గమనించిన—

| | |
|---|---|
| ఆధారపడదగిన నీటి పరిమాణం | 84,960 మిలియన్ ఘనపు మీటర్ల |
| మొత్తంలో 75 శాతం ప్రకారం | (3000 టి. ఎమ్. సి.) |

లభ్యమయ్యే నీటి వాడకం : ఏడమకాలవ - 146.00 టి. ఎమ్. సి.

విశాఖనగరానికి - 24.44 ,,

కుడికాలవ - 113.00 ,,

కృష్ణానదిలోకి - 80.00 ,,

రిజర్వాయలో ఆవిరయిపోయే నీరు - 42.56 ,,

మొత్తం 405.00 టి. ఎమ్. సి.

రిజర్వాయలో నీటిమట్టం ఎఫ్. ఆర్. ఎల్.) 45,72 మీటర్ల ఎత్తులో నీరు విస్తరించే భూమి వైశాల్యం.

ఆంధ్రప్రదేశ్ లో - 53480 హెక్టార్లు
మధ్యప్రదేశ్ లో - 1351 హెక్టార్లు
ఒరిస్సాలో - 426 హెక్టార్లు

మొత్తం 55,263 హెక్టార్లు లేదా 553 చ. కి. మీ.

మునిగిపోయే గ్రామాలు :-

ఆంధ్రప్రదేశ్ 214, మధ్యప్రదేశ్ 4, ఒరిస్సా 2; మొత్తం 220 గ్రామాలు.

పునరావాసం కల్పించవలసిన జనాభా :-

ఆంధ్రప్రదేశ్ 92,487 మంది, మధ్యప్రదేశ్ 2,232, ఒరిస్సా 645.

మొత్తం 95,364 (1971 జనాభా లెక్కలు).

డామ్ వల్ల లాభాలు -

7 లక్షల ఎకరాల పంటవల్ల అదనపు రాబడి సాలుకు 175 కోట్లు, విద్యుత్తు 420 మెగావాట్లు, నీటి సరఫరా - వ్యవసాయంతో పాటు, విశాఖలో హార్బర్, నౌకా నిర్మాణ కేంద్రం - పోర్ట్ ట్రస్టు నావల్ కమాండ్, భారత్ హెవీప్లేట్స్ అండ్ వెస్సెల్స్ కంపెనీ, కాల్టెక్స్ చమురుశుద్ధి కేంద్రం, కోరమాండల్ ఎరువుల కర్మాగారం, జింక్ స్మెల్టర్ ప్లాంట్, ఉక్కు కర్మాగారం.

ఆధారం : 1981 సావనీరు

పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాల్లో గిరిజనుల పొలాలు, ప్రభుత్వం పొలాల్లో బినామీగా, గిరిజనేతరులను ప్రోత్సహించి పొగాకు కంపెనీలు పంటను పెంచాయి. ఆ అనుభవాలు తూర్పు గోదావరిలో కూడా పెరుగుతున్నాయి. లాభాలు కంపెనీలవి-నష్టాలు రైతులకు అన్నట్లుగా ఈ వ్యాపారాలు నడుస్తున్నాయి.

కాబట్టి 1) పొగాకుపంట లబ్ధిదారులెవరో గిరిజనాభివృద్ధి సంస్థలు, రెవిన్యూ అధికారులు నిఘా వేసి ఉంచాలి, 2) పొగాకు పంట వేసే రైతులకు అప్పులు గిరిజన సహకార సంస్థ ద్వారానే ఇప్పించాలి, 3) పొగాకు కంపెనీల అక్రమ వ్యాపార పద్ధతులను నిరోధించడానికి గిరిజన సంక్షేమశాఖ నిరంతరం సర్వేలు జరుపుతుండాలి, 4) పొగాకు వేసిన రైతు నష్టపోకుండా ఆ పంటకు భీమా పథకాన్ని కంపెనీలు చేపట్టాలి. ప్రభుత్వం ఆ షరతు విధించాలి, ప్రీమియం సొమ్ములో 75 శాతం కంపెనీ, 25 శాతం ప్రభుత్వం పెట్టుకోవాలి, 5) పొగాకు రేటు-ఇతర ప్రోత్సాహకులను మార్గదర్శక సూత్రాలేమిటో ఆ కంపెనీలు గిరిజన సంక్షేమాధికారులతో చర్చించాలి అని బహిరంగంగా ప్రకటించాలి.

# పోలవరం ప్రాజెక్టు మొదటి దశలో మునిగిపోయే గ్రామాలు

బస్తర్ జిల్లా కుంట తాలూకాలో మునిగిపోయే ఊళ్ల వివరాలు :-

| క్రమ సంఖ్య | గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | ఇళ్ళు కచ్చా | ఇళ్ళు మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | విస్తీర్ణం ఎకరాలలో మెట్ట | విస్తీర్ణం ఎకరాలలో పోరంబోకు | విస్తీర్ణం ఎకరాలలో మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | కుంట | 987 | 40 | 80 | 120 | ... | 290 | 420 | 710 |
| 2. | ఉమ్మరాజగూడెం | 80 | .... | 20 | 20 | ... | 90 | 170 | 260 |
| 3. | దంద్ర | 848 | .... | 40 | 40 | ... | 140 | 375 | 515 |
| 4. | చిర్కూరిగూడెం | 80 | ... | 20 | 20 | ... | 85 | 180 | 265 |
| 5. | వింజరం | 154 | ... | 30 | 30 | ... | 160 | 215 | 375 |
| 6. | ఇప్పగూడెం | 125 | ... | 25 | 25 | ... | 120 | 175 | 295 |
| 7. | మెట్టగూడెం | 80 | ... | 20 | 20 | ... | 85 | 200 | 285 |
| 8. | నన్‌జన్‌గూడ | 60 | ... | 15 | 15 | ... | 75 | 175 | 250 |
| 9. | దురిడిగూడెం | 60 | ... | 15 | 15 | ... | 72 | 161 | 234 |
| | మొత్తం | 2,474 | 40 | 300 | 340 | ... | 1,387 | 2,387 | 3 713 |

ఒరిస్సా రాష్ట్రంలో మునిగిపోయే గ్రామాలు :-

| క్రమ సంఖ్య | గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | కచ్చా | మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | మెట్ట | పోరంబోకు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | మోటు | 610 | 12 | 150 | 162 | .... | 350 | 330 | 680 |
| 2. | బర్రిగూడెం | 80 | ... | 20 | 20 | ... | 150 | 200 | 350 |
| 3. | వినాయకపురం | 160 | ... | 40 | 40 | .... | 125 | 150 | 275 |
| 4. | అల్మా | 80 | ... | 20 | 20 | .... | 95 | 100 | 195 |
| 5. | ముర్లిగూడెం | 100 | ... | 25 | 25 | ... | 125 | 150 | 275 |
| 6. | కొత్తగూడెం | 60 | ... | 15 | 15 | .... | 275 | 230 | 355 |
| 7. | చిన్నమదుగురు | 80 | ... | 20 | 20 | .... | 90 | 313 | 403 |
| | మొత్తం | 1,170 | 12 | 290 | 302 | .... | 1,010 | 1,523 | 2,533 |

పశ్చిమ గోదావరి జిల్లాలో మునిగిపోయే గ్రామాలు :-

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎ.లలో | |
|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | మెట్ట | పోరంబోకు |
| రామయ్యపేట | 318 | 28 | 120 | 148 | 1841 | 381 |
| దేవరగండి | 65 | | 37 | 37 | | |
| మామిడిగండి | 225 | 3 | 52 | 55 | | |
| తోటగొంది | 80 | | 30 | 30 | 20 | 8 |
| పైడిపాక | 821 | 28 | 180 | 208 | 462 | 99 |
| సింగన్నపల్లి | 231 | | 50 | 50 | 136 | 97 |
| చిగిండపల్లి | 680 | 1 | 127 | 128 | 35 | 27 |
| కాంద్రకోట | 1967 | 2 | 76 | 78 | 188 | 6 |
| కొత్తూరు | 123 | | 54 | 64 | 303 | 6 |
| మాదపురం | 94 | | 37 | 27 | | 4 |
| తెల్లవరం | 215 | | 84 | 84 | 224 | 4 |
| గాజులగొంది | 125 | | 44 | 45 | 112 | 3 |
| ములగలగూడెం | 88 | | 48 | 48 | 107 | 2 |
| వాడపల్లి | 31 | | 44 | 44 | 190 | 2 |
| కొత్తమామిడికొంది | 35 | | 20 | 20 | | 1 |
| తూటిగుంట | 924 | 1 | 83 | 84 | 494 | 99 |
| పుడకలగొంది | 25 | | 10 | 10 | | |
| కామవరం | 7 | | 2 | 2 | | |
| యర్రారం | 78 | | 39 | 39 | | |
| టేకూరు | 310 | 1 | 60 | 61 | 306 | 100 |
| ఊరంగొండి | 23 | | 10 | 10 | | |
| చీదుపు | 167 | | | | | |

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎ.లలో | |
|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | మెట్ట | పోరంబోకు |
| శివగిరి | 267 | | 65 | 65 | 141 | 290 |
| కొరుటూరు | 304 | | 58 | 60 | 169 | 269 |
| సిరివాక | 247 | | 27 | 27 | 36 | 20 |
| తెల్లదిబ్బలు | 5 | | 4 | 4 | | |
| మొత్తం | 7536 | 67 | 1390 | 1457 | 5308 | 1514 |

తూర్పు గోదావరి జిల్లా దేవీపట్నం మండలం :-

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎ.లలో | |
|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | మెట్ట | పోరంబోకు |
| అంగుళూరు | 196 | 2 | 25 | 27 | 500 | 262 |
| పూడిపల్లి | 1277 | 50 | 140 | 190 | 223 | 27 |
| పరసనిపాడు | 290 | | 20 | 20 | | |
| గొందూరు | 86 | 7 | 100 | 107 | 170 | |
| దండంగి | 779 | 1 | 50 | 51 | 350 | |
| కోయలవీరవరం | 45 | 1 | 30 | 31 | | |
| గంగంపాలెం | 155 | | 25 | 25 | | |
| బోదిగూడెం | 65 | | 30 | 30 | | |
| డి. రావిలంక | 65 | | 30 | 30 | | |
| దేవీపట్నం | 1125 | 26 | 150 | 176 | 394 | 15 |
| పనుగులగూడెం | 250 | | 60 | 60 | 60 | 10 |
| గానుగులగొంది | 55 | | 18 | 18 | 74 | 3 |
| తెలగపల్లి | 155 | | 50 | 50 | | |
| దావనపల్లి | 194 | | 70 | 70 | 40 | |

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎ.లలో | |
|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | మెట్ట | పోరంబోకు |
| తొయ్యేరు | 1128 | 32 | 180 | 132 | 514 | |
| అగ్రహారం | 105 | | 25 | 26 | | |
| మూలపాడు | 156 | | 40 | 40 | 100 | 200 |
| వ. వీరవరం | 542 | | 20 | 20 | 149 | 655 |
| వీరవరంలంక | 150 | | 40 | 40 | | |
| నాగల్లపల్లి | 98 | 5 | 40 | 45 | | |
| మంటూరు | 1078 | | 150 | 150 | 203 | 65 |
| పెంకిలపాడు | 53 | | 360 | 360 | 268 | 31 |
| మడుపల్లి | 220 | | 50 | 50 | 279 | 10 |
| కచ్చులూరు | 196 | | 30 | 30 | 9 | |
| కొండమొదలు | 1906 | | 180 | 180 | 600 | |
| తాల్లూరు | 85 | 20 | 40 | 60 | 100 | |
| వడిపూడి | 35 | | 30 | 30 | 50 | |
| మెట్టగూడెం | 85 | | 60 | 60 | 100 | |
| తెలిపేరు | 65 | | 40 | 40 | 80 | |
| తాటివాడ | 104 | | 43 | 43 | 60 | |
| కొక్కిరిగూడెం | 135 | | 102 | 102 | 100 | |
| కొత్తపల్లి | 83 | | 31 | 31 | 40 | |
| సోమాలపాడు | 128 | | 57 | 57 | 80 | |
| బెడ్డలగూడెం | 95 | | 43 | 43 | 50 | |
| చిన్నరమనయ్యపేట | 712 | 17 | 70 | 87 | 446 | 20 |
| సీతారం | 155 | 1 | 60 | 61 | | |
| గుబ్బలంపాడు | 100 | 1 | 30 | 31 | | |
| మొత్తం | 12150 | 163 | 2424 | 2587 | 5011 | 1298 |

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎకరాలలో | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | పల్లం | మెట్ట | పో.బోకు |
| కూనవరం | 3619 | 80 | 600 | 680 | | 62 | 397 |
| రాజుపేట | 605 | 5 | 28 | 33 | | 118 | 382 |
| నరసింగపేట | 195 | 3 | 37 | 40 | 6 | 474 | 552 |
| కొల్లుగూడెం | 113 | | 22 | 22 | 6 | 14 | 140 |
| కొత్తగూడెం | 264 | 2 | 49 | 81 | | 63 | 38 |
| కాపవరం | 239 | 2 | 54 | 56 | | 51 | 20 |
| గొల్లగూడెం | 349 | 3 | 56 | 59 | | 154 | 26 |
| త్రిపురపంతవీడు | 1063 | 6 | 165 | 172 | | 341 | |
| కపుగంపల్లి | 188 | | 35 | 35 | | 101 | |
| గౌరిదేవిపేట | 507 | 31 | 72 | 103 | 43 | 295 | |
| ముర్మూరు | 513 | 2 | 100 | 102 | | 158 | |
| నందిగామ | 1507 | 29 | 255 | 284 | | 597 | |
| చినపాలిపాక | 256 | 3 | 51 | 54 | 75 | 301 | |
| పెదపాలిపాక | | | | | | | |
| దాగుట్ట | 185 | | 37 | 37 | 30 | 78 | |
| కాచవరం | 610 | 4 | 105 | 109 | 27 | 519 | |
| పోచవరం | 614 | 5 | 120 | 125 | 21 | 267 | |
| అయ్యవారిగూడెం | 184 | | 44 | 44 | | 151 | |
| పోట్లవాయి | 45 | | 9 | 9 | | 161 | |
| దుమ్ముగూడెం | 312 | 5 | 60 | 65 | 70 | 265 | |
| మర్రిగూడెం | 274 | 5 | 50 | 55 | 65 | 187 | |
| చాకిరేవుల | 312 | 4 | 47 | 51 | 14 | 17 | |
| లక్ష్మీపురం | | | | | | 69 | |

| గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | కచ్చా | మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | మెట్ట | పో.బోకు |
|---|---|---|---|---|---|---|---|
| తుక్కలగూడెం | | | | | | 373 | |
| జగ్గవరం | 831 | 6 | 160 | 166 | | 90 | |
| కర్కగూడెం | 221 | | 166 | | 90 | | |
| ఏకుబాక | 514 | 7 | 82 | 89 | 2 | 88 | |
| పల్లూరు | 264 | 1 | 52 | 53 | 18 | 217 | |
| పైడిగూడెం | 139 | | 30 | 30 | 4 | 146 | |
| కిష్టారం | 77 | | 16 | 16 | 30 | 402 | |
| పోతవరం కాలనీ | 315 | 4 | 56 | 60 | 60 | 300 | |
| మారేడుబాక | 92 | 1 | 14 | 15 | | 300 | |
| పాండరాజుపల్లి | 382 | 1 | 40 | 40 | | 2 | 286 |
| ఏకులబోరు | | | | | | 985 | 15 |
| V. R· పురం (H.O. పెద్దిగూడెం) | 3335 | 55 | 200 | 255 | | 800 | 1006 |
| రేకపల్లి | 1691 | 37 | 100 | 137 | | 203 | |
| అన్నవరం | 347 | 38 | 30 | 68 | | 390 | 947 |
| మొద్దెలగూడెం | | | | | | 80 | 707 |
| కొత్తగూడెం | 562 | 5 | 120 | 125 | | 142 | 441 |
| కన్నయ్యగూడెం | 106 | 3 | 18 | 21 | | 62 | 450 |
| ప్రత్తిపాక | 368 | 5 | 80 | 85 | | 115 | 5 |
| వెంకన్నగూడెం | 311 | | 49 | 49 | | 352 | |
| రావిగూడెం | 249 | 6 | 45 | 51 | | 358 | 65 |
| పెద్దారుకూడు (బందయగూడెం) | 809 | 24 | 150 | 174 | | 839 | 602 |

| గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | కచ్చా | మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | మెట్ట | పో.బోకు |
|---|---|---|---|---|---|---|---|
| బోరుగూడెం | 44 | | 8 | 8 | | 58 | 270 |
| రేపాక | 633 | 13 | 120 | 133 | | 668 | 848 |
| ముసరగూడెం (భగవనపురం) | 16 | | 3 | 3 | | 40 | 280 |
| భగవన్‌పురం | 364 | 9 | 70 | 79 | | 390 | 947 |
| జొన్నలగూడెం | 215 | | 25 | 25 | | 280 | 8 |
| రామవరం | 5565 | 12 | 100 | 112 | | 160 | |
| ముల్లూరు | 497 | 14 | 90 | 104 | | 571 | 1829 |
| చొప్పల్లి | 443 | 11 | 8 | 81 | | 499 | 4 |
| ఉల్లుమూరు | 372 | 10 | 50 | 60 | | 980 | 5 |
| సోమన్న గూడెం | 110 | 5 | 15 | 20 | | 62 | 450 |
| రావిగూడెం | 55 | 2 | 8 | 10 | | 84 | 300 |
| మందిగూడెం | 240 | | 50 | 50 | | 300 | 807 |
| బందలగూడెం | 120 | | 30 | 30 | | 50 | 206 |
| కందరాజుపేట | 173 | 7 | 30 | 37 | | 20 | 265 |
| నారాయణరావుపేట | 247 | | 27 | 27 | | 40 | 280 |
| సున్నగూడెం | 171 | | 100 | 100 | | 48 | 400 |
| కాటూరు | 532 | 24 | 90 | 114 | | 376 | 2043 |
| కాడేరు | 56 | 2 | 8 | 10 | | 56 | 200 |
| లింగపురం | 310 | 3 | 17 | 20 | | 59 | 200 |
| బొజ్జరాయనగూడెం | 380 | | 75 | 75 | | 313 | 841 |
| ముక్కునూరు | 516 | 8 | 188 | 188 | | 572 | 385 |
| అకిచ్చెర్ల | 630 | 2 | 145 | 147 | | 592 | 1122 |

| గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | కచ్చా | మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | మెట్ట | పో.బోకు |
|---|---|---|---|---|---|---|---|
| …గూడెం | 200 | | 30 | 30 | 25 | 85 | 664 |
| …గూడెం | 445 | 35 | 204 | 239 | | 1456 | |
| …తల్లగూడెం | 87 | | 50 | 50 | | | |
| సీతంపేట | 122 | 1 | 60 | 61 | | 193 | |
| తోటపల్లి | 138 | | 60 | 60 | | 243 | |
| శ్రీరామగిరి | 370 | 3 | 70 | 73 | | 235 | |
| బొక్కినపల్లి | 356 | | 60 | 60 | | 387 | |
| కొత్తూరు | 10 | | 2 | 22 | 52 | | |
| ఉమ్మడివరం | 506 | | 100 | 100 | | 700 | |
| పోచవరం | 185 | | 30 | 30 | | 160 | |
| కాటునూరు | 10 | | 70 | 70 | | 120 | |
| జీడిగుప్ప | 337 | 1 | 60 | 61 | | 160 | |
| ఇవినూరు మరియు రావిగూడెం | 495 | | 70 | 70 | | 300 | |
| కత్తూరిగూడెం | 125 | | 20 | 20 | | 70 | |
| ములుగుపల్లి | 345 | | 40 | 40 | | 250 | |
| వెంకటనరసింహాపురం | 25 | | 5 | 5 | | 70 | |
| ఇప్పూరు | 125 | | 20 | 20 | | 70 | |
| తూములూరు | 425 | 1 | 70 | 71 | | 200 | |
| కొల్లూరు | 215 | | 20 | 20 | | 200 | |
| గొందూరు | 45 | | 10 | 10 | | 30 | |
| కొండేపూడి | 45 | | 14 | 14 | | 50 | |
| కిన్నలగూడెం | 137 | | 15 | 15 | | 92 | 196 |
| మొత్తం | 5104 | 544 | 5731 | 6275 | 490 | 22980 | 17848 |

## 150 - 160 అడుగుల రిజర్వాయర్ సిటిమట్టం కింద మునిగే గ్రామా

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎకరాలలో | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | పల్లం | మెట్ట | పో.బో |
| గొల్లగూడెం | 513 | 12 | 51 | 63 | | 562 | 80 |
| తోటపల్లి | 389 | 8 | 90 | 98 | | 317 | 102 |
| చల్లంపాలెం | 725 | 3 | 90 | 93 | 18 | 86 | 1278 |
| బద్దిగూడెం | 250 | 1 | 70 | 71 | | 360 | 644 |
| వేగులపాడు | 669 | 4 | 90 | 94 | | 686 | 119 |
| కొప్పల్లి | 109 | 1 | 13 | 14 | | 350 | 235 |
| గోగుబాక | 478 | 2 | 59 | 61 | | 898 | 410 |
| రామన్నపాలెం | 471 | 3 | 56 | 50 | | 305 | 224 |
| చిన్నమెట్టపల్లి | 645 | 5 | 96 | 101 | | 808 | 647 |
| క్రిష్ణవరం | 723 | 4 | 76 | 80 | | 512 | 1868 |
| మల్లతోట | 733 | 5 | 90 | 95 | | 538 | 345 |
| సీతానగరం | 1113 | 3 | 126 | 129 | 30 | 281 | 984 |
| తమ్మయ్యపేట | 167 | 2 | 25 | 27 | | 1350 | 48 |
| నల్లగుంట | 371 | 2 | 44 | 46 | 62 | 138 | 23 |
| కూడలిపాడు | 378 | 3 | 46 | 49 | 100 | 35 | 254 |
| పెట్లవారిగూడెం | 252 | 1 | 30 | 31 | | 243 | |
| | | 58 | 1052 | 1110 | 210 | 7278 | 7211 |
| పాతగ్రామాలుకలిపితే | 7936 | 544 | 5731 | 6275 | 490 | 22980 | 17848 |
| మొత్తం | | 602 | 6783 | 7385 | 700 | 30258 | 25059 |

# 160 అడుగుల నీటిమట్టం మీద బూర్గంపాడు తాలూకాలో మునిగిపోయే గ్రామాలు

| గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | కచ్చా | మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | మెట్ట | పో.బోకు |
|---|---|---|---|---|---|---|---|
| రేపాకగుమ్మి | 3200 | 6 | 180 | 186 | - | 2797 | 500 |
| మద్దికట్ల | 100 | | 25 | 25 | | | |
| పోసర్లు | 550 | | 95 | 95 | | | |
| వేలుపుపాడు (శ్రీధర) | 1620 | 15 | 170 | 185 | | | |
| మడివిగుమ్మి | 325 | | 40 | 40 | | | |
| పుచ్చవరం | 185 | | 25 | 25 | | 880 | 26 |
| తోటకూరగుమ్మి | 498 | 2 | 85 | 87 | | 1172 | 200 |
| జగన్నాధపురం | 300 | 12 | 100 | 112 | | 285 | 200 |
| శ్రీరామపురం | 40 | | 15 | 15 | | 85 | 4 |
| కొర్రాజులగూడెం | 55 | | 15 | 15 | | 168 | 100 |
| చాకర్లపల్లి | 815 | | 150 | 150 | | 452 | 200 |
| బుర్రితోగు | 820 | | 150 | 150 | | 436 | 200 |
| కొత్తభూదేవిపేట | 308 | | 70 | 70 | | 245 | 200 |
| నాగులగూడెం | 34 | | 10 | 10 | | | |
| పాతభూదేవిపేట | 101 | | 28 | 28 | | | |
| వసంతవాడ | 521 | 2 | 150 | 152 | | 373 | 100 |
| గుప్పన్నగూడెం | 83 | | 15 | 15 | | 126 | 40 |
| తెల్లపురం | 202 | | 52 | 52 | | 725 | |
| కన్నయ్యగుట్ట | 604 | | 131 | 131 | | 725 | |
| చిగురుమామిడి | 405 | | 60 | 60 | | 629 | |
| బొల్లిపల్లి | 350 | | 30 | 30 | | | |
| కటుకూరు | 650 | 1 | 150 | 151 | | 187 | |

| గ్రామం | జనాభా | ఇళ్ళు పక్కా | కచ్చా | మొత్తం | విస్తీర్ణం ఎకరాలలో పల్లం | మెట్ట | పో.బో |
|---|---|---|---|---|---|---|---|
| పేరంటపల్లి | 80 | | 12 | 12 | | 10 | |
| జీడిగుమ్మ | 13 | | 2 | 2 | | | |
| కేశరం | 970 | | 200 | 200 | | 186 | |
| టేకుపల్లి | 340 | | 70 | 70 | | 130 | |
| టేకూరు | 320 | | 40 | 40 | | 168 | |
| కొయిద | 90 | 2 | 180 | 182 | | 323 | |
| కాకిష్ నూర్ | 295 | | 65 | 65 | | 161 | 442 |
| నల్లారాం | 510 | 3 | 120 | 123 | | 939 | 442 |
| తూరుపు మెట్ట | 2[illegible]0 | | 40 | 40 | | | |
| సిధ్ధారం | 75 | | 18 | 18 | | 143 | 21 |
| మెట్టగూడెం | 180 | | 35 | 35 | | | |
| చిట్టంరెడ్డి పాడు | 158 | | 32 | 32 | | 98 | 10 |
| ఈదపల్లి | 396 | | 80 | 80 | | 110 | 20 |
| బొర్రెడ్డిగూడెం | 150 | | 28 | 28 | | 130 | 10 |
| కొత్తూరు | 430 | | 85 | 85 | | 530 | 6 |
| సిద్దారం | 1649 | 30 | 267 | 297 | 50 | 564 | 27 |
| రావిగూడెం | 1422 | 12 | 257 | 269 | 11 | 486 | 12 |
| తొండిపాక | 1583 | 17 | 256 | 273 | 70 | 396 | |
| అమరవరం | 1499 | 46 | 252 | 298 | 30 | 383 | 558 |
| దామచెర్ల | 902 | 22 | 150 | 172 | 50 | 141 | 156 |
| ఉప్పేరు | 1179 | 23 | 147 | 170 | 6 | 358 | 75 |
| మాదవరం | 711 | 23 | 147 | 1[illegible]0 | 5 | 205 | |
| వింజరం | 300 | 11 | 158 | 169 | 26 | 302 | |
| కొండపల్లి | 334 | 6 | 154 | 160 | 23 | 325 | |
| కివ్వాక | 737 | 21 | 136 | 157 | 52 | 515 | |

| గ్రామం | జనాభా | ఇళ్ళు | | | విస్తీర్ణం ఎకరాలలో | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పక్కా | కచ్చా | మొత్తం | పల్లం | మెట్ట | పో.బోకు |
| కుక్కునూరు | 3258 | 98 | 540 | 638 | 54 | 853 | |
| దాచవరం | 1562 | 2 | 315 | 317 | 56 | 565 | |
| రామచంద్రపురం | 294 | 3 | 55 | 58 | | 383 | |
| గుమునుగూడెం | 469 | 2 | 100 | 102 | | 169 | |
| రుద్రంకోట | 1045 | 52 | 198 | 250 | | 135 | |
| చీరవల్లి | 476 | 4 | 57 | 61 | 30 | 197 | |
| ఇబ్రహీంపేట | 400 | 40 | 100 | 110 | 16 | 626 | 22 |
| ఎల్లేరు (శ్రీధర) | 870 | 20 | 198 | 218 | 114 | 1771 | |
| సీతారామనగరం | 840 | 10 | 200 | 210 | 58 | 1326 | 93 |
| గుంపెనపల్లి | 450 | | 100 | 100 | | 290 | 17 |
| గనపవరం | 480 | | 120 | 120 | 14 | 365 | |
| కమరగూడెం(కివ్వాక) | 500 | 5 | 125 | 130 | 188 | 470 | |
| వల్లగుంట(కుకునూరు) | 2650 | | 660 | 660 | 50 | 2369 | 1342 |
| కిష్టారం మరియు రామసింగారం | 2350 | | 660 | 660 | 50 | 2389 | 1342 |
| బాపన్నగూడెం మరియు అంబోతులగూడెం (ఉప్పేరు) | 670 | | 168 | 168 | | 549 | |
| ఎలకలగూడెం (అమరవరం) | 2180 | 45 | 500 | 545 | 2 | 662 | |
| గొల్లగూడెం (రామవరం) | 550 | 10 | 125 | 135 | 23 | 1456 | 8003 |
| మొత్తం | 6050 | 508 | 8215 | 8723 | 831 | 27374 | 12036 |

# వేం డబ్బులిస్తాం అంతే

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు తాము స్వాధీనం చేసుకున్న భూముల నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వటం లేదనియు అట్టి భూ నిర్వాసితుల విన్నపాలను పట్టించుకోవటం లేదనియు, అంతే గాక ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఆర్డర్లను కంపెనీ అమలు చేయటం లేదనియు 21-2-1991 ఆంధ్రజ్యోతిలోను అంతకుముందు ఇతర దినపత్రికలలోను వార్తలు ప్రకటించబడినవి.

భూ నిర్వాసితులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియటంకోసం, కంపెనీ ఈ విషయంలో వివరణ ఇవ్వదలచుకొన్నది.

మైనింగ్ తత్సంబంధ ప్రాజక్టులకు భూమి అవసరమైనప్పుడు అట్టి భూమి రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ శాఖ నియమించిన భూసేకరణాధికారి ద్వారా సేకరించబడుతుంది. భూసేకరణాధికారి నిర్ణయించిన ప్రకారం భూమి ఖరీదు కంపెనీ చెల్లిస్తుంది. భూమి అసలు విలువతో బాటుగా భూమి స్వంతదారుకు 30% సొలాషియం నోటిఫికేషన్ తేదీ నుంచి అవార్డు/స్వాధీనపరచుకున్న తేదీ వరకు ప్రతి సంవత్సరం 12% అదనపు మార్కెట్ విలువ మరియు స్వాధీనపరచుకున్న తేదీ నుంచి చెల్లింపు చేసిన తేదీ వరకు నియమిత రేట్ల ప్రకారం వడ్డీతో భూమి స్వంతదారుకు చెల్లించబడుతున్నది. అంతేగాక ఒకవేళ భూసేకరణాధికారి విధించిన పరిహారంతో సంతృప్తి చెందని ఎడల భూమి స్వంతదారుడు భూసేకరణ చట్టం సెక్షన్ 18 ప్రకారం పరిహారంలో హెచ్చింపు కోసం సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చును. భూమి, నిర్మాణాలు, చెట్లు, బావులు మొదలగువాటి విలువను నిర్ణయించేది. రాష్ట్ర ప్రభుత్వ అధికారి అనీ, కంపెనీ కాదనీ, కంపెనీ నొక్కి చెప్పదలచుకున్నది. భూసేకరణాధికారి నిర్ణయించిన పరిహారాన్ని సివిల్ కోర్టులు హెచ్చిం

చిన అత్యధిక కేసులలో అప్పీలుకు పోకుండా సివిల్ కోర్టు తీర్పును అంగీకరించి కంపెనీ చెల్లింపు చేస్తున్నది. పైగా రామగుండంకు చెందిన 16 కేసులలో కంపెనీ "లోక్ అదాలత్"లో కేవలం సంప్రదింపుల ద్వారా భూ నిర్వాసితులతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఇందువల్ల భూమి స్వంతదారులకు ఇబ్బందులూ, వ్యాజ్యపు ఖర్చులూ లేకుండా సౌకర్యం కలిగించడమైనది. కంపెనీ చెల్లించే భూపరిహారం తక్కువ అనే ఆరోపణ పూర్తిగా నిరాధారం.

చట్టప్రకారం సేకరించిన భూమికి పరిహారం చెల్లించడం చాలు. "భూ నిర్వాసితులకు" ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం లేదు. ఒకవేళ కంపెనీలో నైపుణ్యం అవసరం లేని స్థానాలలో ఉద్యోగాలు నికరమైన అవసరం వున్నట్లయితే ఉద్యోగాలివ్వడం సాధ్యమయ్యేదేమో గాని, ప్రస్తుతం కంపెనీలో కొన్ని వేలమంది వుద్యోగులు అవసరానికి మించి వున్నారు. కంట్రాక్టు లేబరును క్రమబద్ధం చేయటం వలన బొగ్గు గనులు మూతబడటం వలన మరణించిన మెడికల్ అన్‌ఫిట్ అయిన ఐచ్ఛికంగా రిటైర్ అయిన కార్మికులపై ఆధారపడిన వారికి ఉద్యోగాలు ఇవ్వడంవలన అవసరానికిమించి కొన్ని వేలమంది కార్మికులు వున్నారు. ఇన్ని ఇబ్బందులు వున్నా కూడా భూ నిర్వాసితులను జి. వో, నెం 424 తేదీ 15-7-1988 ప్రకారం, పరుగు పందెం ద్వారా తీసుకోవటానికి కంపెనీ అంగీకరించింది. భూనిర్వాసితులకు ఉద్యోగాల విషయమై రాష్ట్ర ప్రభుత్వ పాలసీ పై నుదహరింపబడిన జి. వో. లో రూపొందించబడినది. భూ నిర్వాసితుల కుటుంబాలకు 100% ఉద్యోగాలు, కంపెనీ ఇవ్వాలని జి. వో. ఆదేశించలేదు. గనులలో కష్టసాధ్యమైన పని దృష్ట్యా, 5 కిలోమీటర్ల పరుగు పరీక్ష ద్వారా శారీరక సమర్థతను నిర్ణయించవలసి వుంటుంది అని జి. వో. స్పష్టంగా చెబుతున్నది.

జి. వో. లో నిర్దేశించిన పద్ధతిని కంపెనీ కచ్చితంగా అమలు జరుపుతున్నది. ఇందులో ఫిర్యాదు చేయటానికి కారణమేమీ లేదు. నిజానికి 17-11-1980 తేదీన ఖమ్మం జిల్లాలోని భూ నిర్వాసితుల కందరికీ పరుగుపందాన్ని ఏర్పాటు చేసింది. పరుగుపందెంలో పాల్గొనేందుకు భూ నిర్వాసితులు కూడా వచ్చారు. అయితే ఒకానొక కార్మిక యూనియన్ జోక్యం చేసుకొని అడ్డుపడటం వల్ల పరుగుపందెం జరపటం సాధ్యం కాలేదు.

పత్రికలోని వార్తలో చెప్పబడిన కేంద్ర ప్రభుత్వ పునరావాస పాకేజ్ గూర్చి తెలుసుకోవలసింది ఏమిటంటే అట్టి పాకేజ్ ఒక నోటిఫికేషన్‌గా ప్రకటించబడలేదు. బొగ్గు కంపెనీలకు కేవలం ఒక సలహాగా తెలియజేయబడింది. సింగరేణి కాలరీస్ కంపెనీ విషయంలో భూ నిర్వాసితులకు ఉద్యోగాల విషయంలో విస్పష్టమైన రాష్ట్ర ప్రభుత్వ పాలసీ ఈవరకే ఉన్నందున పునరావాస పాకేజ్‌కు కంపెనీ నిబద్ధం కాదు. అది సాధ్యమూ కాదు. అంతేకాక ఈ పునరావాస పాకేజ్‌ను అవలంభించినట్లయితే బొగ్గు ఉత్పత్తి వ్యయం వెంటనే పెరిగి కంపెనీపై మోయలేని ఆర్థికభారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బొగ్గు అమ్మవలసి వుంది. అందువలన ఈ అదనపు ఆర్థికభారాన్ని వహించటం కంపెనీకి సాధ్యం కాదు.

కంపెనీలో ఉద్యోగాలు అడిగేందుకు కొంతమంది భూమి స్వంతదారులు, బోగస్ అగ్రిమెంటు, రిజిష్టర్ కాని అగ్రిమెంట్లు సృష్టిస్తున్నారని కూడా తెలియవచ్చింది. ప్రతి ఒక్క ఎకరానికి అనేకమంది వ్యక్తులు భూ నిర్వాసితులమని ముందుకొస్తున్నారు.

భూ నిర్వాసితులకు ఉద్యోగాల విషయంలో చట్టానికీ, రాష్ట్ర ప్రభుత్వ విధానానికీ, కంపెనీ పూర్తిగా కట్టుబడి వున్నదని పునరుద్ఘాటించదలుచుకొన్నది. ఒక వేళ కేంద్ర పునరావాస పాకేజ్‌ను అమలు చేయవలెనంటే అది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో సంప్రదించిన అనంతరం మరియు బొగ్గు ధరలో తగిన హెచ్చింపునకు అనుమతి యిచ్చిన పిదపనే అలా చేయటం సాధ్యపడుతుంది. ఈ విషయంలో కొన్ని యూనియన్లు తలపెట్టిన ఉద్యమాలు లేక సమ్మె బెదిరింపులు, సమస్య పరిష్కారానికి సరైన పద్ధతులు కావు. భూ నిర్వాసితులకు ప్రయోజనం కలిగించేవి కావు.

— మేనేజ్‌మెంట్

## శ్రీమతి ఇందిరాగాంధి బాబా ఆమ్టే లేఖ

శ్రీమతి ఇందిరాజీ— 12-8-1983

చాలా కాలంగా నా మనసును కదిలించివేస్తున్న ఒకవిషయం మీ దృష్టికి తెస్తున్నాను మీరు ఆనందవన్ పోయిన సంవత్సరం వచ్చినప్పుడు ఈ విషయం ప్రస్తావించడానికి వీలుకాలేదు. ఇచ్చంపల్లిలో నీరుపారుదల - జలవిద్యుత్ పథకాలకు భోపాలపట్నంలో జలవిద్యుత్పథకానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల మధ్య రెండు లక్షల ఎకరాల భూమి మంచి అడవి మునిగిపోవడమే కాదు. లోకం మొహం తెలియని 40,000 మంది మడియ గోండులను నిర్వాసితులను చేస్తుంది. కాబట్టి ప్రకృతి కోసం, మానవుల కోసం, మీరు ఈ విషయంలో కల్గించుకొని - ఈ ప్రాజెక్టులను ఆపివేస్తూ - ఇటువంటి విషయాలలో ఒక జాతీయ విధానాన్ని రూపొందించవలసిందిగా కోరుతున్నాను.

# విశాఖ జిల్లాలో ఆనకట్టలు - రిజర్వాయర్లు 1990 తుఫాన్‌లో వాటి పరిస్థితి

విశాఖ జిల్లాలో గల నదులలో తాండవ, వరాహ, శారద, మేఘాద్రిగెడ్డ, గోస్తని, మాచ్‌ఖండ్, సీలేరు నదులు వీటికి ప్రధాన ఉపనదులు సర్ప, పెద్దేరు, బొడ్డేరు, తాచేరు, నారవ మొదలైనవి.

వీటిమీద చాలా రిజర్వాయర్లు నిర్మించారు. గోస్తనీమీద తాడిపూడి రిజర్వాయర్, శారద మీద రైవాడ రిజర్వాయర్, బొడ్డేరు మీద కోనాం రిజర్వాయర్ (బొడ్డేరు శారదకు ఉపనది), వరహామీద కల్యాణపులోవ, రావణపల్లిలలో, తాండవమీద గంటివారిపాలెంలో, నారవ—మేఘాద్రిగెడ్డ మీద విశాఖపట్టణం మంచినీటి కోసం రిజర్వాయర్లు నిర్మించారు.

తాండవనది :-

తాండవ, చింతపల్లి అడవులలో జన్మించి - పెంటకోటలో బంగాళాఖాతంలో కలుస్తుంది. దానికి ఉపనదులు సాపెగడ్డకాల్వ, పెద్దగెడ్డలంక, దారగెడ్డ, చిట్టంపాడుగడ్డ, గొర్రిగడ్డ, అడ్డాకులగెడ్డ, సరుగుడుగడ్డ.

తాండవ ఆయకట్టు, కోటఉరట్ల, నాతవరం, పాయకరావుపేట, నర్సీపట్నం మండలాలకు చెందిన 44,000 ఎకరాలు.

1990 మే 10, 11 న తుఫాన్‌లో వర్షపాతం.

| | తేదీ 10-5-90 | 11-5-90 |
|---|---|---|
| తాండవడామ్ దగ్గర | 150 మి. మీ. | 367 మి. మీ. |
| కృష్ణదేవిపేట | 363 మి. మీ. | 508 మి. మీ. |

తాండవ రిజర్వాయర్ పరిస్థితి :

తాండవ రిజర్వాయర్ పూర్తి మట్టం 115.85 మీటర్లు - (380 అడుగులు)

తాండవ డామ్‌కు నీటి వనరులు సమకూర్చే ప్రాంతం 440 చ. కి. మీ.

డామ్ అత్యధికంగా నీరు విడుదల చేయగల సామర్థ్యం - 75,000 క్యూసెక్కులు

అయితే తుఫాను సమయంలో నీరు 117.35 మీటర్ల ఎత్తుకు (385 అడుగులు) అంటే ప్రమాదస్థాయికి 0.61 మీటర్ల (2 అడుగులు) ఎక్కువ. అన్ని గేట్లు తెరచి లక్షల క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేయవలసి వచ్చింది.

తాండవ దిగువన వర్షపాతం :-

| | తేదీ 9-5-90 | 10-5-90 | 11-5-90 |
|---|---|---|---|
| పాయకరావుపేట | 88.5 మి.మీ. | 147 మి.మీ. | 218.4 మి.మీ. |

ప్రధాన ఉపనదులు అడ్డాకులగడ్డ, వెదుళ్ళగెడ్డ పొంగి తుని పట్టణాన్ని ముంచివేశాయి. తుని 0.91 మీ. (3 అడుగులు) నీటిలో ఉండి పోయింది.

వరదనీరు పాయకరావుపేటలోకి ప్రవేశించింది. రహదారి, వార్తా సౌకర్యాలు పూర్తిగా తెగిపోయాయి. తాండవనది గట్లు తెగి పాయకరావుపేట, నక్కపల్లి మండలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దిగువన ఉపనదులు పొంగడం వల్ల ఎగువన నాతవరం మండలం అంతగా దెబ్బతినలేదు.

శారదానది :-

అనంతగిరి మండలంలో పుట్టి వాక పాడులో చేరుతుంది ఈ నది. అనంతగిరి, చీడికాడ, దేవరపల్లి, మాడుగుల, పాడేరు, బుచ్చయ్యపేట, చింతపల్లి, రావికమతం, చోడవరం, అనకాపల్లి, కశింకోట, మునగపాక అచ్యుతాపురం, యలమంచిలి, యస్. రాయవరం, రాంబిల్లి మండలాల గుండా ప్రవహిస్తుంది. శారద ఆయకట్టు 1,70,000 ఎకరాలు, తాచేరు, చిట్టిగడ్డ ఉపనదులు, రైవాడ, కోనాంలలో రిజర్వాయర్లు కట్టారు.

వర్షపాతం

| తేదీ | 9-5-90 | 10-590 | 11-5-90 |
|---|---|---|---|
| దేవరపల్లి | 27.70 మి.మీ. | 174.00 మి.మీ. | — |
| అనంతగిరి | 54.10 మి.మీ. | 235.06 మి.మీ. | 118.02 మి.మీ. |

రిజర్వాయర్ పూర్తి నీటిమట్టం 114 మీటర్లు రిజర్వాయర్‌కు ఎగువన ఆధారమైన నీటి వనరుల విస్తీర్ణం 448 చ.కి.మీ. (173 చ.కి.మీ) ఆనకట్ట అత్యధిక నీటి విడుదల సామర్థ్యం 67,000 కూసెక్యూలు చేరిన నీరు, 114 మీ. విడుదల చేసిన నీరు, 75,000 కూసెక్కులు రిజర్వాయర్ కట్ట - గట్లు - గేట్లు బాగా దెబ్బతిన్నాయి.

కోనాం :-

కోనాం ప్రాజెక్టు సురక్షితంగా ఉంది. పూర్తి నీటిమట్టం 101.25 మీటర్లు వచ్చిన నీటిమట్టం 99 మీటర్లు మాత్రమే.

వర్షపాతం

| తేదీ | 9-5-90 | 10-5-99 | 11-5-90 |
|---|---|---|---|
| చోడవరం | 16.[illegible]0 మి.మీ. | 309.00 మి.మీ. | 273.06 మి మీ. |
| కె. కోటపాడు | 65.30 మి.మీ. | 232.00 మి.మీ. | 116.5 మి మీ. |

ఉపనదులు పెద్దేరు, బొడ్డేరు, తాచేరు కూడా పొంగాయి. అనకాపల్లిలో వరదనీరు 1,50,000 క్యూసెక్కులుగా నమోదైంది. అనకాపల్లి 2 మీటర్ల నీటిలో ఉండిపోయింది. వరదనీరు మూలకొండ, గనపర్తి, మేలుపాక, ఇంకా ఇతర పల్లపు ప్రాంతాల బలహీనవర్గాల ఇళ్ళ కాలనీలను ముంచింది.

తాచేరు, చోడవరం దగ్గర 30 మీటర్ల పొడవున గండి కొట్టింది. పెద్దేరు, జొన్నవరం వద్ద గండి వేసింది. గౌరీపట్నం, చిన్నవోలు ఇతర గ్రామాలు మునిగిపోయాయి. అన్నిచోట్ల రిజర్వాయర్ ఎగువకంటే దిగువనే నదులు పొంగడం గమనించవచ్చు.

వరాహ :-

నర్సీపట్నం కొండల్లో పుట్టి వంతాడలో బంగాళాఖాతంలో ప్రవేశిస్తుంది.

వరాహమీద రావనపల్లి రిజర్వాయర్ - సర్ప ఉపనది మీద కల్యాణపులోవ రిజర్వాయర్ ఉన్నాయి.

466 చ. కి. మీ.లలో గల నీటి వనరులు ఈ రిజర్వాయర్‌లో ప్రవేశిస్తాయి. లభించే నీరు 10,551 యం. సి. అడుగులు.

రావణాపల్లి రిజర్వాయర్‌కు మూడుచోట్ల గండిపడి గుండు పాలెం, ఎరకన్నపాలెం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. కల్యాణపు లోవలో అత్యధిక మట్టం మించలేదు.

వర్షపాతం

| తేదీ | 9-5-90 | 10-5-90 | 11-5 90 |
|---|---|---|---|
| నర్సీపట్నం | 28.2 మి.మీ. | 307.0 మి.మీ. | 247.6 మి.మీ. |
| రాయవరం | 215.3 మి.మీ. | 193.0 మి.మీ. | |

యస్. రాయవరం మండలం దెబ్బతిన్నంతగా రావికమతం, రోలుగుంట, గోలుగొండ మండలాలు దెబ్బతినలేదు. కోటవురట్ల, మాకవరపుపాలెంలో గట్లు పటిష్టంగానే ఉన్నాయి.

మేఘాద్రిగెడ్డ :-

మేఘాద్రిగెడ్డకు నారపనది నుండి ప్రధానంగా నీరందుతుంది. గొరపల్లి - పెందుర్తి కాలవలు గుండా రిజర్వాయర్ నుండి నీరు వస్తుంది. రిజర్వాయర్ కు ఆధారమైన నీటివనరుల ప్రాంతపు విస్తీర్ణం 144 చ. కి. మీ. లభ్యమయ్యే నీరు 3,240 యం. సి. అడుగులు.

రిజర్వాయర్ పూర్తి మట్టం 18.59 మీటర్లు. విడుదల చేయగల నీరు పరిమాణం 53,000 క్యూసెక్కులు. పెరిగిన నీటిమట్టం 19.2 మీటర్ల ప్రమాదస్థాయికంటే 0.61 మీ. ఎక్కువ. 36,000 క్యూ. చొప్పున నీరు విడుదల చేశారు.

443 మి. మీ. వర్షపాతం రెండు రోజులపాటున్నందు వల్ల 11-5-90 మధ్యాహ్నం 2 గంటలకు రిజర్వాయర్ మట్టం హటాత్తుగా పెరిగింది. ఆ నీటిని వదిలినందువల్ల పల్లపు ప్రాంతాలు జలమయమైనాయి.

గోస్తని :-

గోస్తని జలాధారం 1,540 చ. కి. మీ. విస్తరించి ఉంది. అనంతగిరి మండలంలో పుట్టి భీమునిపట్నంలో సముద్రంలో కలుస్తుంది. 9 ఉపనదులు గోస్తనిలో తాడిపూడిపైన కలుస్తాయి.

వర్షపాతం :-

| తేదీ | 11-5-90 | 12-5-90 |
|---|---|---|
| శృంగవరపుకోట | 150.0 మి.మీ. | 138.0 మి.మీ. |
| అనంతగిరి | 235.6 మి.మీ. | 318.2 మి.మీ. |
| అరకు | 162.0 మి.మీ. | 313.0 మి.మీ. |

రిజర్వాయర్ పరిస్థితి :-

| | |
|---|---|
| రిజర్వాయర్ పూర్తి నీటిమట్టం | 90.53 మీ. (297 అడుగులు) |
| అత్యధిక నీటి విడుదల శక్తి | 41,600 క్యూసెక్కులు |
| వరదలో నీటిమట్టం | 90.22 మీటర్లు |
| వరదల్లో విడుదలచేసిన నీరు | 40,000 క్యూసెక్కులు |

ఈ తుఫాను పాడేరు ప్రాంతాన్ని దారుణంగా దెబ్బతీసింది.

బండరాళ్లు దొర్లుకొచ్చి పాడేరు - మాడుగుల రోడ్డు నిండి పోయాయి. గురుపల్లి గ్రామంలో రెండు వందల ఎకరాల సాగుభూమిలో 160 ఎకరాలు బండలతో నిండిపోయింది. హుకుంపేట దగ్గర కాలవ దాటుతూ ఒక జీప్ మనుష్యులతో కొట్టుకుపోయింది. కొత్తవలస కిరండల్ లైన్‌మీద లక్ష ఘనపు మీటర్లపైగా మట్టిపెళ్లలు పడి రెండుసార్లు 30 రోజులు రవాణా స్థంభించింది. కొండచరియ విరిగిపడి అనంతగిరి మండలం పెదకోట గిరిజన గ్రామంలో 21 మంది మరణించారు.

కొండచరియలు విరిగిపడటం పాడేరు ప్రాంతంలో కొత్త సంఘటన కాదు. దీన్ని ఇక్కడ 'ఉగంకొట్టడం' అంటారు. సుమారు 20 ఏళ్ళక్రితం ఉగంకొట్టి ఊరుధ్వంసం కాగా ఆ కుటుంబాలన్నీ నెలవు చేసుకొన్న సంతోషపురం కాలనీ పాడేరుదగ్గర మఠం గ్రామం దగ్గర చూడవచ్చు. ఉగంకొట్టిన నేలలు జవుకలు ఇక్కడ భూగోళంలోని పేర్లతో తరచు వినిపిస్తుంటాయి. ధర్మకొండఉగం-బ్రెమామిడిఉగం వగైరా.

పైన చెప్పిన గురుపల్లి గ్రామంలోనే అటువంటి నేలలలో చేన్లు ఎందుకు నరికారు-ఇప్పుడు ఉగం కొట్టింది గదా అని గ్రామస్థుల నడిగితే - మేం నరకలేదు. 'బాసోళ్ళు' నరికారు అంటున్నారు.

వరంగల్ జిల్లా :-

# ప్రక్కనే అడవిఉన్నా ఆశ్రయం కరువైన గిరిజనులు

ప్రస్తుతం ఏటూరునాగారం గూడూరు సమితిలలో అడవి ఉంది 1990 సంవత్సరాలనాటి సర్వే పట్టాలు చూస్తే ఇంకా 60 కి. మీ ముందుగా, ములుగుదాకా అడవి ఉన్నట్లు తెలుస్తుంది. కాని ములుగు నుండి పసర గ్రామం వరకు 50 ఏళ్ళలో సుమారు 30 కి. మీ. అడవి కృష్ణా, గుంటూరు నుంచి వచ్చిన గిరిజనేతరులు నరికివేశారు. గిరిజనులు ఉన్నచోట్లనే ఇంకా అడవి ఉందని చెప్పనక్కర్లేదు.

ఎన్నో వందల వేల సంవత్సరాలుగా ఈ అడవిలో ఉన్న గిరిజనులు ఈ అడవిలో కొన్ని నీటివనరులు, చెరువులు ఏర్పరచుకున్నారు. అటువంటి 35 చెరువులు నేడు రిజర్వ్‌లో కలసిపోయాయి. వాటిని అటవీశాఖ కనీసం అడవి జంతువులకు దాహం తీర్చడానికైనా బాగు చేయదు. వాటిని బాగుచేసి గిరిజనులకు ఏదన్నా ఆధారం కల్పిద్దామంటే చట్టం ప్రకారం అదీ కుదరదు.

'గుట్టల గంగారం' కొండలమధ్య నున్న 25 కోయ కుటుంబాలు గల గ్రామం. ఈ గ్రామం ఒరుసుకొని గోదావరినది 20 మీటర్ల లోతున ప్రవహిస్తూ ఉంది. ఒడ్డున 200 మీటర్ల వెడల్పు, 500 మీటర్ల పొడవున ఉన్న సమతల ప్రదేశంలోనే ఈ గ్రామం ఉంది.

1986 వరదలతో నది పొంగి ఈ గ్రామం పూర్తిగా మునిగిపోయింది. గ్రామస్థులంతా ప్రక్కనే 10 మీటర్లలో గల గుట్టల మీదికి పరిగెత్తారు. వరదలు తగ్గాక చూస్తే తమ గ్రామంలో సుమారు 100 మీటర్లపైన గోదావరి కోసేసింది. మిగిలిన కొద్ది జాగా భారీగా ఇసుక మేటలు వేసింది. మళ్ళీ వరదలు వస్తే -ఆ

భూమితో పాటు తాము కూడా కొట్టుకుపోతామని భయపడ్డారు. ఇక వారికి ఆశ్రయం లేదు. అందుకని వారు ఆ కొమ్మలు రెమ్మల తోనే పాక లేసుకొని ఆ గుట్టల్లో నివసించ సాగారు. దురదృష్టవశాత్తు ఈ గ్రామస్థులకు గ్రామానికి 5 మీ. దూరం నుండే రిజర్వ్ ఫారెస్టు సరిహద్దు ఉంది. సరిహద్దు లోపల మకాం పెట్టినందుకు అటవీశాఖ వారు నిర్దాక్షిణ్యంగా ఈ పాకలు పీకేశారు.

ఇప్పుడు వాళ్ళు సూర్యచంద్రులకింద కాపురం చేస్తున్నారు. 20 మీటర్లు దిగి గోదావరి ఒడిలో చెలమ తీసుకొని మంచినీళ్ళు తెచ్చుకుంటున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ కాబట్టి వారికోసం ఒక మంచినీళ్ళ బావి తవ్వడానికి కూడా వీల్లేదు. ఈ గ్రామం నేను 1987 జనవరి 1న కూడా వెళ్ళి చూసి చేయగలిగింది లేక బాధపడుతూ వచ్చేశాను.

అక్టోబరు 86లో ఢిల్లీ నుండి పర్యావరణశాఖవారు కూడా వచ్చి వెళ్ళారు. ఇంకా ఏమీ సమాధానం లేదు.

ఇంత క్రూరత్వం దేనికోసం? ఎవరిమీద? దాని పర్యవసానం ఏమిటి?

| | |
|---|---|
| అడ్మినిస్ట్రేటివ్ | సి. వి. యస్. కె. శర్మ ఐ. ఎ. యస్. |
| స్టాఫ్ కాలేజీలో సదస్సు | సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు ఆఫీసర్ |
| 1987 | ఏటూరు నాగారం. |

# కావలసింది కఠోర నిర్ణయాలు

# ఉద్యోగాల ఎరలు కాదు

నేషనల్ సెంటర్ ఫర్ హ్యూమన్ సెటిల్‌మెంట్ అండ్ ఎన్విరోన్‌మెంట్ భోపాల్‌వారు మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్, మండ్లా, రాయఘర్, సర్గుజా- సిద్ధి జిల్లాలలో 27 క్లస్టర్లకు చెందిన 174 గిరిజన గ్రామాలలో సర్వే చేశారు. మధ్యప్రదేశ్, దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అధికంగా గిరిజన జనాభా గల జిల్లా. ఒక్క జాభువా జిల్లాలో జనాభా - నాగాలాండ్ రాష్ట్ర జనాభాకంటే ఎక్కువ.

ఈ గిరిజన జిల్లాల్లో స్వతంత్రం వచ్చి 43 సంవత్సరాల తరువాత అక్షరాసత్య 5,6 శాతం, స్త్రీలలో అక్షరాస్యత 1.03% 75 శాతం రైతుల సగటు భూమి 2 హెక్టార్లలోపు. వారు సర్వే చేసిన గ్రామాల్లో గిరిజనేతరులకు భూమి అన్యాక్రాంతం అన్నమాట లేదు. 20 శాతం గిరిజనులకు భూమి లేదు. 5 శాతం రైతులకు మాత్రం 2 హెక్టార్లకు మించి భూమి ఉంది.

అదే రాష్ట్రంలో అభివృద్ధి చెందిన హోషంగాబాద్ జిల్లాలో తావా ఆయకట్టు ప్రాంతంలో 10.5 శాతం రైతులకు 52 శాతం భూములున్నాయి, గిరిజన జిల్లాలో, నీటి పారుదల సౌకర్యం సున్నా. మూడేండ్లకోసారి పంటలు పండుతాయి. అది ఖరీఫ్ మాత్రమే. 85 శాతం మించి దారిద్య్రరేఖకు దిగువన ఉన్నారు. వీళ్ళలో 80 శాతం మందికి ఏ దారిద్య్రనివారణ పథకాలు అందుబాటులో లేవు. రవాణా సౌకర్యాలు మాటకొస్తే జైగాదాక్ ప్రాంతంలో కొన్ని గ్రామాలు రోడ్డుకు 28 కి. మీ. దూరాన ఉన్నాయి. లోతట్టు గ్రామాలకు

రవాణా సౌకర్యమే లేదు. అటువంటి వారికి వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఏమాత్రం అందుతాయో ఊహించుకోవచ్చు.

బస్తర్ జిల్లాలో 90 శాతం డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఇవేళ రిజర్వేషన్ సౌకర్యం కోసం చేసే ఆందోళన దృష్టిలో ఉంచుకుంటే, ఈ అంకెలకు చాలా అర్థం ఉంది. రిజర్వేషన్ వల్ల వీళ్ళకు జరిగేదేముంది? వీరికి విద్య, రహదారి, ఆరోగ్యం, మార్కెటింగ్ నీటి పారుదల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చేసిందేమిటి? ఒకవేళ 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకు రిజర్వ్ చేసినా ఒక భిలాస్‌పూర్‌లో కొర్వా తెగవారికి గాని, బస్తర్‌లో దండామిా మరియాలకు గాని లాభముందా? ప్రభుత్వం ఎవరిని 'ఫూల్' చేయదలచింది?

ఇంతవరకు రిజర్వేషన్ వల్ల ఎవరికి లాభించిందో ప్రభుత్వం కావాలనే, దురుద్దేశ్యపూర్వకంగానే ఎటువంటి సర్వే చేయలేదు. ఉదాహరణకు షెడ్యూలు తెగలలో భంగి, డోమ్, మాంగ్, గరోడి, మెహతర్ జాతులపట్ల ఇంకా అంటరానితనం కొనసాగుతూనే ఉంది. వీళ్ళలో రిజర్వేషన్ వల్ల బాగుపడ్డది మజహబీలు, చముర్లు, దోభీలు, సత్నాములు, మహర్లు మాత్రమే. వాళ్ళు ఒక రకమైన మధ్యతరగతి స్థాయిగలవాళ్ళు వీళ్ళకటె అట్టడుగున చాలామంది ఉన్నారు. వారిని బాగుపరచడానికి ఈ సౌకర్యాలు ఏ విధంగా పనికి వస్తాయి.

ఈశాన్య ప్రాంతాల్లో బాగా చదువుకున్న వాళ్ళు రాజస్థాన్‌లో మీనాలు, అభివృద్ధి చెందిన జిల్లాల్లో కొందరు గోండులు, గిరిజన లక్షణాలు పూర్తిగా పోగొట్టుకున్న భిలాయిలు, హాల్బాలు, క్రైస్తవ మత ప్రభావం వల్ల చదువుకున్న ఒరాంత్‌లు వీళ్ళు లాభం పొందారు.

వెనుకబడిన ప్రాంతాల్లోని భిల్లులు, కోర్కు, పహారియాలు, అగారియాలు, హిల్ కొర్వా, మరియలు, మురయలు ఒకనాడు ఎక్కడున్నారో ఈనాడు అక్కడే ఉన్నారు. ఒకప్పటి అడవి కూడా పోయింది.

ఈ రిజర్వేషన్ లాభాలు నామమాత్రం. అదీ కొందరికే. ఉద్యోగాలు పుట్టని ఈ రోజుల్లో, అదీ అంతంత మాత్రమే. ఈ రిజర్వేషన్ విధానం కంటే పనికివచ్చే విధానం మనం అవలంభించాలి.

పదేళ్ళలో ఈ దూరప్రాంతాల వారందరికీ విద్య రావాలి. నూరు శాతం విద్యావంతులు కావాలి. ప్రాథమిక విద్య పటిష్టంచేసి అందరూ దాన్ని పూర్తిచేసే సౌకర్యాలు కల్పించాలి. అన్ని మారుమూల ప్రాంతాలకు వైద్యసౌకర్యం సరుకుల సరఫరాలకు అవకాశం ఏర్పడాలి.

అంటే: ప్రతి గిరిజనుడి పొలానికి నీటి పారుదల సౌకర్యం ఏర్పడే వరకు, నర్మదావదీ జలాలను ఉపయోగించుకునే అర్హత మనకు లేదు. గిరిజన, హరిజనుల పొలాల్లో పదేళ్ళలో వ్యవసాయం అత్యధిక దిగుబడి సాధించాలి. దోపిడీకి గురికాకుండా ఉత్పత్తి సాధనాలు; భూమి భూసంస్కరణలు అమలుపరచి, భూమి లేనివారందరికి పంచిపెట్టాలి.

వెనుకబడినతనం కారణంగా విద్య ఉపాధి సౌకర్యాలతో పోటీ పడలేనివారికి అమెరికాలోలాగ ప్రత్యేక అవకాశాలు, ప్రోత్సాహకాలు, ఇవ్వాలి. అంటే ఉద్యోగాలు సంపాదించుకోలేనివారికి ప్రభుత్వమే - పరిహారమిస్తూ వారు కోల్పోయిన ఉపాధి సౌకర్యాన్ని పొందేందుకు హామీ పడుతుంది. ఆ రకంగా ప్రభుత్వం బాధ్యత ఎక్కువౌతుంది.

చిట్టచివరి గోండ్, భంగి, కుర్మి కుర్రవాడికి చదువువచ్చి అతడు తన కులం/తెగ పేరు చెప్పుకోనవసరం లేకుండా ఉద్యోగం సంపా

ంచుకో గలిగిన రోజు వచ్చేటంతవరకు ఢిల్లీలో మెట్రో రైల్వే సిస్టమ్ ప్రవేశ పెట్టకూడదు. అటువంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకో వలసిన దశలో, రిజర్వేషన్ల ఎర చూపి ప్రభుత్వాలు నెట్టుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి,

12-2-90 శ్రీ యం. యస్, బచ్,

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మధ్యప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి

## అడవులు లేనిదే మనం బ్రతుకలేము

సెకెండుకి ఒక ఎకరం చొ॥ రోజుకి 86,000 ఎకరాల అడవులు ప్రపంచ మంతటా నాశనము చేయబడుచున్నవి.

అడవులను సంరక్షించుటకు

కాగితాన్ని రెండు ప్రక్కల వ్రాయుటకు వాడాలి. వాడిన కాగితాన్ని మరల సాధ్యమైనన్నిసార్లు వ్రాయుటకు, ఇతర ప్రయోజనాలకు వాడాలి. కేలండర్లను కాగితానికి రెండు ప్రక్కల అచ్చు వేయాలి. కేలండర్ల సైజు తగ్గించి పాకెట్, టేబుల్, కేలండర్లను అచ్చు వేయాలి. విజిటింగు, ఆహ్వాన, శుభాకాంక్ష పత్రాలు, కేలండర్లు, కరపత్రాలు, చిన్న పుస్తకాలు, అచ్చువేయుటకు ప్లాస్టిక్, పి. వి. సి, పాలాథిన్, లోహపు రేకులను వాడాలి. ఇండ్ల నిర్మాణాలకు, గృహోపకరణ వస్తువులకు, వ్యవసాయ పనిముట్లకు, కర్ర వాడుకను తగ్గించి ప్లాస్టిక్, రబ్బరు, లోహములు, సిమ్మెంటును వాడవలెను.

వాడిన వస్తువులను మరల వాడి పరిసరాలను పరిశుభ్ర పరచండి

ఈ కరపత్రం, వాడిన కాగితంపై అచ్చు వేయబడినది.

కన్నం శ్రీనివాస రావు, కార్యదర్శి

తే. 5-6-'90 వెంకటరాజనగరం, విశాఖపట్నం-530 016

# ఆదివాసులకు - గోండ్వానా పిలుపు

ఆదివాసి దాదలీర్క్ రాం! రాం!!

అడవి ఊరవుతున్న క్రమంలో గిరిజనుడు భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మల్చుతున్నాడు. అలాంటి భూమిని భూస్వాములు వడ్డీవ్యాపారస్తులు, పటేలు, పట్వారీలు అన్యాయంగా లాక్కున్నారు. తాతముత్తాతలు నరికిన అడవి భూములు మనకు కాకుండా గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లాయి. దీనికి తోడు జంగ్లాతు వాళ్ళు గిరిజనులను అనేక బాధలకు గురిచేసారు.

వాస్తవాన్ని పరిశీలిస్తే ప్రస్తుతం సాగులో యున్న వ్యవసాయ భూమినంత, గోండు, కొలాం, పఠాన్ మరియు నాయక పోడు తెగల గిరిజనులు తప్ప ఏ గిరిజనేతరుడు దానిని తయారు చేయలేదు. గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి శ్రీ కుమురం భీం పోరాటాన్ని సాగించి నేటి యువతకు మార్గదర్శకులయ్యారు. అనేక చరిత్ర సంఘటనల పరిణామ ఫలితంగా ప్రభుత్వం గిజరినుల ప్రయోజనాల కొరకు ఏనాడో రాసిపెట్టిన చట్టాలను అమలు పెట్టాలన్న ప్రయత్నంలో ఉంది.

ఇటువంటి పరిస్థితిలో కొన్ని రాజకీయ శక్తులు గిరిజనేతరుల నుండి డబ్బు వసూలు చేస్తూ, గిరిజనులను అడవులు నరుకటానికి పురిగొల్పుతున్నారు. తరతరాల నుండి మనం అడవులు నరుకుతూపోతే వాళ్ళు మన భూములను ఆక్రమిస్తూ వస్తున్నారు. సూది మొనలా గిరిజన ప్రాంతానికి వచ్చిన సావుకార్లు నేడునా గేటికద్రులా తయారవటానికి గోండు, కొలాంలు తయారు చేసిన భూములే కారణం. వాటిని ఇన్ని సం॥రాలు అన్యాయంగా సాగుచేస్తున్నా గిరిజనేతరులు

గిరిజనులకు అప్పగించవలసిందిగా కోరుతున్నాం. అట్టి వారికి ప్రభుత్వం నష్టపరిహారం కూడా చెల్లిస్తుందని ప్రకటించడం జరిగింది.

ఆదివాసి దాదలారా ! గిరిజనేతరులు మనలాగ ఎందుకు అడవులు కొట్టడం లేదు? భూమి కొరకు వారు కూడా అడవులు కొట్టవచ్చు కదా! మనం తయారు చేసిన భూములనే వారు ఎందుకు ఆక్రమిస్తున్నారో? ఆలోచించండి. మన తాత ముత్తాతలు అడవులు నరికి జైళ్ళకు వెళ్ళి, అనేక కష్టాలు పడి భూములు సంపాదిస్తే వాటిని ఉప్పు, మిరపకాయల అప్పు కింద తాత, తండ్రుల అప్పు కింద భూములు గుంజుకున్నారు. ఆ అప్పులు ఎప్పుడో తీరిపోయినా వాటిని ఇంకా సాగుచేస్తూనే యున్నారు. అటువంటి భూములను తిరిగి స్వాధీనం చేయవలసిన సమయం ఆసన్నమైంది. కావున అడవులు నరకటానికి ఉపయోగించే గిరిజన శక్తిని సమీకరించి ప్రతి ఆదివాసిని ముందుకు సాగించటానికి, ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వచ్ఛందంగా పని చేస్తున్న గోండ్వానా ఆదివాసి విద్యార్థి యువజన సంఘం అండగా ఉంటుంది.

గోండ్వానా ఆదివాసి విద్యార్థి యువజన సంఘం,
ఆదిలాబాద్.

—o—

ఖమ్మం జిల్లా :—

# కొత్తగూడెం అడవుల్లో కోట్ల కలప అదృశ్యం

సత్తుపల్లి జూలై 23 (తెలిన్యూస్) ఖమ్మం అడవుల్లో పదేళ్ళ క్రితం మొక్కగా మొదలైన అవినీతి ఆ తర్వాత టేకుమానుకంటే ధృఢంగా ఎదిగి, 11,200 హెక్టార్ల రిజర్వు అడవిలో చెట్టు పుట్టలన్నింటిని కబళించి అటవీశాఖకు ఎంతలేదన్నా, కనీసం రూ. 40 కోట్ల నష్టాన్ని కలుగజేసినట్లు తెలిసింది. అసలు చెట్లే లేవని, ఉన్న ఒకటీ అరా చెట్లను కొట్టేసి ప్లాంటేషన్లు పెంచుతామని కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ అధికారులు ముందుగా తమ అభివృద్ధి చూసుకున్న ఫలితం యిది!

కొత్తగూడెం డివిజన్‌లో 1976కు పూర్వం దాదాపు 13 వేల హెక్టార్లలో దట్టమైన అడవు లుండేవి. ఆ ఏడే రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ ఏర్పడి అక్కడ అడవే లేదు. ఉన్న తుప్పల్ని నరికేసి ప్లాంటేషన్లు పెంచుతామంది. ఎంతమంది అధికారులు కలిసి ఆ అబద్ధం ఆడారో గాని అది కఠిన సత్యమై కూర్చుంది. 1984 వరకు అంటే ఎనిమిదేళ్ళ పాటు అడవితల్లి అలంకారాలన్నీ ఊడబీకారు. అంగాంగాన్ని గొడ్డళ్ళతో నరికారు. తీరని గర్భశోకం మిగిల్చారు. ఎలాగైతేనేం అడవే లేదన్న తమ మాటను నిలబెట్టుకున్నారు. ప్లాంటేషన్లనే పెంపుడు బిడ్డల్ని తెచ్చి ఆమెను సముదాయించాలని చూస్తున్నారు. కాని అడవితల్లి యింకా మోడుగానే ఉంది. ఆనాటి పచ్చటి కళ తిరిగి రానే లేదు.

టేకు, వేగిశ, మద్ది వంటి మహా వృక్షాలు ఉన్న అడవిలో చెప్పుకోదగ్గ చెట్లే లేవని అధికారులు ఎలా అబద్ధం ఆడారో, దాన్ని

పై వాళ్ళు ఎలా నమ్మారో యివాళ్టికీ అర్థం కాని విషయం ముక్కలుగా నరికిన ఈ విలువైన కలపను వంటచెరకు పేరుతో ఎనిమిదేళ్ళపాటు నిరాఘాటంగా బయటకు ఎలా తరలించారో అనూహ్యమైన విషయం ఎన్ని దొంగ పర్మిట్లు సృష్టించారో ఊహించాల్సిందే. ఒకటి మాత్రం స్పష్టం. ఎన్నో తలలు, ఆలోచనలు, చేతులు కలిస్తేనే అడవితల్లిపై ఈ అత్యాచారం జరిగింది. 1984 లో ఈ అవినీతి తీగ కొద్దిగా కదిలింది. వెంటనే ప్రభుత్వం ఈ అడవుల్ని నరకొద్దని ఆదేశించింది. అయితే అప్పటికే ఈ అవినీతి దావానలం 11,200 హెక్టార్లను బుగ్గి చేసింది. నరికిన భూమిలో ప్లాంటేషన్లు వేసుకుంటూ వచ్చారు. ఎన్ని బతికాయో, అందులో ఎంత అవినీతి పూలు పూచిందో దాని కథ రేపు.

1984 తర్వాత కూడా చెట్లు నరకడం, అక్రమంగా రవాణా చేయడం, కలప డిపోలలో నామమాత్రంగా మాత్రమే వేలం వేయడం కొనసాగాయి. 1986 ఫిబ్రవరిలో మరోసారి ఈ అవినీతి తీగను సత్తుపల్లి సబ్ డివిజనల్ అధికారి శ్రీ సుందరవదన్ భారీగా కదిలించారు. కలప అక్రమంగా రవాణా చేస్తున్న కొంతమంది సిబ్బందిని ఆయన పట్టుకున్నారు. అధికారులు వారిని సస్పెండ్ చేసి అక్కడితో చేతులు దులుపుకు కూర్చున్నారు. అంటే కింది తరగతి ఉద్యోగులు బలిపశువు లయ్యారు. పెద్దవాళ్ళ పీఠాలు మాత్రం కదలలేదు.

ఇందులో ఎంతెంత వుందో, వేలనుంచి లక్షల రూపాయల దాకా ఎవరెవరి వాటా ఎంత ఉందో ఏణ్ణర్థం దాటినా నిర్ధారించే ప్రయత్నం అసలు జరగలేదు.

అన్ని రకాల చెట్లు ఉన్న ఒక మోస్తరు హెక్టారు అడవిలో కలప విలువ దాదాపు 35 వేల రూపాయలనేది అటవీశాఖ వారి అంచనా. ఈ లెక్కన లెక్కకడితేనే 11,200 హెక్టార్లలో అటవీ సంపద

నష్టం దాదాపు రూ. 40 కోట్లయింది. కేవలం టేకు చెట్లు ఉండే ప్రాంతమైతే హెక్టారు కలప విలువ రూ. 90 వేల పైమాటే. కొత్తగూడెం డివిజన్ రికార్డు లన్నింటినీ స్వాధీనం చేసుకుని దర్యాప్తు జరిపితే తప్ప ఎన్నివేల చెట్లు హత్య చేయబడ్డాయో, ఎన్నికోట్ల రూపాయలు స్వాహా అయ్యాయో బయటపడదు.

ఉదయం 24-7-87

✳ o ✳

## పోడు మాన్పించడం కోసం

పోడు పునరావాస పథకం కింద గుర్తించిన 49.771 కుటుంబాలలో 27,887 కుటుంబాలకు 5549 లక్షల రూ.లతో ఐదేండ్లపాటు అమలు పరచే ఒక పథకం 1985-86 నుండి అమలు జరుగుతున్నది.

దీంట్లో మొదటిదఫా రు 613 లక్షల సిబ్బంది జీతాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాట్లకు విడుదల చేశారు. గత మూడేండ్లలో రు. 556.48 లక్షల ఖర్చుతో 14,744 కుటుంబాలకు లాభం చేకూరింది. మిగతా సొమ్ము మొక్కలను సంరక్షించుకునేందుకు పంచిపెట్టారు. ఈ పథకం 1988-89 లో ఆపివేసి - కేంద్ర వ్యవసాయశాఖ నిధులతో పోడును అరికట్టే కార్యక్రమం మొదలు పెట్టారు.

దీనికింద రిజర్వ్ ఫారెస్టులో పోడు చేస్తున్న విశాఖ, తూర్పుగోదావరిలో గల 31 గ్రామాలలో 1,486 కుటుంబాలకు పోడు మాన్పించి వేరే ఉపాధి కల్పించే విధంగా కుటుంబానికి రు. 28,334/- చొప్పున పథకాలు రూపొందించారు.

87-88లో రు. 55-00 లక్షలు, 88-89లో రు. 27-50 లక్షలు విడుదల చేశారు. 1989 నాటికి 60.86 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.

ఇపుడు పోడు ఎక్కువగా గల ప్రాంతాలలో 77 కోట్ల రూపాయలతో నాలుగు జిల్లాలలో 7 యేండ్లపాటు అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధిసంస్థ ఋణంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.

# కొండదొర ఎమ్మెల్యేగిరి కొండెక్కేనా?

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 :

విజయనగరం, సాలూరు నియోజకవర్గం శాసన సభ్యుడు ఎల్. సన్యాసిరాజు [కాంగ్రెస్] శాసన సభ్యత్వం రద్దవుతుందా?

షెడ్యూల్డు తరగతులకు కేటాయించిన సాలూరు నియోజక వర్గం నుంచి సన్యాసిరాజు ఎస్. టి. గా తప్పుడు కుల సర్టిఫికెట్ ఇచ్చారన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం విచారణ జరుపుతోంది. ఈ విషయంపై విచారణ జరిపిన అధికారులు అగ్రకులానికి చెందిన సన్యాసిరాజు కొండదొర (ఎస్. టి.) అని తహసిల్దార్ నుండి తప్పుడు సర్టిఫికెట్ సంపాదించి సాలూరు (ఎస్. టి.) అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేశారంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఈ విషయంలో సన్యాసిరాజుతో చర్చించేందుకు వెంటనే నగరానికి రావలసినదిగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కె. భీంరావు ప్రస్తుతం విజయనగరం జిల్లాలో ఉన్న ఆయనకు మంగళవారం నాడు కబురు పంపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

గత శాసనసభ ఎన్నికల్లో సన్యాసిరాజు సాలూరు (ఎస్. టి.) నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 1978 లో కూడా సన్యాసిరాజు ఇదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అగ్రకులానికి చెందిన సన్యాసిరాజు కొండదొరగా తహసీల్దార్ నుంచి తప్పుడు సర్టిఫికేట్ సంపాదించి సాలూరు నియోజక

వర్గం నుంచి పోటీ చేశారని అందువల్ల ఆయన సభ్యత్వం చెల్లదంటూ విజయనగరం జిల్లాకు చెందిన మండి భూమన్న అనే వ్యక్తి గతంలో హైకోర్టులో పిటీషను దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపి సన్యాసిరాజు మెద్యాల్లు తరగతులకు చెందిన కొండదొర కులస్థుడే నంటూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

ఆ తర్వాత బండి భూమన్న ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయంపై సన్యాసిరాజుకు "షోకాజ్ నోటీస్" జారీ చేశారు. ఇందుకు సన్యాసిరాజు రాష్ట్ర ప్రభుత్వానికి సమాధానం పంపుతూ తాను అగ్రకులానికి చెందిన వాడిని కానని కొండదొర అనే గిరిజన తెగకు చెందిన వాడినంటూ పేర్కొన్నట్లు తెలిసింది.

సన్యాసిరాజు కుల వివాదంపై విచారణ జరిపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు అప్పగించింది. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అధికారులు తమ నివేదికను సమర్పించారు. సన్యాసిరాజు క్షత్రియ కులస్థుడనీ గిరిజన తెగకు చెందిన కొండదొరగా తహసీల్దార్ నుంచి తప్పుడు కుల సర్టిఫికెట్ సమర్పించారని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అంతే కాకుండా సన్యాసిరాజును గిరిజనుడిగా గుర్తించకూడదని అగ్రకులాలకు చెందిన వ్యక్తిగా గుర్తించాలని పేర్కొంటూ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసేంతవరకు పరిస్థితి వెళ్ళి ఆఖరి క్షణంలో నిలిపి వేసినట్లు తెలిసింది.

ఇటీవల డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం స్థానంలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ప్రభుత్వం రావడంతో వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. సన్యాసిరాజుపై అధికారులు సమర్పించిన నివేదిక గిరిజన

సంక్షేమ మంత్రి కె. భీమ్‌రావు ఆమోదం కోసం అధికారులు పంపారు. ఈ నివేదికను ఆమోదించాలా వద్దా అన్న విషయంలో గిరిజన మంత్రి భీమ్‌రావు సందిగ్ధంలో పడ్డారు. ఈ విషయంలో నేరుగా నివేదికను తాను ఆమోదించడం కన్నా ముఖ్యమంత్రికి పంపించడం మంచిదని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చించాలని కూడా మంత్రి భీమ్‌రావు ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

ఈ లోపల సన్యాసిరాజు వాదనను కూడా వినేందుకు ఆయనను నగరానికి మంత్రి పిలిపిస్తున్నారు. సన్యాసిరాజు శాసన సభ్యుడిగా కొనసాగుతారా లేక ఆయన సభ్యత్వం రద్దవుతుందా అన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

రిజర్వ్ ఫారెస్టు లోపల పోడు [1980 కి ముందు]

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం జిల్లా | 549.31 హె. | 606 కుటుంబాలు |
| 2. | విజయనగరం | 3200.00 | 3608 |
| 3. | విశాఖపట్నం | 3813.00 | 1297 |
| 4. | తూర్పు గోదావరి | 483.72 | 111 |
| 5. | పశ్చిమ గోదావరి | 42.05 | 9 |
| 6. | ఆదిలాబాద్ | 33177.16 | 5471 |
| 7. | వరంగల్ | 7245.00 | 2590 |
| | మొత్తం | 48511.74 | 13692 |

ఆధారం : గిరిజన సంక్షేమం వారి 1990–91 అంచనాలు. (దీంట్లో సామంతులు చేస్తున్న పోడును గుర్తించినట్లు కనిపించదు.)

# ఐఫాడ్ అధ్యయనం

ఆర్థికంగా గిరిజనుల అభివృద్ధికోసం ఇప్పటివరకు చేపట్టిన కార్య క్రమాలన్నీ వ్యక్తిగతమైనవి. అయితే భూసార పరిరక్షణ నీరు పారుదల సౌకర్యం లాంటి ఉమ్మడి వనరులు నిర్వహించడం ఈ వ్యక్తి గత దృష్టివల్ల విఫలమైనాయి.

భూమి పట్టాలు వ్యక్తులకే ఇస్తారు. లోయల్లో, కొండవాలుల్లో అలా ఇచ్చిన పట్టాలు పార్వతీపురం, సీతంపేట ప్రాంతాలలో కని పిస్తాయి. ప్రభుత్వం వీటికింద గల చెక్ డాంల బాగోగులు గ్రామం ఉమ్మడిగా చేపట్టనందున పనికిరాకుండా పోయాయి. అంతేకాక అటవీశాఖ, ఐ. టి. డి. ఎ. ల మధ్య కూడా సహకారం లేనందువల్ల కూడా ఈ పరిస్థితి ఏర్పడింది వాటర్ షెడ్ పథకం కింద ప్రధానంగా చేపట్టిన భూసార పరిరక్షణ పథకం - అంటే గట్లు వేయడంలో గ్రామ స్థులు పాల్గొనడం లేదు. మోదపల్లి గ్రామంలోని కోదులు గట్లవల్ల ఉపయోగం ఉందని అంగీకరించారు. కాని గట్లు వేయడంలో తాము పాల్గొనడం లేదని కూడా ఒప్పుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా మంగంపాడు గ్రామంలో గట్లు పోయిస్తున్న ఒక ప్రభుత్వ సూపర్ వైజర్ గిరిజనులకు మట్టిపని చేతకాదని అభిప్రాయ పడ్డారు. కాని ఇది సరైన అభిప్రాయం కాదు. ఎన్నోచోట్ల మెట్లుమెట్లుగా గిరిజనులు తీర్చిన గట్టుపొలాలు వాటిలో కల్పించిన నీటి పారుదల సౌకర్యాన్ని ఎన్నో ప్రాంతాలలో చూడవచ్చు. వ్యక్తిగత కుటుంబాలకు ఈ గట్ల నిర్మాణంలో సహాకరించు కుంటాయి. ఈ సహకారమే - పరస్పర అవగాహనే గిరిజన సంస్కృతిలో కీలకం. వాటిని అభివృద్ధి పథకాలు వినియోగించుకో లేదుగదా - మరింత భగ్నం చేశాయి. ఫలితంగా పథకాలన్నీ దెబ్బతిన్నాయి.

ప్రభుత్వం దిగువ ప్రాంతాలలో గల అభివృద్ధి విధానాలనే గిరిజన ప్రాంతాలలో పాటిస్తుంది. గిరిజనులలో కొంత నాగరికత ధోరణి గల జాతులు త్వరగా ఈ పథకాలవల్ల లబ్ధి పొందుతున్నాయి. ఆదిమ జాతులు వెనుక బడుతున్నాయి. ఈ ఆదిమ జాతులలో లాభాపేక్ష కంటే స్వయం పోషకత్వం మీద, అన్ని అవసరాలు తీరేవిధంగా పలురకాలైన పంటలు పండించుకోడం ఒకరి శ్రమ ఒకరు పంచుకోవడంలో కట్టుబాటులను గౌరవించడం వారి సంప్రదాయాలు. ఇటువంటి ఉత్తమ గుణాల విలువ ప్రపంచమంతటా ఈనాడు గుర్తిస్తున్నారు. కాని ఇవి ఇంకా ప్రభుత్వ విధానాల్లో చోటు చేసుకోవడం లేదు.

తలసరి ఆదాయం(రూపాయలు) పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జీడిమామిడి, కాఫీ, బంగాళాదుంపలు, కమలా ఇటువంటివి ప్రోత్సహించింది. కాగితంమీద అనేక ఇతర మొక్కలు కనిపించినా - పెరిగినవి ఇవి మాత్రమే గిరిజనులు ఇష్టపడే/ఆధారపడే మామిడి, వారం వారం సంతలలో చిన్న ఖర్చులకు అక్కరకొచ్చే అరటి మొక్కలు - ఇటువంటివి ప్రోత్సహించ లేదు. ఇవి పెంచినందువల్ల పెద్దగా ఆదాయం (రూపాయలు) పెరగదని ప్రభుత్వం భావించి ఉండవచ్చు. నేను కమలా, మామిడి మొక్కలు అడిగాను. నిమ్మ, జీడి మొక్కలిచ్చారు అన్నది ఇవంపల్లిలో ఒక మహిళ.

ఈ వ్యాపార పంటలమీద ఆధార పడడం తగదు. చాలా మందికి ఈ తోటలు వేసినంత మాత్రాన పోడు మాని వేయగలమనే నమ్మకం మొదట్లోనే లేదు - కాగా ఎత్తయిన శీతల ప్రదేశాలలో జీడిమామిడి తోటలు చచ్చిపోవడం - చట్లవాడ మొదలైన గ్రామాల్లో కమలా తోటలకు పురుగు పట్టడం - తలాయిగూడలో కాఫీలో దిగుబడి తగ్గడం కనిపిస్తుంది. ఇటువంటి తోటల వల్ల ఆదాయంలో ఒడిదుడుకులను బీదప్రజలు తట్టుకోలేరు.

ఇటీవల కాలంలో గిరిజనులకు సన్నిహితం కావడంలో గిరిజనాభి వృద్ధి సంస్థలు కొంత సఫలమైనాయి.

బీదప్రజలు తమకు ఏది ప్రయోజనకరమో, ఖరీదైన బట్టలు వేసుకొని జీపుల్లో తిరిగే అధికారులకే ఎక్కువ తెలుసునని భావిస్తారు. వారు ఏది అడిగితే దానికి తలలూపుతారు. ఒకోసారి అవి తమకు ఉపయోగపడతాయా, లేవా కూడా వారు తెల్సుకోలేరు. ఎలాగు తాము పెట్టుబడి పెట్టనక్కరలేదు. కాబట్టి అధికారులు ఇచ్చింది తీసుకోడానికి ముందుకొస్తారు. శ్రీకాకుళం జిల్లా గిరిజనులను కదిపితే జీడిమామిడి, విశాఖపట్నం జిల్లాలో కాఫీ, బంగాళాదుంప పంట, తూర్పు గోదావరిలో చెక్ డామ్‌లు అడుగుతుంటారు. అధికారుల సూచనలు, దిగువ ప్రజల ఆలోచనలు వీళ్ళ మీద బాగా ప్రభావం చూపుతున్నాయి.

— నందితారే

o ✳ o

భగరథ పథకం :-

తూర్పు గోదావరి జిల్లా దేవీపట్నం నుండి గోదావరి నీటిని మళ్లించి ఏలేరు రిజర్వాయర్‌ను బాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఉపయోగించుకొని నీరు సరఫరా చేస్తే విశాఖ నగరం అవసరాలు తీరటమే కాక - ఒక లక్ష ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది. సుమారు 22 కోట్ల వరకు ఖర్చయ్యే ఈ పథకం - రెండు మూడు ఏళ్లలో పూర్తి చేయవచ్చు. దీనివల్ల ఏలేరు వల్ల ప్రస్తుతానికి విశాఖ నగరానికి లభిస్తున్న 57 ఎమ్. సి. నీరు 40 టి. ఎమ్. సి. లకు పెరుగుతుంది. ప్రస్తుతం పంపా, తాండవ, వరాహా, శారద రిజర్వాయర్లలో నీరు నమ్మకంగా లభ్యం కావడం లేదు. అందువల్ల దెబ్బ తింటున్న ఈ ప్రాంతాలను ఇది ఆదుకుంటుంది.

# మడకా వెంకట సత్యనారాయణమూర్తి కుల ధృవీకరణపై హైకోర్టు తీర్పు

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు ఆర్. సి. నెం. 2399/87 టి. ఆర్. ఐ. - విసి. - 3 ది. 12-5-1988 న తను కొండకాపు కాదని నిర్ధారించారని అది అక్రమమని హైకోర్టులో మడకావారు ఈ పిటీషన్ వేశారు.

ఈ సత్యనారాయణమూర్తి కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్ కాలేజీలో షెడ్యూల్ల తెగల కోటా కింద సీటుకోసం దరఖాస్తు చేశాడు. ఎల్లవరం తహసిల్దారు ఇచ్చిన సర్టిఫికెట్ దాఖలు చేశారు. ప్రిన్సిపాలు మూర్తిని చేర్చుకొని కులసర్టిఫికెట్‌ను తనిఖీ చేయవలసిందిగా తహసిల్దారుకు పంపాడు. చాలా ఉత్తరాలు నడిచాయి. ఈలోగా చదువు పూర్తి చేసుకొని పాసైన సర్టిఫికెట్ ఇవ్వకుండా తొక్కిపెట్టి ఉంచుతున్నారని.

రిట్ పిటీషన్ 15722/86 (డబ్ల్యు. పి. యమ్. పి. 20354/86, 2037/87) వేశాడు. హైకోర్టు, సర్టిఫికెట్ ఇస్తూ దాని మీద షెడ్యూల్డు తెగకు చెందినవాడినని స్వతంత్రంగా నిరూపించుకోలేనిదే ఉన్నత విద్యను, ఉద్యోగానికి ఈ పాస్‌సర్టిఫికెట్ ఉపయోగించరాదని వ్రాసి ఇవ్వవలసిందిగా ఉత్తర్వు ఇచ్చింది.

అడ్డతీగల మండల రెవిన్యూ అధికారి దగ్గర 6-1-1986 న కొండకాపు సర్టిఫికెట్ సంపాదించి జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీలో బి. టెక్.లో చేరాడు. మళ్ళీ వాళ్ళు నిర్ధారణకోసం యమ్. ఆర్. ఓ. కు వ్రాశారు. ఈ విచారణ ప్రారంభం కాకముందే

రిట్ పిటీషన్ నెం. 4381/87 వేశాడు. కోర్టు కొట్టేశారు. కాని రిట్ పిటీషన్ నెం. 15722/86 లో న్యాయమూర్తి నాలుగు వారాలలో విచారణ ముగిసించవలసిందిగా ఆదేశించారు. మెమో నెం. 2288 ది. 11-4-88 లో తను సేకరించిన వివరాలన్నీ ప్రభుత్వం మడకా వారికి అందించింది. మడకావారు ఏప్రిల్ 20 న తమ సమాధానం దాఖలు చేశారు. 25-4-1988 సత్యనారాయణమూర్తి కొండకాపు కాదని కాపు మాత్రమేనని 26 పేజీల ఉత్తర్వు ఇచ్చారు.

కోర్టులో యం. ఆర్. ఓ. వివిధ వివరాలను తమ ముందు సేకరించలేదని 30-10-1930 నాడు ఎల్. టి. ఆర్. ఉత్తర్వులలో తన తండ్రి మడకా వెంకటస్వామి గిరిజనుడు అని తీర్పు ఇచ్చారని అభ్యంతరం చెప్పారు. కాని కోర్టు వీటిని తోసిపుచ్చింది.

మడకా సూరయ్య, సత్యనారాయణమూర్తి ముత్తాత ఆయనది వేలేశ్వరం దగ్గర కిట్టవరం గ్రామం, ఆయనకు అడ్డతీగల బదిలీ అయింది. అడ్డతీగలలో స్థిరపడ్డాడు. ఆయన భార్య బుల్లెమ్మది కాపు కులం వెంకటస్వామికి నలుగురు కొడుకులు, ఒక కూతురు. సత్యనారాయణ మూర్తి తల్లి తాయారమ్మది కూడా కాపు కులమే పైడిపాలం గోత్రం వీరి స్కూలు రికార్డులలో తెలగవారనే చెపుతున్నారు.

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ కె. రామస్వామి, ఫిర్యాది తరుపున న్యాయవాది చేసిన తర్కవితర్కాలను సుదీర్ఘంగా ప్రస్తావించి రిట్ పిటీషన్ స్వీకరించే దశలోనే కొట్టివేస్తూ ఇలా ముగించారు.

ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది. తప్పుడు సర్టిఫికెట్‌తో ఫిర్యాది 1982-83 లో పాలిటెక్నిక్ చదివాడు. బి. టెక్. పూర్తి చేస్తున్నాడు. ఈ రోజు ఇతను ట్రైబ్ కాదని ప్రకటిస్తున్నాం. కాని

చదువులో పొందవలసిన లాభం ఇప్పటికే ఇతడు పొందాడు. చాలా మంది అమాయకులు నిజమైన గిరిజనులు ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం వల్ల ఇలా నెట్టుకొని రాలేకపోతున్నారు. కాబట్టి ఇటువంటి పిటీషన్ల మీద ప్రభుత్వ విచారణ ఒక నెలలో పూర్తి కావాలని, కోర్టులు ఇటువంటి కేసులకు అత్యంత ప్రాముఖ్యం ఇచ్చి వెంటనే తేల్చేయాలని ఆసల్యంగా వచ్చే తీర్పులు అనర్హులకు అర్హత చేకూరుస్తాయని ఈ విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి అని కాపీలు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి పంపుతూ న్యాయమూర్తి వెలిబుచ్చిన అభిప్రాయాలను కోర్టు రిజిస్ట్రార్ ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తేవాలని కూడా పేర్కొన్నారు.

చదువులో పొందవలసిన లాభం ఇప్పటికే ఇతడు పొందాడు. చాలా మంది అమాయకులు నిజమైన గిరిజనులు ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం వల్ల ఇలా నెట్టుకొని రాలేకపోతున్నారు. కాబట్టి ఇటువంటి పిటీషన్ల మీద ప్రభుత్వ విచారణ ఒక నెలలో పూర్తి కావాలని, కోర్టులు ఇటువంటి కేసులకు అత్యంత ప్రాముఖ్యం ఇచ్చి వెంటనే తేల్చేయాలని ఆసల్యంగా వచ్చే తీర్పులు అనర్హులకు అర్హత చేకూరుస్తాయని ఈ విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి అని కాపీలు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి పంపుతూ న్యాయమూర్తి వెలిబుచ్చిన అభిప్రాయాలను కోర్టు రిజిస్ట్రార్ ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తేవాలని కూడా పేర్కొన్నారు.

శ్రీను. తనకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చారని చెప్పిన రిట్ పిటీషన్ నెం. 3779/90. తీర్పు ఈ కోర్టులో దాఖలు చేయలేదు. ఎల్లవరం 1978, 1980, 1986 ఓటర్ల లిస్టులో పెద్యాలు తెగగా పేర్కొన్నారు. దోనెలపాలెం గ్రామం వోటర్ల లిస్టులో 1978, 1980, 1986 లో పడాల ఇంటిపేరు గలవారు పెద్యాల్లు తెగగా ఉంది. దోరమామిడి గ్రామం వోటర్ల లిస్టులో పడాల కొండకాపుగా ఉంది.

కాని దోనెలపాలెం, కినపర్తి గ్రామాల పడాలవారు కొండ కాపులు — అనంత చక్రరావు వంశవృక్షంలో ఎక్కడా కనిపించరు. వీళ్ళకు వాళ్ళకు సంబంధం లేదు.

ఎల్లవరం తహసిల్దారు 1-3-81 న అనంత చక్రరావుకు ఇచ్చిన కులసర్టిఫికెట్ ఎల్లవరం గ్రామ మునసబు ఇచ్చిన కాగితం మీద ఆధార పడి ఇచ్చినది. ఈ గ్రామ మునసబు చక్రరావు చుట్టం, ఈయన 1-3-81 న తహసిల్దారుకు ఈ విషయం వ్రాశాడు, ఆ రోజే ఏమి విచారణ లేకుండానే తహసిల్దారు సర్టిఫికెట్ ఇచ్చారు. రివెన్యూ ఇన్‌స్పెక్టర్ విచారణ ఆరోజే జరిగింది.

1968 లోని ఎల్లవరం మరణ రిజిష్టర్‌లో పడాలవారు కొండ కాపులని ఉంది. భీమవరం గ్రామం జనన రిజిష్టర్‌లలో 1943 లో కోసూరి, మామిర్ల కుటుంబాలు తెలగకులం వారని వ్రాసి ఉంది. నిజానికి వారు కొండరెడ్లు. అలాగే తన విషయంలో కూడా తెలగలని వ్రాశారు - అని చక్రరావు సాకు చూపించాడు. కోసూరి, మిర్ల కుటుంబాల వంశవృక్షమే వారికి బలమైన సాక్ష్యం. అటువంటి సాక్ష్యాలు ఏజన్సీలో చుట్టరికాలు లేని అనంత చక్రరావుకు లేవు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ట్రైబ్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు వీరేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్

(డాక్టర్) గా పనిచేస్తున్న పడాల జగ్గారావు గిరిజనుడు కాదని ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు విచారణ నిమిత్తం పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు పంపారు. ఆయన ఎల్లవరం డిప్యూటీ తహసిల్దారుకు రిఫర్ చేశారు (యల్. డిస్. 2/71 ది. 4-1('-71). డిప్యూటీ తహసిల్దారు పేరావారీగా సమాధానాలు వ్రాశారు. కానీ విచారణ ఏదీ చేయలేదు. జిల్లా కలెక్టర్, కాకినాడ బి. 3/16690/55 ది. 20-7-65 లో చెప్పినదాన్నే ఉట్టంకించాడు.

రికార్డులలో తెలగ/కాపులని ఉన్న విషయాన్ని అంగీకరించారు. కాని గిరిజనులకున్న సౌకర్యాలు తెలియనప్పుడు వారు దాన్ని గూర్చి పట్టించుకోలేదని ఈ సౌకర్యాలను గూర్చి తెలిసిన తరువాత సవరించుకున్నామని సమర్థించుకున్నాడు. కాని ఆధారాలు ఏమీ చూపించలేదు.

దోనెలపాలెం పడాలవారు వీరు చుట్టాలంటాడు. ఎలాగో చెప్పలేదు. ఈవిధంగా నడిచిన డిప్యూటీ తహసిల్దారు రిపోర్టునే ఆర్. డి. ఓ పెద్దాపురం ఇ/9575/71 కలెక్టరుకు పంపారు.

జిల్లా కలెక్టరు బి. 3/16699/55 ది. 20-7-55 న ఇచ్చిన కుల సర్టిఫికెట్‌ను ఉట్టంకించి డిప్యూటీ కలెక్టర్ పెద్దాపురంను కుల సర్టిఫికెట్ ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కలెక్టర్ సర్టిఫికెట్‌ను మాటిమాటికీ ప్రస్తావించి ఎటువంటి విచారణ లేకుండా తరువాత కాలంలో క్రింది ఆఫీసర్లనుండి వీరు చాలాసార్లు సర్టిఫికెట్లు తీసుకున్నారు. కలెక్టర్ ఏ ఆధారాలమీంద ఈ సర్టిఫికెట్ ఇచ్చారో తెలియదు. ఆ రికార్డులన్నీ ధ్వంసం చేశారు. డిప్యూటీ తహసిల్దారు 3994/45 లో వ్రాసిన దాన్ని బట్టి కలెక్టర్ ఈ సర్టిఫికెట్ ఇచ్చి ఉండవచ్చు.

అనంత చక్రరావు మామ పడాల వీరాజు తండ్రి పడాల సూరన్న తాము సుమారు 1902 లో ఎల్లవరం వచ్చినట్లు స్వయంగా

చెప్పారు. తండ్రి దిగువ ప్రాంతాల నుండి వచ్చినప్పుడు సంతానం ఆదివాసులెలా అవుతారు ?

డిప్యూటీ తహసిల్దారు వివిధ గ్రామాల్లో విచారణ ఒక్క రోజులోనే ముగించాడు. అది విచారణగా చెల్లదు, దాని మీద ఆధారపడి ఇచ్చిన కలెక్టరు సర్టిఫికెట్‌ను బ్రహ్మాస్త్రంగా అనంత, పడాలవాళ్ళు ప్రయోగిస్తున్నారు. కాని ఇటువంటి విచారణ జరిగేటప్పుడు కలెక్టరే ఇచ్చాడని కాగితం మొహాన పడేస్తే కుదరదు. వాస్తవాలన్నీ క్షుణ్ణంగా తెలియపరచాలి అవి చర్చకు నిలబడాలి. అయినా కలెక్టర్ కుల ధృవపత్రం ఇవ్వడం చాలా ఆశ్చర్యంగా ఉన్నది. కలెక్టర్ ఎప్పుడు అలా ఇవ్వడు, అలా ఇవ్వడం ఆయన విధుల్లో ఒకటి కాదు.

పడాల వీర్రాజు తన వాజ్మూలంలో పితూరి సమయంలో తన తండ్రి దోనెలపాలెం నుండి ఏలేశ్వరం పారిపోయాడని ఏలేశ్వరం వాస్తవ్యుడు దాసం జోగయ్య కూతురును పెళ్ళి చేసుకున్నాడని చెప్పాడు, కాని వీర్రాజు తండ్రి సూరన్న డిప్యూటీ తహసిల్దారు ఇచ్చిన వాజ్మూలంలో తాను 1902 లో ఏలేశ్వరం నుండి ఎల్లవరం వచ్చి భూమి కొన్నట్లు చెప్పాడు. దోనెలపాలెం చుట్టరికాల సంగతి అతడు చెప్పలేదు. (ఎల్లవరం ప్రాంతంలో పితూరి 1922_24 లో జరిగాయి.) కేసు బలంకోసం తరువాత కాలంలో ఈ దోనెలపాలెం సంగతి ఎత్తుకొన్నట్లు కనిపిస్తుంది.

దాసం జోగయ్య 1971 లో భూమి కొన్నాడు. దస్తావేజుల్లో కాపు/తెలగ అని వ్రాసి ఉంది. మన్యంలో ఉండేవారంతా కొండకాపు అని పడాల వీర్రాజు వాజ్మూలంలో పేర్కొన్నాడు.

ప్రభుత్వం ప్రచురించిన 'జిల్లా ప్రజాపరిషత్-మండల్ కోడ్'లో కొండకాపులు, కొండదొరలు విశాఖ, తూర్పు గోదావరి జిల్లా గిరిజన ప్రాంతాలలోనే ఉంటున్న ఆదివాసులని - వారికి దిగువ కాపులు, తెలగలు, బలిజ, తూర్పుకాపు, గాజులకాపులతో ఎంత మాత్రం సంబంధం లేదని కొండకాపు – కాపు ఒకటేనని ఎప్పుడు పొరబడరాదని స్పష్టంగా పేర్కొన్నారు.

జి. వో. లెటర్ నెం. 151/సమత 11/72-18 ది. 23-8-74 సెక్రెటరీ పంచాయతీరాజ్ జిల్లా కలెక్టర్‌కు ఒక ఉత్తరంలో డైరెక్టర్ గిరిజన సంక్షేమం వారు తమకు పడాల వీరరాజు గూర్చిన సమాచారం పంపించి విచారణ జరపవలసిందిగా వ్రాశారు.

ఆ ఉత్తరంలో అంశాలివి :

పడాల వీరరాజు కాపు, కాని కొండకాపుగా ప్రకటించుకొని సమితి ప్రెసిడెంటుగా ఎన్నికైనాడు.

1. విచారణలో వీరరాజు ఏలేశ్వరం నుండి వచ్చిన తెలగకాపుగా తెలిసింది.

2. వంశవృక్షం వీరరాజు కాపు అని తెలుపుతుంది.

3. ఎ) పడాల సూరన్న జనన రిజిస్టర్ (ఏలేశ్వరం) లో 145 నెం. లో తెలగగా నమోదు చేశాడు (1912).

బి) వీరరాజు తన మొదటి కూతురును కాపుగా జనన రిజిస్టరులో (ఎల్లవరం నెం. 129) నమోదు చేశాడు.

సి) వీరరాజు తన కొడుకు కాపుగా పి. ఆర్. బి. హెచ్. ఆర్. హైస్కూలు పిఠాపురంలో నమోదు అయింది. దాని మీద కలెక్టర్, ఆర్. డి. ఓ. పెద్దాపురంకు వ్రాశారు.

(రిఫ్. బి - 3 / 8035 / 74 ది. 26-10-74) అయిన డిప్యూటీ తహసిల్దార్ ఎల్లవరంకు పంపాడు.

* డిప్యూటీ తహసిల్దారు పంపిన వివరాలు కలెక్టరుకు పంపాడు డిప్యూటీ తహసిల్దారు. 'విచారణ' గూర్చి ఇంతకుముందే చర్చించాము. సేకరణ - లయ : విశాఖపట్నం

అనుబంధం : పడాల, అనంత వంశవృక్షాలు.

— o —

## భాక్రా ప్రాజక్ట్ మేనేజమెంట్

భాక్రా ప్రాజెక్ట్ పూర్తి అయ్యాక ప్రధానమంత్రి 22 అక్టోబరు 1963 న దాన్ని జాతిప్రజలకు అంకితం చేశారు. సభకు ఎన్నో వేలమంది జనం వచ్చారు. అందరి ముఖంలో ఆనందం తాండవిస్తోంది. వ్యవసాయదార్లు, పారిశ్రామిక వేత్తలు సంతోషించారు. కాని ఈ ప్రాజెక్టులు కట్టేటప్పుడు దానివల్ల నష్టపోయేవారి గూర్చి ఎంత నిర్దాక్షిణ్యంగా ఇలోచిస్తామో తలచుకుంటే చాలా బాధవేస్తుంది.

భాక్రా కట్టినపుడు సట్లెజ్ ఒడ్డున ఉన్న భాక్రా గ్రామం ప్రాజెక్ట్‌కింద మునిగిపోయింది. ఈ ప్రాజెక్ట్ వచ్చిన ఫలితంగా ఆ గ్రామం ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవించారు. ఎన్నోసార్లు పిటీషన్లు పెట్టుకున్నారు. ఎవరూ వారి గోడు పట్టించుకోలేదు.

చాలా సంవత్సరాల తరువాత ఒకసారి నేను డామ్ పరిశీలించేందుకు వెళ్ళినపుడు, భాక్రా గ్రామ ప్రజలను తరలించిన కొత్త గ్రామానికి, మంచినీరు; విద్యుత్తు సరఫరా లేకపోవడం గమనించాను. చుట్టూ కళ్ళు చెదరిపోయేలా ప్రాజెక్టుమీద, కాలనీల్లో కరెంటులైట్లు - లక్షల ఎకరాలు తడవడానికి దూకిపడే నది - ప్రక్కన ఈ అభాగ్యులు. వాళ్ళ సర్వస్వం ఈ ప్రాజెక్టుకోసం వదులుకున్నారు.

బోర్డువారిని ఆ గ్రామానికి నీరు. కరెంట్ సప్లయి చేయవలసిందిగా కోరాను. 'నికి వారు చాలా అభ్యంతరాలు చెప్పారు. ఈ ప్రాజెక్టు మీద అది అదనపుభారము పుతుందని వారి వాదం. ఇది చాలా క్రూరమైన ధోరణి. నిర్వాసితుల గ్రామాలు చీకటి, దప్పిలో అలమటించడం చాలా దురదృష్టకరమైన విషయం.

తన ఆత్మకథలో డాక్టర్ కే. యల్. రావు, 'క్యూసెక్స్ కాండిడేట్'

# విషాద గోదావరి

కల్లోల గౌతమి వెల్లువల కృష్ణమ్మలు కళ్ళెదుటే రాష్ట్రం కంట రక్తాశ్రువు లొలుకుతాయి. ఇప్పుడదే భయానక పరిస్థితి రాష్ట్రంపై విరుచుకు పడింది. కృష్ణ శాంతించినా, వరద గోదావరి మహోగ్రగంగా పరవళ్ళు తొక్కుతూనే ఉంది. మధ్యప్రదేశ్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో భారీ వర్షాల ఫలితంగాను, ఒరిస్సా తీరంలో అల్పపీడనం కారణంగా శబరి, ఇంద్రావతి నదుల పరివాహక ప్రాంతాల్లో పడిన పెను వానల పర్యవసానంగానూ గోదావరి నీటిమట్టం ఆగస్టు 17 నుంచి ఏకబిగిన పెరుగుతూ వచ్చి ప్రమాదస్థాయిని మించి పొంగి పొరలుతోంది. ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాలుసహా మొత్తం ఆరు జిల్లాలలోని నాలుగు వందల గ్రామాలు జలమయ్యాయి. సుమారు రెండు లక్షలమంది నిర్వాసితులయ్యారు. గోదావరి బీభత్స తాండవం నెమ్మదించాక గాని ఎన్ని లక్షల ఎకరాలలో ఎన్ని కోట్ల రూపాయల విలువగల పంట నీట కలిసిందో వెల్లడికాదు. కేంద్ర జల సంఘం ఎప్పటికప్పుడు వరద నీటిమట్టం గురించి సమాచారం అందించడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో తీసుకొన్న చర్యల ఫలితంగా ప్రాణనష్టాన్ని చాలావరకు నివారించడం సాధ్యమైంది. కొంపా గోడూ పాడీ పంటా సర్వస్వం గోదావరికి అర్పించి కట్టుబట్టలతో బ్రతికి బైటపడ్డ వేలాది బాధితుల వెతలు గణాంకాలకు అందవు. పరంపరగా సంప్రాప్తిస్తున్న ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా రాష్ట్ర ప్రజల జీవితాలు అంతులేని విషాదకథగా మారిపోయాయి. ముఖ్యంగా ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాలు 1986 నాటి గోదావరి జలప్రళయానికి గురయిన నాటి నుంచి ఏటేటా ఏదో ఒక గండంలో గుండమైపోతూనే ఉన్నాయి. 1986లో గోదావరి వరదలు సంభవించినప్పుడు 115 మంది మరణించారు. లక్ష ఇళ్ళు కూలిపోయాయి. పదమూడు లక్షల ఎకరాల్లో పంటలు సర్వనాశనమైపోయాయి. 1987 నవంబరులో

కుండపోత వానలు తొమ్మిది జిల్లాల్లో తొమ్మిది లక్షల హెక్టార్ల పంట పొలాలను పాడుపెట్టాయి. నిరుడు జూలైలో కురిసిన భారీ వర్షాలకు కృష్ణా గోదావరి డెల్టాలు మునిగిపోయాయి. ఈ ఏడాది మే నెల పెనుతుఫాను సృష్టించిన బీభత్సం నుంచి కోస్తా జిల్లాలింకా కోలుకోనేలేదు. ఇంతలోనే మళ్ళీ గోదావరి వరదెత్తడం గోరుచుట్టు మీద రోకటిపోటే.

దేశ విస్తీర్ణంలో ఎనిమిదోవంతు భూమి వరద ప్రమాదపరిధిలో ఉందని ఏనాడో తేల్చిన లెక్కలు. 1953 నుంచి 1982 వరకు మూడు దశాబ్దాల కాలంలో దేశంలో వరదల ఉపద్రవం వల్ల ఏటా సగటున 450 కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది. కష్టాలకు ఖరీదుకట్టే షరాబులు లేరు. దరిమిలా ఏటేటా వరదలవల్ల సంభవిస్తున్న నష్టాలు వందల నుంచి వేల కోట్లకు పెరిగాయి. 1985 లో 3500 కోట్ల రూపాయల భారీ నష్టం జరిగింది. 1986లో వరదల వల్ల వాటిల్లిన నష్టం రూ. 3747 కోట్లు. ఇప్పటి ధరల ప్రకారం చూస్తే దేశం సగటున ఏటా రెండు వేల కోట్ల రూపాయల మేరకు నష్టపోతున్నదని అంచనా. ఈ పాపమంతా ప్రకృతిదేకాదు, ప్రభుత్వాలది కూడా. వరద నిరోధక చర్యలను తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను మర్చిపోయాయి. వరదలు వచ్చి తగ్గాక సహాయక కార్యక్రమాలు అమలు జరిపి చేతులు దులిపేసుకోవడమే తప్ప శాశ్వత చర్యలపై దృష్టిలేదు. కనీసం వరద కరకట్టలకు సకాలంలో మరమ్మతులు చేయించడం, కాల్వలకు లైనింగు వేయించడం, తూముల తలుపుల్ని బాగుచేయించడం, డ్రయిన్ల పూడిక, మరమ్మతులు వగైరా లైనా జరిపిస్తే నష్టాన్ని కొంతవరకైనా నివారించవచ్చు. ఇవే చేయలేని ప్రభుత్వాలు వరద నిరోధక రిజర్వాయర్లను ఏం నిర్మిస్తాయి. మైదానాల్లోని వరద ప్రమాద పరిధిలోని ప్రాంతాల్లో జోనింగుకు

వీలు కల్పించడానికి మానవ ఆవాసాన్ని క్రమబద్ధం చేయడాని కేంద్రం 1975 లో ఒక నమూనా బిల్లును రూపొందించింది. సదరు శాసనం ఇప్పటికింకా అమలుకు నోచుకోలేదు. 1980 లో జైసుఖ్ లాల్ హాథీ అధ్యక్షతన ఏర్పాటైన వరదల జాతీయ కమిషన్ అనేక విలువైన సూచనలు సిఫారసు చేసింది. అవి నేటికీ అమలు కాలేదు. వరద నష్టాల గణాంకాలు తీవ్రంగా ఎరిగిన ప్రణాళిక సంఘమూ నిర్లిప్తత ప్రదర్శించింది. ఏడో ప్రణాళికలో వరద నిరోధక కార్య క్రమాలకు మొత్తం నిధులలో కేవలం అరశాతం మాత్రమే లభ్య మయ్యాయంటే ఈ కీలక సమస్యపై ప్రభుత్వానికేపాటి ఆసక్తి ఉందో అర్థమవుతుంది.

వాయుగుండాలు తుఫానుల్లాంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల సంభవించే వరదలను అదుపు చేయాలంటే రిజర్వాయర్ల నిర్మాణం ఒక్కటే సరైన మార్గమని డాక్టర్ కె. యల్. రావు ఏనాడో సూచించారు. ఆ రిజర్వాయర్లను, వరద నిరోధక పథకాలుగా తలపెట్టి 'స్టోరేజి ప్రాజెక్టులు'గా నిర్మించుకోవాలని ఆయన చెప్పారు. నదుల అనుసంధాన పథకాలకు రూపురేఖలు దిద్ది వాటి సాధ్యాసాధ్యాల పరిశీలన జరిపి ఆయన నిర్మాణాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏటా వరద సహాయక చర్యలకు వందలకోట్లు వ్యయమవుతున్న పరిస్థితిలో శాశ్వత చర్యలకు అయ్యే ఖర్చు గురించి వెనుకాడాల్సిన అవసరం లేదు. ప్రపంచ బ్యాంకు నుంచో ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచో సహాయం తీసుకోవచ్చు. కాని, కేంద్ర ప్రభుత్వానికి ఆ దిశగా రాజకీయ సంకల్పం లేకపోయింది. మన రాష్ట్రం విషయానికొస్తే, కృష్ణా గోదావరి జిల్లాలో వరదల నిరోధానికి 1964 లో ఉత్తరప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ ఎ. సి. మిత్రా అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ అయిదేళ్ళపాటు విస్తృత సర్వే జరిపి 1969

లో ఒక విపుల నివేదికను మన రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఉప్పుటేరు నుంచి 15 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి తోసి వేసే విధంగా డ్రైనేజిని బాగుచేయడం, తమ్మిలేరువద్ద రిజర్వాయర్ నిర్మాణం, విజయవాడ వద్ద బుడమేరుకాలువ పంపును సరిదిద్దడం, నాలుగు శతకోటి ఘనపుటడుగుల నీటిని నిల్వచేయగల వరద నిరోధక జలాశయాన్ని ఎర్రకాల్వమీద నిర్మించడం, అలాంటిదే మరొకటి బుడమేరు మీద నందిగామవద్ద ఏర్పాటు చేయడం వగైరా పలు విలువైన సూచనలు మిత్రా కమిటీ నివేదికలో ఉన్నాయి. రెండు దశాబ్దాలకుపైగా గడిచినా వాటి ఊసు పట్టించుకున్న ప్రభుత్వం లేదు. 1986 నాటి గోదావరి వరదల దరిమిలా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా గోదావరి డెల్టా కాల్వల వ్యవస్థ ఆధునీకరణకు 775 కోట్ల రూపాయలు ఖర్చుకాగల ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రంలో రాష్ట్రంలో వేర్వేరు పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి కాబట్టి ఆ పథకం మీద కేంద్ర సచివాలయంలో దుమ్ము పేరుకుపోయింది. వరద నిరోధక చర్యల్లాంటివి సైతం పార్టీ విభేదాలకు అతీతంకాదని రాజకీయ నాయకులు రుజువు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో గత దశాబ్దంలో సంభవించిన వివిధ విపత్తులవల్ల 5 వేలకోట్ల రూపాయల నష్టం జరిగింది. అయినా విభిన్న రాజకీయ పక్షాలమధ్య రాష్ట్ర విశాల హితానికి సంబంధించిన సమస్యపైన కూడా ఏకాభిప్రాయం లేదు. పరస్పరం రక్కుకోవడంపైనే మక్కువ. దీర్ఘకాలిక పథకాల సంగతి దేవుడెరుగు, ప్రస్తుత ఆపత్సమయంలో తక్షణ సహాయ పునరావాస కార్యక్రమాల అమలులోనైనా రాష్ట్ర ప్రభుత్వం మే నెల తుఫాను సహాయ చర్యల నిర్వాకం తాలూకు వైఫల్యాలు పునరావృతంకాకుండా జాగ్రత్త వహిస్తే అదే పదివేలు.

o ✳ o

# గోదావరికాదు అలసత్వమే విషాదహేతువు

గోదావరి వరద వినాయక చవితి నాటికి తాటి ప్రమాణమన్న నానుడి. దాదాపు ప్రతి సంవత్సరం గోదావరి వరదలెత్తుతుంది. అందులో విశేషమేమీ లేదు. ఈ ఏడు మాత్రమే అకస్మాత్తుగా మిన్ను విరిగి మీద పడినట్లు ఆశ్చర్యపడాల్సిన అవసరమూ లేదు. కాకపోతే వచ్చే వరదలు చాలా తరచుగా భారీ ఎత్తున విపరీతమైన ధన, ప్రాణ నష్టాలకు దారి తీయడం మాత్రం ఇటీవలి పరిణామమే. ఉరకలెత్తే గోదావరికి అడ్డుకట్టలేసి జలప్రవాహాన్ని పంటచేలకు మళ్లించడంతో వరదల భయం చాలా వరకు తగ్గిపోతుందని ఆశించారు. వాస్తవంగా అలాంటిదేమీ జరగలేదు. ఇది ప్రాజెక్టుల వెనుకనున్న అవగాహనలో లోపం కాదు. తదనంతరం ప్రజలూ ప్రభుత్వం అనుసరించిన తీవ్ర అలక్ష్య ధోరణుల వల్లనే దుష్పరిణామాలు అనివార్యమయ్యాయి. గోదావరి పరీవాహక ప్రాంతంలో జయక్వాడి, నిజాంసాగరు, సింగూరు, మంజీర, శ్రీరామ్‌సాగరు, కడెం, తలిపేరు, బలిమెల, సీలేరు తదితర మధ్యతరహా ప్రాజెక్టులెన్నో నిర్మాణమయ్యాయి. వరద ఉద్ధృతి మాత్రం రవ్వంతయినా తగ్గలేదు, పోగా పెరిగింది. మరికొన్ని భారీ ప్రాజెక్టులు నిర్మించిన తదుపరి కొంత మేలు కలుగుతుందనే మాట నిజమే కావచ్చు. ఇంతకూ ఇక్కడ ఆలోచించవలసింది, 'వరద నిరోధక చర్యల' గురించి కాదు. అదీ ఆలోచనీయమే గాని, వరద ముంపు నుంచి పంట చేలను ప్రజావాసాలను తప్పించడం ఎలాగన్నది తక్షణం యోచించాల్సిన విషయం. ఇటీవలి కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వరదమట్టం మరింత పెరగడానికే దోహదం చేశాయన్నది ఇక్కడ గుర్తించాల్సిన విషయం. ఉదాహరణకు గోదావరి మీద పాత ఆనకట్ట శిథిలమైపోతే, దానికి బదులు కొత్తగా బ్యారేజీ నిర్మించారు. దీనివల్ల నదీ గర్భంలో వరద

ప్రవాహమార్గం సుమారు ఆరోవంతు తగ్గిపోయింది. అంతేకాదు బ్యారేజీ ఎగువన పోలవరం వరకు నదీగర్భంలో మేటలు బాగా పెరిగిపోయినట్లు తెలుస్తోంది. వశిష్ఠ, గౌతమి నదుల మీద వంతెనలు నిర్మించి, రోడ్లు వేశారు. వరద ప్రవాహానికి అడ్డంగానూ, ఎత్తుగానూ ఈ రోడ్లు వేయడం వల్లనూ, వంతెనలకు సరిపోయినంతగా ఖానాలు ఏర్పాటు చేయకపోవటం వల్లనూ వరద మట్టం మరింత పెరగడానికి అవకాశం ఏర్పడింది. బ్యారేజీ నిర్మించిన తరువాత గోదావరి పాయలలో ప్రవహించే వరదనీటి దామాషాలో మార్పులు వచ్చాయి. ఈ కారణాలవల్ల వరద నీటిమట్టం ఏ మేరకు పెరిగిందో అంచనా వేయాల్సి ఉంది. ఇప్పుడిక ఈ కట్టడాలను మార్చడం అసాధ్యం, పరిస్థితికి తగినట్లు వరదగట్లను పెంచుకోవడమే ప్రస్తుతం చేయగల్గిన పని. చేసేదేదో సత్వరం చేయడం అవసరం.

## అమలుకు నోచని మంచి శాసనం

నదీ జలాలయినా మరే ప్రకృతి వనరులయినా కేవలం మానవ ఉపయోగం కోసమే ఉండవు. వాటి ప్రాకృతిక ధర్మాలు వాటి కుంటాయి. ఆయా ధర్మాలను గుర్తెరిగి తగు జాగ్రత్తలు తీసుకుంటూ వాటిని ఉపయోగించుకోవాలి. ఇలాంటి జాగ్రత్తల కోసమే బ్రిటీషు హయాములో 1884 సంవత్సరంలో రివర్ కన్జర్వెన్సీ చట్టం ఒకటి తయారై అమలులోకి వచ్చింది. ఆ చట్టం ఇప్పటికీ అమలులో ఉంది. ప్రజాసహకారం, రక్షణ చర్యలు, ఉద్యోగుల బాధ్యతలూ, అధికారాలు మొదలయిన విషయాలెన్నిటినో ఈ శాసనంలో క్రోడీకరించారు. వరదలవంటి అసాధారణ పరిస్థితులు ఏర్పడినప్పుడు, దానికి అనుగుణమైన విశేషాధికారాలను దీనిలో పొందుపరిచారు. ఇటీవలి కాలపు వాస్తవ కార్యాచరణలో చట్టం నీరుగారిపోయింది. వినాశకర అలసత్వం చోటు చేసుకుంది. ప్రతి సంవత్సరమూ ప్రత్యేక సిబ్బందిని

నియోగించి నదీ గర్భం లోతు, లంకలు, వాటి వైశాల్యం, నది ఒడ్డులు, వాటి పరిస్థితి - మొదలయిన విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఈ అధ్యయనాలు ఆధారంగా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇటీవల పలు సంవత్సరాలుగా ఇలాంటి అధ్యయన మేదీ జరగలేదంటే ఆశ్చర్యమేస్తుంది. గాని, వాస్తవం విశాల ప్రజానీకం ప్రయోజనాలరీత్యా ఇది క్షమించరాని విషయం. నదీగర్భంలో లంకలు ఏర్పడి స్థిరపడితే అవి వరదప్రవాహానికి అవరోధాలవుతాయి. నదీజలాలు పరిసరాలను ముంచెత్తుతాయి. అందువల్ల లంకలు పెరగకుండా నిఘా వేయడం, ప్రతి సంవత్సరం లంకలను దున్నెయ్యడం గత కాలపు సదాచారం ఈనాడు ఆ లంకల్లో ఎంచక్కా తోటలు పెంచుతున్నారు. దరిమిలా ఏటికేడాది లంకలు పెరగడానికి దోహదం చేస్తున్నారు. నదీ ప్రవాహమార్గం తగ్గిపోయి, వరద మట్టం పెరగటానికి చేజేతులా దారి ఇస్తున్నారు. నది ఒడ్లమీదా, వరదగట్ల పొడవునా ఒత్తుగా రెల్లుగడ్డి ఉండాలి. రెల్లుగడ్డిని పెంచడం నీటిపారుదల శాఖవారు ప్రత్యేకించి చేపట్టాల్సిన కార్యక్రమం. ప్రస్తుతం ఈ భూములను సైతం దున్ని సాగుచేస్తున్నారు. రెల్లుగడ్డి కనుమరుగై పోయింది. ఇప్పటి తరం ప్రజలకు రెల్లుగడ్డి అంటే ఏమిటో తెలియని దుస్థితి ఏర్పడింది. ఒక విషయం స్పష్టం. ఎక్కడ ఏ పని చేయగూడదో అక్కడ ఆ పని చేస్తున్నాం. చేయాల్సిన పనులను విస్మరిస్తున్నాం. నేడు తరుచూ ఎదురవుతూ రాను రాను పెరుగుతున్న వినాశకర పరిణామాలకు ఇది తొలిమెట్టు. వరదగట్ల మీద పశువులను మేపగూడదు. చట్టప్రకారం నిషిద్ధం. ఈనాడు ఏ కట్టమీద చూసినా పశువులే. వీటికి అడ్డూ ఆపూ లేదు. పశువులు రాకుండా అడ్డుకునే శక్తి నీటి పారుదల శాఖ వారికి లేదు. పశువుల నడకవల్ల గట్లమీద చదరపు మీటరుకు వంద నుంచి రెండొందల టన్నుల బరువు పడుతుంది. వరదగట్లకు వాడిన మట్టి పదినుంచి ఇరవై టన్నులకు మించిన బరువును తట్టుకోలేదు.

మట్టి తట్టుకోగలిగిన దానికి పది రెట్లు ఎక్కువ బరువు పడటం వల్ల కట్టలు శిథిలమైపోతాయి. కట్టల పక్క వాలుల్లో జరిగే నష్టం అపారం. పశువులు మేపడమనేది నిజానికి చిన్న విషయం. వరద కట్టల దగ్గర, వాటి అంచుల్లో, చివరికి గట్లపైన భూములు ఆక్రమించి ఇళ్లు, పాకలు, దేవాలయాలు తదితర కట్టడాలు నిర్మిస్తున్నారు. షుమారు వంద సంవత్సరాలుగా గత తరాలవారు అతి పవిత్రంగా కాపాడుకున్న గట్లు నేడు ఇలాంటి హీనస్థితికి చేరాయంటే తప్పెవరిదో వేరే చెప్పనవసరం లేదు. పశువులు, మనుష్యులు, కట్టలుదాటే చోట్లలో కట్టల ఎత్తు తగ్గిపోవడం, పల్లం ఏర్పడడం, వరద సమయాల్లో వాటిని కాపాడటానికి విపరీతంగా ప్రయాస పడాల్సి రావటం అందరికీ తెలిసిన విషయమే.

తెలిసి తెలిసీ చేసే తప్పులు

స్థానిక ప్రజలు తెలియక చేసే తప్పులను అరికట్టడంలో వైఫల్యాల సంగతి సరే. అన్నీ తెలుసు ననుకునే అధికారులు నిర్మాణాలు తదితర సమయాల్లో తప్పులు మరీ నష్టకరమవుతున్నాయి. డెల్టాలో కొన్ని మురుగు కాలువలు వెళ్ళి గోదావరి నదిలో కలుస్తాయి. ఇది తప్పదు. వేరే మార్గం లేదు. వీటివల్ల వరదనీరు ప్రవహించకుండా తూములు తలుపులు ఏర్పాటు చేయడమైతే చేశారు. కాని, వీటిని సరైన ప్రమాణాలతో పకడ్బందీగా నిర్మించ లేదు. కాలక్రమేణా వీటి గట్టితనం తగ్గిపోయింది. ఇవి తరచు వరదల సమయంలో దెబ్బతింటున్నాయి. ఫలితంగా డెల్టా ప్రాంతలో పలుచోట్ల మురుగునీరే వరదలెత్తే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా మేల్కొని వీటిని అవసరమైన మేరకు తిరిగి నిర్మించాలి. బ్యాంక్ కెనాల్సు తవ్వి ఆ మట్టితో అతి చేరువలో వరదగట్లు నిర్మించారు. కొద్దిపాటి ఖర్చు - ఆదా కోసం చేసే పని ఇది. కాని అంతిమంగా ఇదే పెను

శాపమై కూర్చుంది. ఇప్పటికిప్పుడు ఈ పరిస్థితిని మార్చడం కుదరదు. కనీసంగా – అవసరమైన చోట్లను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం, గట్లను మరింత బలంగా రూపొందించడమే ప్రస్తుతానికి సాధ్యం. ఆ పనులైనా వెంటనే చేపట్టాలి. వరదలు ఎంతగా ఏటేటా వచ్చినా, మరీ ముందస్తుగా చెప్పిరావు. వరదలు వచ్చే అత్యయిక పరిస్థితుల్లో ఆదుకోడానికి కనీసపు తగిన ఏర్పాట్లు ఉండాలి. అలాంటి సందర్భాల్లో ఉపయోగించడం కోసం ఏ యే ప్రదేశాల్లో ఎంతమేరకు కర్రలు, ఇసుక, రాయి, గోతాలు వగైరా వస్తువులు ఉండాలో ముందుగానే నిర్దేశితమై ఉంది. కాని, దానికి తగినట్లు ముందస్తు ఏర్పాట్లు జరగడంలేదని ప్రజలలో అపనమ్మకం ఉంది. ఈ అపనమ్మకానికి ఆస్కారం ఉండకూడదు. అంతేగాక, మారిన పరిస్థితుల్లో వరద ప్రమాదాన్ని నివారించడం కోసం ఎక్కడెక్కడ ఏయే వస్తుసామాగ్రి ఎంతెంత ఉండాలో తిరిగి పరిశీలించి కొత్త ప్రమాణాలు నిర్దేశించుకోవడం అవసరం. ఇప్పటికి అమలులో ఉన్న ప్రమాణాలు చాలవు. గత కొద్ది సంవత్సరాలుగా జిల్లా యంత్రాంగం వరద సమయాల్లో చేపట్టే చర్యలను సమీక్షించుకుంటోంది. సకాలంలో నిర్ణయాలూ తీసుకోగలుగుతోంది. ఇది ముదావహపరిణామం. వీరు జరిపే సమీక్షల్లో నదీ గర్భం, లంకలు, ఒడ్లు, వరదకట్టలు మొదలయిన వాటికీ వాటి ప్రమాణాలకూ సంబంధించిన విషయాలు ఉండవు. ఇది పెద్ద లోటు. తగు జాగ్రత్తలన్నీ పకడ్బందీగా తీసుకున్నప్పటికీ వరద కట్టలు తెగొచ్చు. కట్టలు తెగినా అపరిమిత నష్టం జరగకుండా ఉండాలంటే – గ్రామాలకు ఎదురుగా ఉన్న కట్టలను అవి ఎటువంటి పరిస్థితిలోనూ తెగనంత కట్టుదిట్టంగా అభివృద్ధి చేయాలి. ఇది వెంటనే చేపట్టాల్సిన చర్య. దీనివల్ల గ్రామసీమల్లో ప్రాణనష్టాన్ని, ఆస్తిపాస్తుల నష్టాన్నీ బాగా తగ్గించవచ్చు. దాదాపు పూర్తిగా నివారించవచ్చు. 1986 లో గోదావరి నది పొంగి గట్లు తెగడంవల్ల ఒక

పశ్చిమ గోదావరి జిల్లాలోనే 170 శతకోటి ఘనపు టడుగులు (టి.ఎం. సి. ల) నీరు ఉరకలెత్తింది. మనుషులెందరో చనిపోయారు. ఆస్తి నష్టం, పంటల నష్టం విపరీతంగా సంభవించింది. 1986 వరదలు చాలు, వరద భీభత్సంవల్ల, ఆ సమయంలో అలక్ష్యం వల్ల కలిగే నష్టాల్ని అంచనా వేసుకోడానికి, అర్థం చేసుకోడానికి, వరదగట్ల మీద రోడ్లు వేయడం మంచిదని బహుజనాభిప్రాయం. ఇది ఉత్తమమైన పద్ధతే. కానీ రోడ్లు వేయాలనే అవగాహన మొదట్లోనే ఉండాలి. దానికి తగినట్లు గట్ల ప్రమాణాన్ని అవసరమైన మేరకు పెంచిన తరువాతే రోడ్లు వేయాలి. రోడ్లు వేసి ఊరుకుంటే కుదరదు. ప్రత్యేకించి ఈ రోడ్లను ఎప్పటికప్పుడు మరమ్మతు చేయాలి. లేకుంటే ఇవి చాలా ప్రమాదకరంగా పరిణమిస్తాయి. ఈనాడు ఉపయోగంలో ఉన్న రోడ్లు అనేకచోట్ల అవసరమైనంత ఎత్తుగా లేవు. ఈ రోడ్లు ఎక్కడా ఎత్తు పల్లాలుగా ఉండకూడదు.

## డబ్బు కాదు సంకల్పం ముఖ్యం

ఏది ఏమైనా వరదలూ, తుఫాన్లు ప్రకృతి వైపరీత్యాలు కాబట్టి మనమేం చేయలేమన్న అలసత్వానికి సెలవు చీటీ రాయాలి. వరదలు అనివార్యం కావచ్చుగాని, వరద ముంపూ, భారీ నష్టాలూ అనివార్యం కావు అవి అత్యధికం స్వయంకృతాపరాధాలు. లేదా ప్రభుత్వ యంత్రాంగం అలసత్వానికిగాను ప్రజానీకం అనుభవించే శిక్షలు. వరదలు రాగానే ఉపశమన, సహాయక చర్యల పేరిట హడావిడి చేయగానే సరిపోదు. వరదలతో మానవజాతికి చాలా అనుభవం ఉంది. ఈ అనుభవం నుంచి తీసుకొన్న పాఠాలూ ఉన్నాయి. ఇంకా అధ్యయనం చేసి, కొత్త పరిస్థితులకు తగినట్లు మరిన్ని పాఠాలూ తీయవచ్చు. అధ్యయనం అవసరం కూడా. ఈలోగా ఇప్పటికి ఉన్న పరిజ్ఞానంతోనే ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణదాయిని

గోదావరి చుట్టూ విషాద గాథావళి తప్పదు. ప్రజలూ, ప్రభుత్వం ఇకనైనా విజ్ఞతతో వ్యవహరించాలి. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టాలి. వలస పాలన అని ఈసడించుకోవడమే గాని, ఆనాడు అమలులో ఉన్న మంచి పద్ధతులనైనా కాపాడుకోలేక పోతున్నామని గుర్తించాలి, విస్మృతిలో పడిన ఆయా పద్ధతులను వీలైతే మరింత మెరుగుపరిచి - అమలులోకి తీసుకురావాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వరదగట్లు అతిక్రమణకు గురికాకుండా చూడాలి. వరద ప్రాంతంలో ఇళ్లు కట్టనీయకూడదు. వరదగట్లమీద పశువులు మేపే పద్ధతిని ఆపాలి. నదీ గర్భంలో లంకలను బాగా తగ్గించాలి. అవి జలప్రవాహంలో కొట్టుకుపోయేలా చర్యలు తీసుకోవాలి. గట్ల పొడగునా భూమిలో ప్రత్యేకించి రెల్లుగడ్డి పెంచి గట్లకు బలం చేకూర్చాలి. వరద సమయాల్లో ప్రమాదకరంగా తయారయ్యే ప్రదేశాలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నిర్దిష్ట ప్రమాణాల రీత్యా ప్రమాదకర ప్రదేశాల్లో కర్రలు, ఇసుక, గోతాలు, రాయి తగినంతగా ఉండేలా చూసుకోవాలి. ఈ అత్యవసర చర్యలను అమలు చేయడానికిగాను నీటిపారుదల శాఖకు, జిల్లా యంత్రాంగానికి అధికారాలయితే ఉన్నాయి గాని, వాటిని అమలు చేయడానికి తగిన హంగులు మాత్రం లేవు. వారు తెలిసి తెలిసి నిస్సహాయులుగా మిగిలిపోయారు. ప్రభుత్వ నేతలలో దృఢసంకల్పం అన్నిటికన్నా ముఖ్యం. జరగాల్సిన పనుల్లో ఏ దిశనుంచి అనవసర జోక్యం లేకుండా చూడాలి. ఎవరూ అవరోధాలు కల్పించకుండా చూడాలి. వీటిని అమలు చేయడానికి ఖర్చు ఎక్కువగా ఉండదు. నిధులు లేవంటూ నిష్క్రియను సమర్థించుకోడానికి అవకాశం లేదు. కావలసింది డబ్బు కాదు. ప్రజా జీవితంపట్లా ప్రజాహితం పట్లా నిబద్ధత, స్థిరసంకల్పం.

— డాక్టర్ కె. శ్రీరామకృష్ణయ్య

# వికటించిన ప్రగతికి ఒక ప్రతీక 'డెల్టా'

**8-4-1990**

ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా జీవావరణంపట్ల ఆసక్తి శ్రద్ధ పెరుగుతున్నాయి. భారతదేశంలోనూ కొత్త పథకాలను అనుమతించే ముందు జీవావరణంపై వాటి ప్రభావాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలు జీవావరణంపై ఏటువంటి ప్రభావాన్ని చూపుతున్నాయి, చెడు ప్రభావాలను సరి చెయ్యటానికి ఏ విధానాలు అమలు పరచాలి అనే విషయంలో మాత్రం పెద్దగా పరిశీలన జరగడం లేదు. ఈ విషయమై అందు బాటులో ఉన్న సమాచారం స్వల్పం. ఈ సమాచారంతోనే - ప్రస్తుత పరిస్థితికి ఒక ఉదాహరణగా - కృష్ణా గోదావరి డెల్టా స్థితి గతులను పరిశీలించవచ్చు.

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతం భారత దేశానికే ధాన్యా గారంగా పేరుపొందింది. ఇక్కడ సేద్యపు నీటి సౌకర్యాల కింద ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో పది లక్షల హెక్టార్లు సాగులో ఉన్నాయి. 1833 లో ఈ ప్రాంతంలో కరువు కాటకాలవల్ల జనాభాలో 40 శాతం మంది చనిపోయారు. గోదావరి, కృష్ణా నదులపై ఆ సంవత్సరమే ఆనకట్టల నిర్మాణం చేపట్టి 19వ శతాబ్దం నాటికి పూర్తి చేశారు. వీటివల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తిలో చాలా అభివృద్ధి సాధించగలిగారు. జన సాంద్రత చదరపు కిలోమీటరుకు 400 నుంచి 800 కు పెరిగింది. సగటున ప్రతి వ్యక్తికీ 0.13 హెక్టారుకు మించి భూమి ఉండదు. ప్రజలకు చాలినంత పొలంలేదు. చేతినిండా పనీలేదు. డెల్టా ప్రాంతంలో వరి ప్రధాన పంట కావడంతో ఉపాధికి పెద్ద అవకాశాలు

లేకుండా పోయాయి. వ్యవసాయ ఆధార పరిశ్రమలకు ముడి సరుకులు ఉత్పత్తి చేసే వీలులేదు. ఈ కారణం వల్ల ప్రగతి ఏకపక్షంగా ఉండి పోయింది. ఈ ప్రాంతంలో అదనపు సంపద కన్నా అదనపు (మిగులు) సమయం ఎక్కువ. ఆ అదనపు సంపద కాస్తా పట్టణాలకూ, నగరాలకూ తరలిపోతోంది. గ్రామాలు అభివృద్ధి చెందడంలేదు. ఒకప్పుడు తీరిక వేళల్లో పాల్గొనటానికి అనేక సామాజిక - సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేవి. ఇవి అంతరించిపోవటంతో జిల్లా రైతులకు తీరిక సమయాల్లో ఏం చెయ్యాలో తెలియటం లేదు. పోసుకోలు కబుర్లు, కులతత్వం, ముఠా రాజకీయాలు ప్రజల జీవితాన్ని కలుషితం చేస్తున్నాయి. పట్టణాలకు నిరంతరం వలస కొనసాగుతున్నా గ్రామాల్లో నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. దేశంలోనే చెప్పుకోదగ్గ ఆనకట్టలు కట్టి 140 సంవత్సరాలు గడిచినా మునుపటికంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవటంలో విఫలమయ్యాం. ఇది సామాజిక, జీవావరణ పతనానికి నిదర్శనం.

ఇటీవల రెండవ పంట కింద విస్తీర్ణం పెరగడంతో సమస్య తీవ్రత కొంతవరకు తగ్గిందనే చెప్పాలి. వరి సాగుతో పోలిస్తే చేపల పెంపకం ద్వారా అధిక లాభాలు పొందుతున్నారు. అందుకని వరి పొలాలను చేపల చెరువులుగా మారుస్తున్నారు. దీనికి ఒక పద్ధతీ, విధానం లేదు. ఎవరి ఇష్టమొచ్చినట్లు వారు ప్రవర్తిస్తున్నారు. ఫలితంగా మిగిలిన వరి పొలాల్లో, మురుగు నీటి పారుదలలో ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సాగునీటి పథకాలతో జిల్లాలో పచ్చిక బీళ్ళు తగ్గిపోయి మేకలు, గొర్రెలు అరుదయిపోయాయి. పశు సంపద సైతం నానాటికీ తగ్గుతోంది. జిల్లా ప్రాంతం తరచు భారీ వర్షాలు, వరదలు, తుఫానులకు గురి అవుతుంటుంది. వీటివల్ల ప్రతి యేటా రోడ్లు దెబ్బతింటున్నాయి. సాగునీటి కాల్వలకు గండ్లు

పడుతున్నాయి. ఋతు పరిమితి గల రకాలకు బదులు కాలపరిమితి గల రకాలు సాగు చెయ్యటంతో కోతల సమయాల్లో వర్షాల వల్ల పంటలు దెబ్బతింటున్నాయి.

వరి సాగు మారదు మురుగు సమస్య తీరదు :

వేంగి పాలకులైన తూర్పు చాళుక్యులు 12వ శతాబ్దానికిముందే డెల్టా ప్రాంతంలో తాటిచెట్ల పెంపకాన్ని ప్రోత్సహించారు. రైతులు కూడా పెద్ద సంఖ్యలో తాటి తోపులు పెంచటంలో ఉత్సాహం చూపారు. వీటివల్ల ఎందరికో ఉపాధి దొరకడమేగాక తుఫాను తీవ్రతను అరికట్టడానికి తాటి చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయి. తాటి తోపులను బ్రిటీషు పాలకులు సైతం ప్రోత్సహించారు. ఇటీవల కాలంలో బలహీన వర్గాల కోసం ఇళ్ళ నిర్మాణానికి, ఇతర అవసరాలకూ పెద్ద ఎత్తున తాటి చెట్లను కొట్టివేస్తున్నారు. వీటి స్థానంలో కొత్తగా తాటిచెట్లు పెంచటానికి ఎవరూ శ్రద్ధ చూపించటం లేదు. ఫలితంగా తీరప్రాంతంలో తుఫాను తీవ్రత పెరగటమే కాకుండా తీరం లోపలికి ఉన్న ప్రాంతాలు కొత్తగా తుఫానుకు గురి అవుతున్నాయి. మన కళ్ళ ఎదుటే ఈ మార్పు సంభవించింది.

దాదాపు సముద్రతీరం వరకు నీటి పారుదల వ్యవస్థను విస్తరింప చేయటం వల్ల అక్కడి వృక్ష సంపద(మ్యాంగ్రూవ్స్)అంతరించి పోతోంది. మురుగు నీటి కాలవలను పొలాల గట్ల మధ్యకు పరిమితం చేయటం వల్ల సముద్రపు నీళ్లు లోలోపలికి చొచ్చుకొని వస్తున్నాయి. తూర్పు తీరంలోని లిట్టోరల్ డ్రిఫ్టును ఎదుర్కొని మురుగునీరు సముద్రంలో కలవటానికి అనువుగా దశాబ్దాల కాలంలో సహజ కాలువలు ఏర్పడి, స్థిరపడ్డాయి. సాగునీటి పనులవల్లా, చేపల చెరువుల నిర్మాణంవల్లా ఇవి దెబ్బతిని మురుగు నీరు సముద్రంలో కలవడానికి అంత

రాయం ఏర్పడుతోంది. ఫలితంగా పంట పొలాలు ముంపుకు గురి అవుతున్నాయి. కృష్ణా జిల్లాలోని గోగులేరు, ప్రకాశం జిల్లాలోని రొంపేరు వంటి ఉప్పునీటి చెరువులు మన జీవిత కాలంలోనే అస్తిత్వం కోల్పోయాయి.

సాగునీటి సౌకర్యం ఏర్పడక ముందు కృష్ణా, గోదావరి నదీ జలాలు ఒండ్రును చేరవేసి పంట పొలాలను సారవంతం చేస్తుండేవి. సాగునీటి పథకాలు పూర్తి అయిన తరువాత కూడా పంట కాలువలు పొలాలకు సారవంతమైన ఒండ్రు చేరవేసేవి. గోదావరి డెల్టాలో ఇప్పటికీ నదీ జలాల ద్వారా ఒండ్రు అందుతోంది. ఎగువ కృష్ణానదిపై తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి కావటంతో కృష్ణా డెల్టాకు ఒండ్రు చేరటం లేదు. ఫలితంగా పొలాల సారం తగ్గిపోతోంది. సాగునీటి కాల్వలు కూడా ఒండ్రుతో కూడుకున్న నీటిని తీసుకువెళ్ళటానికి అనువుగా నిర్మితమయినవి. ఇప్పుడు నీటిలో ఒండ్రు లేకపోవటం వల్ల నీరు కాలవగట్లను కోసి వేస్తుంది. ఫలితంగా సాగునీటి కాలువలు దెబ్బనంటున్నాయి. గత శతాబ్దం నుంచీ డెల్టా ప్రాంతంలో ఎడతెగకుండా వరి సాగుచేయడంతో అనేక సూక్ష్మ పోషక పదార్థాలు లోపించసాగాయి. ప్రత్యేకించి జింకు లోపం తీవ్రంగా ఉంది. పొట్టి రకాలు సాగులోకి రావడంతో నేలకు తిరిగి చేరే సేంద్రియ పదార్థం అరవై డెబ్బై శాతం తగ్గిపోయింది. ఈ రకాలవల్ల ఉపాధి అవకాశాలు కూడా తగ్గిపోయాయి.

డెల్టాలోని సాగునీటి ప్రాంతాలను వరద నీటి నుండి రక్షించటానికి కృష్ణా, గోదావరి, వాటి ఉపనదులపై తగినంత ఎత్తులో వరద కట్టలున్నాయి. నది మధ్యలో దీవులు ఏర్పడటం సహజమైన పరిణామం. వరద నీటిమట్టాన్ని అదుపులో ఉంచటానికి నది అడుగు భాగాన్ని

స్థిరైన స్థితిలో ఉంచాలి. బ్రిటీషు పాలనలో 1884 లో 'రివర్ కన్సర్వెన్సీ యాక్టు' చేసి ఖచ్చితంగా పాటించారు. ఆ తరువాత దీనికి తిలోదకాలు ఇవ్వటమే కాకుండా సాగు నీటి వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు. 1986 లో సంభవించిన వరదల్లో తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం జరగడానికి ఇది ఒక కారణం.

సాగు నీటి ప్రాంతంలో నీటి ద్వారా వ్యాపించే రోగాలూ, మలేరియా శాశ్వత సమస్యలుగా మారాయి. 1943 లో కృష్ణా డెల్టా ప్రాంతంలో మలేరియా తాండవలో వేలమంది చనిపోయారు. తూర్పు గోదావరి జిల్లాలో బోదకాలు తీవ్రత అందరికీ తెలిసిందే. దానితో, ప్రత్యేకించి కృష్ణా డెల్టాలో దోమల బెడద వర్ణించ నలవికానంత పెరిగిపోయింది. మనుషులయితే ఏదో విధంగా రక్షణ కల్పించుకుంటున్నారు. కాని నోరులేని పశువులు వీటి బారిని పడు తున్నాయి. ఈ ప్రాంతంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండటంవల్ల శ్వాస సంబంధమైన రోగాలు కూడా ఎక్కువే. డెల్టా ప్రాంతంలో వరి ప్రధాన పంట కాబట్టి ప్రధాన ఆహారం అన్నమే. వరిని తెల్లగా మర పట్టించడం వల్ల పోషక పదార్థాలన్నీ పోయి వట్టి పిండి పదార్థాలు మిగులుతాయి. దంపుడు బియ్యం తినే అలవాటు ఏనాడో అంతరించి పోయింది. అన్నంతో పాటు ఇతర పోషక ఆహారాల వాడకం తక్కువ. ఇక్కడ పండుతున్న పండ్లు. కూరగాయలు ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. అరటిపండ్లు బొంబాయికి వెళుతున్నాయి, మామిడిపండ్లు ఉత్తర భారతానికి పోయిన్నాయి. అపరాల ఉత్పత్తి పెరిగింది, కానీ ఇవి కూడా సామాన్య మానవునికి అందుబాటులో లేవు. ఇతర రాష్ట్రాలకు రవాణా అవుతున్నాయి. చేపలు కలకత్తాకు ఎగుమతి అవుతున్నాయి. గ్రామాల నుంచి పాలు సేకరించి పట్టణా లకు పంపుతున్నారు. డెల్టా ప్రజలకు మిగిలింది. ఏ పోషక పదార్థాలూ

లేని తెల్లని అన్నం మాత్రమే. పోషక పదార్థాలు ఉన్న వరి తవుడు కోళ్ళ మేతగానో, ఎగుమతికో ఉపయోగపడుతోంది. ఇంతకు ముందు కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు స్పష్టంగా, ఆరోగ్యంగా ఉండేవారు. సాగునీటి సదుపాయాలు ఏర్పడిన వంద సంవత్సరాల తరువాత పరిస్థితి మరెంతో మెరుగు కావలసింది పోయి, ప్రజల ఆరోగ్యం క్షీణించిపోయింది. సాగునీటి విస్తరణ వల్ల మంచినీటికి కొదవ లేకుండా పోయింది. కానీ ఈ నీరు ఎరువులతోటి, పురుగుల మందుల తోటి కలుషితమై అనారోగ్య కారకంగా మారింది. బాగుచేసి వాడుకునే సౌకర్యాలు లేవు. విద్యుచ్ఛక్తి తేలికగా లభించటంతో భూగర్భ జలాల వాడకం పెరిగింది. భూగర్భంలో తిరిగి నీరు నిండని పక్షంలో కొన్ని ప్రదేశాల్లో సముద్రపు నీరు ప్రవేశించిన సందర్భాలున్నాయి. ఈ నీళ్ళు తాగటానికి పనికిరావు. సాగుకూ పనికిరావు. విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజి నుంచి నీరు క్రమబద్ధంగా, కాకుండా ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే వదులుతారు. ఫలితంగా నది దిగువలో ఉన్న దీవులు బాగా దెబ్బతిన్నాయి. కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం మంచినీటి కొరత ఏర్పడింది

## విస్తరిస్తున్న కాలుష్యం - అంతరిస్తున్న కొల్లేరు

కృష్ణా, గోదావరి డెల్టా సాగు నీటి పథకాల అమలు తరువాత కొల్లేరు చెరువులోనూ, ఉప్పుటేరు వరద అంచులలోనూ సాగు మొదలు పెట్టడంతో కొల్లేరు సరస్సు జీవావరణం మొత్తం తల్లకిందులయ్యింది. కొల్లేరు నుంచి నీరు బయటకు పోవడానికి ఉప్పుటేరు ఒకటే మార్గం. అగ్నికి ఆజ్యం పోసినట్లు ఇప్పుడు ఈ ప్రాంతంలో ఇష్టం వచ్చిన రీతిలో చేపల చెరువులు తవ్వుతున్నారు. ఇది కొల్లేరు సరస్సు సమూల నాశనానికి దారితీసే ప్రమాదముంది. పంట పొలాల్లో

వాడే పురుగుల మందుల వల్ల కొల్లేటి నీరు కలుషిత మవుతోంది. అవసరానికి మించి ఉపయోగించిన ఎరువులు మురుగునీటిలో కలిసి గుర్రపుడెక్క, తూటుకాడ వంటి కలుపు మొక్కలు విపరీతంగా అల్లుకుపోతున్నాయి. దీనివల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటమే కాకుండా చెరువులు మేటవేసిపోతున్నాయి. సాగునీటి కాలవల్లో కూడా కలుపు మొక్కలు పెద్ద సమస్యగా పరిణమిస్తున్నాయి. ఒకప్పుడు ప్రకృతి సౌందర్యానికి పెట్టిన పేరైన కొల్లేరు ఈ రోజు వెలాతెలాపోతుంది. మురుగు నీటికాల్వల ఎగువన సాగునీటి కింద భూమి విస్తీర్ణం పెరగటం వల్ల మురుగు సమస్య పెరిగి వరదలు వచ్చినపుడు పంటపొలాలే కాక కాలవలు, రోడ్లు, రైల్వే పట్టాలు దెబ్బ తింటున్నాయి. నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం పూర్తి కావడంతో కృష్ణా డెల్టాలో, ప్రత్యేకించి నల్లమల ప్రాంతంలో మురుగు సమస్య పెరిగింది. పోలవరం పథకం చేపట్టి, పూర్తి అయిన తరువాత గోదావరి పశ్చిమ డెల్టాలో 15-20 శాతం విస్తీర్ణంలో ఏటి ముంపు సమస్య పెరుగుతుంది.

విచక్షణారహితంగా పురుగుల మందులు వాడటంవల్ల స్థానిక జీవజాలం అంతరించి పోయింది. 1940 కి ముందు నక్కలు, అడవి పిల్లులు తరుచు కనబడుతూ ఉండేవి. ఇప్పుడు ఇవి చూద్దామన్నా లేవు. అలాగే పాములు కూడా చాలవరకు అంతరించిపోయాయి. ఇవన్నీ ఎలుకలను అరికట్టడంలో సహాయపడేవి. వీటి సంఖ్య తగ్గిపోవడంతో ఎలుకలు అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ఎలుకలను అరికట్టడానికి ప్రత్యేక పథకాలు చేపట్టవలసి వస్తోంది. పంటలకు నష్టం కలిగించే పురుగుల్ని తినే స్థానిక పిట్టలూ, వలస వచ్చే పిట్టలూ తగ్గిపోతున్నాయి. పరపరాగ సంపర్కంలో తోడ్పడే సీతాకోక చిలుకలు వంటివి అరుదయిపోతున్నాయి. మొండి పశులయిన కాకి, పిచ్చు

కలు కూడా ఇప్పుడు తక్కువ సంఖ్యలో మాత్రమే కనపడుతున్నాయి. నేలను సారవంతం చేసే వానపాములు, నత్తలు, జలగలు వంటివి, వరి పొలాల్లో చేపల వంటివి ఇప్పుడు లేకుండా పోయాయి. గత మూడు దశాబ్దాలుగా కప్పల కాళ్ళకు మంచి ఎగుమతి మార్కెట్ ఉంది. ఈ కారణంగా కప్పల సంఖ్య తగ్గిపోయింది. కప్పలు, పురుగుల్ని తిని మేలు చేసేవి. పాములకు, పక్షులకు ఆహారంగా ఉపయోగపడేవి. ఒకప్పుడు ఉప్పుటేరులో డాల్ఫిన్ చేపలు తరచు కనపడుతుండేవి. అదేవిధంగా తీరప్రాంతంలో కృష్ణా జిల్లాలో మొసళ్ళు, తాబేళ్ళు వుండేవి. అవన్నీ అంతరించిపోయాయి. గోదావరి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పొలస అనే వలస చేపలు ఈనాడు చూద్దామన్నా లేవు. పురుగుల మందులు విచక్షణారహితంగా వాడటం వల్ల వాటి దుష్ప్రభావాలు మనుషులపైనా, పశువులపైనా పడుతున్నాయి. బహుశ సమీప భవిష్యత్తులోనే వీటి వాడకం తగ్గించవలసి వుంటుంది. దానికి తగినట్టు పంటల వైవిధ్యం తదితర వ్యవసాయ విధానాలను అవలంభించాల్సి వుంటుంది.

డెల్టా ప్రాంతంలో పారిశ్రామిక కాలుష్యం రోజు రోజుకీ పెరుగుతుంది. వ్యర్థపదార్థాలను మురుగు కాలవల్లోకి సముద్రంలోకి పంపించవచ్చుననే వుద్దేశంతో అనేక కొత్త పరిశ్రమల్ని ఈ ప్రాంతంలో నెలకొల్పుతున్నారు. ఎన్నో జాగ్రత్తలను తీసుకుని కాలుష్యాన్ని అరికట్టకపోతే ముందుముందు పరిస్థితి అదుపు తప్పుతుంది. డెల్టా రైతు ఈ రోజు ఏమాత్రం సంతోషంగా లేడు. తాను విధి రాతకు తల ఒగ్గి పిల్లలకు మాత్రం చదువు చెప్పించి వుద్యోగాలకు పంపించెయ్యాలన్నదే అతని ధ్యేయం. తనలాగే తన పిల్లలకూ మట్టి పిసుక్కోని, మన్ను బొక్కే గతి పట్టకూడదని అతని తాపత్రయం.

140 సంవత్సరాలుగా సాగునీటి జలాలు పొందుతున్నా రైతు ఈ పరిస్థితిలో వున్నాడంటే – ఇది, మొత్తంగా సామాజిక, ఆర్థిక, జీవావరణ రంగాలలోని క్షీణతకు నిదర్శనం కాదా? పథకాలు చేపట్టి, పరిపూర్తి చెయ్యగానే సరిపోదు. వాటి నుంచి వుత్పన్నమయ్యే సామాజిక, జీవావరణ సమస్యలను బేరీజు వేసి, వాటి నివారణ కోసమూ ఆలోచించాలి. కాలయాపన చేయక తగిన వ్యూహంతో మొట్టమొదట పంటల వైవిధ్యాన్ని పెంపొందించాలి. పంటలతో పాటు చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, పందుల పెంపకం వంటివి చేపట్టాలి. భూసారాన్ని నిరంతరం కాపాడుతుండాలి. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

—డాక్టర్ కె. శ్రీరామకృష్ణయ్య

# గ్రామ సీమలకు ఆవరువులు చెరువులు

**11-9-1990**

సేద్యపు నీటి సౌకర్యాలనేవి ఆధునిక యుగానికి పరిమితమయినవి కావు. నీటి పారుదల సదుపాయాలు కల్పించాలని వేదాలు ఉద్బోధించాయి. నీటి పారుదల పథకాల నిర్మాణ పద్ధతులను బౌద్ధ గ్రంథాలు వివరించాయి. చెరువుల నిర్మాణంలో వాటి నిర్వహణలో రాజు, ప్రజలు నిర్వర్తించ వలసిన బాధ్యతలను, విధులను కౌటిల్యుని అర్థశాస్త్రం నిర్దేశించింది. నీటి పారుదల కళను కాశ్యప తదితర మహర్షులు సుసంపన్నం కావించారు. చెరువు నిర్మాణ కళను వివరిస్తున్న క్రీస్తుశకం 1369 పోరుమామిళ్ళ (కడప జిల్లా) శాసనం అపూర్వమయినది. ఇటువంటి శాసనం భారత దేశంలో ఇంకెక్కడా లేదు. మతపరమైన ఏడు పవిత్ర కార్యక్రమాలలో తటాక నిర్మాణం ఒకటి. నదులు, లోయలు, ఎగుడు దిగుడు ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ నైసర్గిక, స్వరూప విశేషాలు. వర్షాకాలంలో మాత్రమే వానలు కురుస్తాయి. ఇవి మామూలు వర్షాలు. నీటి పారుదల సదుపాయం నిరంతరంగా వుండడానికి పంటలు బాగా పండడానికి వాన నీటిని నిలువ చేయటం అవసరమని భావించారు. మిగులు జలాలను నిలువచేయడం అవసరమని భావించారు. మిగులు జలాలను నిలుపచేసే విధానం విజ్ఞతతో, పట్టుదలతో ఏడవ శతాబ్దినుంచి అమలు జరుగుతోంది. దక్షిణ భారత దేశం అంతట, ఆంధ్రప్రదేశ్ అంతట, చిన్న పెద్ద చెరువులు అనేకం నిర్మించారు.

ఈ రోజు రాష్ట్రంలో దాదాపు 11 వేల పెద్ద చెరువులున్నాయి. ఇందులో ప్రతి చెరువు కింద 2 వందల ఎకరాలకు మించి నీటి పారుదల సదుపాయం లభ్యమవుతున్నది. ఇవిగాక

40 శేల చిన్న చెరువు లున్నాయి. ఈ చెరువుల కింద చిన్నతరహా ఆయకట్లు సాగవున్నాయి. అయితే, స్వాతంత్ర్యానంతర అలక్ష్య ధోరణి కారణంగా ఈ విషయంలో సరైన గణాంక సమాచార మయినా అందుబాటులో లేదు.

చెరువుల నిర్మాణం ఫలితంగా భూగర్భజలాల వినియోగానికి అవకాశం ఏర్పడింది. తరులతాసంపద విస్తరిస్తూ వర్ధిల్లుతున్నది. ఏటా సేద్యానికి స్థిర విస్తీర్ణాన్ని నిర్ధారించ గలుగుతున్నారు.

చెరువుల సంఖ్య పెరగడంతో పోడు తరహా (పంటలుమార్పు) సేద్యాల అవసరం తగ్గిపోయింది. నిశ్చిత ప్రాంతంలో చెరువుల కింద స్థిరమయిన నీటి పారుదల సదుపాయం ఏర్పడడంతో సంచార జీవితం కనుమరుగై స్థిర గ్రామాలు రూపొందాయి. చిన్న చిన్న చెరువులు నిర్మితమయి పర్యావరణం మెరుగుపడింది.

గ్రామాల సామాజిక జీవనం పతాకస్థాయికి వచ్చింది. ఈ గ్రామాలలో ఆహారం, ఇంధనం, పశువుల మేత సమృద్ధంగా లభించాయి. మనుషులు పశువులను పెంచుతూ, ఆహారాన్ని సేకరిస్తూ బతికిన పురాతన కాలంలో అడవుల్లో, పర్వత సానువుల్లో చిన్న చిన్న 'గోరింటలు' నిర్మించారు. కుంటల్లో బిబ్బలు తయారయితే ఆ సారవంతమయిన మట్టిని సేద్యానికి ఉపయోగించారు. నిర్మించిన కుంటలు దిబ్బలతో నిండగానే సేద్యానికి ఉపయోగించేవారు. వేరుగా కుంటలు తయారయ్యేవి ఇలా కొనసాగేది. క్రమంగా ప్రభుత్వాధికారాలు పెరిగాయి. ప్రభుత్వం పరిధి విస్తరించింది. అనుభవాలు, పరిజ్ఞానం, పెరిగాయి. దీనితో మైదానాల్లో, లోయల్లో పెద్ద తటాకాల నిర్మాణం మొదలయింది. పశ్చిమ దేశాలలో, ఉత్తర భారత దేశంలో తటాకాల నిర్మాణానికి బానిస కూలీలను నియమించేవారు. దక్షిణ

భారత దేశంలో బానిస కూలీలను వినియోగించ లేదు. ప్రభుత్వం శాంతి సమయాల్లో కూలీలను సమీకరించి చెరువులను నిర్మించేది. ఒక పవిత్ర విధిగా ధర్మకార్యంగా చెరువులను నిర్మించారు. అవి చిన్న చెరువులయినా అందమయినవి. కొన్ని వందల సంవత్సరాలయినా నేటికీ ఉపయోగ పడుతున్నాయి. ఆధునిక యుగంలో నిర్మించిన రిజర్వాయర్లు కొన్ని త్వరితంగా నిష్ప్రయోజనం కావడమే విషాదం. ప్రకృతి వనరులనదగిన వెనుకటి చెరువులు సేద్యానికి స్థిరత్వం చేకూర్చి పర్యావరణాన్ని అభివృద్ధి చేసి, గ్రామ సమాజ నిర్మాణానికి దోహదపడి, జనజీవితంలో అవినాభావ భాగమయ్యాయంటే అత్యుక్తి కాదు. చెట్టూ చేమలకు, ప్రాణకోటికి మధ్య నాటి చెరువులు సమతూకాన్ని సాధించగలిగాయి. ఆనాడు నిర్మించిన వేలాది తటాకాల వల్ల రూపొందిన సామరస్య పర్యావరణ వ్యవస్థ ఫలితాలను ఈరోజు మనం అనుభవిస్తున్నాం.

## గతకాలపు నైపుణ్యానికి నీరాజనాలు

ఆంధ్రప్రదేశ్‌లో గల సాగుకు లాయకయిన 105 లక్షల హెక్టార్ల భూమిలో చెరువుల కింద నీటి పారుదల సదుపాయం వున్న భూమి 10.87 లక్షల హెక్టార్లు. బావుల కింద సాగవుతున్న భూమి 8.38 లక్షల హెక్టార్లు. ఇది చెరువుల వల్ల చేకూరుతున్న పరోక్ష లాభం. చెరువులు, బావుల కింద సాగవుతున్న మొత్తం భూమి సాగుకు లాయకయిన మొత్తం భూమిలో 18.3 శాతం, నీటి పారుదల వున్న మొత్తం భూమిలో దాదాపు 50 శాతం చెరువులు, కుంటలు వారసత్వంగా లభించిన సంపదలు.

పల్లవులు, చోళులు, తూర్పు చాళుక్యులు, గజపతులు కోస్తా మైదాన ప్రాంతాలలో లోతులేని అనేక తటాకాలను నిర్మించారు.

కాకతీయ రాజులు, విజయనగర పాలకులు లోతయిన పెద్ద చెరువులను నిర్మించారు నాటి సాంకేతిక నైపుణ్యానికి ఈ చెరువులు నీరాజనాలు, స్థానిక ప్రభువులు, పాలెగాళ్ళు, ఆయా తెగల పాలకులు చెరువుల నిర్మాణ కార్యక్రమాన్ని చురుగ్గా ముందుకు తీసుకెళ్లారు. ఈ రంగంలో బ్రిటీష్ పాలకులు చేసింది శూన్యం. తరాల కిందట రాజులు నిర్మించిన చారిత్రక తటాకాల ఫలాలనే, ఈ నాటికి అనుభవిస్తున్నాం. వీటిని శ్రద్ధగా కాపాడుకోవాలన్న కీలక విషయాన్ని మాత్రం ఈ రోజు ప్రభుత్వాలూ ప్రజలు విస్మరించారు. ఇది శోచనీయం, నాటి తటాకాల నిర్వహణకు నేడు తీసుకుంటున్న చర్యలు ఎంతమాత్రం సంతృప్తికరంగా లేవు. చెరువుల నిర్వహణ బాధ్యత ఆయకట్టుదారులదని కౌటిల్యుడు అర్ధశాస్త్రంలో వివరించారు. బ్రిటీష్ పాలకులు చెరువుల నిర్వహణను అలక్ష్యం చేశారు. ఈ విషయంపై బ్రిటీష్ పార్లమెంటులో తరచు చర్చలు జరిగేవి. తరతరాల సంప్రదాయాలు తరిగిపోతున్నట్లే ప్రాచీన తటాకాలు దెబ్బతింటున్నాయి, పర్యవసానంగా వరదలు ముంచెత్తుతున్నాయి.

1989 ఆగస్టు భారీ వర్షాల కారణంగా 3 వేల పెద్ద చెరువులు, మరెన్నో వేల చిన్న చెరువులు దెబ్బతిని, వరదలు పొంగి ప్రాణనష్టం, ఆస్తినష్టం విపరీతంగా సంభవించింది.

కొన్నిటిని మినహాయిస్తే చాలా చెరువుల కట్టలు ప్రమాణాలకు అనుగుణంగా లేవు. తక్కువ స్థాయి ప్రమాణాల కారణంగా నీటిమట్టం ఏమాత్రం పెరిగినా ఈ చెరువులు తట్టుకోలేవు వాటి శక్తి తక్కువ కనుక వరదలను అదుపు చేయలేవు. సాధారణంగా ఈ చెరువు కట్టల పైన ఎటువంటి అచ్ఛాదన ఉండదు. అందువల్ల, అవి వర్షాల తాకిడిని భరించలేవు, కట్టలు తరచుగా తరిగి, తెగుతుంటాయి. భూగర్భ సంబంధమయిన తరుగుదలతో కట్టలు సులభంగా నష్టపడతాయి.

కలుపు మొక్కలు పెరిగి కట్టలు ఇటీవలి కాలంలో బాగా దెబ్బ తిన్నాయి. చాలా ఆనకట్టలు ఉత్తరం నుంచి దక్షిణానికి ఉంటాయి. కనుక తరంగాల తాకిడి తీవ్రంగా వుంటుంది. తుఫాను వచ్చినప్పుడు వరదలు గరిష్ట జలమట్టంపైన కట్టను ముంచెత్తుతాయి. కొన్ని సందర్భాలలో వరదనీరు కట్టల మీదనుంచి ప్రవహించటం వల్ల కట్టలు తెగుతాయి. మిగులు నీటికోసం నిర్మించిన కలింగులాలను మూర్ఖంగా ఉపయోగించటం వల్ల చెరువులు తెగి ప్రమాదం ఏర్పడుతుంది. అత్యవసర పరిస్థితిలో (భారీ వర్షాలు కురిసినపుడు) ఆయకట్టు దారులు, డన్‌బందా ఇనాముదారులు అనుకూల స్థలంలో చెరువుకు గండిపెట్టి వరదనీటిని బయటికి వదిలి చెరువును కాపాడేవారు. స్వాతంత్ర్యానంతరం చెరువుల తీరస్థలాలను పట్టాలుగా ఇస్తున్నారు. చెరువులు తెగడానికి ఇదొక ప్రధాన కారణం.

## నేడు కట్టలు తెగిన నిర్లక్ష్యం

చెరువు పూర్తిగా నిండగానే, నీరు గరిష్ఠ స్థాయికి రాకముందే ఈ పట్టాదారులు, చెరువుకు గండి పెడతారు ఆ విధంగా, దిగువ చెరువు లన్నిటికీ గండి పడుతుంది. చెరువుల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం చేపట్టిన తరువాత ఆయకట్టుదారులలో శ్రద్ధాసక్తులు సన్నగిల్లాయి. వానలు కురుస్తున్నప్పుడు చెరువుల వద్దకు వెళ్లడం మానేశారు. తమ పవిత్ర విధిని వారు విస్మరించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు చెరువును కాపాడే విధి నిర్వహించడానికి గ్రామాలలో సరైన నాయకత్వం లేదు. దీనివల్ల కూడా తరుచు చెరువులు తెగుతున్నాయి. ఊళ్ళు మునుగుతున్నాయి. చెరువుల మరమ్మతుకు నిధులు సరిపోవటంలేదు. (నేడు రాష్ట్రంలో వున్న చెరువులన్నిటి విలువ దాదాపు 3 వేల కోట్ల రూపాయలు. ఒకటి శాతం తరుగుదల లెక్క వేసినా మరమ్మతులు, పునరుద్ధరణ మీద 30 కోట్ల రూపాయలు

ఖర్చు పెట్టవలసి వుంటుంది. ఖర్చు పెట్టడం లేదు. నిర్వహణ నిమిత్తం ఏటా ఇస్తున్న దాదాపు రూ. 5 కోట్ల మొత్తాన్ని ఇతర ఖర్చుల కోసం వినియోగిస్తున్నారు.)

ప్రతి సంవత్సరం చిన్న తరహా నీటి పారుదల పద్దు కింద కొత్త చెరువుల నిర్మాణం కోసం రూ. 20 కోట్ల నుంచి రూ. 40 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. నీటి పారుదల విస్తరణ అవసరమే అదే సమయంలో పాత నీటి వనరుల పట్ల శ్రద్ధ చూపాలి. చెరువుల కింద నీటి వినియోగం జాగ్రత్తగానే జరుగుతుంది. ఎందుకంటే నీటి వినియోగంలో వినియోగదారుల నిర్ణయాలే, అంతిమ నిర్ణయాలు అవుతాయి. పంటల టెక్నాలజీని పూర్తిగా మెరుగు పరచలేదు.

కరువు కాటకాలు, వరదల కారణంగా ప్రతి సంవత్సరం చెరువుల కింద సాగవుతున్న భూమి విస్తీర్ణం ఒక్కొక్క తీరుగా వుంటున్నది. 1980 - 81 నుంచి 1984 - 5 వరకు నీటి పారుదల సదుపాయం పొందిన కనిష్ఠ భూ విస్తీర్ణం 19.1 లక్షల ఎకరాలు, గరిష్ఠ భూ విస్తీర్ణం 26.9 లక్షల ఎకరాలు. సగటున 25 శాతం భూమికి రెండవసారి నీరు లభిస్తున్నది.

చెరువులను వదులుకోలేము. గ్రామీణ ప్రాంతాలలో సామాజిక జీవనం చెరువులతో ముడిపడివుంది. హిందువులు, ముస్లింలు యుద్ధాలలో స్త్రీలు, పిల్లలు అన్న విచక్షణ లేకుండా హత్యాకాండ జరిపారు. చెరువులకు మాత్రం నష్టం కల్గించలేదు. ఈనాడూ చెరువులు దెబ్బతినకుండా జాగరూకత వహించటం అవసరమే.

భూమి పరిమిత వనరు, చెరువులు ఆక్రమించే స్థలం గణనీయంగా వుంటుంది. బాగా వర్షాలు పడే జిల్లాలలో 0.5 ఎకరం చెరువు గర్భం వల్ల ఒక ఎకరం భూమి సేద్యమవుతున్నది. కరువు జిల్లా

అనంతపూర్‌లో ఒక ఎకరం సేద్యానికి 1.25 ఎకరాల చెరువు గర్భం అవసరమవుతున్నది. మొత్తం మీద చెరువులు ఆక్రమిస్తున్న భూవిస్తీర్ణం 15 నుంచి 20 లక్షల ఎకరాల వరకు వుంటుందని అంచనా. రాష్ట్రంలోని సాగు భూమిలో ఇది దాదాపు 7 శాతం. చాలా భూమి చెరువుల నీటిలో మునిగివుంది. ఇది విపరీత మూల్యం. చెరువు తీరంలో అడ్డుకట్టలు కట్టడం వంటి చర్యల ద్వారా కనీసం 5 లక్షల ఎకరాల భూమిని తిరిగి సాగులోకి తీసుకురావచ్చు. బబూల్ చెట్ల వంటి చెట్లను పెంచడానికి దాదాపు 5 లక్షల ఎకరాలను ఉపయోగించవచ్చు. ముంపు భూమిలో మత్స్యక్షేత్రాలను అభివృద్ధి పరచి గణనీయ ఆదాయాన్ని సంపాదించవచ్చు.

చెరువులలో ఇసుక దిబ్బలు ఏర్పడడం ఒక పెద్ద సమస్య. ఇటుకల, పెంకుల ఉత్పత్తికి ఈ ఇసుకను స్వేచ్ఛగా ఉపయోగించుకోనివ్వడం ఒక మార్గం చాలా చెరువులను, ముఖ్యంగా కాటక ప్రాంతాల చెరువులను పడపోత చెరువులుగా మార్చి, రెండింతల భూమికి నీటి పారుదల సదుపాయం కల్పించవచ్చు.

దశలవారీగా చెరువులను మెరుగు పరచినట్లయితే అదనపు పంటలు, మత్స్యపరిశ్రమ అభివృద్ధి, రెవెన్యూ ఆదాయం తదితర రూపాలలో రూ. 130 కోట్ల హెచ్చు లాభం చేకూరవచ్చని అంచనా. అంతేగాక మరికొన్ని సామాజిక ప్రయోజనాలూ చేకూరతాయి. వ్యవసాయానికి అనువయిన భూములను దాదాపు రెండు లక్షల మంది రైతులకు ఇవ్వవచ్చు. భూగర్భ జలాలను నిరంతరంగా వినియోగించడానికి వీలుంటుంది. త్రాగే నీటి సమస్య పరిష్కారమవుతుంది. మనుషులకు, పశువులకు ఏడాది పొడవునా చేతినిండా పని వుంటుంది. ఉత్పత్తులు పెరుగుతాయి. రవాణా వ్యయభారం లేకుండానే గ్రామీణ ప్రజల అవసరాలు పూర్తి అవుతాయి. ఇన్ని అదనపు లాభాలు

చేకూరుతున్నప్పుడు చెరువులన్నిటినీ మెరుగు పరచడానికి దాదాపు రూ. 2 వేల కోట్ల పెట్టుబడిని పెట్టటంలో ఇబ్బంది వుండకూడదు. చెరువులను మెరుగు పరచే కార్యక్రమాన్ని దశలవారీగా ఇరవై ముప్పై ఏళ్ళ కాలంలో అమలు జరుపవచ్చు. ఇందులో భూమి సేకరణ సమస్య వుండదు. నిజానికి వ్యవసాయం నిమిత్తం అదనపు భూమి విడుదల అవుతుంది. చెరువు లన్నింటిని క్రమంగా మెరుగుపరచి ఒక స్థాయికి తీసుకురావడానికి వివిధ చర్యలు తీసుకోవలసి వుంటుంది. పెద్ద వయినా, చిన్నవయినా చెరువులన్నీ ఒక అధికార వ్యవస్థలో వుండాలి. చెరువులలోకి నీరు రావటం ఎక్కడ మొదలవుతుందో అక్కడే మెరుగుదల చర్యలు ప్రారంభం కావాలి. నీటి మునక ఆఆయకట్టును, తీరువా ఆయకట్టును గుర్తించి పరిరక్షించాలి. చెరువు తీరాల్లో భూ ఆక్రమణలను నిరోధించాలి. తీర భూములను సేద్యానికి, గృహ నిర్మాణానికి కేటాయించే విధానం మీద పునరాలోచించాలి. చెరువులలోని ఇసుక మేటలను ఎవరు, ఏ పనికి తీసుకెళ్లడానికయినా అనుమతించాలి. చెరువుల తీరంలో చెట్లు నాటి పెంచాలి. కట్టల మీదికి పశువులను రానివ్వకూడదు. క్రమబద్ధీకరణ సదుపాయాంతో తూములు ఏర్పాటు చేయాలి. దక్షిణ భారత దేశంలో చెరువుల ద్వారా నీటి పారుదల అపూర్వమయినది, విశిష్టమయినది. పలుచోట్ల గ్రామీణ ప్రాంతాల జీవనానికి చెరువులు, కుంటలు ప్రాణాధారం. రాజవంశాలన్నీ చెరువుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చాయి. తరతరాలనుంచి వారసత్వంగా వస్తున్న తటాక సంపదను అలక్ష్యం చేయరాదు. ఇప్పటికయినా చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి పట్ల తగినంత శ్రద్ధ చూపితే పెట్టుబడి కన్నా ఎన్నో రెట్లు అధికంగా లాభాలు చేకూరుతాయి.

— డాక్టర్ కె. శ్రీరామకృష్ణయ్య

# పోడు వ్యవసాయం - పునరావాసం

ప్రపంచం అంతటా భూతలంలో మూడవ భాగం సుమారు 360 వేల చదరపు కిలోమీటర్ల పోడు వ్యవసాయం కింద ఉంది. ప్రపంచ జనాభాలో 8 శాతం ప్రజలకు అంటే 250 లక్షల మందిని ఈ వ్యవసాయం పోషిస్తున్నది. పోడు వ్యవసాయం ఆఫ్రికా, దక్షిణ ఆసియాలో విభిన్న జాతుల ప్రజలు విభిన్నమైన పద్ధతులతో అనేక రకాల పంటలను పోడు పద్ధతిలో పండిస్తున్నారు. ఆఫ్రికాలో పోడు వ్యవసాయం మొత్తం వ్యవసాయంలో మూడవ భాగం కంటే ఎక్కువే. మన దేశంలో కేంద్ర వ్యవసాయ శాఖవారి లెక్కల ప్రకారం పదహారు రాష్ట్రాల్లో 68 జిల్లాల్లో 223 సమితులలో 99.5 లక్షల హెక్టార్ల భూమిలో ముఖ్యంగా కొండ ప్రాంతాలలో పోడు చేస్తున్నారు. గిరిజనులలో 12 శాతం అంటే 6 లక్షల కుటుంబాలకు పోడు ప్రధాన జీవనాధారం.

హోం మంత్రిత్వ శాఖ నివేదికల బట్టి ఈ దశాబ్దంలో పోడు భూములు కుటుంబానికి 98 హెక్టార్ల నుండి 0.86 హెక్టార్లకి తగ్గింది. అంటే పోడు మానేశారని కాదు భూమికి సత్తువ తగ్గి అడవి లేక కుటుంబాలు పోడు తగ్గించుకున్నారు. పుల్లలమ్ముకోవడం - కూలీ వంటి వాటివైపు మళ్లారు.

పోడు విస్తీర్ణం జిల్లా జిల్లాకు మారుతున్నది. విశాఖ జిల్లా 21,529 హెక్టార్లు, తరువాత విజయనగరం జిల్లా 7,396 హెక్టార్లు, తూర్పు గోదావరి జిల్లా 7,252 హెక్టార్లు, సీతంపేట 5,282 హెక్టార్లు మొత్తం ఈ నాలుగు జిల్లాలో పోడు 41,459 హెక్టార్లు, ఇది అన్ని రిజర్వ్‌లో పోడు మాత్రమే. రిజర్వ్‌లో పోడు (1980 కి ముందు) వివరాలు జిల్లావారీగా ఇలా ఉన్నాయి.

శ్రీకాకుళం 549.31 హెక్టార్లు, విజయనగరం 3200 హెక్టార్లు, విశాఖ 3813 హెక్టార్లు, తూర్పు గోదావరి 483.72 హెక్టార్లు, పశ్చిమ గోదావరి 42.55 హెక్టార్లు, వరంగల్ 7246 హెక్టార్లు, అదిలాబాదు 33177.16 హెక్టార్లు. ఇవన్నీ ప్రభుత్వం వారి లెక్కలే.

ఈ లెక్కలో విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లో సామంతులు చేస్తున్న పోడు లెక్కించలేదు.

ఒక అటవి శాఖాధికారి గిరిజన సంక్షేమ శాఖవారి లెక్కలను ఉటంకిస్తూ 1984 – 1987 మధ్యకాలంలో అంటే గిరిజన సంక్షేమ పథకాలు ముమ్మరంగా అమలు జరిగిన కాలంలోనే పోడు 48,848 హెక్టార్ల నుండి 62,281 హెక్టార్లకు పెరిగింది అని విశ్లేషించారు. పోడు చేసే కుటుంబాలు 1984 లో 49,549 నుండి 1987 లో 61857 కు అంటే పదివేల కుటుంబాలు పెరిగాయి.

గిరిజన సంక్షేమం వారి లెక్కల ప్రకారం రిజర్వ్ ఫారెస్టులో 1990) 1980 నాటికి ముందున్న పోడు.

| | విస్తీర్ణం | కుటుంబాలు |
|---|---|---|
| 1. శ్రీకాకుళం | 549.31 | 606 |
| 2. విజయనగరం | 3200 00 | 3608 |
| 3. విశాఖపట్నం | 3813.00 | 1297 |
| 4. తూర్పు గోదావరి | 483.72 | 111 |
| 5. పశ్చిమ గోదావరి | 42 55 | 9 |
| 6. అదిలాబాదు | 33177 16 | 5471 |
| 7. వరంగల్ | 7246.00 | 2590 |
| | 48511.74 | 13692 |

| జిల్లావారీగా ఆ వివరాలు ఇవి | మొత్తం గిరిజన జనాభా(1981) | అడవీ భూములు | 1984 సర్వే కుటుంబాలు | పోడు విస్తీర్ణం | 1987 సర్వే కుటుంబాలు | పోడు |
|---|---|---|---|---|---|---|
| ఖమ్మం | 4.30 లక్షలు | 8.34 ల. హెక్టార్లు | 6.216 | 6,310 | 6,216 | 6,310 |
| విశాఖ, విజయనగరం జిల్లాలు | 3.45 | 4.11 | 32,832 | 33,506 | 33,432 | 33,554 |
| అదిలాబాద్ | 2 73 | 7.07 | 900 | 1.000 | 900 | 1,000 |
| తూర్పు గోదావరి | 1,43 | 3.23 | 1,595 | 3,284 | 13.283 | 16,669 |
| శ్రీకాకుళం | 1.03 | 0.69 | 8,006 | 4.748 | 8,006 | 4,748 |
| మొత్తం | 12,94 | 23.44 | 49,549 | 48,848 | 61,837 | 62,281 |

# తప్పుడు పట్టాలకు తప్పనిసరి పరిహారం

తూర్పు గోదావరి జిల్లా ఎల్లవరం నియోజక వర్గంలో రాజకీయ దురంధరుడుగా పేరుమోసిన ఒక కీర్తిశేషుడైన మాజీ శాసన మండలి సభ్యుడు పదహారు మంది గిరిజనులకు దట్టమైన రిజర్వు అడవులలోని నులకమద్ది గ్రామం(వై. రామవరం మండలం)లో 'డి' నమూనా పట్టాలిప్పించాడు. ఎల్లవరం తాలూకా తహసిల్దారు ఈ పట్టాలిచ్చాడు. ఈ పట్టాలు అడవులతో నిండి ఉన్నాయి. కాబట్టి ఈ భూములలో చెట్లు నరకనివ్వ వద్దని కలక్టరును నిర్బంధిస్తూ వచ్చింది. జిల్లా అటవీశాఖ. ఈ కేసు కోర్టులన్నీ తిరిగి సుప్రీంకోర్టు చేరింది. అటవీశాఖవారు గిరిజనులను భూమి చేసుకోనివ్వడం లేదు, బతకనివ్వడం లేదు అని పట్టాదార్లు వారి తాబేదార్లు విజయవంతంగా వాదించారు. ఈ భూమికి ప్రత్యామ్నాయంగా భూమి చూపించవలసినదిగాను, ఇంతకాలం చెట్లు నరికి వ్యవసాయం చేసుకోకుండా గిరిజనులను నిరోధించినందుకుగాను తగినంత పరిహారం ఇవ్వవలసినదిగాను సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు నెలలలో తమ ఉత్తర్వులు అమలు జరగాలని కూడా కోర్టు షరతు పెట్టింది.

'డి' నమూనా పట్టాలను రెవిన్యూ డివిజనల్ అధికారులు రద్దు చేయవద్దు. పట్టాలు రద్దు చేసే ప్రయత్నాలకు బదులు - అడవి నరకకుండా చూడాలనే దిశగా అటవీశాఖ ప్రయత్నాలు ప్రారంభించడంతో మొత్తం కార్యక్రమం పెడదారి పట్టింది. మొత్తానికి అడవి మిగిలింది. తీర్పు ఫలితంగా పట్టాదార్లు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా పరిహారం పొందబోతున్నారు. ఈ సొమ్ము పట్టాదారు తరపున ప్రాజెక్టు ఆఫీసరు బ్యాంకులో వేయాలి.

5 హెక్టార్ల భూమి చొప్పున సర్వే నెం. 13/1, 11/1, **14/2, 9/2, 7/1,** 12/**2**, **7/3,** **13/3**, 8/**1**, **10**/1, 8/**2**, 11/3, **10/2, 14/2, 9/1,** 12/1 లలో ఉన్న ఈ పట్టాలలో నులకమద్ది గ్రామానికి చెందిన గిరిజనులు ఎవ్వరూ లేరు.

వై. రామవరం మండలంలోని యార్లగడ, వై. రామవరం చిరునామా ఇచ్చిన ఇద్దరు మహిళలు వంద కిలోమీటర్ల దూరాన రంపచోడవరం ప్రక్కన రంప గ్రామానికి చెందినవారు. ఒక గిరిజన మాజీ యం. ఎల్. ఎ. చుట్టాలు. నలుగురు కొమరాడ గ్రామానికి చెందినవారు. బందవాడవారు ఇద్దరు, యార్లగడ్డవారు ఇద్దరు, దార్లలోవవారు ఒకరు.

వీళ్ళలో వాసిరెడ్డి లక్ష్మి అనే యార్లగడ్డ వాస్తవ్యురాలు. ఈమె 'డి' పట్టాను గతంలో రద్దు చేసినట్టుగా తెలిసింది.

# తూర్పు గోదావరిలో అడవి వివరాలు

| రేంజి పేరు | మొత్తం విస్తీర్ణం చ.కి.మీ. | రిజర్వ్ అ. చ.కి.మీ. | సెక్షన్లు | బీట్లు |
|---|---|---|---|---|
| కాకినాడ | 1908.00 | 340.64 | 3 | 9 |
| గోకవరం | 1005.08 | 215.14 | 3 | 17 |
| సూదికొండ | 979.00 | 157.38 | 3 | 13 |
| ఏలేశ్వరం | 2035.09 | 683.67 | 4 | 25 |
| అడ్డతీగల | 1000 00 | 624.59 | 4 | 15 |
| రంపచోడవర | 4040.04 | 211.02 | 3 | 13 |
| | 16070.00 | 2232.04 | 20 | 92 |

అతి పెద్ద విస్తీర్ణం గల బీట్లు :-

| | విస్తీర్ణం | | |
|---|---|---|---|
| కుట్రవాడ | 173.89 | చ.కి.మీ. | రంపచోడవం రేంజి |
| వాలమూరు | 155.83 | ,, | ,, |
| బైరవపాలెం | 148.09 | ,, | కాకినాడ |
| తంగనకోట | 138.28 | ,, | అడ్డతీగల |
| పుల్లంగి | 116.80 | ,, | రంపచోడవరం |

అతి చిన్న విస్తీర్ణం గల బీట్లు :-

| | | | |
|---|---|---|---|
| సరెమెట్ట | 4.27 | చ.కి.మీ. | కాకినాడ రేంజి |
| రంప ఎర్రంపాలెం | 4.84 | ,, | సూదికొండ |
| టి. పాలెం (దక్షిణం) | 5.00 | ,, | ,, |
| టి. పాలెం (ఉత్తరం) | 5.15 | ,, | ,, |
| టి. పాలెం (తూర్పు) | 5.16 | ,, | ,, |

రిజర్వ్ ఫారెస్టులో పోడు :-

జిల్లాలో మొత్తం 6214.85 చ. కి. మీ లలో సుమారు 35.95 చ. కి. మీ. సుమారు 9% మాత్రమే (3595 హెక్టార్లు) పోడు కింద ఉంది.

సామంత/కోదు తెగల ఆక్రమణలు :-

| | మొత్తం విస్తీర్ణం | ఆక్రమణ | పోడు వయస్సు | పెట్టిన కేసులు |
|---|---|---|---|---|
| కాకూరు రిజర్వ్ ఫారెస్టు | 7217.53 | 72.00 | 6- 8 సం.లు | 6 |
| సీలేరు ,, | 2009.00 | 800.00 | 4- 8 ,, | 7 |
| బస్తలూరు ,, | 868[illegible].01 | 348.00 | 5-15 ,, | 7 |
| అంటిలోవ ,, | 9673 96 | 50.00 | 10 ,, | 1 |
| పాలగొంది ,, | 3836.41 | 20 00 | 20 ,, | 2 |
| పుట్టకోట వెస్ట్ ,, | 266[illegible].63 | 431.00 | 10-20 ,, | 21 |
| పర్నివలస ,, | 3256.90 | 200.00 | 10-20 ,, | 3 |
| దుమ్మగొండి ,, | 8951.40 | 24 00 | 4- 5 ,, | 11 |
| దుచ్చెర్తి ,, | 2612.64 | 80.00 | 8 ,, | 18 |
| | హెక్టార్లు | 2025.00 | | 76 |

స్థానిక గిరిజనుల ఆక్రమణలు :-

| | మొత్తం విస్తీర్ణం | ఆక్రమణ | కాలం | పెట్టిన కేసులు |
|---|---|---|---|---|
| వేములకొండ రిజర్వ్ ఫారెస్టు | 2948.94 | 235.00 | 6- 8 | 27 |
| నూరుపూడి ,, | 1228.62 | 3.00 | 6- 8 | 2 |
| కొండమొదలు ,, | 4020.25 | 100.00 | 8 | 20 |

| | | మొత్తం విస్తీర్ణం | ఆక్రమణ | కాలం | పెట్టిన కేసులు |
|---|---|---|---|---|---|
| అరకు | ,, | 15399.85 | 182.50 | 8 | 8 |
| తుమ్మూరు | ,, | 10249.99 | 206.00 | 9 | లేవు |
| గద్దాడ | ,, | 683.92 | 15.00 | 7 | ,, |
| వేములకొండ | ,, | 726.37 | 20.00 | 7 | ,, |
| వెందులూరు | ,, | 446,78 | 400.00 | 15 | ,, |
| భూపతిపాలెం | ,, | 299.47 | 20.00 | 15 | ,, |
| మారేడుమిల్లి నార్త్ | ,, | 474.30 | 2.50 | 8 | ,, |
| ముసురుమిల్లి | ,, | 1057,36 | 49.80 | — | 2 |
| తుమ్మూరు | ,, | 2889.95 | 103.50 | — | 12 |
| ఏజెన్సీ వీరవరం | ,, | 1589.48 | 2.50 | 10 | లేవు |
| బోలగండ వెస్ట్ | ,, | 402,26 | 20,00 | 10 | ,, |
| బోలగొండనార్త్ | ,, | 1310.37 | 15.00 | 10 | ,, |
| పురుషోత్తపట్నం | ,, | 4264.51 | 30.00 | 6 | ,, |
| పుట్టకోట వెస్ట్ | ,, | 2663.63 | 49.00 | 10-20 | ,, |
| కోట నార్త్ 2 | ,, | 1262,61 | 3,20 | 6 | ,, |
| కోట | ,, | 3859.06 | 5.00 | 6 | ,, |
| చెందుర్తి | ,, | 595.70 | 24.80 | 8 | 2 |
| మెహనాపురం | ,, | 1091.43 | 16.00 | 8 | 5 |
| రాయపల్లి | ,, | 322.94 | 9.20 | 8 | 5 |
| పుంజరికొండ | ,, | 611.88 | 4.00 | 15 | 16 |
| తపసికొండ | ,, | 745.47 | 2,00 | 15 | 1 |
| వెదుల్లకొండ | ,, | 38.04 | 16,00 | 3-6 | 5 |

పై వివరాలను బట్టి 2/3 పోడు భూమి ఒరియావాళ్ళ కింద ఉన్నట్లు తెలుస్తుంది.

1985_1986 లో అడ్డతీగల రేంజిలో 14_5 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్టు నుండి పోలీసుల సాయంతో కొండపోడు చేస్తున్న గిరిజనులను తరిమి వేశారు. దాంట్లో టేకుతోట వేశారు. 1984 డిసెంబర్‌లో పోడు నరికిన 35 హెక్టార్లలో వి త్తనాలు చల్లకుండా నిరోధించ గలిగారు.

2) 1985-86లో అడ్డతీగల రేంజిలో 38 హెక్టార్లలో ఆక్ర మణలు నచ్చచెప్పి పోలీసుల సాయంతో తొలగించారు. 12,00 హెక్టార్లలో తీవ్రవాదుల ప్రతిఘటనల వల్ల టేకు మొక్కలు నాటలేకపోయారు.

3) 1986_87 19.0 హెక్టార్ల పోడు నుండి రంపచోడవరం రేంజిలో పోలీసుల సాయంతో తొలగించారు. కాని ఆక్రమణ దారులు నాటిన మొక్కలను పీకేశారు. కేసులు పెట్టడం జరుగుతున్నది,

4) గోకవరం రేంజిలో 18.0 హెక్టార్ల ఆక్రమణ నుండి 1986-87 లో పోలీసుల సాయంతో తొలగించారు. కాని ప్రజలు మళ్ళీ దున్నేశారు.

5) కాకూరు, బొడ్డంక గ్రామాల దగ్గర రిజర్వ్ అడవినుండి ఒరియావారిని పోలీసుల సాయంతో తొలగించాలని ప్రయత్నించారు, కాని పోలీసుశాఖ సలహా మేరకు ఆ ప్రయత్నం విరమించారు.

రెవిన్యూ అధికారులు ఈ అక్రమణలు జరగకుండా సహకరించరు సరిగదా ఒక్కొక్కసారి వాళ్లే ప్రోత్సహిస్తారు.

జిల్లా అటవీశాఖ నివేదిక - 1988

ఏజెన్సీ సంఘం ఈ గ్రామాల రైతులను పోడు వ్యవసాయం పేరిట వేధిస్తున్నారని ఒక కరపత్రం వేసింది.

1) చాపరాతిపాలెం, 2) రావులపాడు, 3) ఉలెంపాడు 4) తియ్యమామిడి, 5) వెదుల్లకొండ, 6) వంగలమడుగు, 7) జల్లూరు, 8) రాయిగూడెం, 9) వడిసకర్ర, 10) తుంగమడుగులు, 11) సెట్టిపల్లి, 12) బెంతులపాడు, 13) తాయిపల్లి, 14) దుప్పులపాలెం, 15) పొట్లూరు, 16) ఎరడాలబంద, 17) పుట్లపాలెం, 18) మామిడి పాలెం, 19) నూకరాయి, 20) సోమనపాలెం, 21) కోట, 22) ఎర్రగొండ, 23) నక్కలపాడు, 24) నేలారం, 25) చందర్తి, 26) లక్ష్మీపురం, 27) బురదకోట, 28) తోటమామిడి, 29) తుమ్మిసెలు, 30) సెనగనూరు, 31) కొప్పులకోట, 32) చేనంలోవ, 33) కన్నెర్ల, 34) వలసమద్ది, 35) చీడిమెట్ల, 36) లచ్చిరెడ్డిపాలెం, 37) దుప్పుల వలస, 38) పాముగండి, 39) పానూరు, 40) పాములమామిడి, 41) వాలమూరు, 42) బడిగుంట, 43) అన్నవరం, 44) నేలజర్త, 45) తోకరాయి, 46) చోడిరాయి, 47) కల్తూరు, 48) అబ్బాయిరెడ్డి పాలెం, 49) బందమల్లారం, 50) పనసలపాలెం, 51) గంగనూరు, 52) గుడ్లవాడ,

—o—

# పోలవరం ప్రాజెక్ట్ కింద మునిగిపోయే
## పొలాలు - పంటలు

| పంట | ప.గోదావరి | కృష్ణా | తూ.గోదావరి | విశాఖజిల్లా |
|---|---|---|---|---|
| వరి హెక్టార్లలో | 12,012 | 1,374 | 9,023 | 2,251 |
| చెరుకు | 1,849 | 214.5 | 1,409 | 351 |
| పండ్ల, కూరగాయల తోటలు | 2,774 | 322 | 2,112.5 | 327 |
| సజ్జ | 2,819 | 327 | 2,147 | 536 |
| పప్పుధాన్యాలు | 826 | 96 | 629 | 157 |
| రాగి | 501 | 58 | 382 | 05 |
| మిర్చి | 309 | 36 | 235 | 59 |
| నూనె గింజలు | 1,112 | 129 | 347 | 211 |
| పొగాకు | 847 | 98 | 645 | 161 |
| మొత్తం | 23,049 | 2.654 50 | 17.428.5 | 4.348 |

మొత్తం హెక్టార్లు 47.431

మునిగేభూమి :-

| | | |
|---|---|---|
| మొత్తం విస్తీర్ణం | 44,513 హెక్టార్లు | |
| అడవులు - తుప్పలు | 3,540 | 7.95 శాతం |
| పల్లం భూమి | 620 | 1.39 ,, |
| మెట్ట | 27,500 | 61.78 ,, |
| పోరంబోకు | 12,853 | 28.88 ,, |

| | విమాన సర్వే ప్రకారం | శాతం |
|---|---|---|
| 1) ఇళ్లు | 18.99 | 4.267 |
| 2) తోటలు | 1.42 | 0.319 |

| | | |
|---|---|---|
| 3) దట్టంగా అడవి | 37.99 | 8.319 |
| 4) పల్చగా అడవి | 44.08 | 9.902 |
| 5) తుప్పలు | 2.15 | 0.483 |
| 6) పచ్చికభూములు | 5.01 | 1.125 |
| 7) | 92.83 | 20.854 |
| 8) | 1.81 | 0.409 |
| 9) చెరువులు | 3.57 | 0.802 |
| 10) సాగుభూమి | 109,79 | 24.664 |
| 11) ఇసుక | 53,05 | 11.917 |
| 12. నదీప్రవాహం | 71.07 | 15.966 |
| 13. లంకలు (ద్వీపాలు) | 3.22 | 0.723 |

ఖమ్మం జిల్లాలో మునిగిపోయే అడవులు

| | |
|---|---|
| రేఖపల్లి కంపార్ట్‌మెంట్ | 20.07 హెక్టార్లు |
| వాలి సుగ్రీవ్ | 383.83 |
| రేపాక | 478.52 |
| రామచంద్ర | 514.67 |
| పుసుమామిడి | 40.15 |
| మట్టపల్లి | 333.2 |
| బండారుగూడెం | 140.50 |
| సీతారాంపురం | 60.22 |
| మొత్తం | 2000.00 హె. |

పాపికొండ అభయారణ్యంలో మునిగిపోయే ప్రాంతం

పాల్వంచ డివిజన్

| | | |
|---|---|---|
| 1) పేరంటపల్లి | 108.78 హె. | |
| 2) ఎక్స్‌టెన్షన్ I | 10.12 | మొత్తం |
| 3) ,, | 4,85 | 123.75 |

ఏలూరు డివిజన్

| | | |
|---|---|---|
| 4) సిరివాక | 103.93 | |
| 5) పాపికొండ | 200.00 | |
| 6) గొట్టపల్లి | 243.56 | 591.85 |
| 7) సింగంపల్లి | 39.00 | |
| 8) పైడిపాక | 5.26 | |

కాకినాడ డివిజన్

| | |
|---|---|
| 9) కొండమొదలు | 15.00 |
| మొత్తం | 730.60 హె. |

| తవ్వకాలు నిర్మాణాలకింద మునిగిపోయే అడవి | |
|---|---|
| కుడివైపు డామ్ రోడ్డు | 26.64 హె. |
| ఎడమవైపు రోడ్డు | 12.[illegible]8 |
| డామ్ ఇతర కట్టడాలకు | 85.52 |
| కార్యాలయం నిర్వాహణ వగైరాలకు | |
| మొత్తం | 1[illegible]9.61 హె. |

| ఈ అంకెల్లో తరువాత కొంత మార్పు జరిగింది | | |
|---|---|---|
| కాకినాడ డివిజన్ | 84.81 | అభయారణ్యం |
| ఏలూరు డివిజన్ (గడ్డపల్లి, సింగంపల్లి పైడిపల్లి) | 258.29 | రిజర్వ్ |
| పాల్వంచ | 209 76 | ఫారెస్ట్ |
| మొత్తం మీద | 712.[illegible] | |
| గోదావరి ఒడ్డున | 1396.25 హె. | |
| శబరి ఒడ్డున | 574.08 | |
| ఆనకట్ట కుడి ఎడమ ప్రక్కల | | |
| మొత్తం | 1970.31 హె. | |

భద్రాచలం ఫారెస్టు డివిజన్ వర్ణన :-

తూర్పుకు ఉత్తరానికి విస్తరించే కొండలతో నిండిన ఈ ప్రాంతాన్ని చీల్చుకొని శబరి, సీలేరు, సోకిలేరు దాని ఉపనదులు ప్రవహిస్తున్నాయి. ఈ భూభాగాన్ని 1) రేఖపల్లి, 2) శబరి - పెదవాగు అనే రెండు భాగాల కింద గుర్తించవచ్చు.

రేఖపల్లి జోన్‌లో గుట్టల సగటు ఎత్తు 275 మీటర్లు సోకిలేరు ఈ జోన్‌ను రెండుగా చీలుస్తుంది. దిగువ భాగంలో కొండలు 550 మీటర్ల అత్యధిక ఎత్తు, ఉత్తరాన 1220 మీటర్ల ఎత్తు కలిగి ఉన్నాయి. రేఖపల్లి జోన్‌లో ఉత్తరాన అలిమేరు వాగు, తడకవాగు,

తూరివాగు, పెద్దవాగు, ఇంతలూరువాగు, పాలవాగు మొదలైన చాలా దూరం ప్రవహించి శబరిలో కలుస్తున్నాయి. తూర్పున పాములేరు గొందివేరు గోదావరి నదిలో కలుస్తున్నాయి.

1927 నుండి 1973 మధ్య పెంచిన 107 హెక్టార్ల టేకు ప్లాంటేషన్ మునిగిపోయే అడవిలో ఉంది. పాపికొండలలో మునిగిపోయే ప్రాంతంలో ప్రస్తుతం మొసళ్ళ పెంపకం అభివృద్ధి జరుగుతుంది. ఆనకట్ట నిర్మాణం వల్ల దీనికి విఘాతం కలుగుతుంది. ఇంకా పులి, చిరుత, అడవిదున్న, కణుసు వంటి జంతువులకు ఈ ప్రాంతం ప్రసిద్ధం వీటికి కలిగే నష్టాన్ని పూరించలేము. ఈ అడవిలో లభించే కలప వెదురు సమీపంలో పరిశ్రమలకు ఆధారం. ఈ అడవి హెక్టారుకు ప్రతి సాలుకు 100 క్యూబిక్ మీటర్ల వంటచెరకు, 20 క్యూబిక్ మీటర్ల కలప ఇవ్వగలదని అంచనా. కాకినాడ, పాల్వంచ, భద్రాచలం ఈ మూడు డివిజన్లలో మునిగిపోయే అడవినుండి 1664 క్యూబిక్ మీటర్ల వెదురు, 3,29,068 మెట్రిక్ టన్నుల వంటచెరకు, 57,997 క్యూబిక్ మీటర్ల కలప తీయవచ్చు.

విశాఖ జిల్లా కలెక్టరు పాడేరు దగ్గర మునిగిపోయే అడవికి బదులుగా అడవి పెంచడానికి 5,400 హెక్టార్ల భూమి తగినది కాదని అటవీశాఖ భావించింది

## పర్యావరణం మీద ప్రభావాన్ని గూర్చిన ప్రభుత్వ నివేదిక నుండి కొన్ని వివరాలు

[Environmenral impact appraisal Report. Irrigation department Government of Andhra Pradesh, Hpderbad May 1985]

* నీటి పారుదల సౌకర్యాల వల్ల భూమి చవుడుగామారే ప్రమాదం లేదు.

* నిర్వాసితులైన ప్రజలకు ఎక్కడో దూరంగా పునరావాసం కంటె పైపైకి వలస పోవడం వల్ల పర్యావరణానికి నష్టం అంతగా ఉండదు.

* సింగరేణి కాలరీస్‌వారి అధ్యయనం ప్రకారం గోదావరి పక్క లభ్యమయ్యే 'భాస్కర్' దశకు చెందినది. ఈ ప్రాంతంలో 250 టన్నుల గ్రాఫైట్ ఉంది. మునిగిపోయినపుడు ఈ గ్రాఫైట్ మట్టి/తెట్టువల్ల కొన్ని భౌతిక-రసాయనిక చర్యలు తప్పనిసరిగా చోటు చేసుకుంటాయి. నీటిలో పెరిగే జీవరాశి బాగా దెబ్బతింటుంది. ఈ పరిణామాలను అదుపులో ఉంచ డానికి తగిన చర్యలు తీసుకోవలసి ఉంది.

* భూగర్భ నీటిమట్టం - నీటిగుణం పరీక్షించడానికి 200 బావులను గుర్తించడం జరిగింది. రాతిలో పగుళ్ళున్న కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంది.

ఇతర ప్రాంతాలలో వలెనే నీటి పారుదల సౌకర్యం - నీటికి సంబంధించిన వ్యాధులను పెంచే ప్రమాదం ఉంది. నీరు నిలువ ఉన్నందువల్ల అనేక వ్యాధులు ఫైలేరియా (బోదకాలు) నీళ్ళ విరేచనాలు, జిగట విరేచనాలు ఇటువంటి జీర్ణకోశ సంబంధమైన వ్యాధులు ప్రబలుతాయి. రిజర్వాయర్‌లోని నీటిలో పెరిగే చేపలు ఇతర జల చరాలను తినే పిట్టలు వగైరా అనేక ఉదర సంబంధమైన వ్యాధులను వ్యాపింప చేయగల పరాన్న జీవులకు నెలవౌతాయి.

అనేక సూక్ష్మజీవులకు అవకాశం ప్రబలి కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు పెరుగుతాయి.

* * *

సర్కిల్ ఇంజనీర్, ఆఫీస్, పోలవరం ప్రాజెక్టు కుడికాలువ వారి డిసెంబరు 1984 రిపోర్ట్‌లో [పేజీ 15] భూసార పరిరక్షణ చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత లేదని పేర్కొన్నారు.

* * *

మునిగిపోయే ప్రాంతం 230 గ్రామాల్లో కోయలు అత్యధికం తరువాత కొండరెడ్లు అన్ని కులాలు గల ఊళ్ళు కొన్ని ఉన్నాయి. ఈ జాతులు ఆహార సేకరణ పోడు వ్యవసాయం, మేకలు పెంచడం ఈ దశలో ఉన్నారు. ఇపుడిపుడే పందుల పెంపకం ప్రారంభ మౌతున్నది.

మునిపోయే దేవాలయాలు - పవిత్ర స్థలాలు :-

శివగిరి గ్రామం - ఒక కోట - శిథిలమైన దేవాలయం - గండి పోచమ్మ కొమరం దిబ్బ - దేవీపట్నం - టెకిలపాడు - కచులూరు దేవరగండి - కటుకూరు - శ్రీరామగిరి - రావిగూడెం - చీరపల్లి.

చారిత్రక ప్రదేశాలు :-

పోచవరం - దుర్గంకోట - రాజుపేట - ఏలూరుపాడు - సిగురు మామిడి - టేకూరు - ఏటిపాక - (కొన్ని కాకతీయులనాటి దేవా లయాలు) పాక్చారిత్రిక ప్రదేశాలు - ఏతేరు - రుద్రకోట - అలిచెర్ల - చొప్పల్లె - రామవరం - సీతంపేట - ఇసుసూరు - కొండమొదలు - కొమరారాం - మాదాపురం - కుమారరాంపురం.

* * *

ఈ నిర్వాసితుల సమస్యను పరిష్కరించకుండా ఈ డెల్టాలో ఆనకట్టలు కట్టుకొని లాభం ఏమిటి ?

నిర్వాసితులు వేరే గతిలేక రిజర్వాయర్‌లకు ఎగువన అడవులు కొట్టి పుల్లలమ్ముకొంటున్నారు. అడవులు నశించి మట్టికొటుకొని పూడిక పెరుగుతుంది.

సుమారు రెండు లక్షల మందిని నిర్వాసితులను చేసే పోలవరం ప్రాజెకు ఇప్పుడున్న పూడిక ప్రమాద తీవ్రతను బట్టి ఎన్నేళ్ళలో నిరుపయోగం కాగలదో కూడా అంచనా కట్టవలసి ఉంది.

(హీరాకుడ్ వయస్సు 111 అని అంచనా ప్రస్తుతం 45 వళ్ళు మాత్రమేనని లెక్కలు. సీలేరు నుండి 25 శాతం కరెంటు ఉత్పత్తి కావడం లేదు) ఇలాగే అన్ని రిజర్వాయర్లు అల్పాయుష్యంతో క్షీణిస్తున్నాయి. ఇప్పుడున్న లాభనష్టాల అంచనాలు గిరిజన ప్రాంతాలకు న్యాయం చేయవు.

అనేక ప్రభుత్వ సంస్థలే చెపుతున్నట్లు గిరిజనుడికి భూమి నుండి వచ్చే ఆదాయం/పంట తక్కువ. అతని ఆహారం 50 శాతం అడవినుండి లభిస్తుంది. దాన్ని ఏ అంచనాలు లెక్కలోకి తీసుకుంటాయి. తుని కాకులు ఇప్పపూవులు - కరక్కాయలు - ఇవి ఏ లెక్కలోనికి వస్తాయి.

* గోదావరి బరాజ్ నుండి పోలవరం వరకు 6-8 అడుగుల ఇసుక మేటలు ఏర్పడ్డాయని ప్రముఖ ఇంజనీర్ శ్రీరామకృష్ణయ్య గారు చెపుతున్నారు. ఇదే లెక్కన పోలవరం డామ్ కూడా ఇసుకమేటలు ఇరుకైన పాపికొండలదాకా వేస్తే ఈ ఆనకట్ట గతి ఏమిటి?

* ఈ ఆనకట్ట, మళ్ళింపు పథకం కాబట్టి పూడిక ప్రమాదం లేదని ఆనకట్ట నివేదికలో వ్రాసుకున్నారు. ఇలాగే భూసార

పరిరక్షణ చర్యలు కూడా చేపట్ట నవసరం లేదని రిపోర్టులో దబాయించారు. కాని ఇప్పుడు ఈ చర్యలకు 200 కోట్లు అవుతాయని కేంద్రం గద్దిస్తున్నది.

* పోలవరం కుడి కాలువ వల్ల బుడమేరు వరదపాలై విజయవాడకు వరద ప్రమాదం పెరుగుతుంది. ఆనకట్ట వల్ల పెరిగిన నీరుకు డ్రైనేజీ సౌకర్యం గూర్చిన వివరాలు అంచనాలు ఏవి ?

♦ ♦ ♦

ఇవి కొన్ని ప్రశ్నలు - ప్రాజెక్టులు కట్టడం కేవలం పబ్బం గడుపుకునే వ్యాపారం కారాదు.

సామాజిక న్యాయంలేని అభివృద్ధి పూటబత్తెం - పుల్ల వెలుగు లాంటిది.

# ఆశలు ఈడేర్చని 'పంపా'

— స్పాట్ న్యూస్

అన్నవరం, అక్టోబరు 2½ – ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం గ్రామంలో శ్రీ స్వామివారి పేర ఏర్పడిన సత్యనారాయణ సాగర్ నేడు "పంపానదీ రిజర్వాయర్" గా పిలువబడుతోంది. ప్రాజెక్టు నిర్మాణం జరిగి 21 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ దీని పరిధిలోని ఆయకట్టుకు పూర్తిగా నీటిని అందించింది కొద్ది సంవత్సరాలు మాత్రమే. అందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి.

పంపానదీ రిజర్వాయర్‌కు 1967 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రాజెక్టు జలాధార విస్తీర్ణం 136,8 చదరపు మైళ్ళు. 12,004 ఎకరాల భూమికి సేద్యపు నీరు అందించే ఉద్దేశ్యంతో దీనిని నిర్మించారు. అయితే మొదటి పది సంవత్సరాలు మాత్రమే రిజర్వాయర్ ఆయకట్టుకు సమృద్ధిగా నీరందింది. ఆ తర్వాత సంవత్సరంలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడడం, గర్భంలో ఒండ్రు పేరుకుపోవడంతో నిలువ వుండే నీరు మొత్తం ఆయకట్టుకు సరిపోయేది కాదు. అంతే కాకుండా ఈ ఒండ్రు పెరిగిపోయిన మూలంగా గర్భం వెనుక వున్న సుమారు 200 ఎకరాలు సాగుభూమి "అనిశ్చితస్థితి"లో పడిపోయి రైతులు నష్టానికి గురి కావలసి వచ్చింది.

ఈ విషయం గుర్తించి రిజర్వాయర్‌కు ఖచ్చితమైన నీటి వసరులు కల్పించేందుకు, విశాఖ, ఉక్కు ఫ్యాక్టరీకి నీరందించేందుకు ఉద్దేశించిన ఏలేరు ప్రాజెక్టు ఎడమకాల్వనుంచి అదనపు జలాలను "రాతులపూడి" వద్ద "స్లూయిస్" ఏర్పాటు చేసి పంపాకు నీటిని మళ్ళించాలనే ప్రతిపాదనను 1986 లో తుని శాసనసభ్యుడు శ్రీ యనమల రామకృష్ణుడు చేశారు. ఈ ప్రతిపాదనను అప్పట్లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి కూడా అంగీకారం తెలిపారు. ఈ విధంగా అదనపు జలాలను మళ్ళిస్తే గతంలో నిర్ణయిం

చిన 12 వేల ఎకరాలే కాకుండా, మరో 400 ఎకరాలకు సమృద్ధిగా నీటిని అందించేందుకు వీలు పడుతుందని కూడా అప్పట్లో లెక్కలు కట్టారు. అయితే ఏలేరు ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందనేది ఒక సమస్య కాగా, అంతేకాకుండా అసలు కాలువ ద్వారా వెళ్లే నీరంతా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి మాత్రమే సరిపోతుందని, ఇక అదనపు జలాలు వుండడం ప్రధాన ఈ సమస్యగా ప్రాంతం రైతులకు తోస్తోంది. ఇదిలా వుండగా ఏలేరు నుంచి సాగునీటి వసతులకు జలాల మళ్ళింపు విషయమై ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదని జిల్లా సిస్టమ్స్ చీఫ్ ఇంజనీరు శ్రీ మదన్‌మోహన్ ఇటీవల అన్నవరంలో విలేకరులకు చెప్పడం గమనించ దగ్గ విషయం.

అయితే ఇంతవరకూ ప్రాజెక్టు నిర్వహణ విషయంలో అధికారులు చూపిన అశ్రద్ధ కూడా రైతులను కొంత మేర నష్టపరచింది. ఈ ప్రాంతం రైతుల ఆయకట్టు సంఘం వున్నప్పటికి వారిని సంప్రతించకుండానే గేట్లు మూయడం, వదలడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. పైగా ఆయకట్టు పరిగణనలోనికి రాని రైతులు కూడా రిజర్వాయర్ జలాలను అక్రమంగా వినియోగించడం వలన అసలు ఆయకట్టు రైతులు నష్టాలకు గురవుతున్నారు. దీనికి తోడు ఇటీవల ఏర్పడిన "లీకేజ్"ల వలన కూడా అనుకున్న మేర వీరు నిల్వ చేయలేకపోతున్నారు.

ప్రధానంగా నియోజకవర్గంలో చాలా గ్రామాలు సముద్రతీర ప్రాంతాలుగా వున్నందున పూర్తిగా ఇసుక నేలతో వున్నాయి. మిగతా గ్రామాలలో అధిక శాతం భూములు ఈ ప్రాజెక్టుపైనే ఆధారపడి వున్నాయి. అందుచే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని మరింత ఎక్కువ ఆయకట్టును సస్యశ్యామలం చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని పలువురు రైతు ప్రముఖులు విజ్ఞప్తి చేస్తున్నారు.

o ✳ o

# నర్మ ధనం

ఆంధ్రభూమి 28-2-1991

అది గుజరాత్, మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతం.

మధ్యప్రదేశ్ సరిహద్దులో ఓ పదివేల మంది ప్రజలు మోహరించి వున్నారు. అందరికళ్ళలో పట్టుదల, ఏదో సాధించాలన్న తపన కన్పిస్తోంది,

ఆవలివైపు గుజరాత్ సరిహద్దుల్లో 5000 మంది ప్రజలు గుమిగూడి వున్నారు. ఏం జరిగినా సరే ఎదిరించాలన్న కృతనిశ్చయంతో వున్నారు వాళ్ళు.

వాళ్ళమధ్య గుజరాత్ పోలీసులు!

మధ్యప్రదేశ్ సరిహద్దుల్లో మోహరించి వున్న 10,000 మంది ప్రజలకు బాబా ఆమ్టే నాయకత్వం వహిస్తున్నారు. నర్మదా నదిమీద గుజరాత్ ప్రభుత్వం నిర్మించాలని తలపెట్టిన సర్దార్ సరోవర్ డామ్‌కు వ్యతిరేకంగా వారు 200 కిలోమీటర్ల దూరం 'ఆమ్టే యాత్ర'ను ప్రారంభించి గుజరాత్ సరిహద్దును చేరుకున్నారు. వారికి ఎదురుగా వున్నది హరివల్లభ్ పరేఖ్ అనే సర్వోదయ నాయకుడి నాయకత్వంలోని గిరిజనులు. ఆనకట్ట నిర్మాణం వల్ల వీరందరూ బాగుపడ్తారు. కాబట్టి ఆమ్టే ఉద్యమాన్ని ఎదిరించాలని నిశ్చయించుకున్నారు. చిత్రమేమిటంటే అటు ఆమ్టే గ్రూప్‌లో ఎక్కువగా వున్నది కూడా గిరిజనులే. ఆనకట్ట నిర్మాణం వల్ల వీరి గ్రామాలు ముంపునకు గురవుతాయి. నిరాశ్రయులవుతారు. అందుకే ఆమ్టే ఉద్యమాన్ని బలపరుస్తూ బాసటగా నిలిచారు.

మెగ్సేసే అవార్డు విజేత బాబా ఆమ్టే వాదన ఇలా వుంది "పెద్ద పెద్ద ఆనకట్టల వల్ల లాభాలకన్నా నష్టమే ఎక్కువ. సహజ వాతావరణం నాశనమవుతుంది. వేలమంది ప్రజలు నిరాశ్రయులవుతారు. ఆనకట్ట కయ్యే ఖర్చును, ముంపునకు గురయ్యే భూములను పరిగణనలోకి తీసుకుంటే ఆనకట్టవల్ల అదనంగా సాగులోకొచ్చే భూమి వల్ల దేశానికి పెద్దగా ఒరిగేదేమీ లేదు" అంటాడాయన. "నేను ఈ ఒక్క ఆనకట్ట నిర్మాణానికే వ్యతిరేకిని కాదు. దేశంలో పెద్ద పెద్ద ఆనకట్టల నిర్మాణానికి కూడా పూర్తి వ్యతిరేకిని" అని ప్రకటించేసాడాయన.

మరో వైపు వారి వాదన ఇలా వుంది. "సర్దార్ సరోవర్ డామ్ నిర్మాణంవల్ల గుజరాత్‌లో 18 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. గుజరాత్‌కు కరువు బాధ తప్పుతుంది. అదనపు విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది."

బాబా ఆమ్టే నాయకత్వంలోని నర్మదా బచావో ఆందోళనకారులు గుజరాత్ ప్రభుత్వం తమతో సంప్రదింపులు జరపాలని పట్టుబట్టారు, అయితే గుజరాత్ ప్రభుత్వం మాత్రం సర్దార్ సరోవర్ డామ్‌ను కట్టాలా? వద్దా అన్న విషయంలో చర్చలు జరిపేందుకు మొండికేసింది. "ఈ విషయంలో మాకు పునరాలోచన లేదు. కావాలంటే ఆనకట్ట నిర్మాణంవల్ల నిర్వాసితులైనవారికి నష్టపరిహారం ఇచ్చే విషయంలో సంప్రదింపులు జరపొచ్చని ప్రకటించింది. నిజానికి ఈ ఆనకట్టవల్ల లక్షలమంది నిర్వాసితులవుతారు. ఇళ్ళు, భూములు, ఉపాధి మొత్తం పోగొట్టుకున్నవారికి గుజరాత్ ప్రభుత్వం కొత్తగా ఇళ్ళు కట్టివ్వాలి. మిగులు భూములను పంచాలి. అయితే గుజరాత్ ప్రభుత్వం ఇవేమీ చేయకుండానే ఆనకట్ట నిర్మాణం పనిని ప్రారంభింపచేసింది.

మొదట్లో బాబా ఆమ్టేను, ఆయనతో వచ్చిన ఉద్యమకారులను గుజరాత్ సరిహద్దుల్లో ఆపే ప్రసక్తే లేదని గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. ఆమ్టే తన యాత్రను నిరభ్యంతరంగా కొనసాగించ వచ్చని కూడా ప్రకటించింది. అయితే ఆమ్టే యాత్ర గుజరాత్ సరిహద్దు గ్రామం ఫేర్కువాను సమీపించగానే ఆందోళనకారులకు రెట్టింపు సంఖ్యలో పోలీసులు మోహరించి వున్నారక్కడ. గుజరాత్ సరిహద్దుల్లోకి చొచ్చుకుపోవాలని చూసిన ఆందోళనకారుల మీద పోలీసులు లాఠీచార్జి జరిపారు. చాలా మంది ఆందోళనకారులకు గాయాలయ్యాయి. బాబా ఆమ్టే కూడా స్పృహతప్పిపోయినట్లు వార్త లందాయి. ఆ తర్వాత మేథాపట్కర్ ఉద్యమకారులకు నాయకత్వం వహించి ఆమరణ నిరాహారదీక్షను చేపట్టింది. ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఆమె చేత దీక్షను విరమింప చేశారు. ఆమ్టే నర్మదా నది ఒడ్డున, బద్వానీకి దగ్గర్లో వున్న తన కుటీరానికి తిరిగి వెళ్ళిపోయాడు. ఆమ్టే ఉద్యమం మొదటి దశ ఈ విధంగా ముగిసింది.

ఇది ఇలా ఉండగా గుజరాత్ ప్రభుత్వం ఆనకట్ట ఎత్తును 20 అడుగులు తగ్గించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఇలా చేస్తే డామ్ నిర్మాణంవల్ల మధ్యప్రదేశ్‌లో ముంపునకు గురయ్యే సారవంతమైన భూములు తప్పుకుంటాయని కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. ప్రస్తుత ప్రాజెక్టులవల్ల మధ్యప్రదేశ్‌లో 183 గ్రామాలు ముంపునకు గురవుతాయట. నర్మదా తీర ప్రాంతంలోని సారవంతమైన 20,000 హెక్టార్ల భూమిని మధ్యప్రదేశ్ కోల్పోతుంది. వేలాదిమంది ఆదివాసులు నిర్వాసితులౌతారు. ఇవన్నీ గుర్తుంచుకునే మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇంకా సర్దార్ సరోవర్ డామ్ నిర్మాణాన్ని ప్రారంభించ లేదు. గుజరాత్ వైపు మాత్రం పని జోరుగా సాగుతోంది.

నర్మదా ట్రిబ్యునల్ అవార్డును 1978 లో జనతా పార్టీ ఇచ్చి నప్పుడు వి. కె. సక్లేచా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసాడు. ఆయనే ఇప్పుడు గుజరాత్ ప్రభుత్వం అవార్డు నిబంధనలను కాలదన్ను తోందని విమర్శిస్తున్నాడు. ఆయన వాదం ప్రకారం నర్మద నీరు 28 ఎం ఎ ఎఫ్ వుండగా ట్రిబ్యునల్ అవార్డును ఇచ్చారట. ఈ పన్నెండేళ్ళలో నర్మద నీరు 24 ఎం ఎ ఎఫ్ కు పడిపోయిందట కాబట్టే ఆనకట్ట ఎత్తును 20 అడుగులకు తగ్గించాలని సక్లేచా కోరు తున్నారు. దీనివల్ల గుజరాత్ ప్రయోజనాలకు ఏలాటి భంగం వాటిల్లదని ఆయన చెబుతున్నారు. గుజరాత్ కు 'జీవనరేఖ' లాటి ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపివేయడం కన్నా గుజరాత్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ల ముఖ్యమంత్రు లందరూ సమా వేశమై ఒక ఏకాభిప్రాయానికి వస్తే మంచిదని పలువురు పరిశీలకుల అభిప్రాయం.

—ఎన్. రాజన్

# గిరిజనుల జనాభా లెక్కల వక్రీకరణ

సాంఘిక శాస్త్రవేత్తలకు జనాభా లెక్కలు ఒక వేదం. సాంఘిక - ఆర్థిక మార్పులను అధ్యయనం చేసేందుకు వారికిదే ఆధారం. ప్రభుత్వం ఈ లెక్కల ప్రకారమే నిధులు సమకూరుస్తుంది. దారిద్ర్య రేఖను, అక్షరాస్యతను - ఉపాధి సౌకర్యాలను - మానవ వనరులను అంచనా వేస్తుంది. నిర్ణయిస్తుంది. జనాభా లెక్కలు ఖచ్చితమైనవిగా వీరందరు భావిస్తారు.

అటువంటి పరిస్థితులలో వేలాదిమంది గిరిజనేతరులు తాము గిరిజనులమని 1981 జనాభా లెక్కల సమయంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో వ్రాయించుకున్నారు. 1971 - 81 దేశంలో సగటు జనాభా పెరుగుదల 24.69 శాతమైతే గిరిజనుల జనాభా 41.60 శాతంగా నమోదైంది.

వివిధ రాష్ట్రాలలో 1971-1981 లలో షెడ్యూల్డు తెగలవారి జనాభా లెక్కలివి.

| రాష్ట్రం పేరు | 1971 సంఖ్య వేలలో | 76లో చ. ప్ర. స. లె. | తేడా శాతం | 1981 సంఖ్య వేలలో | పెరుగుదల శాతం |
|---|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 1,658 | 2,226 | 34,26 | 3,176 | 91.56 |
| బీహార్ | 4,933 | 1,670 | | 4,811 | 17.80 |
| గుజరాత్ | 3,734 | 3,757 | 0.61 | 4,849 | 29.86 |
| హర్యానా | | | | | |
| హిమాచల్ ప్రదేశ్ | 142 | 142 | | 197 | 38.73 |
| జమ్ము అండ్ కాశ్మీర్ | | | | | |
| కర్ణాటక | 231 | 262 | 12,93 | 1.825 | 690.04 |

| రాష్ట్రం పేరు | 1971 సంఖ్య వేలలో | 76లో చ.ప్ర. స. లె. | తేడా శాతం | 1981 సంఖ్య వేలలో | పెరుగుదల శాతం |
|---|---|---|---|---|---|
| కేరళ | 269 | 193 | 28.25 | 261 | 2.90 |
| మధ్యప్రదేశ్ | 8.387 | 9,815 | 17.03 | 11,987 | 42.92 |
| మహారాష్ట్ర | 2,954 | 3,841 | 30.03 | 5.772 | 95.40 |
| మణిపూర్ | 334 | 334 | 5.65 | 387 | 15.87 |
| మేఘాలయ | 814 | 414 | 49.15 | 1,076 | 32.19 |
| నాగాలాండ్ | 458 | 458 | | 651 | 42.14 |
| ఒరిస్సా | 5,072 | 5,072 | 0.06 | 5,915 | 16.62 |
| పంజాబ్ | | | | | |
| రాజస్తాన్ | 3,126 | 3135 | 0.29 | 4,183 | 33.81 |
| సిక్కిం | | | | | |
| తమిళనాడు | 312 | 450 | 44,25 | 520 | 66.67 |
| త్రిపుర | 451 | 451 | | 584 | 29.49 |
| ఉత్తరప్రదేశ్ | 199 | 199 | 99.00 | 211 | 17.08 |
| పశ్చిమ బెంగాల్ | 2,533 | 2,603 | 2.76 | 3,071 | 21.24 |
| కేంద్రపాలితప్రాంతాలు | 36,409 | 774 | 06.86 | 51,554 | 41.60 |

1976 కు ముందు వరకు ఆయా తెగలకు వారి వారి జిల్లాలలో మాత్రమే పుట్టి ఉంటే రిజర్వేషన్ సౌకర్యాలు లభించేవి. 1976లో ఈ పరిమితులను సడలించారు. దానితో ఈ జనాభా కొన్నిచోట్ల పెరిగి ఉండవచ్చుననే సంజాయిషీ ఒకటుంది. దానివల్ల ఈ తేడాలకు అవకాశం నామమాత్రమే. కొత్తగా అవకాశాలున్న ఇతర రాష్ట్రాలకు పోయి, నగరాలలో ఉన్న కొందరు గిరిజనేతరులు ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించుకున్నారు.

జనాభా లెక్కలలో ఇంత ఘోరమైన తప్పిదాలు తప్పుడు పథకాలకు - తీర్మానాలకు దారితీస్తాయి. ఉదాహరణకు కొన్ని తెగలలో అక్షరాస్యత పెరుగుతుంది. కొన్ని నియోజక వర్గాలలో రాజకీయాలనే తారుమారు చేస్తుంది. వీటి ప్రకారం నిధుల కేటాయింపు జరుగుతుంది. కాబట్టి తీరని అన్యాయానికి ఇది దారితీస్తుంది. జనాభా లెక్కలు సేకరించేవారికి తప్పుడు సమాచారం ఇవ్వడం శిక్షార్హమైన నేరం. అయితే లెక్కలు రాసుకునేది అధికారులు కాబట్టి వ్రాయించుకునేవారికి ఏమీ జవాబు దారీలేదు. ఫలితంగా గిరిజనులకంటె తెలివిగలవారు గిరిజనులుగా చలామణి అయి గిరిజనులకిచ్చే సౌకర్యాలను దోచుకునే అవకాశాలు పెరుగుతున్నాయి. మహారాష్ట్రంలో బంజారాలు ఆంధ్రప్రదేశ్ కు వలసవచ్చి గిరిజనులైనారు. కాపులు, కొండకాపులైనారు. 1971 లెక్కల్లో మద్రాసు రాష్ట్రంలో 50 మంది కొండరెడ్డి తెగవారు 1981 లెక్కల్లో వారు 870 మంది అయినారు. బేగ/బుడగ జంగంవారు పేరులో సామ్యంబట్టి హరిజనులుగా నమోదు చేయించుకుంటున్నారు. కొండకోనల్లో ఉన్న గిరిజనుల పేరిట పరిశ్రమలు పెట్రోలు, గ్యాస్ ఏజెన్సీలు నడిపిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లి మండలంలో కుద్రవాడ గ్రామంలో కొండరెడ్డి పేరిట విశాఖ పట్టణం పెద్ద గ్యాస్ ఏజన్సీ ఉన్నది.

ఎవరు దీనికి బాధ్యులు ప్రజలా? ప్రణాళికలా?

మనం వేసుకున్న సంక్షేమ పథకాల వైఫల్యం. అడవులను నీటి వనరులను

సరిగా ఉపయోగించుకోలేనందున ప్రకృతి వికటించడం;

మన వస్తు వ్యామోహాన్ని సొమ్ము చేసుకొనే పోటీలో సహజ వనరులను

హద్దుమీరి దోచుకొనే విచ్చలవిడి వ్యాపారాలు.

## మరి ఏమిటి - ప్రస్తుతం ప్రభుత్వం ప్రజలు కోరుతున్న ప్రభుత్వం చేపట్టిన పరిష్కారాలు

1. గోదావరి, కృష్ణా డెల్టాలో నీటి పారుదల సౌకర్యాలకు మరమ్మత్తులు.
2. పోలవరంలో ఒక భారీ ఆనకట్ట, మరింత విద్యుచ్ఛక్తి — మరింత నీటి పారుదల సౌకర్యం —
3. చింతపల్లి అడవులలో అల్యూమినియం ఫ్యాక్టరీ.
4. పోడు వ్యవసాయం నుండి గిరిజనులను మళ్లించేందుకు అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థ పదేళ్ల ఋణం.
5. మారుమూల గిరిజన ప్రాంతాలను కలుపుతూ ముమ్మర కార్యాచరణ ప్రణాళిక.
6. అంతరిస్తున్న అడవుల స్థానంలో మళ్ళీ మొక్కలు - భూసార పరిరక్షణ.

ఈ పరిష్కారాల గూర్చి ప్రజలేమనుకుంటున్నారు?

గడచిన 7 పంచవర్ష ప్రణాళికల్లో వాళ్ళ అనుభవా లేమిటి?

గడచిన 7 పంచవర్ష ప్రణాళికల్లో వాళ్ళ అనుభవా లేమిటి? వీటిని సంపాదించు

వాళ్ళ దృక్పథం - వాళ్ళ అవసరం - వాళ్ళ ఆశలు - వీటిని సంపాదించు కోవడంలో ఎదురయ్యే సవాళ్లు?

మన్య ప్రాంతంలో గిరిజనుల నుండి ఈ సమస్యలను గూర్చి మరింత వినాలని - ఈ పరిష్కారాల గూర్చి వాళ్లేమంటారో తెలుసుకోవాలని తెలియ జెప్పాలని—

ఈ ఏడు జిల్లాల కొండప్రాంతాలమధ్య; ఈ కొండప్రాంతాల వనరులమీద ఆధారపడిన డెల్టాలో పరస్పరం చైతన్యం కలిగించే ప్రయత్నం—

70 స్వచ్ఛంద సంస్థలు 7 జిల్లాలలో 1100 కి. మీ. 50 రోజులు జరిపే ఈ పాదయాత్ర.

—o—